సమావేశము – II
వాల్యూము – III
నెం. 6

వెల : రూ. 14-00
13 నవంబర్, 2014
గురువారము,
(శక సం. 1936,
కార్తీకం – 22)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | ప్రకటన | ... | 33 |
| 3. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 33 |
| 4. | జీరో అవర్ | ... | 33 |
| 5. | అర్జీ సమర్పణ | ... | 34 |
| 6. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై ఐదవ రోజు సాధారణ చర్చ | ... | 34 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | శ్రీ కె.స్వామిగౌడ్ |
| **డెప్యూటీ చైర్మన్** | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | : | డా. వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము - ఆరవ రోజు)

## గురు వారము, నవంబరు 13, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

మిస్టర్ ఛైర్మన్ : అందరికీ నమస్కారములు. మిత్రులందరికి ఒక చిన్న సూచన. దయచేసి అందరూ దానిని పాటిస్తారని ఆశిస్తున్నాను. ప్రశ్న ఎవరైతే ఇచ్చారో వారు మాత్రమే సప్లిమెంటరీ అడుగవలయును. వారు మాత్రమే ప్రశ్నకు పరిమితమవుతారు. ఆ విధంగా అన్ని ప్రశ్నలు వచ్చేటట్లు ఈ ఒక్కరోజు సభ్యులందరూ సహకరించవలసిందని కోరుతున్నాను. మిగతా సబ్జెక్ట్ గురించి చాలా వత్తిడి ఉంది కాబట్టి అందరూ సహకరించాలని, సభ సజావుగా జరిగేటట్లు చూచుకుందామని మిమ్ములను ప్రత్యేకించి కోరుతున్నాను. నాతో సహకరించవలసిందిగా సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, మా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రశ్నలలో ప్రతిరోజూ ఒకటైనా ఉండాలి. కాంగ్రెస్ పార్టీకి ఒకటైనా ఉండాలి. మిగతా ప్రశ్నలు ఏ పార్టీకి ఇచ్చుకున్నా మాకేమి అభ్యంతరం లేదు. ప్రతి మెంబర్‌కు అవకాశం రావాలి. ఈ సమావేశాల ప్రారంభం నుండి చూస్తే మా పార్టీకి మూడు ప్రశ్నలే వచ్చాయి. మూడింటిలో ఒక దానికి టైం అయిపోయిందని వాయిదా వేశారు. రెండు ప్రశ్నలేమో మంత్రులు రాలేదని వాయిదా వేశారు. నిన్న, ఈ రోజు కూడా మా పార్టీ సభ్యులు ఇచ్చిన ఒక్క ప్రశ్న కూడా లేదు. ఇది కరెక్ట్ కాదు. నిన్నటి తేదీన ఫైనల్ చేసిన దానిలో మా ప్రశ్న ఉంది. మంత్రులు 'ఏ' గ్రూప్, 'బి' గ్రూపు అని చేశారు కాబట్టి ఆ సమయంలో మా ప్రశ్నకు సమాధానం ఇచ్చే మంత్రులు లేకపోతే వాయిదా వేసి ఉండవచ్చు. దానిని controvercial చేయదలచుకోలేదు. మంత్రులు సభలో లేరు కాబట్టి తరువాత ఇస్తామనుకున్నాం కానీ ఈ రోజు కూడా మా ప్రశ్న రాలేదు. ఈ విధంగా మాకు అన్యాయం జరగడం కరెక్ట్ కాదు. ఏ రూపంలో ప్రశ్న అడిగే అవకాశం ఇస్తారు? కనీసం దీనిని రెక్టిఫై చేసి రేపటి నుండైనా మా ప్రశ్న వచ్చేటట్లు చేస్తానని మీరు మాకు మాట ఇవ్వాలి.

మిస్టర్ ఛైర్మన్ : తప్పకుండా సెక్రటరీ గారితో మాట్లాడి సెట్‌రైట్ చేస్తాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్ : (నామినేటెడ్) అధ్యక్షా, ప్రశ్న ఎవరు వేస్తారో వాళ్ళే సప్లిమెంటరీ అడగాలని మీరు చెబుతున్నారు. అంటే ఒక్కొక్క ప్రశ్నకు నలుగైదుగురు సంతకాలు పెడుతున్నా ఈ ప్రశ్నల లిస్ట్‌లో ఇద్దరు పేర్లు మాత్రమే వస్తున్నాయి. అంటే సంతకం చేసిన వారిలో వేరే వాళ్లు సబ్జెక్ట్‌ను థరోగా స్టడీ చేసి వస్తారు కాబట్టి వాళ్ళు అడగడానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ : ఇద్దరు కాని, ముగ్గురు కాని ప్రశ్న మీద ఎవరైతే సంతకాలు చేసి ఇస్తారో వాళ్లకు మాత్రమే అనుమతి ఇస్తామని చెబుతున్నాను.

శ్రీ ఫారుక్ హుస్సేన్ : అధ్యక్షా, ఐదుగురు సంతకాలు పెడుతున్నా ఇద్దరు పేర్లు మాత్రమే వస్తున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : రేపు రూల్స్ కమిటీ వేసుకున్నాక అన్ని మాట్లాడుకుందాం. ఈరోజుకైతే..

శ్రీ ఫారుక్ హుస్సేన్ : అధ్యక్షా, సభ్యులు ఎవరైనా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరాలనేది మా అభిప్రాయం.

మిస్టర్ ఛైర్మన్ : అందరికి అవకాశం ఇవ్వమంటే ఇస్తాను. నాకేమి అభ్యంతరం లేదు. కానీ మిగతా వాళ్లు కూడా సభ్యులే అన్న భావన సభ్యులందరూ దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. సమయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఇంత చిన్న విషయాన్ని అర్థం చేసుకొని సభ్యులు సహకరిస్తే అందరికి అవకాశం వస్తుంది.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : (సూర్యాపేట) అధ్యక్షా, ప్రభుత్వమైతే అన్ని ప్రశ్నలకు జవాబులు చెప్పడానికి సిద్ధంగా ఉంది. అన్ని ప్రశ్నలను తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు చాలా ముఖ్యమైన ప్రశ్నలున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : థాంక్యూ.

## ప్రభుత్వ పాఠశాలల్లో పోస్టుల భర్తీ

ప్రశ్న నెం.157

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి ఎం.ఎల్.సీ:- గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా,

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అనేక ఆఫీసు సబార్డినేట్లు, స్వీపర్లు, స్కావెంజరు పోస్టులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ ఖాళీలను భర్తీ చేయటకు తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవ విద్యాశాఖ మంత్రి గారు (శ్రీ జి.జగదీశ్ రెడ్డి) : అ) అవునండి.

ఆ) సమాలోచనానంతరం, ప్రభుత్వం సరియైన విధాన నిర్ణయం తీసుకుంటుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకరరెడ్డి గారు అడిగినట్లుగా చాలా పాఠశాలల్లో ఖాళీలు ఉన్న మాట వాస్తవమే. వాస్తవానికి గతంలో 2002-03 వ సంవత్సరం నుండి ఏ కారణం చేతనో కాని నియామకాలను నిలిపి వేశారు. ప్రత్యక్షంగా ఏ ఒక్కరికి కూడా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేదు. భర్తీ చేసిన కొన్ని పోస్టులైనా సర్వీసులో ఉన్న వారు ఎవరైనా చనిపోతే compassionate grounds లో వారి వారసులకు ఇచ్చారు తప్ప గత 12, 13 సంవత్సరాలుగా పాఠశాలల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదు. విద్యా శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత నేను ఎక్కడకు వెళ్లినా వాటికి సంబంధించి విజ్ఞప్తులు వస్తున్నాయి. ఏ విధంగా చేయాలనే దాని మీద కూర్చొని ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. అవుట్‌సోర్సింగ్ ద్వారా పెట్టుకోమని కొన్ని చోట్ల అడిగారు. కొన్ని చోట్ల ఎస్ఎంసీల ద్వారానే పెట్టుకోమని అడిగారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి తప్పకుండా ఆ విషయంలో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకొని అవసరమైన మేరకు భర్తీ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, చాలా పాఠశాలల్లో సబార్డినేట్లు కాని, స్వీపర్లు కాని, స్కావెంజర్లు కాని లేని మాట వాస్తవం. రెండవ విషయం ఏమిటంటే.. ప్రభుత్వం ఒక విధాన పరమైన నిర్ణయం తీసుకునేవరకు దానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయమని మేము కోరుతున్నాం.

ఒకటి, పూర్వపు పాఠశాలల్లో ఒకే పాఠశాలలో నలుగైదుగురు సబార్డినేట్లు, నలుగైదుగురు స్వీపర్లున్నారు. రేషనలైజేషన్ చేసి వారిని అవసరమున్న పాఠశాలలకు సర్దుబాటు చేసే ప్రక్రియను ప్రభుత్వం చేస్తుందా? లేదా? ఎందుకంటే, గతంలో ఎన్నో పర్యాయాలు మేము అడిగినా కూడా గత ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. ఇప్పుడు, తెలంగాణ ప్రభుత్వం వచ్చింది కాబట్టి ఒక సముచితమైన నిర్ణయాన్ని తీసుకొని అందరికి న్యాయం చేస్తారని ఆశిస్తూ, అన్ని పాఠశాలల్లో సర్దుబాటు చేసే ప్రక్రియను చేపట్టాలని కోరుతున్నాను. ఎందుకంటే, విద్యా శాఖ మంత్రి గారు సమాధానమిస్తూ, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొని భర్తీ చేస్తామనే మాటను చెప్పారు. కాని, ఈ సంవత్సరమంతా మా పంతుళ్లే గంటను కొడుతున్నారు కాబట్టి అవుట్‌సోర్సింగ్ ద్వారానైనా కనీసం ఒక స్కావెంజర్‌ను లేక ఒక అటెండర్‌ను నియమించుకునేటట్లు వారికే అధికారం ఇస్తే బాగుంటుంది కాబట్టి దాని గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యుల సూచనలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ పూల రవీందర్ : (వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, గత 12, 13 సంవత్సరాల నుండి భర్తీ చేయకుండా పోస్టులను ఈ ఐదు నెలల్లో భర్తీ చేయలేదని మన ప్రభుత్వాన్ని మనం అనేది కాదు. ప్రభుత్వాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. కాని, గత 10, 15 సంవత్సరాల నుండి కూడా పలు పాఠశాలల్లో రెండు, మూడు పోస్టులను రేషనలైజ్ చేసి అవసరమున్న చోట నియమించమని పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా కూడా చేయలేదు.

రెండవది, ఆర్ఎంఎస్ఏ నుండి రూ.30లక్షలు, రూ.40లక్షలతో పాఠశాల భవనాలను కట్టిస్తున్న మాట వాస్తవమే. ఒకవైపు పిల్లలకు పని చెప్ప వద్దు అని విద్యా హక్కు చట్టాన్ని తీసుకువచ్చింది. దీనిని అందరూ ఒప్పుకోవాల్సిందే. మరి బడి ఊడ్చేదెవరు? గంట కొట్టేదెవరు?

మూడవది, ప్రభుత్వ హైస్కూళ్లకు నాలుగైదు లక్షలు ఖరీదు చేసే కంప్యూటర్లు ఇచ్చాం. వాచ్‌మెన్ లేకపోవడం వల్ల ప్రతి వేసవిలో కొన్ని హైస్కూళ్లలో దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. దీని మీద మన ప్రభుత్వం తప్పకుండా ఒక పాలసీని తీసుకొని అవుట్‌సోర్సింగ్

ద్వారానైనా అన్ని పాఠశాలల్లో ఈ పోస్టులను భర్తీ చేస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి : (మహబూబ్ నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) అధ్యక్షా, ఇది అందరి బాధ్యత అయినా ఎక్కువ టీచర్ ఎం.ఎల్.సీలకు సంబంధం ఉంటుందనే ఉద్దేశ్యంతో మేము ఎక్కువగా పార్టిస్పేట్ చేస్తున్నాం.

అధ్యక్షా, సభలో విద్యా శాఖ మంత్రి గారు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు ఉన్నారు. ఈ పోస్టుల భర్తీ గురించి ప్రభుత్వం విధాన పరమైన నిర్ణయం తీసుకొనే లోపు మనం గ్రామ పంచాయతీలకు ఏమైనా గైడ్‌లైన్స్ ఇవ్వగలుగుతామా? ఎందుకంటే పాఠశాలను ఊడ్వడానికి అవసరమైన స్కావెంజర్‌ను ఏర్పాటు చేసే బాధ్యతను గ్రామ పంచాయతీలకు అప్పజెప్పి పాఠశాలల పరిస్థితిని కాపాడే అవకాశం ఉందా?

రెండవది, రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీం క్రింద ప్రతి గ్రామలో నెలలో 15 రోజులు పనిని కల్పిస్తున్నాం. వాళ్లను ఏమైనా మన పాఠశాలలకు ఉపయోగించుకునే పరిస్థితి ఉన్నట్లయితే పరిశీలించమని కోరుతున్నాను. వాళ్లను తీసుకుంటే పాఠశాలల్లో మొక్కలు నాటుకోవడానికి, పాఠశాలలను శుభ్రంగా ఉంచుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విషయమై ఆలోచించాల్సిందిగా ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు కూడా ఇక్కడనే ఉన్నారు కాబట్టి సభ్యులు చేసిన సూచనలను ఇద్దరు మంత్రులం కలిసి పరిశీలించి అవకాశం ఉంటే ఆ రకంగానైనా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

### ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల ఆందోళన

ప్రశ్న నెం. 293

సర్వశ్రీ ధర్మపురి శ్రీనివాస్, ఎం.ఎస్. ప్రభాకర్ రావు, ఫారూక్ హుస్సేన్, ఎం.ఎల్.సీలు.:– గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తెలంగాణలోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇతర విశ్వవిద్యాలయాల విద్యార్థులూ కలిసి నెలల తరబడి సమ్మెలో ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఉద్యమాన్ని నిరోధించడానికి, విద్యార్థుల డిమాండ్లను తీర్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవ విద్యాశాఖ మంత్రి గారు (శ్రీ జి.జగదీశ్ రెడ్డి) : అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, తెలంగాణలోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇతర విశ్వవిద్యాలయాల విద్యార్థులూ కలిసి నెలల తరబడి ఎక్కడా సమ్మెలో లేరు. సమ్మెలో లేనప్పుడు ఉద్యమాన్ని నిరోధించడమనే ప్రశ్నే ఉత్పన్నం కాదు.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చాలా బాధాకరమైంది. వాస్తవంగా అయితే, ఈ ప్రశ్నకు ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పవలసి ఉంటుంది. కాని, మంత్రి గారు ఉద్యమమే నడవడం లేదనే మాట సబబు కాదు. Let us not forget. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల యొక్క, యువకుల యొక్క రోల్ చాలా పెద్దది. వాళ్ల త్యాగాలు ఎంతో గొప్పవి. తెలంగాణ ఉద్యమంలో అమరవీరులైన వారందరూ కూడా ఆ కోవకు చెందిన వారే. వాళ్లు ఏమంటున్నారంటే.. మాకు మీరు నోటిఫికేషన్ ద్వారా as per procedure ఉద్యోగాలు ఇప్పించండి. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం ఉండేది. నోటిఫికేషన్ ఇవ్వడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటి? తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ఏర్పాటు చేయండి. ఒకవైపు కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తామన్నారు. దానిలో ఉన్న merits and demerits జోలికి పోదలచుకోలేదు. కాని, ఒక మాట మాత్రం వాస్తవం. కాంట్రాక్టు ఉద్యోగుల నియామకం అనేది రూల్ ఆఫ్ రిజర్వేషన్ కాని రోస్టర్ కాని ఏది లేకుండా ఎవరికిష్టం ఉంటే వాళ్లు నియామకం చేసుకున్న మాట వాస్తవం. వారిలో నుండి ఫిల్టర్ చేసి వాస్తవంగా తెలంగాణకు చెందిన వాళ్లు అనుకుండే వారికేమన్నా మీరు concessions ఇవ్వండి. ఉదాహరణకు ఇన్ని సంవత్సరాలు సర్వీసు చేసి ఉంటే ఇన్ని మార్కులు అని వెయిటేజ్ ఇవ్వండి. They will have to go through the procedure. ప్రొసీజర్ లేకుండా back door method అంటే సమంజసం కాదు. నోటిఫికేషన్ ఇచ్చిన దానిలో వాస్తవంగా తెలంగాణకు చెందిన వాళ్లకు అవకాశం ఇవ్వడంలో తప్పు లేదు కాని మనం ఈ పరిస్థితులలో ఆరు దశాబ్దాల ప్రజల యొక్క పోరాటం, అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజల సమైక్య పోరాటాలతో తెలంగాణను సాధించుకొని. Can we afford to loose the confidence of the youth on the students? అది మనకు మర్యాదగా ఉంటుందా? దీనిపై మన ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తుంది? దీనిపై ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటుంది? దయచేసి, వారితో ప్రభుత్వం ఏమైనా చర్చలు

జరిపిందా? లేదా? ప్రభుత్వం ఏమి స్టెప్స్ తీసుకుందో నాకైతే తెలియదు కాని వారిని విస్మరించడం మటుకు కరెక్ట్ కాదు. దానిని సెటిల్ చేయవలసిన అవసరముంది. వారిని ఏ విధంగా కాపాడగలుగుతాం? వారు ఏమంటున్నారంటే.. Straight away మాకు ఉద్యోగాలు ఇవ్వమని అడగడం లేదు. నోటిఫికేషన్ ఇష్యూ చేసి As per Rule, as per procedure give us an opportunity to seek the employment అని అంటున్నారు. వారు మన మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మీద వాళ్లు పూర్తి నమ్మకంతో ఉన్నారు. ఈ సమయంలో వాళ్లను నిరుత్సాహపరచడం సమంజసం కాదు కాబట్టి దీనిపై నీవైనంత త్వరగా వాళ్లను పిలిపించి, మాట్లాడి ఏదో రకంగా సెటిల్ చేసే ప్రయత్నం గురించి ఆలోచించాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : (పట్టభద్రుల నియోజక వర్గం) అధ్యక్షా, తెలంగాణ వస్తే లక్షల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న చాలా మంది నాయకులు అప్పుడు విశ్వవిద్యాలయాల్లో మాట్లాడారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేసే ప్రక్రియను ఎప్పుడు మొదలుపెడతారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రతి సంవత్సరం ఖాళీ అయ్యే ఏ ప్రభుత్వ ఉద్యోగమైనా అది డెప్యూటీ కలెక్టర్ కావచ్చు, కానిస్టేబుల్ కావచ్చు, టీచర్ కావచ్చు. ఆ ఖాళీలన్నింటిని ఆ ఏడాది పూర్తయ్యే లోపు యూపీఎస్సీ తరహాలో తెలంగాణలో ఉద్యోగ నియమకాల ప్రక్రియను చేపడతారా? మూడవది, తెలంగాణలో పేద విద్యార్థులున్నారు. వాళ్లు వేలు, లక్షలు ఖర్చు పెట్టి ప్రభుత్వ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకోలేరు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా ప్రభుత్వోద్యోగానికి లేక ప్రైవేటు ఉద్యోగానికి ప్రయత్నించే ప్రతి తెలంగాణ బిడ్డకు మీరు శిక్షణ ఇప్పించే సదుపాయాలను ఏర్పాటు చేస్తారా? చివరిగా, ఉమ్మడి రాష్ట్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణ పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొన్నది. ఈరోజు అక్కడ పనిచేస్తున్న టీచర్లకు, పెన్షనర్లకు జీతాలు ఇచ్చే పరిస్థితిలో లేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రాష్ట్ర బడ్జెట్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఏమైనా పెంచారా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఏ రకమైన కేటాయింపులున్నాయో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా అదే రకంగా ఉన్నాయా? లేక పెంచారా? పెంచితే అప్పుడు ఎంత ఉంది? ఇప్పుడెంత ఉంది అనే వివరాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీ అనగానే.. గత 50 సంవత్సరాల నుండి 1969 వ సంవత్సరం నుండి చరిత్ర చూచినా. వాళ్లను స్మరించుకోవాల్సిన అవసరముంది. ఆ పోరాటాల గడ్డ నుండి అందరు రాజకీయంగా అవకాశాలను పొందిన వాళ్లమే. ఈరోజు ఆ పోరాటం చేసే విద్యార్థులను మనం ఇక్కడకు వచ్చి మరచిపోయాం. మొన్న కెటీఆర్ గారు ఒక సందర్భంలో మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఇవ్వాల్సిన పరిస్థితి లేదు అని అన్నారు. అది మాకు కూడా తెలుసు. కనీసం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో త్యాగాలు చేసిన విద్యార్థులకు మనం అవకాశాలు కల్పించే అవకాశం వచ్చింది. ఏమి లేదు, ఇంతకుముందున్న ఏపిఐఐడీసీని రూ.1 కోటి వరకు వడ్డీ లేని రుణాలను ఇవ్వమనండి. 50, 60 లక్షలు ఉద్యోగాలు వస్తాయని అనుకుంటున్నారు. ఆ ఉద్యోగాలకు నాయకత్వం వహించే విధంగా పరిశ్రమలను నెలకొల్పుకుంటే వాళ్లే ఉద్యోగాలు ఇవ్వగలుగుతారు. బాగా అనుభవం ఉన్నవారున్నారు. బాగా త్యాగాలు చేసిన వారున్నారు. ఆ విధంగా ఏమైనా ఆలోచన చేస్తున్నారు. మరొక అంశం.. ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామన్నారు. ఈ విధంగా చేయగలిగితే వారికి గౌరవం దక్కుతుంది. ఆ యూనివర్శిటీకి చరిత్రకు గౌరవం దక్కుతుంది. ఆ త్యాగమూర్తులను స్మరించుకున్నట్లవుతుంది. మాకైతే ఉద్యోగాలు వచ్చాయి కాని వారికి ఉద్యోగాలు రావడం లేదన్నదే మా బాధ.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఎల్‌ఓపీ గారు మాట్లాడిన తరువాత మాకు అనుమానం కలుగుతోంది. ఎందుకంటే.. గతంలో కంట్రాక్టు పద్దతిలో ఉద్యోగాల నియామకం సందర్భంగా రోస్టర్ ప్రాతిపదికపై అపాయింటింగ్ అథార్టీ అని డైరెక్షన్స్ ఇచ్చిన మాట వాస్తవమా? కాదా? గత ప్రభుత్వంలో కూడా ఆ ఆదేశాలకు అనుగుణ్యంగా నియామకాలు జరిగాయా? లేవా? ఈ రెండింటి మీద స్పష్టమైన జవాబు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, అసలు ప్రశ్నకు, సభ్యులు మాట్లాడిన అనుబంధ ప్రశ్నలకు ఏమి సంబంధం లేకుండా ఉంది. ఇది చాలా స్పష్టంగా తెలుస్తోంది. సభ్యులందరూ దీనిని అర్థం చేసుకుంటారని భావిస్తున్నాను. మరొక విషయం.. ఎల్‌ఓపీ గారు మాట్లాడుతూ వాస్తవానికి ఈ ప్రశ్న మీద ముఖ్యమంత్రి గారు సమాధానం ఇవ్వవలసి ఉండేది అని అన్నారు. వారు వేసిన ప్రశ్నలోనే గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా అని అడిగారు. మరొక విషయం.. ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇతర విశ్వవిద్యాలయాల విద్యార్థులు కలిసి నెలల తరబడి సమ్మెలో ఉన్నారా అని అడిగితే దానికి లేరని నేను సమాధానం చెప్పాను. సమ్మెలో లేని మాట వాస్తవలం. విద్యార్థులు జనరల్‌గా సమ్మె చేస్తే వారికి సంబంధించిన సౌకర్యాల కొరకు, ఫీజుల కొరకు సమ్మె చేస్తారు. చదువు

అయిపోయిన తరువాత ఉద్యోగాల సమస్య వస్తుంది. నిరుద్యోగ యువకులు ఉద్యోగాల కొరకు ఉద్యమాలు చేస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గురించి పెద్దలందరూ మాట్లాడింది నూటికి నూరు శాతం వాస్తవం. ఆనాడు ఆనాటి రాజకీయ నాయకత్వం వాళ్ల బాధ్యతను నెరవేర్చడంలో విఫలమైతే విద్యార్థులు ముందుకు వచ్చి అద్భుతమైన పోరాటాలు చేసి, త్యాగాలు చేసి ఉద్యమంలో ముందుట ఉండి పని చేసిన మాట వాస్తవం.

**10.20 ఉ.** ఈ ఉద్యోగాలకు సంబంధించి మిత్రులందరూ ప్రశ్నలు అడిగారు. ఈ ప్రశ్నకి సంబంధం లేకపోయినా, అది గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పవలసిన అంశమని గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఇప్పటికీ మనకు అధికారులు లేక డిపార్టుమెంట్‌లను నడిపించడానికి ఎంత ఇబ్బంది కలుగుతోందో గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఒక్క అధికారి ఐదారు డిపార్టుమెంట్‌లు చూస్తున్నారు. ఏ అధికారినైనా బ్రీఫింగ్‌కు పిలిస్తే వారు ఇంకొక మంత్రిగారి దగ్గర ఉన్నారని చెప్తున్న పరిస్థితి ఉంది. గౌరవ సభ్యులందరికీ కూడా ఈ విషయం తెలుసు. కాబట్టి అనుబంధ ప్రశ్నకు ముఖ్యమంత్రిగారిని సమాధానం అడగాలనుకుంటే తరువాత అడగండి. అయితే ఈరోజు మీరిచ్చిన ప్రశ్నకు సమాధానం చెప్పాలంటే, నెలల తరబడి అక్కడ సమ్మె కొనసాగుతున్న సందర్భం లేదు. కాబట్టి దానికి సంబంధించి రెండో ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ : అధ్యక్షా, ఇది చాలా బాధాకరం. ఎంతోమంది ఎన్నో రకాల పోరాటాలు, త్యాగాలు చేశారు. వీటన్నిటిమీద మంత్రులు ఇంత కేజువల్‌గా జవాబులు ఇస్తే ఎలా? ఈ ఇష్యూమీద ముఖ్యమంత్రిగారికి మళ్ళీ ప్రశ్న వేయమంటున్నారు. కొన్నిసార్లు ప్రశ్నలు తప్పుగా ఉంటే దానిని కరెక్టు చేసుకోవాలి. వాస్తవంగా ఇంత గొప్ప ఉద్యమంలో విద్యార్థుల యొక్క పాత్ర ఎంత ఉందనేది గుండెల మీద చేతులు వేసుకుని ఒక్కొక్కరు ఆలోచన చేయండి.

(అంతరాయం)

Please don’t interrupt. This is an emotional issue. మేము ఇన్ని త్యాగాలు చేశాము, మాకు నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించండని విద్యార్థులు అంటున్నారు. వారి ఉద్యమాలను టీ.వీలలో చూస్తున్నాము. ఏదో గొడవ చేస్తున్నట్లు కనబడుతోంది. I am least bothered about the agitation. ఉద్యమం ఉన్నదీ, లేదు అని కాదు మీరూ, మేమూ మేనిఫెస్టోలో పెట్టి కమిట్‌మెంట్ ఇచ్చాము. ఇవాళ ఆ స్పిరిట్ ఆఫ్ ది మూవ్‌మెంట్ ఎక్కడ పోయింది? దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్నదా? లేదా? తెలంగాణా ఇంక్రిమెంట్ ఇచ్చారో, లేదో నాకు తెలియదు కానీ అనౌన్స్ చేశారు. అదే రకంగా వీళ్ళకు కూడా తెలంగాణ రిక్రూట్‌మెంట్‌ను అనౌన్స్ చేయండి. లేకపోతే ప్రభుత్వంమీద, ప్రజాస్వామ్యం మీద, పొలిటికల్ పార్టీల మీద కానీ విశ్వాసం పోతుంది.

జగదీశ్‌గారూ, నేను మిమ్మల్ని కానీ, ఇంకెవర్నో కానీ ఉద్దేశించి మాట్లాడడంలేదు. మనందరమూ వాగ్దానాలు చేశాము. తెలంగాణ వస్తే యువతకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందనే భావనతో వారున్నారు కాబట్టి వీలైనంతవరకూ వాళ్ళని ఆదుకోవాల్సిన బాధ్యత ఖచ్చితంగా మనపైన ఉన్నదనే భావిస్తున్నాను. వాళ్ళని పిలిచి మాట్లాడి కన్విన్స్ చేయండి. మేము ఉద్యమంలో పార్టిసిపేట్ చేశాము, మాకు ఉద్యోగం ఇచ్చేయమని అనడంలేదు. ప్రొసీజర్ ప్రకారం, నోటిఫికేషన్ ప్రకారం అవకాశమివ్వమని అంటున్నారు వాళ్ళు. అట్లాగే అమరవీరుల కుటుంబంలో కూడా ఒకరికి ఉద్యోగం ఇస్తామన్నారు. వాళ్ళు త్యాగాలు చేశారు. వాళ్ళని కూడా దృష్టిలో పెట్టుకోండి. మనం ఇక్కడ ఉండి వాళ్ళని మరిచిపోవడం ఏ మాత్రం న్యాయం కాదు.

శ్రీ జి.జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ఎల్.ఓ.పిగారు అడిగినట్లుగా ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా నేను స్పష్టంగా సమాధానం చెప్తున్నాను. అదేమంటే ఉద్యోగాలనేవి ఒక పద్ధతి ప్రకారం ఇవ్వాల్సిన అవసరముంది. అలాగే ఇందాక ఎల్.ఓ.పి గారు మాట్లాడుతూ గతంలో కాంట్రాక్టు ఉద్యోగాల భర్తీని అడ్డగోలుగా చేసుకున్నారు, ఆ విధంగా కాకుండా రూల్స్ ప్రకారం చేయాలని అన్నారు. మేము ప్రభుత్వం వైపు నుంచే ఆ ప్రతిపాదన పెట్టాల్సింది తమరే చెప్పినందుకు నేను ఎల్.ఓ.పిగారికి ధన్యవాదాలు కూడా తెలియజేస్తున్నాను. ప్రతీ ఉద్యోగాన్ని పద్ధతి ప్రకారం, చట్ట ప్రకారం భర్తీ చేయాల్సిన అవసరముందనే ఉద్దేశంతో మా ప్రభుత్వం ఇప్పటికే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏర్పాటు చేస్తూ కేబినెట్ తీర్మానం కూడా చేసింది. కనుక తొందర్లోనే ఆ ప్రక్రియను కూడా ప్రారంభిస్తాము. ఇందులో ఎటువంటి అనుమానం లేదు.

శ్రీ యం. రంగారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు బాగానే ఉంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులేం చేస్తున్నారో

ఒక్కసారి అక్కడికెళ్ళి చూస్తే బాగుంటుంది. ఉద్యోగం దొరకక ఒక్కో విద్యార్థి ఎం.ఏ. ఎం.ఫిల్ ఇలా ఏడు డిగ్రీల వరకు తీసుకుంటున్నారు. ఆ హాస్టల్‌లో ఉండి పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన వాళ్ళని గురించి మాట్లాడుతూ, వాళ్ళసలు విద్యార్థులు కారనీ, అక్కడ ఎవరూ సమ్మె చేయడం లేదనీ మంత్రిగారు అనడం సరైంది కాదు. ఆ యూనివర్సిటీలో ఆ త్యాగమూర్తుల పక్షాన ఆలోచించకుండా, పోరాటం నుంచి వచ్చిన వారు కూడా ఆ రకమైన సమాధానమ్విడం ఎందుకో మాకైతే అర్థంకావడంలేదు. ఇప్పటికైనా పాజిటివ్ సమాధానం ఇవ్వమనండి.

డాక్టర్ కె.నాగేశ్వర్ : అధ్యక్షా, ఇప్పుడు టెక్నికల్‌గా సమ్మె చేస్తున్నారా? అలాంటిదేమీ లేదని మంత్రిగారు పదే పదే అంటున్నారు. నేను కూడా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌నే. అక్కడ అన్‌రెస్ట్ మాత్రం చాలా తీవ్రస్థాయిలో ఉంది. అన్‌రెస్ట్ లేదని మీరు నమ్మితే విద్యామంత్రిగారిని నా వెంబడి యూనివర్సిటీకి రమ్మనమనండి.

(అంతరాయం)

ఇది సరైన పద్ధతి కాదు. మమ్మల్ని మాట్లాడమంటారా? వద్దంటారా? ప్రతీసారీ మంత్రిగారు అడ్డంపడితే ఏంటి సార్ ఇది?

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వర్‌గారూ, మీరు మాట్లాడండి. మైకుంది మీకు.

డాక్టర్ కె.నాగేశ్వర్ : సార్, నిన్న మైకు కట్ చేశారు. ఇవాళ కూడా కట్ చేస్తారేమోననే భయంతో అంటున్నాను. Let me complete.

శ్రీ జి.జగదీశ్‌రెడ్డి: సీనియర్ సభ్యుడిగా నాగేశ్వర్‌గారంటే నాకు గౌరవముంది. నేను వారికి చేయదలచుకున్న సూచన ఏంటంటే నాగేశ్వర్‌గారూ అర్థగంట కాదు, గంట మాట్లాడినా వినే ఓపిక, సమాధానం చెప్పే ఓపిక మాకు ఉంది. ప్రశ్న వారే వేసి, సమాధానం వారే ఇచ్చి నేనేం పనిచేయాలో వారే చెప్పడం న్యాయమవుతుందా? అన్‌రెస్ట్ ఉన్నదా? లేదా అని నన్ను ప్రశ్న అడిగి ఉంటే నేను ఆ అన్‌రెస్ట్‌ను గుర్తించానా, లేదా చెప్పేవాడ్ని. కానీ వారే ప్రశ్న వేశారు. అన్‌రెస్ట్ ఉన్న విషయం మీకు తెలుసా అన్నారు. నాతోని యూనివర్సిటీకి రండి అన్నారు. అధ్యక్షా, వారు పోతున్నారో, లేదో నేను మాత్రం రోజూ యూనివర్సిటీకి పోతాను. యూనివర్సిటీలో ఇప్పటికీ నాకు దోస్తులున్నారు. ఇప్పటికీ చూసొస్తూనే ఉంటాను. ఈ చట్ట సభ సభ్యులకంటే యూనివర్సిటీలో నేనే ఎక్కువ లైవ్‌లో ఉంటాను. అందులో అనుమానమేమీ లేదు. అయితే నాకంటే సీనియర్ సభ్యులైన మీరు ప్రశ్న, స్టేట్‌మెంట్ అన్నీ ఇచ్చేసి మీ వెంట రమ్మంటున్నారు. మీ వెంట వచ్చే అవసరం నాకు లేదు. విద్యార్థులు ఎంత అన్‌రెస్ట్‌తో ఉన్నారో, ఎట్లా ఉన్నారో మాకు తెలుసు.

ఆ విద్యార్థులే కాదు తెలంగాణ ప్రాంతంలోని ఎంతోమంది 40 సంవత్సరాలు దాటిపోయినా ఉద్యోగాలు లేక ఇబ్బందులలో ఉన్నారు. నేను రాజకీయాల జోలికి పోవద్దనే ఉద్దేశంతో ఆ ప్రశ్నకు అంతవరకే సమాధానం చెప్పి నేను ఊరుకుంటే మీరిష్టమొచ్చిన పద్ధతిలో ఉపన్యాసాలు ఇస్తూ మమ్మల్ని వింటూ కూర్చోమంటే ఇదేం పద్ధతి. అలాగే సభ్యులు రంగారెడ్డిగారు మాట్లాడుతూ ఒక్కొక్కరు ఆరు, ఏడు డిగ్రీలు చేశారని అంటున్నారు. ఈ ఐదు నెలల్లోనే ఆరు, ఏడు సర్టిఫికేట్లు తీసుకున్నారా? ఏం మాట్లాడతారు? ఇదేనా మాట్లాడే పద్ధతి. ఐదు నెలల్లో ఏడు కోర్సులు చేశారా? ఎవరిది తప్పు.

(అంతరాయం)

మీరు చేసిన పాపం తీసుకొచ్చి మామీద నెట్టి ఏం మాట్లాడుతున్నారు మీరు? అసలు అది మీరు చేసిన తప్పు, మీరు చేసిన పాపం. ఆరోజు విద్యార్థులమీద లాఠీఛార్జీ చేసి, కాల్పులు జరిపి చంపింది మీ ప్రభుత్వం, మీ హోం మినిస్టర్. ఇంకోవైపు ఆంధ్రా ముఖ్యమంత్రి దాడులు చేయించి విద్యార్థులను బర్రెలను కొట్టినట్లు కొడుతూ, అమ్మాయిలని కూడా చూడకుండా కాల్పులు జరుపుతుంటే అడ్డుకోలేదు మీరు, మీ మంత్రులు. ఆ విద్యార్థులను అన్‌రెస్ట్‌లో పెట్టింది మీరు. ఇవాళ 40 సంవత్సరాలు దాటినా ఉద్యోగాలు లేక వాళ్ళు ఏడు డిగ్రీలు తీసుకోవడానికి కారకులైంది మీరు. మీరు చేసిన పాపం మా వెంబడి వచ్చింది.

ఐదు నెలలలోనే మేమేమీ చేయలేదని అంటున్నారు. ఐదు నెలల్లోనే వాళ్ళు ఏడు డిగ్రీలు ఎట్లా తీసుకుంటారు? ఏం మాట్లాడుతున్నారు మీరు? మేము చాలా గౌరవంగా రాజకీయాల జోలికి పోకుండా మీరు అడిగిన ప్రశ్నల మేరకే సమాధానం చెప్పాము. మీరు సూచనలు చేస్తే చేయండి కానీ ఈ రకంగా స్టేట్‌మెంట్లు ఇచ్చేసి ఐదు నెలల్లో ఏడు సర్టిఫికేట్లు తీసుకున్నారంటే ఎలా? అవి ఎవరి పేరు మీద ఉన్నాయి? ఆ సర్టిఫికేట్లు తీసుకోవడానికి కారకులు మీరు. పిల్లల్ని 40, 45 సంవత్సరాల వయసు దాటినా యూనివర్సిటీలో ఉండేటట్లు చేసింది మీరే. మేము కాదు. మీరు చేసిన పాపంతోనే నేను కూడా నౌకరీ లేకుండానే రాజకీయాలలోకి వచ్చాను. ఇక్కడున్న సగం మంది అలాగే వచ్చాము. మీరు నౌకర్లియ్యక, మేము చదువుకున్న డిగ్రీలకు విలువనియ్యక, బాధ్యత లేకుండా పరిపాలించినందుకు ఇవాళ ఈ రాష్ట్రం ఇట్లా ఉంది. ఏ ఊరికి పోయినా వయో పరిమితి పెంచమని విజ్ఞప్తులు వస్తున్నాయి. ఆ విధంగా ఎందుకొస్తున్నాయి? 80 సంవత్సరాలకెల్లి ఎవరు

పరిపాలించారు? పరిపాలించింది మీరు. తప్పు మీరు పెట్టుకుని ఈరోజు మామీద నెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయద్దని గొడవ చేస్తే ఆనాడు దానిని ప్రోత్సహించింది కూడా మీరే. నేను వాటి జోలికి పోకుండా ఒక పద్ధతి ప్రకారం సమాధానం చెప్తే నామీదనే దాడి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి మంత్రిగారు సమాధానానికే పరిమితం కండి.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ : అధ్యక్షా, ఇది లెజిస్లేటివ్ కౌన్సిలేనా? దయచేసి కొంచెం అర్థం చేసుకోండి. ఇప్పుడు ఏ రకమైన చర్చ జరుగుతున్నది? ఏ ఇష్యూ మీద మనం మాట్లాడుతున్నాము? నేను ఇక్కడ లేచి అడిగినదానికి నామీదే అంటున్నారు. ఇప్పుడు మంత్రులు ఈరకంగా ఇంటర్‌వీన్ అయ్యి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచిది కాదు. ఒకపక్క లక్షలమంది ఉద్యోగాలు లేక బయటనే ఉన్నారు. త్యాగాలు చేసినవాళ్ళను ఇంత త్వరగా మరిచిపోతారని మేము అనుకోలేదు. చాలా ఆషామాషీగా జవాబులు చెప్తున్నారు. మినిస్టర్ ఇంటర్‌వీన్ అయ్యి క్వశ్చన్ అడగనియ్యకుండా అర్థగంటసేపు స్పీచ్‌లు ఇస్తూంటే I am very sorry. This is very unfortunate. ఏ మాత్రం ప్రజల సమస్యలపై గౌరవంలేకుండా పోతోంది. ఇట్లా అయితే మాకు ఫంక్షనింగ్ కష్టమవుతుంది.

ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేసిన నాగేశ్వర్‌గారు అక్కడి పరిస్థితి గురించి ప్రశ్న అడుగుతున్నారు. సభ్యుల్ని ప్రశ్నలు కూడా అడగనియ్యకపోతే ఎలా? ఇవాళ విద్యార్థుల వయో పరిమితి అయిపోతోంది. త్యాగాలు చేసిన వాళ్ళ గురించి ఆలోచన చేయాల్సిన అవసరముందా? లేదా? జాగ్రత్తతో, పద్ధతితో జవాబులు చెప్తే ఫరవాలేదు. ఎంతసేపూ మా పాపం, మా పాపం అంటున్నారు. మమ్మల్ని ప్రజలు పంపించేశారు. మీకు అధికారమిచ్చారు. మీరు చెయ్యండి. ఊరకనే మామీద ఎందుకు ఏడుపు? ఎవరేం చేశారనేది అన్నీ రికార్డ్స్‌లో ఉన్నాయి. మనందరికంటే తెలివైనవారు ప్రజలు. వాళ్ళు ఎప్పుడు ఏ తీర్మానం చేసి తీర్పు చెప్పాలో చెప్తారు. ఇవన్నీ కాదు. మీమీద బాధ్యత ఉన్నది. ప్రజలకు మీరు హామీ ఇచ్చారు. ఆ హామీని మీరు ఫుల్‌ఫిల్ చేస్తారా? లేదా? విద్యార్థుల వయోపరిమితి దాటిపోతోంది. వాళ్ళకేమైనా సదుపాయం కల్పిస్తారా? లేదా? అనేది చెప్పండి. అన్నింటికంటే ముఖ్యంగా వారిని పిలిపించి, మాట్లాడి, వారికి ఏదో రకమైన హామీ ఇచ్చి కన్సోల్ చేస్తారా? అలాగే ప్రజలలోనూ, విద్యార్థుల్లోనూ ఈ ఉద్యమ వాతావరణాన్ని తీసెయ్యడానికి మీరేం చేస్తారు?

మంత్రులందరికీ నేను ఒక అప్పీల్ చేస్తున్నాను. సభ్యులెవరైనా ప్రశ్నలు అడిగితే అడగనివ్వండి. ప్రతిపక్షంవాళ్ళు ప్రశ్నలు అడుగుతారు. మీరు జవాబు ఇవ్వగలిగితే ఇవ్వండి. అంతేకానీ మధ్యలోనే లేచి మేమంతా ఏదో పాపాత్ములం, మీరే కరెక్టు అనడం జగదీశ్ రెడ్డిగారూ అది సరైందికాదు. You will have to have patience. Let the Opposition has its say and the government should give its answer, this is the democratic functioning. దానిని కిల్ చేస్తామంటున్నారు. ఎన్నో సంవత్సరాలనుండి యూనివర్సిటీలో పనిచేస్తున్న అంత పెద్ద ప్రొఫెసర్ నాగేశ్వర్‌గారు ఒక ప్రశ్న అడుగుతుంటే మంత్రిగా మీరు ఈ విధంగా సమాధానమిస్తే ఎలాగండీ? ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలకిచ్చిన హామీలను మనం మరవద్దు. మేము చేయలేమని ప్రజలంతా కలిసి ఈ రాష్ట్రాన్ని మీకు అప్పజెప్పారు. దయచేసి దానిని ఫుల్‌ఫిల్ చేయండి. మేము ఇంకేమీ అనడంలేదు కదా?

డాక్టర్ కె.నాగేశ్వర్ : అధ్యక్షా, నేను అడిగింది యూనివర్సిటీలో అన్‌రెస్ట్ ఉన్న సంగతి ప్రభుత్వానికి తెలుసా? ఒకవేళ అలా లేదని అనుకుంటే దయచేసి విద్యామంత్రిగారు నాతో రండి అన్నాను. నేను ఒక యూనివర్సిటీ ప్రొఫెసర్‌ను, ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వ్యక్తిని. సార్, మాకు సమస్యలున్నాయి, దయచేసి ప్రజా క్షేత్రంలోకి వచ్చి వినండి అని మంత్రిని అడగడంలో నేరమేమీ లేదు. ఇప్పుడు కూడా మరొకసారి అడుగుతున్నాను. మీరు రాదలచుకోకపోతే మేము రామని అయినా చెప్పండి. లేకపోతే వస్తామని అయినా చెప్పండి మీ ఇష్టం. నేను అడిగిన ఏ సప్లిమెంటరీకి సమాధానం రాలేదు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్సిటీకి ఎంత బడ్జెట్ ఇచ్చారో, ఇప్పుడు కూడా అంతే బడ్జెట్ ఇస్తారా? ఇది న్యాయమా? అని అడిగినాను. తెలంగాణ వస్తే లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని మనం పిల్లలకి చెప్పాము. ఈ నోటిఫికేషన్‌ను యు.పి.పి.యస్.సి తరహాలో ఈ ఏడాది నిర్వహిస్తారా అని, మీరు పిల్లలందరికీ ట్రైనింగ్ ఇప్పండి అన్నాను. ఇందులో ఏమైనా తప్పుందా? ఈ మూడింటిలో ఏ ఒక్కదానికైనా సమాధానం వచ్చిందా? దయచేసి చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు చెప్తున్నారు మీరు కూర్చోండి.

డాక్టర్ కె.నాగేశ్వర్ : అధ్యక్షా, మీరు మాట్లాడనియ్యకపోతే నేను ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేసేదేంటంటే మనమందరమూ వెళ్ళిపోదాం. అధికార పార్టీ ఒక్కటే ఉండి సభ జరుపుకోనివ్వండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : అది మొదటి ప్రశ్నకే బ్రేక్ అయ్యింది. కాబట్టి అందరికీ సమానంగా ఇస్తున్నాను. మంత్రిగారు సమాధానం చెప్తున్నారు కూర్చోండి. అలాగే మంత్రిగారూ దయచేసి సమాధానానికే పరిమితంకండి.

(అంతరాయం)

శ్రీ జి.జగదీశ్ రెడ్డి : అవును మరి ప్రశ్నకి జవాబు చెప్పకుండా వేరే దానికి చెప్పనా? కాదు కదా? దానికే పరిమితమైతే నాకేదో అనుభవం లేనట్లు, జ్ఞానం లేనట్లు మాట్లాడుతున్నారు. గౌరవ ఎల్.ఓ.పిగారి రాజకీయ పరిజ్ఞానమంతలేదు నా వయసు. అలాగే గౌరవ నాగేశ్వర్‌గారికి కౌన్సిల్ సభ్యులుగా ఆరు సంవత్సరాలు పూర్తి కావస్తుంది. వాళ్ళు చాలా సీనియర్. నేను మొదటిసారే చట్ట సభలకు వచ్చానన్నది వాస్తవమే. ఏ ప్రశ్న అయితే మీరు వేశారో దానికి మాత్రమే పరిమితమయ్యే సమాధానం చెప్తున్నానని నేను రెండవసారికూడా ఎల్.ఓ.పిగారికి చెప్పాను. మాటిమాటికీ మీరు మంత్రుల్ని చిన్నవాళ్ళని, అనుభవంలేక తప్పు చేస్తున్నారని చెప్పి మామీద ఒక తప్పుడు సమాచారాన్ని బయటికి పంపడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది కరెక్టు కాదు. మీరు ప్రొసీజర్ ఫాలో కాకుండా మీ ప్రశ్నకి మీరు కట్టుబడకుండా, మీకు ఏదో మైలేజి పోతుందని చెప్పి మంత్రులని చిన్నవాళ్ళని చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి దానిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

పెద్దలు నాగేశ్వర్‌గారికి రూల్స్ తెలుసు. ఈ ప్రశ్నకిసంబంధించిన అనుబంధ ప్రశ్నేనా వారు వేసింది అని ఒక్కసారి వారి గుండె మీద చెయ్యివేసుకుని ఆలోచన చేయమని చెప్తున్నాను. మీరు అన్‌రెస్ట్‌కు సంబంధించి అడిగి, నేను డినై చేస్తే మీరు తప్పు పట్టి మంత్రి సమాధానం సరిగా లేదని అనవచ్చు. లేదూ ఈ ప్రభుత్వం నిరాకరిస్తోంది వాస్తవాలు చెప్పడానికని నామీద ఆరోపణలు చేయవచ్చు. కానీ దీనికి సంబంధం లేని ప్రశ్న మీరే సంధిస్తూ, ఈ ప్రభుత్వం ఏం అనుకుంటోంది? ఏం అనుకోవడంలేదనేది మీరే చెప్తారా? అలా చేస్తూ మేము వారి వెంట వస్తే చూపిస్తామని ఇంకొక రిమార్క్ కూడా చేస్తున్నారు. ప్రజల నుంచి, ఉద్యమాల నుంచి వచ్చింది ఈ ప్రభుత్వం. లక్షలాది మంది విద్యార్థులను మా వెంట నడిపించుకున్న ఉద్యమకారులం. మాకు ప్రతీది తెలుసు. ఈ ప్రశ్న నాకు మాత్రమే వేసింద్రు. ఇప్పుడు అనుబంధ ప్రశ్నకు మాత్రం ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల్సిందే. ఎందుకంటే ఈ అంశాన్ని అన్ని ఉద్యోగాలకూ సంబంధించింది నా ఒక్కనిదే కాదు కాబట్టి. ఇందులో ఏం అనుభవరాహిత్యమో చెప్పాలి. ఎక్కడ ప్రభుత్వానికి ముందుచూపు లేదో, ఎక్కడ అన్‌రెస్ట్‌ను గమనించట్లేదో స్పష్టంగా చెప్పాలి. దీనికి సంబంధం ఉందా? గౌరవ నాగేశ్వర్‌గారిని నేను మళ్ళీ మళ్ళీ అడుగుతున్నాను. మీరడిగే ప్రశ్నకు, ఈ ప్రశ్నకు సంబంధమేదైనా ఉన్నదా? దయచేసి ఆ మాటలకు పబ్లిక్‌గా మీరు సమాధానం చెప్పండి.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ : అధ్యక్షా, గవర్నమెంట్ అంటే Its a collective responsibility. కనుక ఈ క్వశ్చన్ మీకు డైరెక్టుగా సంబంధం ఉండకపోవచ్చు. ఒక ఫైల్ ఏదైనా సర్క్యులేషన్‌లో వారి వద్దకు పోయినప్పుడు this is not relevant to me అని ఫైల్ పంపించేయాలి. ఆ తరువాత ఎవరికి సంబంధించిందో వారికి పోస్టు చేస్తారు. అంతేకానీ, ఇప్పుడు నేను ప్రొసీజరే తప్పుగానూ, రూల్‌కు భిన్నంగానూ చేశానంటున్నారు. ఇంత సెన్సిటివ్ ఇష్యూ మీద ఒక మంత్రిగా, బాధ్యతగా "దీనిని మేము ఖచ్చితంగా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్తాం. We also agree with you. దీనిపైన ముఖ్యమంత్రిగారు బడ్జెట్ రిప్లై ఇచ్చినప్పుడు కానీ, ఆయనకు కుదిరిన సందర్భంలో కానీ జవాబు చెప్తారు" అని మంత్రిగారు అనాలి. కానీ, మేము రూల్స్‌కు భిన్నంగా చేస్తున్నామని మమ్మల్ని అనడమేంటండీ? నేను కూడా ఎనిమిది సంవత్సరాలు మంత్రిగా నేను కూడా చేశాను. విద్యార్థులకు సంబంధించిన ప్రశ్న వస్తే అది విద్యాశాఖమంత్రి గారి వద్దకే వస్తుంది. అలాంటప్పుడు నాకు ఈ సబ్జెక్టు రిలెవెంట్ కాదు, ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు సమాధానం ఇవ్వాలని చెప్పాలి. ఇక్కడ ఇష్యూని పక్కకు పెట్టి ఇవన్నీ మాట్లాడుకునేదానికంటే విద్యార్థులలో ఒక కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయడానికి ప్రయత్నించాలి. మీకు సంబంధం లేకపోతే సంబంధిత మంత్రి లేదా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతారని చెప్పండి. అంతే గానీ మేము తప్పు చేస్తున్నామని మామీద ఎగబడి, మానోరు మూయించడం కాదు. After all you are all Ministers. వయసులో మాకన్నా చిన్న వాళ్లయినా మీ స్థానానికి గౌరవం ఇవ్వాలి, అయితే ఆ గౌరవాన్ని కాపాడుకునే బాధ్యత మీమీద ఉంటుంది. ఇది చాలా సున్నితమైన సమస్య. ఛైర్మన్‌గారూ, మీరు కూడా ఆ ఫీల్డ్ నుంచి ఎన్నో త్యాగాలు చేసి వచ్చారు కాబట్టి ఈ విద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించేలా ప్రభుత్వానికి సూచించండి. నేను ఎక్కడో pamphlet కూడా చూశాను, వాళ్లు అసెంబ్లీ ముట్టడి చేస్తున్నారని.

**10.40 ఉ.** మన విద్యార్థుల్లో ఇటువంటి నిరుత్సాహాన్ని రానీయకండి. ఒకొర్ని, ఒకరు బ్లేమ్ చేసుకోడానికి ఇదేమి కాంపిటీషన్ కాదు. మన పిల్లల్లో confidence పోకుండా చేసేందుకు మనందరి యొక్క సమిష్టి బాధ్యత. వేరే ప్రశ్నలకు రాజకీయంగా జవాబులు చెబుతామండి. ఇటువంటి వాటికి వద్దు. మనం విశ్వాసంతో, విశ్వాసం

కల్పించే రీతిలో అందరం కలసి జవాబిస్తే, అది ఆమోదయోగ్యంగా ఉంటే మేము కూడా జవాబిచ్చారని అనుకుంటాం. We are prepared to cooperate with you to fulfill the Telangana goal. మావళ్లు ఏమన్నా అయ్యేదుంటే మేము తప్పకుండా సహకరిస్తాం. ఆరు దశాబ్దాల ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేయవద్దు. తెలంగాణ ఇవ్వడంలో ప్రధానంగా శ్రీమతి సోనియా గాంధీ చొరవ ఎక్కువ ఉందని కెసిఆర్ గారు ఇదే సభలో పదిసార్లు చెప్పారు. తెలంగాణ కావాలని అందరం కొట్లాడాం, అందరం కలసి తెలంగాణ ప్రజలకు ఏమి చేయాలో దానికి మేము కూడా సిద్ధంగా ఉన్నాం.

శ్రీ కె.తారక రామారావు : (సిరిసిల్ల) అధ్యక్షా, గౌరవ ఎల్ఓపి గారు మరియు సభ్యులు శ్రీ కె.నాగేశ్వర్ గారు ఒక ముఖ్యమైన విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. వారు అన్నట్లుగా వారు అడిగిన ప్రశ్నలో స్పష్టత ఉండవచ్చు, లేకపోవచ్చు. కాని, ఉస్మానియా విశ్వవిద్యాలయం గురించి గాని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి నిరుద్యోగుల గురించి గాని ప్రభుత్వం చాలా తీవ్రంగా ఆలోచిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు రెండవ క్యాబినెట్ సమావేశంలోనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏర్పాటు గురించి విధివిధానాలు కూడా మొన్నటి క్యాబినెట్ సమావేశంలో అప్రూవ్ చేయడం జరిగింది. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ గాని, సభ్యుల నియమాకాలు గాని జరగలేదు. ఇంకొక విషయం కూడా గౌరవ సభ్యులందరికీ కూడా మీద్వారా తెలియజేస్తున్నాను. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగుల అభ్యున్నతికి మరియు ఎవరైతే ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలాంటి వాటిలో డిగ్రీలు, పీజీలు చేసినటువంటి యువకులు ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్నారో వారందరి విషయంలో ఈ ప్రభుత్వానికి స్పష్టత ఉంది. అదే సందర్భంగా మేము మా ఎన్నికల ప్రణాళికలోనే స్పష్టంగా తెలియజేయడం జరిగింది. కాంట్రాక్టు ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయించుకోవడం మంచి ఉద్దేశ్యం కాదని, ఈ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉండకూడదని నిర్ణయించుకున్నాం. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే దిశగా ఈ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో ఒక కమిటీని కూడా నియమించడం జరిగింది. ఈ ప్రశ్నకు సంబంధం లేకున్నా కూడా ఈ సభ దృష్టికి ఎందుకు తీసుకువస్తున్నానంటే, ఒకవైపు మా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి నేతృత్వంలోనే కమిటీ పనిచేస్తుండగానే, జీఓ నెం.22 అనుకుంటా, subject to correction, మిగతా నియామకాల గురించి కూడా ప్రభుత్వం ముందుకు పోతుంది.

నా శాఖవరకే నేను కనఫైన్ అయి మాట్లాడితే, గ్రామీణ నీటిసరఫరా ఆధ్వర్యంలో ఈరోజు ప్రతిష్టాత్మకమైన వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాం. అందులో కూడా దాదాపు 700 పైచిలుకు ఉద్యోగాల గురించి తొందరలోనే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. ఈ రకంగా శాఖల వారీగా ఉద్యోగాల భర్తీ కార్యక్రమాన్ని చేయబోతున్నాం. గౌరవ మంత్రిగారు చెప్పిన విషయాన్ని దయచేసి సభ గమనంలోకి తీసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శాఖలో ఉన్న ఖాళీల లెక్కలు తెలుస్తామన్నా కూడా ఒక్కొక్క కార్యదర్శి గారు, ఒక్కొక్క కమీషనరు గారు, ఒక్కొక్క ఐఏఎస్ అధికారి గారు నిజానికి ఏడు, ఎనిమిది విభాగాలకు అధిపతులుగా వ్యవహరిస్తున్న పరిస్థితి ఈరోజు. నిజంగా గౌరవ మంత్రులకు గాని, ప్రభుత్వానికి గాని పూర్తి స్థాయిలో సమాచారాన్ని ఇచ్చే పరిస్థితిలో లేరు. ఒకవైపు ప్రత్యూష్ సిన్హా కమిటీ, మరోవైపు కమలనాథన్ కమిటీ ఈ విధంగా గత ఐదు నెలలుగా ఉద్యోగుల విభజన వ్యవహారం ఇంకా నడుస్తూనే ఉంది. మీరు కూడా ఉద్యోగసంఘాల నాయకుడిగా అన్ని విషయాలు మీకు తెలుసు, వాటిమీద మీకు సంపూర్ణ అవగాహన ఉంది. ఒకవైపు రాష్ట్రస్థాయిలో ఉండే ఉద్యోగుల విభజన గురించి కమలనాథన్ కమిటీ పని చేస్తుంది. కేంద్రంలో ఐఏఎస్ అధికారులకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వ సర్వీసుల అధికారుల గురించి ప్రత్యూష్‌సిన్హా కమిటీ పనిచేస్తుంది. వీటన్నింటి గురించి ఇంకా ఒక కొలిక్కి రాలేదు. రెండు కొలిక్కి వచ్చిన వెంటనే ప్రభుత్వం పాలనా పట్టాలపైకి ఎక్కి శరవేగంగా పరుగులు తీసే అవకాశం ఉంటుంది.

ఈరోజు ఉస్మానియాలో గాని, రాష్ట్రవ్యాప్తంగా ఉండే నిరుద్యోగుల ఆశలు మాకు తెలుసు, తెలంగాణ రాష్ట్రంపై వారు పెట్టుకున్న ఆశలు తెలంగాణ రాష్ట్రం కోసం వారు చేసిన త్యాగాలు, పోరాటాల విషయంలో సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి గారు. వారితో భుజం భుజం కలిపి పనిచేసిన మా ఉద్యమ నాయకత్వం ఈరోజు అధికారంలో ఉంది. కాబట్టి, తప్పకుండా తెలంగాణ యువత ఆశలు నెరవేర్చే దిశగా ఇంకా కొన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. మా గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యామంత్రి గారికి మరియు మాకు కూడా ఒక ప్రత్యేకమైన టాస్క్‌ను కూడా అప్పజెప్పడం జరిగింది. ఈరోజు కాలేజీల్లో, యూనివర్శిటీలో ఉండే విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచడానికి industry ready గా తయారు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

గౌరవ సభ్యులు డా. కె. నాగేశ్వర్ గారు మరియు ఇతర సభ్యులు టాస్క్, EGMM గురించి, వృత్తి విద్యా నైపుణ్యాల గురించి ప్రశ్నలు అడగడం జరిగింది. వీటన్నింటి గురించి కూడా ప్రభుత్వం అన్ని కోణాల్లో ఆలోచన చేస్తోంది. సభ్యులు శ్రీ ఎం.రంగారెడ్డి గారు చెప్పినట్లుగా ఎమ్మేలు, ఎంఫిల్‌లు చదివిన వారు ఒకటి తరువాత ఒక డిగ్రీలు తీసుకుంటున్నారని అన్నారు. అది ఎందుకు వచ్చిందో మనం

ఆలోచించుకొని వాళ్లందరిని కూడా industry ready గా తయారుచేయడానికి, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోడానికి ప్రభుత్వం అన్ని కోణాల నుంచి ఆలోచించి విధానపరమైన నిర్ణయంతో ముందుకు వస్తుంది. దానిలో భాగంగా నియమాకాలకు సంబంధించి తప్పకుండా నోటిఫికేషన్లు వస్తాయి. కాకపోతే ప్రస్తుతమున్న పరిమితుల్లో మేము పనిచేస్తున్నాం. దయచేసి ఈవిషయాన్ని గౌరవ పెద్దలందరు కూడా గుర్తించాలని, ఈ అంశం ప్రాధాన్యత దృష్ట్యా, ఈ అంశానికున్న ప్రాముఖ్యత దృష్ట్యా సమిష్టి బాధ్యతగా మంత్రులందరం కూడా ఈవిషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తాం.

నిజంగా కూడా మండలికి వచ్చేటప్పుడు చాలా సంతోషపడతాం. నిజానికి ఇప్పుడు వచ్చేటప్పుడు కూడా పత్రికా మిత్రులుంటే వారికి కూడా నేను చెప్పాను. మీరు మండలిలో జరిగే విషయాలను చూపించాల్సినంతగా చూపించలేదు, మండలికి ఇవ్వాల్సిన ప్రాముఖ్యత ఇవ్వడం లేదని మేమే వాపోతున్నాం. ఇంతటి చక్కటి చర్చ జరుగుతుందనే ఒక అభిప్రాయంతో మేము ఇక్కడికి వస్తున్నాం తప్ప, ప్రభుత్వంలో ఉన్నాం కదా అని ఏదో అధికార దర్పాన్ని ప్రదర్శించాలనో, ఎవరి గొంతులో నొక్కాలనో, ఎవరో మాట్లాడుతుంటే అడ్డుపడాలనే ఆలోచనలు మాకు లేవు.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేయడానికి ఇక్కడ ఉన్నది. తప్పకుండా మండలిపట్ల మాకు గౌరవం ఉంది. ఈ మండలిలో జరుగుతున్న చర్చలపట్ల కూడా మాకు గౌరవ ఉంది. తప్పకుండా మా వాణిని ప్రజలకు చెప్పుకునే అవకాశంగా మేము చూస్తాం తప్ప, ఇంకో రకంగా కాదు. దయచేసి గౌరవ పెద్దలందరికీ కూడా మా పరిస్థితిని, మా పరిమితిని అర్థం చేసుకొని సహకరించాలని సభకు విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. కె.నాగేశ్వర్ః అధ్యక్షా, మేము కోరింది కూడా ఇదే స్పిరిట్. Yes, కేటీఆర్‌గారిని హృదయపూర్వకంగా నేను అభినందిస్తున్నాను. మేము ప్రభుత్వం నుండి కోరింది కూడా this is the spirit. Rules and technicalities does not matter to overcome the practical problems. ఇప్పుడు కేటీఆర్ గారికి సంబంధమే లేదు ఈ ప్రశ్నతో. ఎందుకు చెప్పారు. Yes, ప్రభుత్వానికి ఒక అవకాశం, మేము అడిగినప్పుడు, మీరు defend చేసుకోండి. ఇప్పుడు మీరు ఒక confidence ఇచ్చారు. నియమాకాలు మేము చేపడతాము. మేము ఆ commitment తో ఉన్నాం. మాకు కొన్ని practical ఇబ్బందులున్నాయి. మా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతాం. Yes, ఈ అంశాన్నే మేము కోరింది. ఇంతకంటే ఎక్కువ ఏమి అడిగాం. మేము ఇప్పుడు యూనివర్సిటీకి బడ్జెట్ పెంచమని అడిగాం. నాకు తెలుసు, అది ఆర్థికమంత్రి purview లో ఉంటుందని. కానీ మా మంత్రి విద్యామంత్రి, మా విద్యామంత్రి దగ్గర నుండి మేము ఆశిస్తున్నదేమంటే నాగేశ్వర రావు గారు మీరు చెప్పింది నిజం. మాకు కొన్ని పరిమితులున్నాయి. ఆర్థిక మంత్రి దగ్గరకు మళ్లీ ఒకసారి తీసుకువెళతాం. ఉస్మానియా యునివర్సిటీకి పది కోట్లో, ఇరవై కోట్లో పెంచుతామని చెప్పమనండి.

శ్రీ జి. జగదీశ్వర్ రెడ్డిః అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే, గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు ప్రశ్నను ప్రశ్న తీరుగా వేస్తే నాకు అభ్యంతరం లేదు అని అంటున్నాను. అర్థగంట అయినా వినడానికి ఓపిక ఉంది. కానీ, మీరు అన్ రెస్టును గుర్తించి రాలేదా? గుర్తించి రాకపోతే నా వెంట రండీ అని మాట్లాడారు. అది ఎట్ల పద్ధతి అయితదో చెప్పాలి. అది నేను అడిగేది. నేను అంటున్నది ఒక మంత్రి ఇట్లా, ఒక మంత్రి అట్లా అని.... మళ్లీ ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అది కరెక్టు కాదు. మీరు ప్రశ్న, ప్రశ్న తీరుగా వేసినప్పుడు నేను సమాధానం చెప్పకపోతే మేరు. ప్రశ్న వేస్తేరు, వారే సమాధానం తీసుకుంటరు. ఇలా మాట్లాడడం పద్ధతి కాదు. మీరు తెలుసుకోవలసిన విషయం అది. దయచేసి మళ్లీ అటువంటిది రిపీట్ కానివ్వకండి.

## గిరిజన ప్రాంతాలలో వైరల్ ఫివర్

ప్రశ్న నెం. 188(43)

శ్రీ సబావత్‌రాములునాయక్ ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి గారు ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో గిరిజనులు తరుచుగా వైరల్ జ్వరాలతో బాధపడుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వైద్య చికిత్సను అందించడానికి, సదరు వైరల్ జ్వరాన్ని నియంత్రించడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు(డా.టి. రాజయ్య) :- అ) అవునండీ.

ఆ) 1) గిరిజన ప్రాంతాలలో 5,19,840 జ్వరాల కేసులను గుర్తించి, మలేరియా పరీక్ష నిర్వహించడమయింది. అందులో 1639 పాజిటీవ్ కేసులను కనుగొని, చికిత్స చేయడమయింది.

2) గిరిజన ప్రాంతాలలోని 1935 గ్రామాలలోని గృహాలలో దోమల నివారణ మందులను చేయడమయింది.

3) సత్వర చికిత్స కోసం ఉప–కేంద్రాలు, పిహెచ్‌సి స్థాయిలో మందులను సరిపడినంతగా నిల్వ చేయడమయింది.

4) జ్వర పీడిత గృహాలు & గ్రామాలలో ఫాగింగ్ పైరెత్రయేను పిచికారి చేయడమయింది.

5) జ్వరాలు ప్రబలకుండా సత్వర నియంత్రణ కోసం ప్రతి జిల్లాలో సత్వర బృందాలను ఏర్పాటు చేయడమయింది.

6) దోమకాటు నుండి ఎలా రక్షించుకోవాలనే అంశంపై అవగాహన కల్పించడానికి ఐఇసి/బిసిసి కార్యకలాపాలను నిర్వహించడం.

7) రాష్ట్రంలోని 3223 మలేరియా కేసులలో 1639 కేసులు గిరిజన ప్రాంతానికి చెందినవి.

8) రాష్ట్రంలోని 505 డెంగ్యూ కేసులలో, 177 కేసులు గిరిజన ప్రాంతానికి చెందినవి.

9) కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధుల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుంటూ, సంబంధిత జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన శాఖలన్నింటితో సమన్వయ కమిటీ సమావేశాలను నిర్వహించడమయింది.

డా.టి.రాజయ్య: (స్టేషన్ ఘన్‌పూర్) అధ్యక్షా, తెలంగాణాలో రాష్ట్రవ్యాప్తంగా విషజ్వరాలతో బాధపడుతున్న సంగతి మనకు తెలుసు. తెలంగాణ ప్రాంతంలోని నాలుగు జిల్లాలైన ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ మరియు మహబూబ్ నగర్‌లోని అచ్చంపేట ఏజెన్సీ ప్రాంతంలో అధికంగా దాదాపు 19,12,835 మంది గిరిజనులున్నారు. మామూలుగా ఇప్పుడు వర్షాకాలంలో వచ్చే వ్యాధులను seasonal disease అంటారు. విష జ్వరాలు, అంటువ్యాధులు ఈ సమయంలో ఎక్కువగా వస్తాయి. దానిలో దాదాపు 5,19,840 విషజ్వరాలు నమోదు అయ్యాయి. ఇది చాలా బాధాకరం. ఈ కేసులలో మలేరియాకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు నిర్వహించిన తరువాత తెలంగాణ మొత్తంలో 3,223 కేసులుంటే, దానిలో ఒక గిరిజన ప్రాంతంలోనే 1639 కేసులు positive cases వచ్చాయి. వాటిలో ఒక్క మరణం కూడా జరగలేదు. అదేవిధంగా, డెంగ్యూ జ్వరాల గురించి అనేక రకాల అపోహలు వస్తున్నాయి. కాని, రాష్ట్రవ్యాప్తంగా 505 కేసులు పాజిటీవ్‌గా వచ్చాయి. దానిలో గిరిజన ప్రాంతాలల్లో 150 కేసులు పాజిటీవ్‌గా వచ్చాయి. ఎక్కువగా ఖమ్మంలో 180, ఆదిలాబాద్‌లో 132, నిజమాబాద్‌లో 107 వచ్చాయి. అదేవిధంగా డెంగ్యూ విషయంలో కూడా ఎక్కడ కూడా ఒక్క మరణం జరగలేదు. అయితే కొంచెం ప్లేట్‌లెట్లు తగ్గిపోయిన విషయం మొన్ననే తెలియజేయడం జరిగింది. విషజ్వరాలల్లో కూడా ప్లేట్‌లెట్లు తక్కువ అయితే ప్రైవేటు నర్సింగ్ హోంలు బయభ్రాంతులకు గురి చేసి డబ్బులు ఎక్కువగా లాగే ప్రయత్నం చేశాయి.

డెంగ్యూ ద్వారా పాజిటీవ్ వచ్చి చనిపోయిన కేసులు ఒక్కటి కూడా ప్రభుత్వం దృష్టికి రాలేదు. డెంగ్యూతోపాటు చికెన్ గున్యా కూడా విష జ్వరాల క్రిందికే వస్తుంది. ఇవి మహబూబ్‌నగర్‌లో 27 కేసులు రిజిస్టరు అయ్యాయి. దానివల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదు. అదేవిధంగా Japan Encephalitis మెదడు వాపుకు సంబంధించి వ్యాక్సిన్స్ ఇవ్వడం వల్ల ఎక్కడ కూడా ఈ సంవత్సరం మెదడు వాపు వ్యాధి చూడలేదు. స్వైన్‌ఫ్లూకు సంబంధించిన కేసులు కూడా రిజిస్టరు అవుతున్నాయి. తెలంగాణ ప్రాంతంలో 27కేసులు రిజిస్టరు అయ్యాయి. కాని దీనివల్ల ఎవరు కూడా చనిపోలేదు. దీనికోసం గాంధీ ఆసుపత్రిలో 20 మంచాలతోటి ఒక isolated ward ను ఏర్పాటు చేసి అక్కడ చికిత్స చేయబడుతుంది. Turnflow అనే ఒక మందు ఉంది. అది ఇప్పుడు అందుబాటులో ఉంది. మొన్నటికి మొన్న ఇక్కడనే కాకుండా అన్ని జిల్లా కేంద్రాల్లో కూడా అందుబాటులో పెట్టడం జరిగింది. యురోపియన్ దేశాల నుండి ఎబోలా వైరస్ వస్తుందనే ఉద్దేశ్యంతో, మన రాష్ట్రానికి అది రావద్దనే ఉద్దేశ్యంతో ఎయిర్‌పోర్టులోనే ఒక మెడికల్ టీమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దానికి సంబంధించి థర్మల్ స్కాన్‌ను ఒకటి పెట్టి వచ్చిన వారికి జ్వరం ఉందా? లేదా? అని ఎయిర్‌పోర్టులోనే అక్కడిదక్కడే detect చేసి, వేరే దేశం నుండి ఏమాత్రం జ్వర పీడితులుగా ఎవరైనా వచ్చినా వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సులో గాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చి వారి నుండి blood sample తీసి దానికి సంబంధించిన పరీక్షలు చేసే కార్యక్రమం ఏర్పాటు చేయడం. ఈ వైరల్ వాటికి అన్నింటికి కూడా పెద్దగా ట్రీట్‌మెంట్ ఉండదు. supportive treatment and symptomatic treatment మాత్రమే ఉంటుంది. ఈ సందర్భంగా మీద్వారా సభ్యులందరికీ తెలియజేయునది ఏమంటే, నేను గతంలో 30 సంవత్సరాలుగా పిల్లల డాక్టరుగా పని చేశాను. అందరు నా దగ్గరకు వస్తనే నేను వైద్యం చేసే వాడిని.

అయితే, నాకు సమాజంలో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలు ఎక్కువగా తెలుసు కాబట్టి, నేను వైద్య, ఆరోగ్య శాఖ చేపట్టిన తరువాత ఎక్కడైతే వైద్య సౌకర్యాలు అందడం లేదో, ఎక్కడైతే ఇంకా మూఢ నమ్మకాలున్నాయో, ఎక్కడైతే వైద్యం మీద అవగాహన లేదో ఆ ప్రాంతాలు సందర్శించాలనే ఉద్దేశ్యంతోటి భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల్లో, అదేవిధంగా ఏటూరు నాగారానికైతే మూడు రోజుల కార్యక్రమం పెట్టుకొని ఒకరోజు అక్కడే పడుకొని అక్కడి ప్రాంతాలను అలర్ట్ చేయడం, ఆదిబాద్‌లోని ఊట్నూరుకు వెళ్లి, రాత్రి 11గంటల

వరకు అక్కడే ఉండి అక్కడి సమస్యలు అవగాహన చేసుకోవడం జరిగింది. వచ్చే ఆదివారం అచ్చంపేట నియోజకవర్గానికి కూడా వెళ్తున్నాను. దీని లక్ష్యం ఒకటే, విషజ్వరాల మీద ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఆలోచనతోటి ఒకవైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా కాకుండా ఒక డాక్టరుగా సామాజిక బాధ్యతతోటి ప్రజల్లోకి వెళ్లాలనే ఆలోచనతో వెళ్లడం జరుగుతోంది.

ఎందుకంటే, జబ్బు మీద మనకు అవగాహన ఉండేదుంటే 60 నుండి 70 శాతం మరణాలు తగ్గించడానికి అవకాశం ఉంటుంది. ఈరోజు సర్ది, దగ్గు వస్తే కూడా అది విష జ్వరాలే అవుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే అందరికి కూడా దాదాపుగా సర్ది, దగ్గు వంటివి వస్తూనే ఉంటాయి. రిమోట్ ఏరియాలో, ఏజెన్సీ ప్రాంతాల్లో, ఎక్కడైతే వైద్య సౌకర్యం అందడం జరుగదో అక్కడ ఎక్కువ వస్తుందని చెప్పి ఈ ప్రాంతాలను సెలెక్టు చేసుకొని, నేను పది జిల్లాలు తిరిగినప్పటికీ ఏజెన్సీ ప్రాంతాలు తిరగాలనే ఉద్దేశ్యంతోని ఈ కార్యక్రమం ప్రత్యేకంగా పెట్టుకోవడం జరిగింది. దీనిలో భాగంగా అక్కడున్నటువంటి మెడికల్‌కి సంబంధించిన వారిని అలెర్ట్ చేయడం, అక్కడ Health Camps పెట్టడం, ప్రజలల్లో ప్రత్యేకంగా విషజ్వరాల మీద అవగాహన కల్పించే కార్యక్రమాలు అక్కడున్న సర్పంచ్ గాని, ఎంపీటీసీ గాని, స్వచ్ఛంద సంస్థలకు సంబంధించిన వారిని గాని అదేవిధంగా Self Help Groupsకి సంబంధించిన వారందరితో పొద్దందాక ఈగలతో దూరం-తెల్లందాక దోమలతో దూరం, ఈ రెండు నినాదాలతో ఎందుకంటే పొద్దంతా ఈగలతో సంసారం, తెల్లందాక దోమలతో సంసారం. వారి concept లో వారికి అర్థం అయ్యేట్లు చెప్పడం జరుగుతుంది. ఎందుకంటే ఈ జబ్బులన్నీ కూడా వర్షాకాలంలో కేవలం ఈగలతో, దోమలతో వచ్చేటువంటి అవకాశం ఉంటుంది. ఎక్కడైతే మీ ఇంటి చుట్టూ ఉన్న breeding areas, ఎక్కడైతే గుంతలు ఉండి దోమలు ఎదుగుతాయో ఆ ప్రాంతాలు ఇంటి చుట్టు ఉండవద్దని ప్రజల్లో అవగాహన తీసుకురావాలంటే పొద్దందాక ఈగలు భోజనం చేసి అవి సంసారం చేస్తాయి. తెల్లందాక చుట్టుప్రక్కల ఉన్న దోమలు అవి మనల్ని కుట్టి అవి సంసారం చేస్తాయని వాటికి దూరంగా ఉంటే విషజ్వరాల నుండి దూరంగా ఉండవచ్చనే ఆలోచనతో ప్రజల్లోకి తీసుకుపోతున్నాం. కేసిఆర్ గారి ఆశీర్వాదంతో వారు నాకు వైద్య, ఆరోగ్యం ఇచ్చిన తరువాత నేను తిరుగుతూ ప్రజల్లో అవగాహన తీసుకురావడంతో ఈ సంవత్సరం విష జ్వరాల వల్ల ఒక్క మరణం కూడా జరగలేదని చెప్పి గర్వంగా చెప్పుకునే పరిస్థితిలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. దానికి మెడికల్ ట్రీట్‌మెంట్‌గా ఎక్కడైనా ఫాగింగ్ అవసరం ఉంటే ఫాగింగ్, ఎక్కడైనా పిచికారి అవసరం ఉంటే పిచికారి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. మామూలుగా education, communication, BCC (Behaviour Changes by Communication) లాంటి వాటి ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు మరి ఎక్కడైనా విషజ్వరాలను గుర్తించి తీవ్రంగా ఉంటే ఆ పేషెంటును ఆ కుటుంబం నుండి isolate చేసి వెంటనే ప్రత్యేక అంబులెన్స్ ద్వారా District Head Quarters కి, అవసరమైతే అక్కడి నుండి రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్‌కి తీసుకువచ్చి సరైన వైద్యం ఇచ్చేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు కూడా తీసుకోవడం జరిగింది.

దీనికి అదనంగా ఈ రోజు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న PAC లు గాని, sub centres గాని పెంచాలనే ఆలోచనతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొని ఆ ప్రాంతంలో వైద్య సదుపాయాలు కూడా పెంచే కార్యక్రమం కూడా చేయడం జరుగుతోంది. మామూలుగా అయితే లక్షమందికి ఒక సిహెచ్‌సి ఉంటుంది. గిరిజన ప్రాంతాల్లో 80 వేల జనాభా ఉంటే సిహెచ్‌సి (Community Health Centre) ఉండే విధంగా, PHCకి అయితే, ముప్పైవేల జనాభా ఉండాలి. కాని, ఇరవై వేల మందికే PHC ఏర్పాటు చేసే కార్యక్రమం. మాములుగా sub centre ఐదు వేలకు ఉండేది. దానిని మూడువేలకే ఒక సబ్ సెంటర్‌ను నిర్మించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది.

గిరిజన ప్రాంతాల్లో వైద్యం చేసే సిబ్బందికి ప్రోత్సాహక కార్యక్రమాలుగా అక్కడ పని చేసే వారిని రెగ్యులర్ చేసే కార్యక్రమాలు చేస్తున్నాం. ఇలా అనేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

రాబోయే రోజుల్లో డెంగ్యూ వైరల్ జ్వరాల కోసం బడ్జెట్‌లో special provision కూడా పెట్టుకున్నాం. ఎందుకంటే, ఈరోజు ప్రపంచ దేశాల్లో మొత్తంలో World Health Organisation (WHO) ప్రకారంగా దాదాపు ప్రతి సంవత్సరం పది కోట్ల మందికి డెంగ్యూ affect అవుతోంది. పదికోట్ల మందిలో 22వేల మందికి mortality ఉంటుంది. 2022 టార్గెట్ పెట్టుకుంటే సగం మంది చనిపోకుండా, అంటే పదివేల మందికి తగ్గించవచ్చు. ఈవిధంగా విషజ్వరాల గురించి ప్రభుత్వం సరైన రీతిలో ముందుకు వెళుతుంది.

**11.00 ఉ.** శ్రీ ఎస్. రాములు నాయక్ : (నామినేటెడ్) అధ్యక్షా, మన మంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రి డా. టి. రాజయ్యగారు స్వయంగా ఒక డాక్టర్. పేదల గురించి, తెలిసిన వ్యక్తి. ఆదివాసీ గిరిజన తండాల గురించి తెలిసినవారు. నేను అడిగిన ప్రశ్నలకు చాలా బాగా వారు జవాబు చెప్పారు. ప్రజల గురించి బాగా తెలిసినవారు కావడం, మన ముఖ్యమంత్రి శ్రీ కేసిఆర్ గారు ఉపముఖ్యమంత్రి పదవికి డా. టి. రాజయ్యగారిని ఎంపిక చేయడం మా గిరిజనుల అదృష్టంగా భావిస్తున్నాను. మంత్రిగారు రాష్ట్రంలో సుమారు 5,19,840 విశ్వ

జ్వరాల కేసులను గుర్తించామని అన్నారు. అందులో 1639 పాజిటివ్‌గా ఉందని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో సుమారు 3,223 మలేరియా కేసులలో సుమారు 1639 కేసులు అంటే కేవలం 50 శాతం కేసులు గిరిజన ప్రాంతాలకి చెందినవి. అయితే, మీ ద్వారా మంత్రివర్యులను కోరేదేమిటంటే, అంతకుముందు ఆదిలాబాద్ జిల్లాలో ప్రజలు చనిపోయిన తరువాత సమైక్య రాష్ట్రప్రభుత్వం కదిలేది. కానీ, మన ముఖ్యమంత్రిగారి హయాములో ముందుగానే దోమకాటుకు గురయిన వారికి మందులు పంపిణీ చేశారు. మీరు మా గిరిజన తాండాలకు వచ్చేటప్పుడు ఇటువంటి కాగితాలతో కాకుండా, వారి భాషలలో కళా బృందాలను పంపించి, వారికి అర్థమయ్యే భాషలలో గిరిజన, గోండు భాషను, లంబాడా తండాలలో లంబాడా భాషను మాట్లాడేవిధంగా, వారికి అవగాహన కల్పించి, ఏ కాలాలలోనైనా కలెక్టర్లతో మాట్లాడి ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, ఆ గిరిజన ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి తోడ్పాటు అందించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. టి. రాజయ్య: అధ్యక్షా, అందుకనే నేను ఇంతకుముందు చాలా ఎలాబరేట్‌గా జవాబు చెప్పాను. గౌరవసభ్యులకు కావాలంటే ఇంకా చెపుతాను. అధ్యక్షా, విశ్వ జ్వరాల మీద అవగాహన కల్పించినట్లయితే దాదాపు 70 శాతం వరకు మరణాలను పూర్తిగా తగ్గించవచ్చు అనేది నా వ్యక్తిగత అభిప్రాయమే కాకుండా, నేను వృత్తిరీత్యా డాక్టరుని కాబట్టి చెపుతున్నాను. గిరిజన ప్రాంతాలలో ప్రత్యక్షంగా చూడాలనే ఉద్దేశ్యంతో రాములు నాయక్ గారు చెప్పినట్లు ఆ ప్రాంతాలలోని ప్రజలకు వారి భాషలో అర్థమయ్యే విధంగా బృందాలతో వారి భాషలలోనే వారికి అర్థమయ్యేటట్టు, ప్రొద్దున దాకా ఈగలతో, రాత్రికి దోమలతో సంసారం చేయడం వలనే ఈ విషజ్వరాలు, అంటువ్యాధులు రావడం జరుగుతోంది. ఈగలకు, దోమలకు దూరంగా ఉండాలని వారి కాన్సెప్ట్‌లోనే వారి గోండు, గిరిజన, చెంచు, లంబాడీలకు లంబాడీ భాషలలోనే వారందరికీ అర్థమయ్యేటట్లు చెప్పి, వారికి అవగాహన కలిగిస్తూ, వారి జబ్బులు రాకుండా, వారి ప్రాంతాలను వారు శుభ్రం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఎవేర్‌నెస్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే దోమలను, ఈగలను దూరం చేయడం కోసం, ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేసుకోవడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మాకు సమాధానం చెప్పకపోయినా, ఆయన నోట్ చేసుకున్నా సరే, తమ ద్వారా ఒక విషయం మనవిచేసేదేమిటంటే, వాస్తవంగా జిల్లా హెడ్‌క్వార్టర్లలోనే డెంగ్యూ టెస్టు చేయడం కోసం పరికరాలు లేవు. తండాలలో ఈ టెస్టు పరికరాలు ఉన్నాయో, లేవో తెలియదు కానీ, జిల్లా హెడ్‌క్వార్టర్లలోనైనా తక్షణమే డెంగ్యూకు సంబంధించిన టెస్టులు చేసి, వారికి రిపోర్టులు ఇస్తే ప్లేట్‌లెట్ కౌంట్లు ఎక్కువయిపోయి, మరియు కావలసిన దానికన్నా తక్కువయిపోయి చాలామంది ప్రజలు చనిపోతున్నారు.

డా. టి. రాజయ్య: అధ్యక్షా, డెంగ్యూ ఫీవర్‌లో ప్లేట్‌లెట్ కౌంట్లు తగ్గే మాట వాస్తవం. కానీ, అన్నీ ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడం వలన అది డెంగ్యూ ఫీవరే కాదు. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఎలీజా టేస్టు చేయడానికి అవకాశం ఉంది. పెద్దలు కేసిఆర్‌గారి సహకారంతో సుమారు రూ.7 1/2 కోట్లు ఖర్చు పెట్టి, ప్లేట్ లెట్ సెపరేషన్ మిషన్ కోసం వారి దృష్టికి తీసుకువెళ్ళగానే, ఆఘమేఘాల మీద 24 గంటలు దాటకముందే అందుకోసం నిధులు మంజూరు చేయడమే కాకుండా, నిజామాబాద్, ఆదిలాబాద్‌లలో ప్లేట్‌లెట్ సెపరేట్ మిషన్‌ను కూడా పెట్టడం జరిగింది. కేవలం ప్రజలలో భయభ్రాంతులను దూరం చేయడం కోసం అన్ని జిల్లా కేంద్రాలలో పరీక్షలు చేస్తున్నారు. అన్ని జిల్లాలలో ప్లేట్‌లెట్ ఇన్‌ఫ్యూషన్ ఎక్కించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## రాష్ట్రంలో అటవీ సంపద మెరుగుదల

ప్రశ్న నెం.97 (44)

సర్వశ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన అటవీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) దాదాపు అన్ని జిల్లాలలోనూ అటవీ విస్తీర్ణం సగటు కంటే తక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) దశాబ్దాల కాలంగా ఎలాంటి మొక్కల పెంపకం కార్యకలాపాన్ని చేపట్టకపోవడం వల్ల అత్యధిక అటవీ భూములు బంజరు భూములుగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఇ) అటవీ విస్తీర్ణాన్ని మెరుగుపర్చడానికి రాష్ట్రమంతటా ముమ్మర మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా, యువతకు, ఎన్‌జిఓలకు ప్రమేయం కల్పించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను పాటించే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా;

(ఈ) అయితే, బడ్జెటు కేటాయింపుతోపాటు వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):– (అ) అవునండీ. ఆదిలాబాదు, వరంగల్లు, ఖమ్మం జిల్లాలలో మినహా.

(ఆ) లేదండీ.

(ఇ) అవునండీ, తెలంగాణకు హరితహారం కార్యక్రమం క్రింద, తెలంగాణ రాష్ట్రంలో ముమ్మర మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రతిపాదించడమయింది.

(ఈ) 2014-15 బడ్జెటు అంచనాలలో రూ.300.00 కోట్ల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది. దరిమిలా, వాటి లభ్యతనుబట్టి ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నుండి వచ్చే నిధులను కూడా వినియోగించడమవుతుంది.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, చాలా సంతోషం. గౌరవ మంత్రివర్యులు ఈ హరిత హారం పైన నేను వేసిన ప్రశ్నకు పెద్దఎత్తున ఈ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.300కోట్లు కేటాయిస్తూ, ఎన్ఆర్ఇజీఎస్ ద్వారా వచ్చే నిధులను కూడా వినియోగిస్తామని చెప్పడం సంతోషదాయకం. ప్రధానంగా గత సంవత్సరముల నుంచి ఈ అడవుల సంరక్షణ లేకపోవడం వలన వాటిని నరుకుతూ పోవడం వలన ప్రస్తుతం వర్షపాతం లేదు. అందుకే ఒకసారి చూస్తే, హైదరాబాదు తప్ప, మిగిలిన 9 జిల్లాలలో ప్రధానంగా వరంగల్‌లోని ఏటూరు నాగారం, ఖమ్మం జిల్లాలలో దట్టమైన అటవీ ప్రాంతంలో మాత్రమే అధికంగా వర్షాలు పడుతున్నాయి తప్ప, మిగిలిన ప్రాంతాలలో వర్షాలు పడడం లేదు. మన ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్‌గారు పెద్దఎత్తున హరిత హారం కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ యొక్క చెట్లను పెంచితే, అన్ని జిల్లాలలో సగటున వర్షపాతం మెరుగయ్యే సూచనలు కనిపిస్తాయి. కాబట్టి, ఈ యొక్క హరిత హారాన్ని మరింతగా ఉధృతం చేయాలని కోరుతున్నాను. అలాగే, యూత్, ఎన్‌జీఓల ద్వారా పెద్దఎత్తున ఈ కార్యక్రమాన్ని తీసుకుని, ఒక్కొక్క నియోజకవర్గానికి, సుమారు 40 లక్షల మొక్కలు నాటాలనేది బృహత్తరమైన కార్యక్రమం. అలాగే 3,600 నర్సరీలు కూడా పెడతామని అంటున్నారు. ఆ రకంగా చేసినప్పుడు వీటిని ఉపయోగించుకోవడానికి ఈ యూత్‌కి, ఎన్‌జీఓలకి పార్టిసిపేషన్ ఇస్తున్నారా అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే ప్రధానంగా ఫారెస్ట్ కాలేజీని, విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం సంతోషదాయకమని తెలియజేస్తూ, ఈ యూత్ ఎన్‌జీఓలకి వీటిల్లో ఏమన్నా సౌలభ్యం కల్పిస్తున్నారా అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, తెలంగాణా రాష్ట్రంలో ప్రప్రథమంగా రాష్ట్రం ఏర్పడగానే వర్షాలు బాగా పడి, పంటలు బాగా పండుతాయనే ఆశ ఉండేది. కానీ, దురదృష్టం ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడం చాలా ఇబ్బంది కలిగింది. అందుకే రాష్ట్రప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి, అడవులను పెంచాలనే సంకల్పంతో బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. అసలు రాష్ట్రప్రభుత్వ అటవీ భూములలో చెట్ల పెంపకం జరుగుతోందా? నాకు తెలిసినంతవరకూ ప్రభుత్వ అటవీ భూమి మా ప్రాంతంలో పుష్కలంగా ఉంది. కానీ, ఒక్క మొక్క కూడా ఇంతవరకూ నాటలేదు. ఇప్పటికైనా మా గ్రామం కరీంనగర్ జిల్లా, కోహెడా మండలం, పోరెడ్డిపల్లి గ్రామంలో అటవీ భూములు ఉన్నాయి. నేనే పట్టుబట్టి, ప్రభుత్వ భూములు, అటవీ భూములు ఏమిటనేవి సర్వే చేయించి, ఫారెస్ట్ లాండ్‌ని గుర్తించాము. కాబట్టి, కనీసం ఇప్పుడైనా ఈ ప్రభుత్వం ఆ అటవీ భూములలో తప్పకుండా మొక్కల పెంపకం ఏర్పాటు చేసే కార్యక్రమం ఉంటుందా? గతంలో పాఠశాలల్లో, కళాశాలల్లో స్వచ్ఛందంగా మొక్కలు తీసుకువచ్చి నాటే కార్యక్రమం ఉంటూ ఉండేది. ప్రస్తుతం ఆ పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ మొక్కలు నాటడానికి ప్రభుత్వం ఏమైనా చేయూతనిస్తుందా? ఎందుకంటే, మా ప్రభుత్వ పాఠశాలల్లో పుష్కలంగా స్థలం ఉంది. ఆ గ్రౌండ్ చుట్టూ మొక్కలు పెట్టినా, అవి బాగా పెరిగే అవకాశం ఉంది. అటువంటి వాటికి ప్రభుత్వం ఏమైనా చేయూతనిస్తుందా? వర్షాలు అధికంగా పడుతూనే మొక్కలు బాగా దొరకవు. కాబట్టి, మొక్కలు పెంచే కార్యక్రమంలో ఎంత వయస్సు గల మొక్కలు ఏ ఏ నర్సరీలలో ఎన్ని ఉన్నాయి? అటువంటి నర్సరీల పెంపకం జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా జరుగుతుందా? కాబట్టి, వీటికి సంబంధించి స్పష్టమైన సమాధానం మా అటవీ శాఖ మంత్రిగారు ఇస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ, అన్ని జిల్లాలలో అటవీ శాతం సగటు కంటే తక్కువేనా అంటే, అవునని చెప్పారు. గత 30 సంవత్సరములుగా ఈ రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వాలు ఫారెస్ట్ డిపార్టుమెంటు, సోషల్‌ఫారెస్ట్ డిపార్టుమెంటు, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, వనసంరక్షణ సమితి, ఈ విధంగా పేర్లు ఏవైతేనేమి రకరకాలైనటువంటివాటి ద్వారా అటవీ అభివృద్ధికి రకరకాల స్కీములు రావడం జరిగింది. గత 30 సంవత్సరాలుగా, ఇన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కూడా గతంలో ఉన్న అటవీ సంపద కంటే, ఇప్పుడు ఇంకా బాగా అటవీ సంపద తగ్గిందనేది వాస్తవమా, కాదా? ఒకవేళ తగ్గితే ఎందుకు తగ్గింది? దాదాపు 30 సంవత్సరముల నుంచి వివిధ స్వచ్ఛంధ సంస్థల ద్వారా వివిధ మొక్కలను నాటుతున్నా, ఎందుకు మనం అభివృద్ధి సాధించలేకపోయాం అనే దానిమీద, వాటి కారణాల మీద మీరు ఏమన్నా స్టడీ చేశారా? రానున్న రోజులలో మనం మళ్ళీ క్రొత్త పథకాలతో వచ్చినా, ఆ స్థాయికి చేరగలుగుతామనే విశ్వాసం ఉందా? హైదరాబాదు చుట్టుప్రక్కల గానీ, ఇంతకుముందు

గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఒకప్పుడు తెలంగాణా జిల్లాలలోనే కాకుండా వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలంటే అడవులకు సుప్రసిద్ధమైనటువంటి ప్రాంతాలు. దేశం మొత్తానికి కూడా ఈ అడవులనుంచే టేకు సరఫరా అయ్యేది. కానీ, ఈనాడు ఈ ప్రాంతాలలో విలువైన కలప లభ్యం కాకుండా వాటిని నరికివేయడం జరిగింది. మళ్ళీ ఈ రోజున మనం కూడా ఎర్ర చందనం పెంచుకోవడానికి అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ కూడా కొన్ని అడవులలో ఆ ఎర్రచందనం మొక్కలు నాటితే, రాబోయే తరాలకు మంచి వన సంపద దక్కే అవకాశం ఉంది. కాబట్టి, వీటన్నింటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని, రాబోయే రోజులలో ఆయా మొక్కలను భవిష్యత్తుకు సరిపోయే విధంగా పెంచుతూ మరియు ఆర్థికపరంగా వెసులుబాటు కల్పించే అవకాశం ఉండాలని కోరుతూ, వీటి గురించి గౌరవ మంత్రిగారు తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, re-inventing Telangana అని నినాదం ఇచ్చారు. చెట్లు పెంచడం మంచి ఉద్దేశ్యమే కానీ, చెట్ల పెంపకం అడవుల పునరుద్ధరణకు పరిష్కారం కాదు. ఎందుకంటే, నేచరల్ ఫారెస్ట్ వేరు, సోషల్ ఫారెస్టు వేరు. అందువల్ల ఫారెస్ట్ డిపార్టుమెంటు కేసీఆర్ గారు ఇచ్చిన re-inventing Telangana అనే కార్యక్రమం ద్వారా మరియు ఇరిగేషన్‌లో చేస్తున్నారో, వాటి ద్వారా అడవులు నాశనం అవడానికి కారణం అవుతున్న సోషియో ఎకనామిక్ కండీషన్లు ఏమిటి? ఏ కారణాల వల్ల, ఏ పరిస్థితుల వల్ల అడవులు నాశనం అవుతున్నాయో గుర్తించితే, ఆటోమేటిక్‌గా ఆ అడవులు పునరుద్ధరించబడతాయి. Nature has its own capacity to regenerate. అందుకోసం ఆ అడవులను పెంచేందుకోసం మీరు తగిన చర్యలు తీసుకోండి. లేకపోతే, మీరు ఇన్ని కోట్లు ఖర్చు పెట్టి, చెట్లు పెంచుతారు, మరొక 10 సంవత్సరముల తరువాత ఆ చెట్లు తిరిగి కనిపించవు. అందువల్ల ఇందులో కూడా మీరు re-inventing చేయబోతున్నారా అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలోని బోడు భూములకు అటవీ హక్కుల చట్టం వచ్చిన తరువాత ఆ భూములకు కూడా పట్టాలు ఇచ్చే కార్యక్రమం బహుశా కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. కానీ, ప్రస్తుతం అవి ఆగాయి. కానీ, వాటిని కొంతమంది కాంట్రాక్టర్లు అడ్డం పెట్టుకుని, గిరిజనుల ద్వారా ఈ బోడు భూములలో ఉన్న ఫారెస్టును కొట్టేసి, ఆ ఫారెస్ట్‌కు సంబంధించిన సంపదను అమ్ముకోవడం వలన ప్రధానంగా అటవీ సంపద తగ్గిపోయింది. ఈ అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు భూములు ఇవ్వాలి గానీ, ఫారెస్ట్ కొట్టుకోవడానికి భూములు ఇచ్చే కార్యక్రమాన్ని కంట్రోల్ చేయకపోతే, వీటిని మనం ఆపలేము. మొన్నీమధ్య వీటికి అనుబంధంగా చత్తీస్‌ఘడ్ నుంచి ఇక్కడకు వచ్చినటువంటి కోయలు ఎవరైతే ఉన్నారో, మన ఫారెస్ట్‌లో మన మండలాలకు, గ్రామాలకు సుమారు 25–30 కి.మీ.ల దూరంలో వారు నివాసాలు ఏర్పాటు చేసుకుని, ఫారెస్ట్ కొట్టే కార్యక్రమాలు తీసుకుంటున్నారు. వీటి మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వం హరిత హారం ద్వారా తీసుకున్న కార్యక్రమంలో అందరినీ భాగస్వాములను చేసి, ప్రతి ఇంటిముందు చెట్లు పెంచే కార్యక్రమం చేపట్టాలని, బహుళ అంతస్థుల భవనాలకు కూడా పర్మిషన్లు ఇచ్చేటప్పుడే వారికి ఇన్ని చెట్లు నాటాలనే నిబంధనలు పెట్టి, అవి ఖచ్చితంగా అమలయ్యేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు రావడానికి ఆస్కారం ఉంటుందని, ఆ దిశగా తగిన ఆలోచనలు చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకరు : (నామినేటెడ్) అధ్యక్షా, అటవుల పెంపకానికి సంబంధించి పూర్వపు వైభవం తీసుకురావడానికి ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలకు ముఖ్య మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇక్కడి సుమారు 50 కి.మీ. దూరంలో మా ఊరు సంస్థాన్‌నారాయణపూర్ ఉంది. దానిని ఆనుకునే, రాచకొండ గుట్టలు ఉంటాయి. వందకు వంద శాతం వేరే కారణాల వలన ఉన్న అడవి అంతా పోయింది. అయితే, గతంలో ఆ అడవి మీద దాదాపు నల్గొండ, రంగారెడ్డి జిల్లాల సరిహద్దులలో నివసించే వారు ఎక్కువగా బెస్త, బోయ, బంటు, లంబాడాలు మొదలైన వారు ఎక్కువగా వాటి మీద ఆధారపడి బ్రతికేవారు. అక్కడ కుంకుడుకాయలు, సీతాఫలాలు మొదలైన పండ్లచెట్లతో కూడుకున్న అటవీ ప్రాంత మొక్కలు అధికంగా ఉండేవి. ఈ రోజు హైదరాబాదు నుంచి సీతాఫలాలు కొనుక్కుని ఊరుకు వెడుతున్నాం. అయితే, ప్రభుత్వం అడవులలోని మొక్కల పెంపకం కోసం ఏ ఏ రకాల మొక్కల, పండ్ల చెట్లను ప్రతిపాదించిన కార్యక్రమం ఏదైతే ఉందో, అందుకు సంబంధించి గతంలో ఏవైతే మొక్కలు పెంచారో, తిరిగి వాటిని పెంచే ఆలోచన ఉందా, లేదా? అడవిని పెంచాలనే దానిలో ప్రభుత్వ ఆలోచనా విధానం ఏమిటో తెలియజేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, మన ప్రభుత్వం సుమారు 230కోట్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు, చాలా

సంతోషం. ఇప్పుడు క్రొత్త మొక్కలను నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించడం దానికంటే చాలా ప్రాముఖ్యత కలిగింది. అన్ని పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఆయా సిబ్బందికి బాధ్యత పెట్టి, ఇన్ని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే విధివిధానాలను కేటాయించడం, ప్రతి ఇంటికి మీకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే, మీకు ఖచ్చితంగా ఇన్ని చెట్లు ఇస్తున్నాము, వాటిని తప్పనిసరిగా సంరక్షించాలనే నిబంధన ఉంటే బాగుంటుంది. అలాగే ఇది వర్షపాతానికి ఎంత ముఖ్యమో, వాతావరణ కాలుష్య నివారణకు కూడా అంతే ప్రాముఖ్యత కలది. చెట్లు నాటడం ఎంత ముఖ్యమో, ఉన్న చెట్లను నరకకుండా తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్: అధ్యక్షా, ప్రభుత్వం లక్షల చెట్లు పెట్టాలనే ఆలోచన చాలా గొప్పది. ఎందుకంటే, సిద్ధిపేటలో నేను కౌన్సిలర్‌గా 1980వ సంవత్సరంలోను, ఆ తరువాత 1985లో ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు అక్కడ ఎంఎల్ఏగా ఉన్నప్పుడు సిద్ధిపేటలో వేల చెట్లు ఆనాడే నాటడం జరిగింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమం చాలా మంచిది. కానీ, కోట్ల చెట్లు పెడతామని ఆలోచిస్తుంటే, మరొక వైపు లక్షల చెట్లు నరుకుతున్నారు. ఈ రోజున నగరం చుట్టుప్రక్కల ఉప్పల్, నయాపూల్ మొదలైన ప్రాంతాలలో వేల, లక్షల చెట్లు నరుకుతూ కట్టెల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. ఎందుకు చెపుతున్నానంటే, నాకు కూడా సిద్ధిపేటలో కట్టెల వ్యాపారం ఉండేది. అది ఇప్పుడు నాకు బాధ కలుగుతోంది. ఆ చెట్లు నరికితే ఎంత నష్టమువుతోందో, ఎందుకంటే, మనం కోట్లలో చెట్లు పెడితే, వానలు పడకపోతే, ఈ రోజు కరువు ఏదైతే వస్తుందో, ఆ చెట్లను కాపాడేందుకు ఒక పోలీసును, ఒక విజిలెన్సును అప్పచెప్పాలని కోరుతున్నాను. అలాగే రాను రాను చింతచెట్లు, మామిడిచెట్లు, మొదలైన చెట్లు ఎంతో అవసరం. కాబట్టి, ఆయా చెట్లనన్నింటిని కాపాడవలసినవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తూ, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

11.20 ఉ. శ్రీ ఎం.రంగారెడ్డి : మా జిల్లాలో వేరే ప్రాబ్లం ఉంది అధ్యక్షా. ఫారెస్ట్ ఏరియా చుట్టుపక్కల వాల్స్ కడుతున్నారు. కాని లిమిటెడ్ ఏరియాలోనే నిర్మించారు. ఎందుకంటే ఇవి చాలా విలువైన భూములు. 50 కి.మి. వరకు ఏదైతే ఫారెస్ట్ ఏరియా ఉన్నదో దానికి మొత్తం ఏరియాకి కాంపౌండ్‌వాల్ కట్టే విధానం ఏమైనా ఉన్నదా? కొన్ని ఏరియాస్‌లోనే కట్టే విధానం ఉన్నదా? మొత్తం ప్రాంతానికి ప్రహరీ గోడలు నిర్మించే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ కె.యాదవరెడ్డి: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఇది అనుబంధం కాదు. ఒక క్లారిఫికేషన్ కావాలి . మీరు ఆదేశించినప్పటికీ పేరు లేనివాళ్లు ఒక పదివంది మాట్లాడుతామంటున్నారు. కాబట్టి తొందరగా రూల్స్ కమిటీని వేసే ప్రతిపాదన ఉందా? మంత్రులకుగాని, గౌరవసభ్యులకుగాని కొన్ని నిబంధనలు, త్వరగా నిర్ణియిస్తే తప్ప, ప్రశ్నలు పూర్తికావు. కాబట్టి రూల్స్ కమిటీని తొందరలో వేయాలి.

మిస్టర్ ఛైర్మన్: మిమ్మల్ని మీరు కంట్రోల్ చేసుకోలేకపోతే ప్రశ్నలన్నీ పూర్తి అయ్యే దాకా ఈరోజు మిమ్మల్ని కూర్చోబెడతాను.

శ్రీ మహ్మమద్ అలీ షబ్బీర్: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మీ ద్వారా ఫారెస్ట్ మంత్రిగారిని అడిగేదేమంటే రెండు సంవత్సరాల క్రితం నిజామాబాద్ జిల్లా, దర్పల్లి మండలం నల్లబెల్లి అనే గ్రామంలో ఒక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌ని చంపడం జరిగింది. అతను చాలా మంచి అధికారి. మన ఫారెస్టును రక్షించాలనే ఉద్దేశంతో అక్కడకు వెళ్లాక అతనిమీద దాడి జరిగింది. అప్పుడు ఏ ప్రభుత్వం ఉన్నా, ప్రభుత్వమే అది కాంగ్రెసు ఉన్నా, టిఆర్ఎస్ ఉన్నా అది ప్రభుత్వమే. కనుక, అప్పుడున్న ప్రభుత్వం ఒక హామీని ఇచ్చింది. అవసరమైతే వారికి తుపాకులుగాని, రక్షణకోసం ఇతర ఆయుధాలు ఇవ్వడానికి ఉన్నారు. సిద్ధం అని ఒక హామీని ఇచ్చింది. ప్రస్తుతం అటవీశాఖలో సిబ్బంది చాలా తక్కువగా ఫ్యూచర్‌కి ఈ డిపార్ట్‌మెంటు చాలా అవసరం .

ان کو ہتھیار بھی دینے کے لئے تیار ہیں۔

అమ్మో చౌకీదార్‌సాబ్ వస్తున్నాడు

انسان کے لئے جیسے ہوا کی ضرورت ہے، تو آنے والے دنوں میں جنگل کی بھی ویسے ہی ضرورت ہے۔ جنگل نہ ہونے کی وجہ سے بارش نہیں ہوئی۔ صاحب! جنگل کے بارے میں کہنا یہی ہے کہ جیسے پانی ضروری ہے، ویسے ہی جنگل بھی اتنا ہی ضروری ہے۔ آج جنگل ختم ہوتے جا رہے ہیں۔ جس کی وجہ سے اس سال مانسون نہیں ہوا، اس کی بھی ایک وجہ ہے، اور دن بہ دن اکسیجن کم ہوتا جا رہا ہے، انسان کی صحت خراب ہوتی جا رہی ہے۔ اس کے لئے ضروری ہے کہ Forest Department تحفظ کرنے کے لئے قانون کے ساتھ ساتھ نیچے کے لیول سے لے کر ان کے اسٹاف کو بڑھائے۔ ایک زمانہ میں جب ہم بچپن میں تھے، آپ بھی تھے، جب سب چھوٹے تھے، معلوم ہے، جب صرف جنگل کے چوکیدار آ رہے ہیں بولے تو بڑے سے بڑے لوگ ڈرتے تھے، چوکیدار کا کانسٹیبل سے بھی کم پوسٹ تھا، مگر گاؤں میں چوکیدار صاحب آ رہے ہیں بولے تو پورا گاؤں alert ہو جاتا تھا، تو وہ چوکیدار کا ڈر تھا، بغیر لٹ، لکڑی کے پورا جنگل ڈرتا تھا، پورا گاؤں ڈرتا تھا۔ اس طریقہ سے آپ ایک ایسا صوبہ دار لائیے جس سے اسٹاف میں confidence پیدا ہو۔ ان کے لئے previous Government بھروسہ دلائی تھی، کیا آپ لوگ protection کے لئے ان کو ہتھیار دیں گے؟ کیا وہ ان کو ہتھیار دے رہیں ہیں، میں منسٹر صاحب سے آپ کے ذریعہ پوچھ رہا ہوں۔

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ఇది స్పెసిఫిక్. ఫారెస్ట్ మినిస్టర్‌గారు ఇక్కడ ఉన్నారు కాబట్టి చెబుతున్నాను. దర్పల్లి మండలంలో, లింగాపూర్ విలేజిలో, దాదాపు 200-300 ఎకరాల రిజర్వుఫారెస్టుని ఒకరిద్దరు వ్యక్తులు పట్టాలు చేసి ఎంఆర్‌వోతో లాలూచి పడి అమ్మేసుకున్నారు. దీనిపై మంత్రిగారు తక్షణ చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ నాగుర్రి రాజలింగం : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రిగారు మనందరికంటే ముందరే వాతావరణ సమతౌల్యం కొరకు చాలా ఆలోచించి వనసంరక్షణ అవసరం మరియు చెట్ల పెంపకం కొరకు ప్రతి నియోజకవర్గానికి రూ. 40 లక్షలు మొక్కలు రాష్ట్రంలో 32 కోట్ల మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టినందుకు వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దీనికి తోడు వనసంపదని కొల్లగొట్టే కార్యక్రమం కొంతమంది చేస్తున్నారు. గ్యాస్‌పొయ్యిలు వచ్చాయి కాబట్టి గ్రామాల్లో వంటచెరుకు వినియోగం తగ్గింది, అయినా కూడా విపరీతంగా వనం తరిగిపోతుంది. అలాగే అటవీశాఖ ద్వారా రంపపు మిల్లుల కార్యక్రమం మీద ఏమైనా అజమాయిషి ఉన్నదా, హద్దుపద్దు లేకుండా పర్మిషన్లు ఇచ్చుట ఆగిఉంటే ఈ వనసంరక్షణ సురక్షితంగా ఉంటుంది. దీనికి నియమనిబంధనలు ఏమైనా రూపొందిస్తున్నారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఆ మిల్లుల మీద నిషేధం ఉందా, అలాగే ఏ రకం చెట్లనికొట్టకూడదు అనే విషయంలో నిబంధనలు ఏమైనా ఉన్నాయా ?

శ్రీ జోగురామన్న : (ఆదిలాబాద్) అధ్యక్షా, గౌరవసభ్యులందరు కూడా ఈరోజు ఫారెస్టు గురించి ప్రశ్నలు లేవనెత్తడం జరిగింది. ఈ రోజు సమాజం అంతా, మానవులుగాని, జంతువులుగాని, పక్షులుగాని, ఫారెస్టు ఉంటేనే, చెట్ల ద్వారానే ఆక్సిజన్ వస్తుంది కాబట్టి , పర్యావరణాన్ని, పచ్చదనాన్ని కాపాడాలని చెప్పి ప్రభుత్వం ఒక అకుంఠిత దీక్షతో, గౌరవముఖ్యమంత్రి శ్రీ కే.చంద్రశేఖరరావుగారు ఒకమంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ రోజు మన రాష్ట్రంలో రాబోయే మూడు సంవత్సరాలలో 230 కోట్ల మొక్కలు నాటాలని, ప్రతి సంవత్సరానికి ఒక్కో నియోజకవర్గంలో 40 లక్షల మొక్కలు నాటే ఒకకార్యక్రమాన్ని వచ్చే జూలైనుండి ప్రారంభిస్తున్నాము. దీనిలో ఎన్‌జివోలు, యువకులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు అందర్నీ భాగస్వాములుగా చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. మొక్కలు నాటడమేకాదు, వాటిని రక్షించాలని గౌరవసభ్యులు సూచిస్తూ ఉన్నారు. ఈసారి గతంలోలేని విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపడతాము. గతంలో దీని కోసం 59 కోట్లరూపాయలు బడ్జెటులో కేటాయిస్తే, ఈ సంవత్సరం మొట్టమొదటిసారిగా 300 కోట్లరూపాయలతో ఒక ప్రణాళికను తయారుచేసుకున్నాం. దాంతోపాటు ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద వచ్చే 300 కోట్ల రూపాయలు, మొత్తం దాదాపు 600 కోట్లరూపాయలతో పథకం సిద్ధం చేసుకున్నాం. దానిని తప్పకుండా, ప్రతిసంవత్సరం అమలుచేస్తాం. గౌరవసభ్యులు సూచించినట్లు 3 సంవత్సరములలో ఒక కోటి, ఇరవై లక్షల మొక్కలు నాటాలంటే అదొక పెద్ద కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు, కలెక్టర్లు, జిన్నింగ్ ఫ్యాక్టరీలకి ఆదేశాలు ఇచ్చాము. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న సంస్థలు, ఎక్కడైతే ఖాళీ స్థలాలు ఉన్నాయో ఒక నివేదిక తెప్పించి ఈ కార్యక్రమం అమలుజరుపుతాం. దీనికి ప్రభుత్వం తగు ప్రణాళికలు తయారుచేస్తోంది. ఈ విధంగా వచ్చే మూడు సంవత్సరాల కాలంలో ఫారెస్టు ఎక్కడైతే నశించిపోయిందో అక్కడ కూడా అభివృద్ధి జరిగేలా వందకోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు తయారుచేసుకున్నాం. గౌరవసభ్యుడు శ్రీసుధాకరరెడ్డిగారు అడిగిన అనుబంధ ప్రశ్న గురించి స్మగ్లర్స్‌వల్ల నశించిపోయిన ఫారెస్టుని ప్లాంటేషన్ చేసి కాపాడుకునే అవకాశం వుంది. గౌరవసభ్యుడు శ్రీ భానుప్రసాద్‌గారు చెప్పినట్లు నాటిన మొక్కలను రక్షించే విషయంలో ప్రభుత్వాలు ఎందుకు విఫలమయ్యాయి అనే విషయం కాకుండా, ఈసారి మాత్రం ఈ కార్యక్రమంలో అందరూ తప్పకుండా భాగస్వాములు అవుతారనిఆశిస్తున్నాను. గౌరవ సభ్యుడు డా.నాగేశ్వర్‌గారు సూచించిన ప్రకారం 230 కోట్ల మొక్కలను నాటడమే కాకుండా, దానికి అనుకున్న బడ్జెటుని ఇచ్చి, దాంతోపాటు స్టాఫ్‌ని కూడా సమకూర్చడం జరుగుతుంది. ఈ రోజు ఫారెస్టు డిపార్టుమెంటలో ఉన్న మొత్తం 5267 పోస్టులలో, 2467 మంది పనిచేస్తుండగా, ఖాళీగా ఉన్న 2766 పోస్టులు భర్తీ చేయడంకోసం కొత్త రిక్రూట్‌మెంటు చేపట్టడం జరుగుతుంది. ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టినప్పుడు, సిబ్బందిలేకపోతే అడవిని కాపాడలేకపోవడమేకాదు, పనులు కూడా జరగవు. అదేకాకుండా, ఈ రోజు మన గౌరవసభ్యులు అడిగినట్లు ఒక్క టేకు అనే కాకుండా యూకలిప్టస్, బేంబూ, సుబాబుల్ , ఎర్రచందనం, మద్ది, పళ్ల,ఫలాల చెట్లు అడగడం జరిగింది. మారేడు, నేరేడు,కానుగ, వేప ఇటువంటి మొక్కలన్నీ నర్సరీలో పెంచడం జరుగుతుంది రాష్ట్రంలో ఇంతపెద్దప్రణాళిక తయారుచేసుకుంటున్నప్పుడు, జిల్లాలవారీగా నర్సరీలు ఇప్పటికే ఎంచుకోవడం జరిగింది. నలభై కోట్ల పదమూడు లక్షల మొక్కలు రాష్ట్రంలో ఉన్న నర్సరీలకు డిఆర్‌డిఏ లాంటి ప్రభుత్వ శాఖలద్వారా సెలక్షన్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు అలీ షబ్బీర్ గారు చెప్పినట్లు, అటవీశాఖ సిబ్బందికి ఆయుధాలు సమకూర్చడం గురించి, నిజామాబాద్, దర్పల్లిలో రేంజర్ గంగయ్య 2013 లో చనిపోవడం

జరిగింది. పోలీసు వ్యవస్థలో మాదిరిగానే అటవీ శాఖ సిబ్బందికి ఆయుధాలు కూడా ఇవ్వడం జరుగుతుంది

అటవీశాఖ సిబ్బంది స్మగ్లర్స్ మరియు నక్సలైట్ల దాడిలో మరణించడం చూస్తున్నాం . ఈ సమస్యని గౌరవముఖ్యమంత్రిగారితో చర్చించడం జరిగింది వారు కూడా సానుకూలంగా స్పందించారు. గౌరవసభ్యుడు నర్సారెడ్డిగారుచెప్పిన దర్పల్లి మండలంలో అటవీశాఖ ఉద్యోగి చనిపోయిన విషయం నోట్‌చేసుకోవడం జరిగింది. ఈ విషయమై అధికారులతో చర్చించి, రాతపూర్వక జవాబు పంపడం జరుగుతుంది . సభ్యులందరికి ఒకటే మనవి. చట్టాలలో ఎన్ని మార్పులు చేసినా, మెషన్స్ ఇచ్చినా, వెహికల్స్ ఇచ్చినా, మనం అందరం కూడా భాగస్వాములమయితేనే, సమిష్టి భాధ్యత వహిస్తేనే ఏ కార్యక్రమమైనా విజయవంతమవుతుంది. గౌరవసభ్యుడు శ్రీలక్ష్మి నారాయణగారు అడిగినట్లు ROFR భూముల పట్టాల గురించి గతప్రభుత్వం చేపట్టింది ఆల్‌పార్టీస్ మీటింగు ఏర్పాటుచేసి, సమస్యలని పరిష్కరిస్తామని మీద్వారా తెలియచేస్తున్నాను. అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి, సభ్యులందరి సలహ తీసుకున్నమీదటనే ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రోజురోజుకి చెట్లు నరుక్కుంటూపోతున్నారు. అది ఒక్కరితో సాధ్యమయ్యేదికాదు గౌరవసభ్యులు సామిల్సుగురించి అడిగారు. కొత్తవాటికి పర్మిషన్సు ఇవ్వడంలేదు ఈ కొత్త ప్రభుత్వంలో ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు ఎందుకంటే అధికారులని పంపించి, పరిస్థితులు తెలుసుకున్నాకనే, అది అక్కడ అవసరం అనుకుంటేనే పర్మిషను ఇవ్వాలనుకుంటున్నాం. గ్రామాలలో వడ్రంగి వంటి వృత్తిపనులవారు ఉన్నారు వారు అప్పటి గ్రామపంచాయతి లైసెన్సులతో పనులు చేసుకుంటున్నారు. ఈ ప్రభుత్వం ఒక సరిఅయిన విధానం తయారుచేసుకుని, ఆ వృత్తి పనుల వారిని కూడా కాపాడాలని, వారికి పనులు కల్పించాలనే ఉద్దేశం ఉంది కాబట్టి ఒక నిర్ణయం తీసుకుంటుంది. పారెస్టు బౌండరీస్ ఏర్పాటుచేయడం గురించి ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ఈ ప్రభుత్వం ముందుకు పోతావుంది కాబట్టి, మీ అందరి సహకారం కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను .

మిస్టర్ చైర్మన్ : క్వశ్చన్ నెం . 83. సభ్యుడి కోరికమేరకు వాయిదావేయడమైనది .

క్వశ్చన్‌నెం. 204

ప్రశ్న నెం. 204

శ్రీ పూల రవీందర్, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

అ) రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలు రూపొందించాలని ప్రతిపాదించారా :

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

గౌరవ విద్యాశాఖ మంత్రి (శ్రీ.జి.జగదీష్‌రెడ్డి) అ) అవునండి.

ఆ) నియమావళిని ఇప్పటికే రూపొందించడమయింది. ఈ విషయం సుప్రీంకోర్టులో పెండింగులో ఉంది.

శ్రీ జి. జగదీశ్వర్ రెడ్డి : గౌరవసభ్యులు శ్రీ పూల రవీందర్‌గారు ప్రభుత్వ ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు నిబంధనల గురించి ప్రశ్న వేయడం జరిగింది. ప్రతిపాదన ఉన్నదనే విషయాన్ని గౌరవసభ్యులకు తెలియచేస్తూ ఈ ప్రతిపాదన 1998 లోనే ప్రారంభమయినది అప్పటినుండి రకరకాల కోర్టు వ్యాజ్యాలద్వారా ఆ ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే వస్తున్నది. అయితే ఈ మధ్యకాలంలో నేను అన్ని ఉపాధ్యాయ సంఘాలతో ఒకసమావేశం ఏర్పాటుచేయడం జరిగింది.

**11.40 ఉ.** అందరూ కూడా ఒక అంగీకారానికి వచ్చి , కోర్టులో ఉన్న కేసును విత్‌డ్రా చేసుకోవడం ద్వారా ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది. సర్వీసు రూల్స్‌ను పూర్తిగా రూపొందించడం జరిగింది. ఆవిషయం సుప్రీంకోర్టులో ఉంది కాబట్టి ఆ ప్రక్రియ ఆగింది. సాధ్యమైనంత త్వరలో ఆ సమస్య పరిష్కారం చేసి ఏకీకృత సర్వీసు రూల్స్‌ని తీసుకరావడానికి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, ఈ సమస్య గత రెండు దశాబ్దాల నుం। కొనసాగుతోంది. గత ప్రభుత్వాలకు అన్ని ఆర్గనైజేషన్స్ నుంచి ఎమ్మెల్సీలుగా మేము పలు పర్యాయాలు రెప్రజెంట్ చేసినా అది పరిష్కారానికి నోచుకోలేదు. కానీ మా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారిని, అదే విధంగా మా విద్యాశాఖా మంత్రి గారిని కలిసి, ఈ విధంగా మా సమస్య ఉంది, తెలంగాణ రాష్ట్రంలోనైనా దీనికి పరిష్కారం చూడాలని కోరితే, వెంటనే స్పందించి విద్యారంగంలో తెలంగాణా సర్వీసు రూల్స్ రూపొందించాలని, దీన్ని ఒక కొలిక్కి తీసుకురావడానికి వారు ప్రయత్నం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 1998లో 505, 538 జీ.ఓలను జారీ చేసి అడ్‌హాక్ రూల్స్‌ను తీసుకొచ్చి ఆనాడు ప్రమోషన్స్ ఇచ్చిన తర్వాత మన ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం మండల విద్యాధికారుల పోస్టులు 471 ఖాళీలున్నాయి. అదే విధంగా డెప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ పోస్టులు సుమారుగా 46 ఖాళీలున్నాయి. డైట్ లెక్చరర్స్ పోస్టులు కూడా ఉన్నాయి. ఈవిధంగా ఆయా స్థాయిల్లో

ఖాళీలు ఉండడం మూలంగా విద్యావ్యవస్థ గత 14, 15 సంవత్సరాల నుంచి కుంటుపడింది. దీనికి సరైన పరిష్కారం కొరకు మా విజ్ఞప్తి మేరకు మంత్రిగారు వెంటనే స్పందించి, అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేసి ఒక డ్రాఫ్టని కూడా తయారు చేశారు. అందుకు సంతోషం. అయితే ఆ విషయంలో ఆలస్యం జరగకుండా వెంటనే లీగల్ ఒపీనియన్ తీసుకుని, మరొకసారి పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులను, ప్రభుత్వ ఉపాధ్యాయులను కూర్చోబెట్టి, మధ్యే మార్గంగా మండల విద్యాధికారుల పోస్టులా లేక దానికి ప్రత్యామ్నాయంగా మరొక పేరు పెడతారా నిర్ణయం తీసుకుని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక డెప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టును కూడా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రణాళిక తయారు చేయడం చాలా సంతోషకరం. ఈ సమస్యకి ఒక శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, విద్యా రంగంలో ఏర్పడిన స్తంభనకి ఈ సర్వీసు రూల్స్ ఒక కారణం. మంత్రిగారు చెప్పినట్లు ఇది సుదీర్ఘ కాలంగా నడుస్తున్న సమస్య. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు కంబైన్డ్‌గా కామన్ సీనియారిటీని తీసుకుని ప్రమోషన్స్ ఇవ్వాలని చెబుతూ 505, 538 జీఓలను జారీ చేశారు. లోకల్ కేడర్‌లో ఆర్గనైజ్ అయిన కేడర్, కాని కేడర్‌ని కంబైన్డ్ చేయడానికి వీలు లేదని కోర్టులు కొట్టేయడం జరిగింది. తర్వాత ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ని తీసుకొచ్చింది. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ రెండు కేడర్లను రద్దు చేస్తూ, ఇద్దరినీ యూనిఫైడ్ ఉపాధ్యాయులుగా పరిగణించాలని ఆర్డినెన్స్ తీసుకొస్తే, లోకల్ కేడర్‌ని ఆర్గనైజ్ చేసే అథారిటీ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు, కేంద్ర ప్రభుత్వానికి ఉందని ఆ ఆర్డినెన్స్‌ని కూడా కోర్టులు కొట్టేయడం జరిగింది. దాని వల్ల ఈరోజు విద్యా రంగంలో స్థంభన ఏర్పడిన మాట వాస్తవమే. జీ.ఓ. 95, 96ల ప్రకారం ప్రమోషన్స్ ప్రధాన ఉపాధ్యాయుల వరకు వచ్చాయి.

నా రిక్వెస్ట్ ఏమంటే ..యునైటెడ్ ఆంధ్రప్రదేశ్‌లో సుప్రీంకోర్టులో ఉన్న కేసు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మనకి వర్తిస్తుందా? ఈ కేసుని విత్‌డ్రా చేసుకోడానికి కొంచెం ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. కేసుని ఉపాధ్యాయ సంఘాల తరపున వేయలేదు. ఇండివిద్యువల్‌గా కేసు వేశారు. ఇండివిద్యువల్‌గా కేసులు వేసిన వ్యక్తులు రిటైర్ అయ్యారు, వాళ్లు విత్‌డ్రా చేసుకునే పరిస్థితి లేదు. రాష్ట్రవిభజన యాక్ట్‌లో – ఆర్టికల్ 371(డి) రెండు రాష్ట్రాలకు వర్తిస్తుందన్నారు. ఈ ఆర్టికల్‌కి అనుబంధంగా మనం ప్రతి శాఖలోని పోస్టులను ఏవి డిస్ట్రిక్ట్ కేడర్, ఏవి జోనల్ కేడర్, ఏవి స్టేట్ కేడర్ పోస్టులో మనం రివైజ్ చేసుకునే అవకాశం ఉంటుంది. మిగతా డిపార్టుమెంట్లలో యథాతథంగా ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే పర్వాలేదు కానీ మన విద్యా రంగంలో మాత్రం గతంలో లోకల్ కేడర్ ఆర్గనైజ్ చేయబడింది. ఎందుకంటే స్కూల్ అసిస్టెంట్ వరకు డిస్ట్రిక్ట్ కేడర్, ఎంఇఓ, డెప్యూటీ డిఇఓలు జోనల్ కేడర్ క్రింద, డిఇఓలు స్టేట్ కేడర్ క్రింద చేయడం జరిగింది. అందులో ' ప్రభుత్వ ఉపాధ్యాయులు' అని మెన్షన్ చేయడం వల్ల ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆర్టికల్ 371-డికి అనుబంధంగా మన విద్యా శాఖకి సంబంధించి కొత్త రూల్స్ ఫ్రేమ్ చేసుకుని, అందులో పంచాయతీరాజ్ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు అని ఈ రెండింటినీ మెన్షన్ చేసి తాత్కాలికంగా సర్వీసు రూల్స్ తయారు చేసే అధికారం మన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? లేకపోతే కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకుని ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా శాశ్వతంగా పరిష్కారం కనుక్కునే అవకాశం ఉందో లేదో చెప్పాలని కోరుతున్నాను. ఆవిధంగా చేసినట్లయితే ఒక శాశ్వత పరిష్కారం వస్తుందని నా ఆలోచన.

శ్రీ జి. జగదీష్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనలను తప్పకుండా పరిగణ లోకి తీసుకుంటాం. సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యని పరిష్కారం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.256

సర్వశ్రీ కొంపల్లి యాదవరెడ్డి, వి. భూపాల్ రెడ్డి, ఎస్.జగదీశ్వర్ రెడ్డి..ఎమ్మెల్సీలు :- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల కోసం మంజూరైన పక్కా భవనాల వివరాలేమిటి?

ఆ) కొన్ని గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం నాసిరకంగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి(శ్రీ కె.తారక రామారావు): అ) వివిధ గ్రాంటుల క్రింద 1527 గ్రామ పంచాయతీ భవనాలను మంజూరు చేయడమయింది.

ఆ) లేదండీ

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ కె. యాదవరెడ్డిః అధ్యక్షా, గ్రామ పంచాయతీ బిల్డింగుల నిర్మాణానికి కేటాయించిన నిధుల్లో ఏ ఏ వసతులు మినహాయించాలని ప్రభుత్వం ద్వారా ఇంజినీర్లకి ఆదేశాలు ఉన్నాయి? రెండు –

అయితే ఆ మినహాయించిన వసతులు లేకుండా గ్రామ పంచాయతీలు ఎలా పని చేస్తాయి? మూడు – ఈ మినహాయించిన సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా కొత్త పథకం ఉందా? గత ప్రభుత్వంలో మంజూరైన గ్రామ పంచాయతీ బిల్డింగులు టెండర్ ఫైనలైజ్ అయిన తర్వాత నిధులు లేవని వాటి అగ్రిమెంటు ఆగిపోయిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే దానిపైన చర్య ఏమిటి?

చివరగా – ఇది అనుబంధ ప్రశ్న కాదు. ఈ హౌస్‌లో డిమాండ్స్‌పై చర్చ జరిగి, మంత్రులు ఆన్సర్ చేస్తున్నట్లుగా ఉంది ఈ ప్రశ్నోత్తరాల సమయం. దీనిపై దృష్టిసారించి ఇంతకు ముందు ఇచ్చిన సలహాలను ప్రభుత్వ దృష్టికి తీసుకరావాలని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్‌రెడ్డిః (స్థానిక సంస్థలు) అధ్యక్షా, మెదక్ జిల్లాలో ఒక్కొక్క గ్రామ పంచాయతీ బిల్డింగ్‌కి రూ.10లక్షల చొప్పున 150 గ్రామ పంచాయతీలకి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఇవ్వడం జరిగింది. అందులో లేబర్ కాంపోనెంట్ ఎక్కువ ఉండడం వల్ల ఆ బిల్డింగులు పూర్తి కాలేదు. సగంలో ఆగిపోయి ఉన్నాయి. మెటీరియల్‌కి కొంచెం ఎక్కువ నిధులు ఇస్తే అవి పూర్తయ్యే అవకాశం ఉంది. అలాంటి ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉన్నదా? రెండు – గ్రామ పంచాయతీలలో పరిశుభ్రత కోసం కార్మికులను పెట్టారు. వారిని పర్మనెంట్ చేయలేదు. వారికి జీతాలు రెండు, మూడు మాసాలకు ఒకసారి అందుతున్నాయి. ఇది చాలా అన్యాయం. ఎందుకంటే ముందే వాళ్లు లేబర్, వాళ్లకి ప్రతి నెలా వచ్చేలా ఉండాలి. బడ్జెట్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా వాళ్లకి జీతాలు అందేలా ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా?

పంచాయతీ కార్యదర్శుల విషయంలో కొంత గందరగోళం ఉంది. ఎ – గ్రేడ్, బి–గ్రేడ్ సెక్రటరీలని ఉంటారు. నాలుగో గ్రేడ్ సెక్రటరీలను తీసుకెళ్లి మేజర్ పంచాయితీలలో, ఒకటో గ్రేడ్ సెక్రటరీలను తీసుకెళ్లి మామూలు పంచాయితీలలో పెట్టారు, అంతా అస్తవ్యస్తంగా ఉంది. క్రమబద్ధంగా చేయడానికి చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఇది డిపిఓలకి సంబంధించిన విషయం. వారికి సరైన సూచనలు ఇచ్చి ఇకముందు ఇలా జరగకుండా చూడాలని పభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యస్. జగదీశ్వర్ రెడ్డిః (స్థానిక సంస్థలు) అధ్యక్షా, ఈ గ్రామ పంచాయతీ బిల్డింగులను రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఏమైనా ఉందా? గ్రామ పంచాయతీలను ఇంటర్నెట్‌తో కనెక్ట్ చేస్తున్నారు. అక్కడ ఒక కంప్యూటర్ పెడుతున్నారు, ఒక ఉద్యోగిని కూడా నియమిస్తున్నారు. అమూల్యమైన సమాచారం ఆ కంప్యూటర్‌లో ఉంటుంది కాబట్టి దాన్ని ప్రొటెక్ట్ చేయడానికి ఒక ప్రభుత్వ భవనాన్ని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. చాలా గ్రామ పంచాయతీ బిల్డింగులు పడిపోయే పరిస్థితుల్లో ఉన్నాయి, చాలా సంవత్సరాల క్రితం వాటిని కట్టారు. ఇటువంటి వాటిని పునరుద్ధరించడం, లేని చోట్ల గ్రామ పంచాయతీ బిల్డింగులు కట్టే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డిః అధ్యక్షా, ఈ సఫాయి కార్మికుల పోస్టులు నిజాం ప్రభువు నుంచి, బ్రిటిష్‌పరిపాలన నుంచి ఆనవాయితీగా వస్తున్నాయి, ఏ కుటుంబాల వాళ్లయితే ఈ పనులు చేస్తూ వచ్చారో వాళ్లే ఇప్పుడు కూడా చేస్తున్నారు. ఏ గ్రామానికైనా ఒక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పోతే వాళ్లు వచ్చి కలిసి ఒక దరఖాస్తు ఇస్తారు. అయ్యా, మేము ఇక్కడ సఫాయి పని చేస్తున్నాం, మాకు నెలకి రూ.500లు ఇస్తున్నారు, కనీస వేతనం కూడా ఇవ్వడం లేదు, దాన్ని పెంచమని కోరుతారు. కనీస వేతనాలు చెల్లించాలని సుప్రీంకోర్టు కూడా డైరెక్షన్ ఇచ్చింది. కనీస వేతనాలు ఇవ్వకుంటే సంబంధిత సంస్థల మీద చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. సంబంధిత సంస్థలంటే గ్రామ పంచాయతీలు వస్తాయి, లేదా రాష్ట్ర ప్రభుత్వం వస్తుంది. ప్రభుత్వమే దానికి సమాధానం చెప్పవలసి ఉంటుంది. ప్రభుత్వం దీన్ని స్పోర్టివ్‌గా, పాజిటివ్‌గా తీసుకుని వాళ్లకి జీతాలు పెంచాలి, మీకే మంచి పేరు వస్తుంది. గ్రామంలో మన మనిషి చనిపోయినా మనం ముట్టుకునే పరిస్థితి ఉండదు, సఫాయి వాళ్లే ఆ పనులు చేయాలి. అన్ని కష్టాలు వాళ్లకే ఉన్నాయి. వాళ్లకి పిల్లనివ్వడానికి కూడా ముందు రారు. ఇన్ని ఇబ్బందులు, కష్టాలకు ఓర్చుకుని పని చేస్తున్నారు. పోనీ డబ్బులన్నా వస్తున్నాయా అంటే రూ.500, రూ.1000లు ఇస్తున్నారు. వాళ్ల మీద దయతలచి జీతాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇరిగేషన్ డిపార్టుమెంటులో పని చేస్తున్న వారికి రూ.6వేలు ఇస్తున్నారు. కనీసం దాని క్రిందైనా చేర్చండి. దయచేసి మంత్రిగారు స్పెసిఫిక్‌గా దీని మీద స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ యం. రంగారెడ్డిః పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు బిల్లులు కట్టడం లేదని వీధి దీపాల కనెక్షన్స్‌ని కట్ చేస్తున్న మాట వాస్తవమా? దీనికి ఏవిధమైన రిలాక్సేషన్ ఇస్తారు?

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, గత ప్రభుత్వాలు ఏమి చేశాయో మాకు సంబంధం లేదు. కొత్త ప్రభుత్వం వచ్చింది, పరిపాలనలో కొత్త ఒరవడి ఉంటుందని ప్రజలు ఆశిస్తున్నారు. గ్రామ పంచాయతీ భవనాలకు సంబంధించి యూనిట్ కాస్ట్ తక్కువగా ఉండడంవల్ల్లో ఏమోగానీ నాణ్యత మాత్రం లోపిస్తోంది. పిడబ్ల్యుడిలో

బాగా ఉంటోంది కానీ మన పంచాయతీ రాజ్‌లో చూస్తే మాత్రం నాణ్యత లోపిస్తోంది. ఏదో ఇక్కడ కొరవడింది. మా మంత్రిగారు యువకులు, ఉత్సాహవంతులు, బాగా పని చేయాలనే తపన ఉన్న వారు. గ్రామ పంచాయతీ భవనాలకు కొంచెం ఎక్కువ ఖర్చు పెట్టినా ఫర్వాలేదు. అది ఊరికి ఆదర్శంగా ఉండాలి కాబట్టి అటువంటి భవనాలకు కొంచెం ఎక్కువ ఖర్చు చేసి, పక్కా భవనాలను రూపకల్పన చేస్తారని ఆశిస్తూ, దానికి నిధులెంత కేటాయిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రాజలింగం: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు యువకులు, ఉత్సాహవంతులు, చాలా సంతోషం. ఈ గ్రామ పంచాయతీల విషయంలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు సిబ్బంది దాడులు చేసినంత పని చేస్తున్నారు. మంచినీళ్ల కనెక్షన్స్, స్ట్రీట్ లైట్స్ కనెక్షన్స్ పీకేయడం వంటి అనర్థాలు జరుగుతున్నాయి. దీనికి కారణమేమంటే – గ్రామ పంచాయతీ స్ట్రీట్ లైట్స్‌కి సంబంధించి ఆఫ్ – ఆన్ స్విచ్చులు లేకపోవడమే. ఈ దీపాలు రాత్రి, పగలు వెలుగుతూనే ఉంటాయి. విద్యుత్ వృధాగా ఖర్చయిపోయి, గ్రామ పంచాయతీకి ఇబ్బడి ముబ్బడి గా బిల్లులు వస్తున్న పరిస్థితి ఉంది. కాబట్టి మంత్రిగారు చొరవ తీసుకుని, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుతో మాట్లాడి, వీధి లైట్లకు సంబంధించి ఆఫ్– ఆన్ స్విచ్చులు బిగిస్తే ఈ దుబారా ఖర్చు తగ్గిపోతుంది.

ఈ సఫాయి కార్మికులు బాండెడ్ లేబర్‌కన్నా హీనంగా పని చేస్తున్నారు. నెలకి రూ.500, రూ.600లు ఇస్తున్నారు. డిపార్టుమెంటు ద్వారా బిల్ కలెక్టర్స్‌కి, కారోబార్లకి స్కేల్ ఇచ్చారు. అదే విధంగా ఈ సఫాయి కార్మికులకు కూడా స్కేల్ ఫిక్స్ చేసి ఇస్తే బాగుంటుంది. స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్విరామంగా జరుగుతుందని, దాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది కనుక, ఈ గ్రామీణ ప్రాంతాలు శుభ్రంగా ఉండాలంటే ఈ సఫాయి కార్మికుల పరిస్థితులను కూడా మెరుగు పరచాలి. వీళ్లకి పే స్కేల్ ఇచ్చి, దాన్ని ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు యువకులు, ఉత్సాహవంతులు. ఈ గ్రామ పంచాయతీలలో సఫాయి పని చేసేది బడుగు బలహీన వర్గాలకు, దళిత, గిరిజన కుటుంబాలకు చెందిన వాళ్లే. ఏళ్ల తరబడి పని చేస్తున్నారు. దిక్కులేని వాళ్లు చనిపోయినా వాళ్లే తీసేయాలి. కుక్కలు,నక్కలు చనిపోయినా, ఏది చచ్చిపోయినా గ్రామ పంచాయతీ సిబ్బందిని యూజ్ చేసుకుంటున్నాం గ్రామాలలో. వీళ్లకి వేతనాలు లేవు. ఏదైనా ఒక గ్రామానికి ప్రజా ప్రతినిధి పోతే తమకి జీతాలు పెంచాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పిస్తారు. ఎన్నో సమ్మెలు చేశారు, ఇందిరా పార్కు దగ్గర, మండల్ హెడ్ క్వార్టర్స్‌లో, నియోజకవర్గ హెడ్‌క్వార్టర్స్‌లో చేశారు. వాళ్ల జీవితం చాలా దుర్భర పరిస్థితుల్లోవుంది. కాబట్టి వాళ్లకి పే స్కేల్ ఇప్పించవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, గ్రామ పంచాయతీలలో కొన్నింటికి ఆదాయం వుంది, కొన్నింటికి లేదు. ముఖ్యంగా దళితులు, గిరిజనులున్న గ్రామ పంచాయతీలకు చాలా తక్కువ ఆదాయం ఉంది. అక్కడ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వాళ్ల దౌర్జన్యం బాగా పెరిగింది. ఆ డిపార్టుమెంటు వాళ్లు తాగునీటి కనెక్షన్స్‌కి, స్ట్రీట్ లైట్స్‌కి సమయం ఇవ్వకుండా కట్ చేస్తున్నారు. ఇటీవల నా దృష్టికి వచ్చింది. గౌరవ మంత్రిగారికి కూడా ఆ గ్రామం తెలుసు, ఆ రూటులో వారు వెళుతుంటారు. సోమారంపేట తండా, ఎల్లంపేట తండా, బంజపల్లి తండాలలో ఆ పరిస్థితి ఉంది. సిరిసిల్ల – కామారెడ్డి నియోజకర్గాలకు సంబంధించిన గ్రామాలకు దగ్గరి సంబంధాలున్నాయి, ప్రక్క ప్రక్కనే ఉన్నాయి. ఈ తండాలకి చెందిన గ్రామ సర్పంచులు నా దృష్టికి తీసుకొచ్చారు ఈవిధంగా ఎలక్ట్రిసిటీ కట్‌చేస్తున్నారని. మొన్న మినిస్టర్ గారు ఏమి చెప్పారంటే – 13వ ఫైనాన్స్ కమిషన్ క్రింద వచ్చే డబ్బు వాళ్లు వాడుకోవచ్చని చెప్పారు. ఆ విషయం నేను చెబితే, అక్కడ ఉన్న అధికారులు ఒప్పుకోవడం లేదు. దీన్ని డెవలప్‌మెంటు కోసమే వాడుకోవాలి కానీ కరెంటు బిల్లులకు వాడుకోవడానికి వీలు లేదని అంటున్నారు. దయచేసి మంత్రివర్యులు క్లారిటీతో ఒక డైరెక్షన్‌ని డిపార్టుమెంటుకి ఇస్తే గిరిజన, దళిత సర్పంచులు ఇబ్బందుల నుంచి బయట పడతారు.

**12.00 మ.** శ్రీ డి.రాజేశ్వర రావు: (నామినేటెడ్) అధ్యక్షా, మొట్టమొదటిసారి ఈ సెషన్‌లో మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు. మా యువ మంత్రి రామారావుగారు రాష్ట్రాన్ని అన్ని రకాల ఆలోచించి ముందుకు తీసుకుపోతున్నారు కాబట్టి బంగారు తెలంగాణలో ఒక మంచి ప్రభుత్వం మన ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారి నాయకత్వంలో నడుస్తుంది కాబట్టి సంతోషదాయకం. ఈరోజు పనిచేసేవాళ్ళకు రోజుకు రూ.100 అయినా ఇస్తున్నారు. కానీ సఫాయి చేసే వాళ్ళకు నెలకు కేవలం రూ.800 ఇవ్వడం జరుగుతోంది. డబ్బులు లేవని ఆ రూ.800 కూడా అయిదారు నెలల నుంచి ఇవ్వలేని పరిస్థితి. గ్రామ పంచాయితీలు బాగుపడాలన్నా, కుక్కలు చచ్చిపోయినా, మోరీ తీసినా వారు బీమార్ అవుతున్నారు. వాళ్ళు దుమ్ము, ధూళిలో ఉంటారు కాబట్టి వాళ్ళ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. కాబట్టి మేము మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే గతంలో వీరికి మున్సిపాలిటీవాళ్ళే వేతనాలు ఇచ్చేవాళ్ళు. ఇప్పుడు గవర్నమెంట్ శాలరీ చేశారు. కాబట్టి

పంచాయితీలో ఇంత పెద్ద వ్యవస్థ ఉంది కాబట్టి సఫాయిపనిచేసే వారందరూ ఎస్.సిలేకాబట్టి ఒకమంచి విజన్‌తో, ఆలోచించి వారికి మినిమం ఒకపదివేల రూపాయలన్నా స్యాలరీ వచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే కొన్ని హైకోర్టు జడ్జిమెంట్‌లు ఉన్నాయి. లేబర్ కమీషనర్‌కు డైరెక్షన్స్ ఉన్నాయి. అలాగే మంత్రిగారిని కూడా సఫాయి మెంబర్స్ వచ్చి కలవడం జరిగిందని ఈ మధ్యలో పేపర్లో కూడా చూశాము. వాళ్ళు కూడా మానవులే కాబట్టి, ఒక విలేజ్‌లో వారికన్నా బీదవాళ్ళు లేరు, కాబట్టి దయచేసి దీనిమీద ఆలోచించి వారిని ఆదుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు : అధ్యక్షా, మంత్రిగారిని సేరుగా అడిగే ప్రశ్న ఏమిటంటే గ్రామ పంచాయితీలో నిధులున్నా కూడా ఆ నిధులను అక్కడున్నటువంటి స్ట్రీట్ లైట్స్ ప్రొవిజన్ కొరకు వాడుకోవడానికి ప్రొవిజన్ లేదు. స్ట్రీట్‌లైట్స్ ఏర్పాటు చేసుకోవడానికి కూడా గ్రామ పంచాయితీలకు అవకాశం కల్పించాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు. మొదటి ప్రశ్న ఏ ఏ రకాల వసతులు, హంగులు ఈ గ్రామ పంచాయితీ భవనాల్లో కల్పించాలని ప్రభుత్వం సంకల్పించిందని అడిగారు. ఇదివరకూ అప్రూవ్ చేసిన నమూనా ఉంది. గ్రామ పంచాయితీ భవనాల్లో కూడా మహిళా కమిటీ హాలు, దానితోపాటుగా ఆ సర్పంచ్‌గారికి, ఇతరత్రా సదుపాయాలన్నిటితో కలిపి దాదాపుగా ఒక యూనిట్ కాస్ట్ రూ.12 లక్షలు చొప్పున గ్రామ పంచాయితీ భవనాల మోడల్ నమూనా ఉంది. కావాలంటే గౌరవ సభ్యులందరికీ కూడా ఆ నమూనా అందచేస్తాను. దానితోపాటు నిధులులేక గ్రామ పంచాయితీ భవనాలేమైనా ఆగిపోయాయా అని ప్రశ్న అడిగారు. నిధులకు సంబంధించి ఈ సంవత్సరంలో రాజీవ్‌గాంధీ పంచాయత్ స్వశక్తీకరణ్ అభియాన్ క్రింద మన రాష్ట్రానికి అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముందుగా మన వాటా మనం విడుదల చేసిన తరువాత మొదటి క్వార్టర్‌లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.76.24 కోట్లు వచ్చాయి. అంటే అప్పటి ప్రభుత్వం రూ.25.41 కోట్లు ఫిబ్రవరి 26నాడు విడుదల చేయడం జరిగింది. తదనంతరం మనకి మే 12 నాడు కేంద్ర ప్రభుత్వ పక్షాన రూ.76.24 కోట్లు మొదటి విడత ఇన్‌స్టాల్‌మెంట్ కింద మనకు వచ్చాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన వాటా క్రింద ఇప్పుడు రు.35 కోట్లు మన దగ్గర ఉన్నాయి. వాటితో ఈ సంవత్సరం దాదాపు 114 కొత్త గ్రామ పంచాయితీ భవనాలు చేపట్టబోతున్నాము. వాటితోపాటుగా 104 గ్రామ పంచాయితీ భవనాల రిపేర్లు కూడా అందులో చేపట్టబోతున్నాము. అయితే ఇదివరకు చాలామంది గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఉపాధిహామీ పథకాన్ని గ్రామ పంచాయితీల భవనానికి గతంలో అనుసంధానం చేయడం జరిగింది. ఇంకా ఈ విషయంలో పూర్తిస్థాయిలో నిర్ణయం వెలువరించకపోయినా ఇప్పుడు దురదృష్టకరమైన వార్తలు ఏమి వస్తున్నాయంటే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కుదించే ప్రయత్నంలో ఉందనే వార్తలు వస్తున్నాయి. ఇవి కొంత ఆందోళన కలిగించే వార్తలు. ఈ విషయంలో కూడా నేను ఢిల్లీదాకా వెళ్ళి అప్పటి రూరల్ డెవలప్‌మెంట్ మినిస్టర్ నితిన్ గడ్కరీ గారిని కలిసి వారికి నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఉపాధి హామీ పథకాన్ని చాలా చక్కగా ఉపయోగించుకున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఉంది. చాలా రకాల పనులు ఈ ఉపాధి హామీ పథకం నిధులతో చేయడం జరిగింది. బాగా పనిచేస్తున్న ఒక రాష్ట్రాన్ని మంచి పాజిటివ్ అసెట్స్ క్రియేట్ చేసిన రాష్ట్రాన్ని మీరు ఈ రకంగా శిక్షించడం తగదు, ఈ రకంగా ఈ పథకాన్ని కుదించే ప్రయత్నం చేయవద్దు అని కూడా వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అయితే నిన్నగాకమొన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రిగారి శాఖ మారింది. ఇప్పుడు కొత్త మంత్రిగారు వచ్చారు. వారిని కూడా నేను తొందర్లోనే కలిసి మాట్లాడతాను. ఎందుకంటే నేను పత్రికా కథనాల ఆధారంగా మాత్రమే మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కరెక్టు సమాచారం మాకు కూడా రాలేదు. అందులో చెప్పిందేమిటంటే మన రాష్ట్రంలో ఉండే 443 మండలాల్లో మిగతా మండలాలన్నీ కూడా తీసేసి కేవలం 78 మండలాలకు మాత్రమే ఈ పథకాన్ని కుదించే ఒక ఆలోచన కేంద్ర ప్రభుత్వం చేస్తున్నట్లుగా కొన్ని వార్తలైతే వచ్చినమాట వాస్తవం. ఆ వార్త నిజమైతే మాత్రం ఈ గ్రామ పంచాయితీలకు సంబంధించి కానీ, ఉపాధి హామీ నిధులతో మనం ఇదివరకు చేపట్టిన ఇతర పనులకు కానీ చాలా కార్యక్రమాలకు విఘాతం కలిగే అవకాశం కూడా ఉన్నమాట వాస్తవం. ఈ విషయంలో అందరి సహకారాన్ని కూడా నేను అర్థిస్తున్నాను. ఎందుకంటే ఎవరేం చెప్పినా వ్యక్తులు, అదే విధంగా మంత్రులు, అధికారం ఇదంతా కూడా అశాశ్వతం. వ్యవస్థ మాత్రం శాశ్వతం. ఈరోజు ఒక ప్రభుత్వం చేపట్టిన ఒక మంచిపనిని ఇంకొక ప్రభుత్వం కొనసాగించవలసిన అవసరముంటుంది. ఉపాధి హామీ పథకమనేది నిజంగా ఒక మంచి కార్యక్రమం. అది యు.పి.ఏ ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం. ఈరోజున్న ఎన్.డి.ఏ ప్రభుత్వం కూడా ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తే దేశవ్యాప్తంగా కూడా చాలామందికి లాభం జరిగే అవకాశముంది. ఈ విషయంలో ఆల్‌రెడీ ఇదివరకు నేను చెప్పినట్లుగా మంత్రిగారిని కలిసిశాను. మళ్ళీ కొత్త మంత్రిగారిని కూడా తొందర్లోవెళ్ళి తప్పకుండా కలుస్తాను. ఎందుకంటే దీనిని బట్టే గ్రామ పంచాయితీ భవనాలను ఏ రకంగా ముందుకు తీసుకువెళ్ళాలనే విషయంలో మనకు ఒక స్పష్టత వచ్చే అవకాశముంది.

ఇక గ్రామ పంచాయితీ సఫాయిలకు సంబంధించి పలువురు సభ్యులు ప్రస్తావించారు. నిజంగా వారి పరిస్థితి బాధాకరం. ఇప్పుడు నర్సారెడ్డిగారు చెప్పినదానితో కూడా నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. అదేవిధంగా రాజేశ్వర్‌గారు, ఇతర పెద్దలు కూడా చెప్పారు. నా నియోజకవర్గంలో కూడా కొన్ని గ్రామాలకు వెళ్ళినప్పుడు ఫస్ట్ కలిసేది కూడా వారే. వచ్చి అయ్యా మా జీతాలు పెంచండి. మీరు ఇప్పుడు పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నారు మా జీతాలు పెంచండని వారడుగుతారు. కాకపోతే మీ అందరికీ కూడా తెలుసు. చట్ట ప్రకారం, మనకున్న పరిస్థితి ప్రకారం గ్రామ పంచాయితీలే ఈ పారిశుద్ధ్య కార్మికులకు, సఫాయి సిబ్బందికి వేతనాలివ్వాలని మనకున్న చట్టంలో ప్రస్తుతముంది. కానీ మీరన్నట్లుగా తప్పనిసరిగా వారి పరిస్థితి గమనించి తప్పకుండా గ్రామ పంచాయితీల దగ్గర ఉన్న నిధులు కానీ, పారిశుద్ధ్య కార్మికులకు వారిచ్చే వేతనాలు కానీ ఏ మూలకు కూడా సరిపోవడంలేదనే విషయం వాస్తవం కాబట్టి తప్పకుండా ఈ విషయంలో తొందర్లోనే ఒక ఆలోచన చేసి సానుకూలంగానే నిర్ణయం తీసుకునే ప్రయత్నం కూడా చేస్తాము.

దాంతోపాటుగా అన్ని గ్రామ పంచాయితీలకు కూడా బిల్డింగ్‌లు ఇవ్వాలనే ప్రతిపాదనలు ఉందా? అని కూడా ఒక ప్రశ్న అడిగారు. తప్పకుండా ఈ ప్రభుత్వం ఆ దిశగానే ఆలోచన చేస్తోంది. ఎందుకంటే గ్రామ పంచాయితీ వ్యవస్థని మొత్తంగా పరిపుష్టం చేస్తూ, పంచాయితీరాజ్ చట్టానికి, పంచాయితీరాజ్ స్ఫూర్తికి అనుగుణంగానే ముందుకు పోవాలనే ఆలోచనలో ఉన్నాము. అందులో భాగంగానే మొన్న 13వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులు ఈ ప్రభుత్వం ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా, సంకోచించకుండా గడిచిన నాలుగైదు సంవత్సరాలలో నిధులు రాకపోయినా మొట్టమొదటిసారి ఈరోజు పెద్దమొత్తంలో గ్రామ పంచాయితీలకు విడుదల చేయడం జరిగింది. అయితే గౌరవ సభ్యులు రంగారెడ్డిగారు, షబ్బీర్ అలీగారు, ఇతర పెద్దలు కూడా మాట్లాడినారు. వారందరూ కూడా గ్రామ పంచాయితీలలో చాలాచోట్ల ఈ వాటర్ సప్లైకి కూడా కరెంటు కట్ చేస్తున్నారు. గత పది, పదిహేను సంవత్సరాల నుంచి పేరుకుపోయిన విద్యుత్ బకాయిలు ఏవైతే ఉన్నాయో వాటిని కట్టకపోతే విద్యుత్‌శాఖ కొంత తీవ్రంగా ముందుకుపోయి కరెంటు కట్‌చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ఆ విషయాన్ని గతంలో కూడా నా దృష్టికి తీసుకువచ్చినారు. వారికి నేను చేసే విజ్ఞప్తి ఏమంటే అన్ని జిల్లాల కలెక్టర్లకు ఈ విషయంలో ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పటికే ప్రతి జిల్లా కలెక్టర్‌కు చెప్పాం. మరలా ఈరోజు అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యక్తిగతంగా మాట్లాడతాను, మెమో కూడా మావైపు నుండి తప్పకుండా పంపిస్తాము. 13వ ఆర్థిక సంఘం నిధులు పెద్దమొత్తంలో విడుదల అయినాయి కాబట్టి డైరెక్టుగా గ్రామ పంచాయితీలకే నిధులు కూడా ఇవ్వడం జరిగింది కాబట్టి ఆ నిధుల నుంచి కనీసం ఒక ఇరవై అయిదు శాతమో, లేదా ముప్ఫై శాతమో పెద్ద గ్రామాలైతే కొద్దిగా పెద్దమొత్తంలో కట్టొచ్చు. చిన్న గ్రామాలైతే కొద్దిగా తక్కువ కట్టినా కూడా ఎందుకంటే ఎప్పుడో ఒకప్పుడు అల్టిమేట్‌గా పంచాయితీరాజ్ వ్యవస్థలో ప్రతిగ్రామం కూడా ఒక యూనిట్‌గా ఎదగాలి. ప్రతీ గ్రామం కూడా స్థానిక ప్రభుత్వం దిశగా అడుగులు వేయాలనేదే ఈ ప్రభుత్వ ఉద్దేశ్యం. కాబట్టి గ్రామ పంచాయితీలు స్వయం సమృద్ధి సాధించాలంటే ఈ రకమైన కొంత బాధ్యత కూడా కేవలం అధికారాలు పంచుకోవడంతోనే కాదు, బాధ్యతలు పంచుకోవాల్సిన అవసరం వారికి కూడా ఉంటుంది. కాబట్టి తప్పకుండా ఈ విషయంలో మళ్ళీ ఒకసారి ఈరోజు ప్రతిజిల్లా కలెక్టర్‌తో కూడా నేను వ్యక్తిగతంగా మాట్లాడతానని చెప్పి కూడా నేను ఈ సభకు హామీ ఇస్తున్నాను.

అదే రకంగా కొన్ని ఆదాయం లేని పంచాయితీలున్నాయి. కొన్ని ఆదాయం ఉన్న పంచాయితీలు ఉన్నాయి. చిన్న పంచాయితీలు, పెద్ద పంచాయితీలు ఉన్నాయి. కాబట్టి మరి చిన్న పంచాయితీల రెస్క్యూకి గవర్నమెంట్ రావాలని కొంతమంది సభ్యులు ప్రస్తావించడం జరిగింది. పంచాయితీరాజ్ శాఖామంత్రిగా నేను ఆదర్శంగా ఉండాలనే ఉద్దేశంతో నా నియోజకవర్గంలో నేను ఇప్పటికే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాను. ఇంటిపన్ను, అదే విధంగా నీటి పన్ను ఏ ఏ గ్రామ పంచాయితీలైతే వంద శాతం చేస్తూ ఉన్నాయో వారిని అభినందిస్తూ ప్రత్యేకంగా ఆయా గ్రామాల్లో కొన్ని ప్రత్యేకమైన కార్యక్రమాలు తీసుకుంటామని కూడా మాటివ్వడం జరిగింది. ఆ రకంగా వారిని ప్రోత్సహించి నూరు శాతం పన్ను కట్టే విధంగా తద్వారా ఆ గ్రామ పంచాయితీ ఆదాయాన్ని పెంచి కొంత స్వయం సమృద్ధి సాధించే దిశగా వారు అడుగులు వేయడానికి మేము కొంత తోడ్పడే ప్రయత్నం చేస్తున్నాము. కానీ డెఫినెట్‌గా చిన్న పంచాయితీలు కొన్ని ఉంటాయి. వాటి విషయంలో తప్పకుండా ప్రభుత్వం ఏ రకమైన చేయూత అందించాలనే విషయంలో కూడా తొందర్లోనే ఒక నిర్ణయం తీసుకుంటాం. 100 శాతం ఏ గ్రామ పంచాయతీలైతే ముందుకు వస్తాయో వారికి రాబోయే రోజులలో మేము అనుకున్నది ఇజియస్‌లో ఏవైతే సిసి రోడ్లు ఎస్.సి, ఎస్.టి కాలనీల్లో తీసుకోబోతున్నామో వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని అనుకున్నాము. గ్రామాల్లో ముఖ్యంగా కావలసింది మంచినీళ్ళు, రోడ్లు, మోరీలు కాబట్టి వాటి విషయంలో వారికి కొంత ప్రోత్సాహం ఇవ్వాలని ఒక ఆలోచన తీసుకున్నాము. దానికనుగుణంగానే ముందుకు పోతున్నాం. అందులోనూ నా నియోజకవర్గాన్ని కొంత ఆదర్శంగా నిలపాలనేది నా ప్రయత్నం. ఇప్పటికే ఒక 42 గ్రామాల్లో 100 శాతం పన్ను వసూలు సాధించాము.

ఇంకొక 50 గ్రామాలు సాధించాల్సి ఉంది. అది చేసిన తరువాత మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలుచేయాలని నా ఉద్దేశ్యం.

శ్రీ డి.శ్రీనివాస్ (మైకు లేకుండా) : ముందుగా మీ నియోజక వర్గం నుండే మొదలు పెట్టారు.

శ్రీ కె.తారక రామారావు : చేయాలి కదా సార్? మరి చేయకపోతే ఎలా? ఆదర్శంగా ఉండాలి. ఎందుకంటే మీరే అంటారు మీ దగ్గర్నే చక్కగా లేదు. ఇంకొక దగ్గర ఏం మాట్లాడుతున్నావంటే బాగుండదన్న ఉద్దేశ్యంతో ముందుగా నా నియోజకవర్గం నుంచే ప్రారంభించడం జరిగింది. స్ట్రీట్‌లైటింగ్‌కు సంబంధించి గ్రామ పంచాయితీ నిధులు వాడుకునే విధంగా వారికి అవకాశమివ్వాలని గౌరవ సభ్యులు భానుప్రసాద్‌గారు ఇంకొకమాట అడిగినారు. ఇప్పటికే చట్టం ప్రకారంగా కూడా 15 శాతం నిధులు జనరల్ ఫండ్ నుంచి వాడుకోవడానికి అవకాశం, వెసులుబాటు ఉంది. కాకపోతే నాకు తెలిసినంత వరకు 13వ ఆర్థిక సంఘం నిధుల గురించి వారు ప్రస్తావించినట్లున్నారు. ఆ విషయంలో కూడా తప్పకుండా సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : అన్నిటికీ మా మంత్రిగారు చక్కగా ఆన్సర్ చేశారు. అసలు నేను అడిగిన అనుబంధ ప్రశ్న ఏమిటంటే ఏ, ఏ వసతులు మినహాయిస్తూ ఇంజనీర్లకు ప్రభుత్వం డైరెక్షన్ ఇచ్చింది. ఎందుకంటే టెండరు పిలిచారు. దాంట్లో డోర్స్ లేవు, కిటికీలు లేవు, బోరింగ్ లేదు. ఈ మూడు తొలగించి టెండరు పిలిచారు. ఆ టెండరు ఫైనల్ అయిన తరువాత ఇప్పుడు డబ్బులు లేవని అగ్రిమెంట్ చేయడంలేదు. నిజంగా ప్రభుత్వమేదైనా డైరెక్షన్ ఇచ్చిందా? లేకపోతే లోకల్ లెవల్‌లో ఇంజనీర్లే ఈ పనిచేశారా? ఒకవేళ అలా చేసి ఉంటే వారు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన అవసరముందనే అంశంపై నేను ప్రశ్న అడిగాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, యాదవ రెడ్డిగారు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో రావాల్సిన ఉద్దేశంతో నేను రాలేదు. ఒకటి మంత్రిగారు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కుదించే కార్యక్రమం జరుగుతోందని చెప్పి, యుపిఏ ప్రభుత్వం చాలా దూరాలోచనతో బ్రహ్మాండమైనటువంటి కార్యక్రమం అది. ప్రపంచంలో ఎక్కడా జరగలేదు. అనంతపూర్ జిల్లాలో అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో చేశారు. బ్రహ్మాండమైన మంచి ఉపాధి ఇచ్చే కార్యక్రమం. ఇది మంచి సాంప్రదాయం. ఎవరం చేసినా అభినందించే కార్యక్రమానికి వారికి కృతజ్ఞతలు చెప్తూ యు.పి.ఏ ప్రభుత్వంలో దీనిని కొనసాగింపుగా చేయాలంటే మీద్వారా గౌరవ మంత్రిగారికి రెండు సభల ద్వారా ఒక యునానిమస్ తీర్మానం చేసి వారు రెప్రజెంట్ చేసేటప్పుడు ఆ తీర్మానం కాపీ కూడా పోతే కొంత ఎఫెక్టివ్‌గా ఉంటుందనేది నా ఉద్దేశం. ఇంతమంచి కార్యక్రమాన్ని ఏ కారణం చేతనైనా ఎట్టి పరిస్థితులలోనైనా కుదించబడకూడదు. అలా చేస్తే ప్రజలకు చాలా ఇబ్బందులు వస్తాయి. చాలా పాపులర్ ప్రోగ్రాం. అర్థవంతమైన ప్రోగ్రాం. శ్రీమతి సోనియాగాంధీ గారి చొరవతో మహాత్మాగాంధీగారి పేరు పెట్టుకున్నటువంటి ప్రోగ్రాం. దీనిని కుదించే ముచ్చట లేకుండా అందరమూ కలిసి నిర్మాణాత్మకమైన ఒత్తిడి కేంద్ర ప్రభుత్వంమీద చేయాలి. ఆ తీర్మానం ప్రవేశపెట్టండి. రెండు సభలూ యునానిమస్‌గా ఆమోదించి ఢిల్లీకి పంపితే నిర్మాణాత్మకమైన ఒత్తిడి ఉంటుందనేది నా ఉద్దేశం.

శ్రీ వి.భూపాల్ రెడ్డి : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ బిల్డింగ్‌లకు రూ.12 లక్షల అంచనా అయ్యింది. రూ.12 లక్షలతో రూపొందించబడిందని చెప్పినారు. కానీ గత రెండు సంవత్సరాల కిందట మెదక్‌లో తీసుకున్నారు అక్కడ రూ.10 లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగింది. దానివల్ల పనులు కంప్లీట్ కాక మిగిలిపోయిన భవనాలున్నాయి. వాటికి మిగతా రెండు లక్షలు, మూడు లక్షలు ఇచ్చి వాటిని కంప్లీట్ చేస్తే బాగుంటుంది. కార్మికులకు ఇ.పి.యఫ్ కానీ, ఇ.యస్.ఐకానీ వాళ్ళకి ఇచ్చినట్లయితే బాగుంటుంది. నిజానికి వాళ్ళు సేవచేసే వాళ్ళు కనుక వాళ్ళకి ఈ సౌకర్యం కల్పిస్తే వాళ్ళ కుటుంబాలకు మేలు జరుగుతుందనే అభిప్రాయం నాకుంది. అలాంటి వసతి ఏమైనా కల్పిస్తున్నారా అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్ జగదీశ్వర్ రెడ్డి : అధ్యక్షా, రూ.12 లక్షల రూపాయలు ఒక యూనిట్ కాస్ట్ అని మంత్రిగారు చెప్పారు. ఈ యూనిట్‌కాస్ట్‌ను ఎన్నో సంవత్సరాల కింద నిర్ధారించింది. ఈరోజు స్టీల్, సిమెంట్, ఇసుక ధరలు పెరిగాయి కాబట్టి ఈ యూనిట్ కాస్ట్ ఏమైనా రివైజ్ చేసే అవకాశం ఉందా? అని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు : యాదవరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు నా దగ్గర పూర్తి సమాచారం లేదు అధ్యక్షా. మినహాయింపుల గురించి వారడిగినారు. గ్రామపంచాయితీలను కట్టేటప్పుడు ఆ తలుపులు, కిటికీలు ఏమీ లేకుండానే టెండరు పిలిచినారా అని అడిగినారు. ఆ విషయంలో నాకు పూర్తి సమాచారం లేదు. నేను మా అధికారులతో సంప్రదించి గౌరవ సభ్యులకు పూర్తి సమాచారాన్ని అందచేయడానికి సిద్ధంగా ఉన్నాను. కావాలంటే సభకు కూడా సమర్పించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పి తెలియజేస్తూ మరి సుధాకర్‌రెడ్డి గారికి ధన్యవాదాలు.

మండలి నిజంగా ఆదర్శంగా నిలబడి ముందే తీర్మానం చేసి గనుక పంపినట్లయితే శాసనసభకు కూడా మనం ఆదర్శంగా నిలిచిన వాళ్ళమవుతాం. అధ్యక్షా, నేను మీ అనుమతితో మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా చక్కటి కార్యక్రమాలు జరిగినాయి కాబట్టి ఒక పర్ఫార్మింగ్ స్టేట్‌ను, బాగా పర్ఫార్మ్ చేస్తున్న స్టేట్‌ను ఈ విషయంలో పీనలైజ్ చేయడం, పనిష్ చేయడం, పథకాన్ని కుదించడమనేది సరైన పద్ధతికాదని చెప్పి కేంద్ర ప్రభుత్వానికి మనందరి పక్షాన నివేదిస్తూ, ఈ పథకాన్ని యథావిధిగా కొనసాగాలని ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. గౌరవ ప్రతిపక్షనాయకుల వారు, ఇతరులు కూడా బలపరిస్తే ధన్యవాదాలు.

(సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ పథకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక ప్రత్యేకత ఉంది. యుపిఏ ప్రభుత్వం ఆనాడు నిర్ణయం తీసుకున్నప్పుడు అదృష్టవశాత్తూ ఆ పోర్టుఫోలియో నా దగ్గర ఉండింది. యావత్ దేశంలోనే దీనికి ప్రారంభోత్సవం అనంతపూర్ జిల్లాలో స్వయానా ప్రధానమంత్రిగారు, సోనియాగాంధిగారు వచ్చి చేశారు. అప్పుడు మన పది జిల్లాలు మాత్రమే ఉండింది. ఆ తరువాత యావత్తు రాష్ట్రానికి ఆ పథకం వర్తింపచేయడం జరిగింది. దేశంలో కూడా ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని అప్రిషియేట్ చేశారు. ఇక నెగటివ్ మాట్లాడేవాళ్ళకు హద్దుండదు. దానికి మనమేం చేయలేం. దాంట్లో ఏమన్నా పొరపాట్లు జరిగితే సవరణ చేసుకోవాలి కానీ it's a wonderful program. దాని బేసిక్ ఉద్దేశ్యం ఏముందంటే బీదవాళ్ళు, వలసపోయేవాళ్ళు ఆఫ్ సీజన్‌లో, అగ్రికల్చరల్ పని ఉండదో, అగ్రికల్చరల్ లేబర్‌కు పని మనం క్రియేట్ చేసి, కల్పించి వాటర్ కన్జర్వేషన్ పనిని దాని ద్వారా చేయడానికి అవకాశమొచ్చింది. దానిలో కొంత మిస్‌యూస్ జరిగిన మాట వాస్తవమే. దాన్ని రెక్టిఫై చేయడంలో తప్పేమీ లేదు. కానీ ప్రోగ్రాం మొత్తాన్నే తీసెయ్యడమో, కుదించడమో చేస్తే మంచిది కాదు. ఎందుకంటే దాని బెనిఫిట్స్ నేను స్వయానా చూశాను కాబట్టి ఎన్నెన్ని రకాల కార్యక్రమాలు గ్రామాల్లో జరిగాయో మనకు ఏ ఆల్టర్‌నేట్ లేనప్పుడు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఉండేది. అదే రకంగా పంచాయితీరాజ్ మినిస్టర్‌గారికి ఇప్పటికే కొంత అవగాహన వచ్చే ఉంట కొన్ని రోడ్స్‌లో అమౌంట్ మనకు సరిపోదన్నప్పుడు ఒక పోర్షన్ ఆఫ్ లేయింగ్ ఆఫ్ ది మెటల్ కానీ మనం ఎన్.ఆర్.ఇ.జి ద్వారా యూజ్ చేయడం జరగుతుంది. చాలా కేటలిస్టులాంటి ప్రోగ్రాం. ఈ విషయాన్ని సభ దృష్టికి తెచ్చినందుకు రామారావుగారిని నేను అభినందిస్తూ, ఖచ్చితంగా యునానిమస్‌గా అందరం కలిసి ఏ మాత్రం కుదించడానికి వీలులేదనే రెజల్యూషన్‌ను మనం తప్పకుండా పంపుదాం.

(సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, అనుకోకుండా వచ్చినటువంటి సబ్జెక్టు అయినప్పటికీ కూడా ఇది రాష్ట్రప్రజలకు ఉపయోగపడే సబ్జెక్టు. వాస్తవానికి గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో కావచ్చు, కేంద్రంలో కావచ్చు వేరే ఫండ్స్ లేకపోయినప్పటికి కూడా వర్క్ కాంపొనెంట్ కింద ప్రతి గ్రామంలో వర్క్‌లు నడిచాయి. గ్రామంలో ఉన్న కూలీలకు కావచ్చు, మామూలు చిన్న రైతుకు ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు కనీసం రూ.100 సంపాదించే అవకాశం వచ్చింది. ఇరిగేషన్ కట్టలన్నీ కూడా దీనివల్ల స్ట్రెంగ్తెన్ అయిపోయాయి. కాలువలన్నీ క్లీన్ అయిపోయాయి. కాకపోతే దీంట్లో కొంచెం ఆడిట్ ప్రాబ్లమ్స్ వచ్చేసి మిస్‌యూజ్ జరిగిందనే వార్తలు వచ్చాయి. అటువంటిదేమైనా ఉంటే రెక్టిఫై చేస్తూ అన్ని రాజకీయ పార్టీలు కూడా ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా డైవర్ట్ చేయాలని చెప్పేసి ఎన్నికల వాగ్దానం చేయడం జరిగింది.

12.20 మ. దీనిని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని అన్ని రాజకీయ పార్టీలు కూడా వాగ్దానం చేయడం జరిగింది. ఎందుకంటే అందరికీ ఉపయోగపడేవిధంగా మనం కౌన్సిల్ నుంచి దీన్ని ఆదర్శంగా తీసుకొని పంపాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది గ్రామీణ ప్రాంతాల్లో అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో కనీస వేతనం రాని పరిస్థితుల్లో, రోజుకు ఒక వంద రూపాయలు అంటే 15 రోజులైనా పని కల్పిస్తే, ఒక కుటుంబానికి కనీసం రూ.15,000ల నుంచి రూ.2,000లు వచ్చే అవకాశం ఉంది కాబట్టి, దీనిని వ్యవసాయానికి అనుసంధానం చేసి తప్పకుండా కొనసాగించాలని మా తరఫున కోరుకుంటున్నాం. ఎందుకంటే, రాష్ట్రప్రజలకు ఉపయోగపడే అంశం కాబట్టి దీన్ని ఖచ్చితంగా చేయాలి. ధన్యవాదాలు.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, గౌరవ పంచాయతీ రాజ్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, అదే విధంగా అభినందిస్తున్నాను. సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డిగారు కోరినట్లు వ్యవసాయానికి ఈ పథకాన్ని ప్రత్యక్షంగా అనుసంధానం చేస్తే బాగుంటుంది. ప్రస్తుతం ఈ పథకం వల్ల రైతులు కొంత ఇబ్బందిపడుతున్న మాట వాస్తవం. ఈ అనుసంధానం చేసినట్లయితే రైతులకు ఉపయోగకరమే కాకుండా, పాడి పంటలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి, ఆ విధంగా కూడా గౌరవ మంత్రులు ఈ పథకాన్ని సవరిస్తే బాగుంటుంది. ధన్యవాదాలు.

శ్రీ డి. శ్రీనివాస్ : ఇది బేసిక్‌గా వ్యవసాయానికి అనుసంధానం లేదనుకోవడం పొరపాటు, అదనంగా దానికి ఏదైనా చేర్చడమనేది వేరే విషయం. వాటర్ కన్సర్వేషన్ అనేది ప్రధానమైన అనుసంధానం

ఉంది. నేనేమంటున్నానంటే, మొదటికే మోక్షం వస్తుందంటే, వాళ్ళకు ప్రస్తుతం సవరణలు చెప్పే కంటే కూడా కొనసాగించాలనేది ముఖ్యమైనది. ఇందులో నేను చెప్పేదేమంటే, శ్రీమతి సోనియాగాంధీగారి ప్రత్యేక శ్రద్ధతో యూపిఏ ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన పథకం. ఈ పథకం ఎంతో ప్రాచుర్యాన్ని పొంది గ్రామీణాభివృద్ధికి తోడ్పడింది కాబట్టి, దీన్ని ఎన్‌డిఏ ప్రభుత్వం కూడా కొనసాగించే విధంగా తీర్మానంలో చేర్చాలని దయచేసి కోరుతున్నాను.

శ్రీ కె.టి. తారకరామారావు : అధ్యక్షా, ఒక్క మాట సభ్యులందరికీ ఈ విషయమై సమగ్రమైన అవగాహన ఉండాలని చెపుతున్నాను. పెద్దలు ప్రతిపక్షనేత గారు చెప్పినది వాస్తవం. వ్యవసాయానికి అవసరమయ్యే చెరువులూ, కుంటలతో పాటుగా తొలిసారిగా తెలంగాణాలో రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వ్యవసాయానికి అనుకూలంగా ఉండేవిధంగా ఎన్ఆర్‌ఈజిపితో అనుసంధానంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టాం. ప్రస్తుతం బాగా పనిచేస్తున్న ఐకెపి కేంద్రాలు ఎక్కడైతే ఉన్నాయో, ధాన్యం ఎక్కువగా కొనుగోలు చేశామో అక్కడ రూ.40,000 అంచనా వ్యయంతో పెద్ద మొత్తంలో ఎన్ఆర్‌ఈజిపి నిధులను కూడా అనుసంధానం చేస్తూ, వ్యవసాయ గోదాములు మరియు కళ్లాలు కూడా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాం. మొదటి విడతలో అందుకు కొంత నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది. దానికి కూడా ఎన్ఆర్‌ఈజిపిని అనుసంధానం చేయడం జరిగింది. మిషన్ కాకతీయ పేరిట చెరువులు, కుంటల గొలుసు కట్టు పునరుద్ధరణ వంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. కాబట్టి ఎన్ఆర్‌ఈజిపి మనకు కొనసాగినట్లైతే దాన్ని అనుసంధానం చేసుకోవచ్చు. దాని ద్వారా కేవలం పని మాత్రమే సృష్టించడం కాకుండా, పాజిటివ్ అసెట్స్‌ను కూడా సృష్టించడానికి అవకాశం ఉంది. చెరువులు, కుంటలు, గోదాములు మరియు కళ్ళాలు అనేవి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు సంబంధించినవి కాబట్టి, ఇప్పటికే ఈ కార్యక్రమం వ్యవసాయం మిళితమై ఉందనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను. ఇంతకు పూర్వం సభ్యులు అడిగిన ప్రశ్న పూర్తి సమాధానం ఇవ్వలేదని వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రూ.10.00,000 రూ.12,00,000 వ్యయంతో పంచాయతీ రాజ్ భవనాలు అంచనా వేశామని చెప్పడం జరిగింది. అయితే ఇప్పుడు నాకు సంబంధిత శాఖ నుంచి వివరాలు అందిన ప్రకారం సుమారు రూ.12 లక్షలు మేజర్ గ్రామ పంచాయతీలకు ఇచ్చేవాళ్ళం. సభ్యులు చెప్పినట్లు ఆ నిధులు సరిపోక కొన్ని భవనాలు అసంపూర్ణంగా మిగిలిపోవడం వాస్తవం. ఇది నా నియోజకవర్గంలో జరిగింది. దానికి సంబంధించి ఇంకా అవసరమైన నిధులను సమకూర్చడానికి ఈ ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్ : (శాసనసభ నియోజక వర్గం) గ్రామాల్లో అట్టడుగు బలహీన వర్గాలైన చాలామంది వ్యవసాయ కూలీలు, ఇతర కూలీలకు ఉపాధి దొరకని సందర్భాల్లో ఉపాధి పథకంలో కూలీల కోసం రాత్రి 12 గంటల వరకు వేచి ఉండడం ఎంత మాత్రమూ సబబు కాదనే విషయాన్ని తెలియజేసుకుంటూ, ఎన్ఆర్-ఈజిపి పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వానికి పంపుతూ, ఈ పథకం ద్వారా తెలంగాణా రాష్ట్రానికి పెద్దఎత్తున నిధులు కేటాయించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మీ ద్వారా కోరుకుంటూ, తీర్మానాన్ని బలపరిచి, పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ప్రతిపక్షంలో ఉన్న సభ్యుడు చేసిన సూచనను మంత్రిగారు గౌరవిస్తూ దాన్ని కొనసాగింపుగా, సభ్యులందరూ ఆమోదంతో ఆ పథకాన్ని కొనసాగించాలని మాట్లాడడం, మండలిలో చాలా చక్కటి సాంప్రదాయం నెలకొల్పినందుకు నేను సభ్యులందరినీ మనసారా అభినందిస్తున్నాను.

## ఆర్ఎంపి., పి.ఎం.పి. వైద్యుల ప్రాక్టీసు క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం.48 (48)

సర్వశ్రీ డి. శ్రీనివాస్, ఎం. రంగారెడ్డి, ఫారూఖ్ హుస్సేన్, పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రిగారు (వైద్య, ఆరోగ్య శాఖ) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల వివరాలేమిటి;

(ఆ) ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల ప్రాక్టీసును ప్రామాణికం, చట్టబద్ధం చేసేందుకు, వారికి ధృవపత్రాలను ఇవ్వడం ద్వారా వారి ప్రాక్టీసును క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ) (డా. టి. రాజయ్య) (అ) తెలంగాణ రాష్ట్రంలో 25,741 మంది ఆర్ఎంపిలు, పిఎంపిలను నమోదు చేయడమయింది.

(ఆ) లేదండీ.

డా. టి. రాజయ్య : అధ్యక్షా, సభ్యులు తెలంగాణా రాష్ట్రంలో పని చేస్తున్న డాక్టర్ల వివరాలు అడిగారు. అలాంటి ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మనం చూస్తున్నాం. జూనియర్ డాక్టర్ల సమ్మె నడుస్తున్నది. దాన్నిబట్టి మనకు అర్థమయ్యే విషయం ఏమంటే గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి వారు పనిచేయడానికి

సిద్ధంగా లేని, ప్రతి గ్రామంలో ఆర్‌ఎంపీలు, పిఎంపిలు ఖచ్చితంగా ఉన్నారు. వారు కనీస వైద్య అవసరాలను తీర్చడానికి సిద్ధంగా ఉన్నారు. వారు తరువాత మండల, జిల్లా కేంద్రాలకు వెళ్ళే అవకాశం వస్తుంది. ఇటువంటి వారికి some sort of protection, లేదా వాళ్ళ ప్రాక్టీస్‌కు వైద్యవిధానంలో ఒక చట్టబద్ధతను కల్పించినట్లైతే వారికి ప్రోత్సాహం అందించినట్లవుతుంది. కాబట్టి దాన్ని ప్రభుత్వం తప్పకుండా చేయాలి. ఎందుకంటే కొన్ని గ్రామాల్లో వాస్తవానికి వీరికి ఉన్న ప్రాక్టీసు కూడా ఎంబిబిఎస్ డాక్టర్లకు లేదు. కనుక వారికి ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. క్వాలిఫైడ్ డాక్టర్లు గ్రామాలకు వెళ్ళడానికి సిద్ధంగా లేనప్పుడు, వారు అక్కడ సేవలందిస్తున్నారు కనుక ప్రభుత్వం వారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకున్నారో తెలియజేస్తే బాగుంటుంది.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, మండల, జిల్లాల్లో ఆసుపత్రులు పెట్టినా, పది ఇళ్లు ఉండే చిన్న తాండాల్లో కూడా ఆర్‌ఎంపి డాక్టర్లు తప్పనిసరిగా ఉన్నారు. ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టినా, వీరికి కూడా మంచి శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ కూడా ఇచ్చినట్లయితే ప్రభుత్వానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే, స్థానికంగా ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలకు వెంటనే అందుబాటులో ఉండేది ఆర్‌ఎంపి డాక్టర్లే. కాబట్టి, వారు చాలా కాలం నుంచి అనేక సందర్భాల్లో మమ్మల్ని గుర్తించండి అని ప్రభుత్వాలకు విన్నవిస్తున్నారు. దీని విషయమై ప్రభుత్వం ఆలోచించి వారిని గుర్తించి, అవసరమైతే వారికి నాణ్యమైన శిక్షణ ఇచ్చి వారి స్థాయిని పెంచే విధంగా చర్యలు తీసుకుంటే బావుంటుంది. కనుక ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం.

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, గ్రామస్థాయిలో జూనియర్ డాక్టర్లు వెళ్ళి వైద్యం చేసే పరికరాలు లేవు, వారు కూడా అక్కడికి వెళ్ళే పరిస్థితుల్లో లేరు. కేవలం పీజీలు చేయడానికి మాత్రమే పనికి వస్తున్నాయి. ప్రతి గ్రామంలో ఇదివరకే ప్రాక్టీసులో ఉన్నారు. వారికి మరికొంత కాలం మూడు, ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ ఇచ్చి పంపిస్తే, వారు గ్రామస్థాయిలో ఉండి సక్రమంగా పని చేస్తారు. అందుకు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడదు, కాబట్టి దీన్ని చాలా చక్కటి సూచనగా భావించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మరొకసారి పునరాలోచన చేయాలి. ఎందుకంటే ఎన్నికల ప్రణాళికలో ఆర్‌ఎంపి, పిఎంపి డాక్టర్లకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ ఇచ్చి వారిని ధృవీకరిస్తాం అని స్పష్టంగా చెప్పారు. దాన్ని పరిశీలిస్తున్నామని చెపితే బాగుంటుంది కానీ లేదు అని అంటే పూర్తిగా తిరస్కరించినట్లు అవుతుంది కాబట్టి వారు బేజారైపోతారు. కాబట్టి ఎన్నికల ప్రణాళికలో చేర్చిన అంశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని, దాన్ని పునరాలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. టి. రాజయ్య: అధ్యక్షా, గతం ప్రభుత్వం 27-03-2008లో ఆర్‌ఎంపి, పిఎంపి డాక్టర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేసింది. సమాజంలో ఉన్న అభద్రతా భావాన్ని తొలగించాలనే ఉద్దేశ్యంతో, వారికి శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయడమైంది. అదేవిధంగా వారి సేవలను గ్రామ స్థాయిలో ఉపయోగించుకోవాలని ఉద్దేశ్యం. అయితే వారిని డాక్టర్లుగా గుర్తించి క్రమబద్ధీకరించడమనేది సాధ్యం కాదని చెప్పడం జరిగింది. ఎందుకంటే, they are unqualified. అందునా కొందరు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీలో ఫెయిల్ అయినవారున్నారు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో వారిని డాక్టర్లుగా గుర్తించడం కుదరదు. అందుకనే ఆర్‌ఎంపి, పిఎంపిలు తెలంగాణా ఉద్యమంలో ముఖ్యభూమికను పోషించారు కాబట్టి పెద్దలు, మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు తొలి కేబినెట్ సమావేశంలోనే అనేక నిర్ణయాలతోపాటు వైద్య, ఆరోగ్య శాఖలో ప్రధాన అంశమైన ఆర్‌ఎంపి, పియంపిలకు శిక్షణ కార్యక్రమాన్ని మరలా చేపట్టాలనే ఉద్దేశ్యంతోటి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఎందుకంటే గ్రామాల్లోని గ్రాస్‌రూట్ లెవెల్‌లో ఆశా వర్కర్లున్నారు. వారిపైన ఏయన్‌యం-1, 2 ఉంటారు. హెల్త్ వర్కర్లు తరువాత పిహెచ్‌సిలు ఉంటారు. కాబట్టి, ఆశా వర్కర్‌తో సమానంగా గ్రామాల్లో పనిచేయడానికి ఆర్‌ఎంపి, పిఎంపిల సేవలు ఉపయోగించుకోవాలని, వారికి కనీస వైద్య పరిజ్ఞానం, సర్టిఫికేటు ఇవ్వాలని, తెలంగాణా రాష్ట్రంలో 25,741మందిని గుర్తించి వారికి తెలంగాణా వైద్య విధాన పరిషత్‌లో ఇప్పటివరకు 12,900 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇంకా 12,841 మందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రిగారి ఆదేశంతో ప్రణాళికలు సిద్ధ చేయడం జరిగింది. అందుకు దాదాపు రూ.46,01,840లు ఖర్చు చేయడం జరిగింది. ట్రైనింగ్ సిబ్బంది, పుస్తకాలు, డివిడి మరియు ప్రింటింగ్ కోసం రూ.31,81,840లు టీచింగ్ కోసం రూ.7,00,014, ఇతర ఖర్చులకు రూ.3,06,000 ఖర్చవుతున్నది. డివిడిస్లట్ ఇవ్వడం కోసం దానికి రూ.5 లక్షలు అవుతున్నది. అయితే, వీరికి ట్రైనింగ్ పూర్తయిన తరువాత పరీక్ష కూడా నిర్వహించడం జరుగుతుంది. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి కమ్యూనిటీ పారా మెడిక్ అనే సర్టిఫికేట్ కూడా ఇవ్వడం జరుగుతుంది. అలా ఇచ్చిన తరువాత వారిని ప్రభుత్వం గుర్తిస్తుంది. వీరిని డాక్టర్లుగా మాత్రం గుర్తించడం జరగదు. అదేవిధంగా మందులు సూచించడానికి కుదరదు. ప్రథమ చికిత ఇంటి వైద్యం, అవగాహన కార్యక్రమాలు early

identification, serious disease identification చేయడానికి మాత్రమే వారికి అనుమతి ఉంటుంది. వారి సేవలను గ్రామస్థాయి వరకే ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. ఆ విధంగా వారిని ప్రోత్సహించడానికి పరభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆర్ఎంపి, పిఎంపిలకు ఉన్న పరిజ్ఞానాన్ని గ్రామస్థాయిలో ఉపయోగించుకోవడం, పోలియో డ్రాప్స్, ఇమ్యూనైజేషన్, ఎపిడమిక్స్ వచ్చినపుడు గానీ వారి సేవలను ఉపయోగించుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## తండాలలో ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు

ప్రశ్నసెం.180 (49)

శ్రీ సబావట్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) ప్రత్యేకించి తండాలలో నర్సరీ తరువాత నుండి ఇంగ్లీషు మీడియం పాఠశాలలను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఉద్దేశించిందా;

(ఆ) అయితే, వాటిని ఎప్పటి నుండి ప్రారంభించడ మవుతుంది?

గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. జగదీశ్ రెడ్డి ):- (అ) అవునండీ.

(ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. త్వరలోనే కాలపరిమితిని నిర్ణయించడమవుతుంది.

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు రాములు నాయక్ గారు ప్రత్యేకించి తాండాల్లో ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఉద్దేశించిందా? అని అడిగారు. వాస్తవానికి ఒక తాండాల్లోనే ప్రవేశపెట్టాలనే ఆలోచన కాదు కానీ, ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలా, వద్దా అనే విషయం చర్చ జరుగుతుంది. ఈ విషయమై జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా కొన్ని భిన్నమైన వాదనలున్నాయి. ప్రాథమిక విద్యను మాతృ భాషలోనే బోధించాలనేది ఒక వాదన ఉంది. కానీ ప్రపంచస్థాయిలో మన పిల్లలు పోటీ పడాలంటే ప్రాథమిక స్థాయినుండే ఇంగ్లీషు మీడియం పెట్టాలనే ఒక వాదన కూడా ఉంది. విద్యాహక్కు చట్టం ప్రకారం ఒక కిలోమీటరు పరిధిలో ప్రతి తండాలో కూడా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశాం. అయితే, మన పాఠశాలల్లో ఐదు సంవత్సరాలకు విద్యార్థులను పాఠశాలల్లోకి చేర్చుకోవాలనే నిబంధన ఉండడం, అది కూడా తెలుగు మీడియంలో ఉండడం వల్ల ప్రస్తుతం సమాజంలో ఇంగ్లీషు మీడియంలో చదువుకోవాలనే కోరిక కూడా బాగా పెరిగిపోయింది. ప్రతి ఒక్కరు కూడా కూలీ చేసుకుని అయినా సరే, అధిక ఫీజులు చెల్లించి ఇంగ్లీషు మీడియం పాఠశాలలకు పంపడమనేది మనం చూస్తున్నాం. అందుకే మన ముఖ్యమంత్రిగారు కూడా ప్రాథమిక స్థాయిలోనే ఆంగ్లమాధ్యమాన్ని చేర్చడమనే అంశాన్ని ఆలోచిస్తే బాగుంటుందని సూచించడం జరిగింది. దానిపై తప్పకుండా ఇంకొంచెం సమగ్రంగా చర్చ చేసి ప్రాథమిక స్థాయిలో ఏ దశలో దీన్ని అమలు చేస్తే బాగుంటుంది, ఏ సబ్జెక్టులు ఇంగ్లీషులో బోధిస్తే సరిపోతుంది, లేదా ఇంగ్లీషు సబ్జెక్టును ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టి మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌ను మాతృ భాషలో కొనసాగించాలా అనే విషయంపై చర్చ కొనసాగుతుంది. తప్పకుండా రానున్న విద్యాసంవత్సరానికి దీనిపై ఒక నిర్ణయం తీసుకొని మోడల్ ప్రాజెక్టుగానైనా కొన్ని చోట్ల ప్రారంభిస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. తప్పకుండా ఆ ప్రతిపాదనను పరిశీలిస్తున్నాం.

**12.40 మ.** శ్రీ సభావత్ రాములు నాయక్: అధ్యక్షా, నేను పుట్టి పెరిగింది నారాయణ ఖేడ్‌లో అక్కడ ఉన్న కంఠి మండలంలో కన్నడ, మహారాష్ట్ర రెండు భాషలు మాట్లాడతారు. తెలుగు మీడియం పాఠశాలలు లేని చోట కన్నడ మీడియంలో చదవడానికి విద్యార్థులు వెళుతున్నారు. కన్నడ భాషలో ఒక విద్యార్థికి10వ తరగతిలో 70 నుండి 80 మార్కులు వస్తాయి. అదే విద్యార్థికి ఇంటర్‌మీడియట్‌కు పోయేసరికి 55 మార్కులు వస్తాయి. ఇంగ్లీషులో ఒక లెటర్ రాయమంటే గౌరవనీయులైన కలెక్టర్ గారికి అని రాస్తారే తప్ప To The Collector అని రాయలేకపోతున్నారు. ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రిగారికి విన్నవించేది ఏమిటంటే.. మనం ఎన్నికలలో వాగ్దానం చేసినట్లుగా K.G నుండి P.G వరకు మంచి విద్యను అందించాలని కోరుతున్నాను. గిరిజనులకు తమ ప్రాంతాలలో ఇంగ్లీషు మీడియం పాఠశాలలను ఏర్పాటు చేయాలనే కోరిక ఉంది. దానికి అనుగుణంగా ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా గూడేలల్లో, తండాలలో ఇంగ్లీషు మీడియం పాఠశాలలను ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాము.

శ్రీ కాటేపల్లి జనార్థన్ రెడ్డి : అధ్యక్షా, ఇటీవల కాలంలో ఏజెన్సీ ప్రాంతంలోని గూడేలు, తండాలను రెండు రోజుల పాటు అక్కడ ఉండి అక్కడున్న పాఠశాలలను సందర్శించడం జరిగింది. నా దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలు మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. ముఖ్యంగా, ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న అమ్రాబాద్ మండలంలో ఉన్న పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం సంగతి అలా ఉంచితే, అసలు ఉపాధ్యాయులే లేక చాలా పాఠశాలలు మూతపడ్డాయి. నేను అక్కడ విచారిస్తే, ఒక పాఠశాలలో 15 మంది పిల్లలున్నారు కానీ ఒక్క ఉపాధ్యాయుడు కూడా అక్కడ నియమించబడలేదు. కారణం ఏమిటంటే.. జీ.వో. నెం.3 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలో ఏజెన్సీకి చెందిన వారినే ఉపాధ్యాయులుగా

నియమించాలనే నిబంధన ఉండడం వల్ల నియామకం కాలేదని తెలిసింది. కాబట్టి ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేకంగా ఒక డి.ఎస్.సిని నిర్వహించి, క్వాలిఫికేషన్‌లో కూడా కొంచెం సడలింపునిచ్చినట్లయితే ట్రైబల్స్‌కు ఉద్యోగవకాశాలు కల్పించిన వారమవుతాము, వాళ్ల ద్వారా మిగతా ట్రైబల్స్‌ని కూడా విద్యావంతులుగా చేసే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రత్యేక డిఎస్సీని నిర్వహించడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తోందా అని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే.. డిస్ట్రిక్ట్ కేడర్ పోస్టుల నియామకంలో 80 ః 20 నిష్పత్తిలో నియామకం చేస్తాం. 80 శాతం లోకల్, 20 శాతం నాన్ లోకల్ అంటున్నారు. కానీ ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉండడం వల్ల ఏజెన్సీ ప్రాంతంలో వేరే కేటగిరికి చెందిని అర్హులైన వాళ్లు మా ప్రాంతంలో సేవ చేయాలనే తపనతో ఉన్నారు కనుక జీ.వో నెం.3ను సవరించి 80ః20 నిష్పత్తిలో నియామకం చేసే ఆలోచన ఏమైనా ఉందా మంత్రి గారిని అడుగుతున్నాను. డిఎస్సీ ద్వారా రిక్రూట్‌మెంట్ చేసే లోపు వెంటనే అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను అక్కడ నియమించాలి. గతంలో ఏజెన్సీ ఏరియాలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేయడానికి ఎవరూ ఇష్టపడకపోతే ప్లెయిన్ ఏరియాలో ఇచ్చే వేతనం కంటే రెట్టింపు ఇస్తే అక్కడ కొంతమంది పనిచేయడం జరిగింది. ఇప్పుడు కూడా అదే విధంగా రెట్టింపు గౌరవ వేతనం ఇచ్చి నియామకం చేసేటట్లుగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మరో విషయం ఏమిటంటే.. అక్కడున్న ఉన్నత పాఠశాలలను కొన్నింటిని సందర్శించడం జరిగింది. అక్కడకు వచ్చే విద్యార్థులు దాదాపుగా 20 – 25 కిలో మీటర్లు ప్రయాణం చేసి వస్తున్నారు. కొంతమంది విద్యార్థులు సరైన రోడ్డు మార్గంలేక అడవులలో గుండా నడుచుకుంటూ పాఠశాలలకు వస్తున్నారు. కాబట్టి వారికి పాఠశాల సమయాలు కొంచెం మార్చి ఉదయం10 గంటల నుండి సాయంత్రం 04.30 వరకు పెట్టినట్లయితే వాళ్లకు వీలుగా ఉంటుంది కాబట్టి అటువంటి ఆలోచన చేయమని కోరుతున్నాను. అదృష్టం కొద్దీ మనకు K.G నుండి P .G వరకు ఒకే విద్యాశాఖా మంత్రిగారు ఉన్నారు. గతంలో ట్రైబల్ కమిటీలో పనిచేసిన అనుభం నాకు ఉంది. ఈ రోజు వివిధ ప్రభుత్వ శాఖలలో S.T బ్యాక్‌లాగ్ పోస్టులు ఎన్ని ఉన్నాయి? ఆ ఉద్యోగాలు ఎస్టీ అభ్యర్థులు పొందడానికి వీలుగా, వాటికి కావాల్సిన క్వాలిఫికేషన్స్‌ను పొందడానికి అభ్యర్థులను ప్రోత్సహించడానికి యూనివర్సిటీ పరిధిలో చేపడుతున్న చర్యలు ఏమిటి అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవకాశం వాళ్లకు కల్పించినట్లయితే అటు ఉపాధి కల్పించినవారమవుతాం, విద్యార్థులకు చదువు చెప్పించినవారమవుతాము. రెండు విధాల లాభం జరుగుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ పూల రవీందర్ః అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని రెండు విషయాలు అడగదలచుకున్నాను. మొదటిది ఇంగ్లీషు మీడియం గురించి శ్రీ రాములు నాయక్ గారు చెప్పినట్లుగా కులాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేవారంతా పేదవారు. వారికి ఇంగ్లీషు మీడియం విద్యను అందించాలనే సదుద్దేశం ప్రభుత్వానికి గనుక ఉంటే రెండు నిబంధనలను సడలింపు చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు 50 సంవత్సరాల క్రితం మనం తయారుచేసుకున్నవి. మొదటిది మన పాఠశాలల్లో చేర్చుకోవాలంటే విద్యార్థుల వయస్సు 5 సంవత్సరాలు నిండి ఉంటేనే చేర్చుకుంటున్నాం. కానీ ప్రైవేటు పాఠశాలల్లో మూడు సంవత్సరాలకే అడ్మిషన్ ఇస్తున్నారు. L.K.G పేరుతో తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటోంది. పిల్లల ఐ.క్యూ స్థాయి పెరిగింది కాబట్టి 3 సంవత్సరాలకే పిల్లలను అడ్మిట్ చేసుకునే అవకాశం ఇవ్వాలి. అదే విధంగా ఇంగ్లీషు మీడియంను కూడా ప్రవేశపెట్టాలి. దానికి నిబంధనలు ఒప్పుకోవు అనుకున్నప్పుడు రెండవ అంశం క్రింద ఖచ్చితంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కేవలం తెలుగు మీడియంను మాత్రమే అమలు చేయండి. ఒకచోట తెలుగు మీడియం, మరోచోట ఇంగ్లీషు మీడియం ఉంటే పిల్లలకు ఇబ్బందిగా ఉంటుంది. మూడవ అవకాశం క్రింద, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కొంత రిజర్వేషన్ కల్పించినట్లయితే ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య ఖచ్చితంగా పెరుగుతుందనేది నా అభిప్రాయం.

శ్రీ ఎం. రంగారెడ్డి ః అధ్యక్షా, ప్రైవేటు స్కూళ్లల్లో ఇంగ్లీషు మీడియం అన్ని జిల్లాలలో అన్ని కేంద్రాలలో ఉంది. K.G నుండి P .G వరకు పథకం అమలు జరిగే వరకు ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్న SC,ST, BC, Minority, దళితుల పిల్లలకు ప్రభుత్వం ఇస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంటు ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు రాములు నాయక్ గారు చెప్పిన విషయం గురించి అమ్మ, నాన్న అనే కల్చర్ పోయి, మమ్మీ డాడీ అనే కల్చర్ రావడం ఎంతవరకు సమంజసం అనే వాదన నడుస్తోంది. మన రాష్ట్రంలోనే కాదు, జాతీయ, అంతర్జాతీయంగా కూడా మాతృభాషను నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం అనే చర్చ కూడా ఉంది. ఇది అంత సులువుగా చెప్పే విషయం కాదు. మాతృభాషను కాపాడుకుంటూ ఇంగ్లీషు మీడియంను ఎలా నిర్వహించాలనే విషయం గురించి సుదీర్ఘ చర్చ జరగాల్సిన అవసరం ఉంది. బడి ప్రారంభమైనట్లే మన ప్రభుత్వం కూడా ప్రారంభం అయ్యింది. అన్ని సమస్యలు నిదానంగా

పరిష్కరిస్తున్నాము. ఖచ్చితంగా వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఇంగ్లీషు మీడియం విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటాము.

గౌరవసభ్యులు జనార్థన్ రెడ్డి గారు అడిగినట్లుగా ఈ జీ.వో.నెం.3ని తొలగించే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఎందుకంటే అక్కడ గిరిజనులనే నియమించితేనే బాగుంటుంది. అక్కడివారి అభిప్రాయం కూడా అదే. ఎందుకంటే ప్రైమరీ స్థాయిలో వారి భాషలో చెబితేనే త్వరగా అర్థం అవుతుంది. మరియు అక్కడివారికి ఉపాధి కల్పించినట్లవుతుందనే ఉద్దేశ్యంతో గతంలో చేసిన ఈ జీ.వో. ని ఇప్పట్లో మార్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ప్రైవేటు స్కూల్స్‌లో, ప్రభుత్వ పాఠశాలల్లో ఒకే రకమైన నిబంధన పెట్టాలని గౌరవసభ్యులు శ్రీ పూల రవీందర్ గారు సూచించారు. కానీ దానికి రూల్స్ ఎంతవరకు సహకరిస్తాయో తెలియదు. ఎందుకంటే.. కొన్ని చోట్ల వాళ్లకు ఇష్టమై చదువుకుంటున్నప్పుడు మనం ఇంగ్లీషు మీడియం చెప్పకపోగా చదువుకునే వారిని కూడా వద్దనడం ఎంతవరకు సమంజసం అవుతుంది. దాని గురించి ఇప్పుడే చెప్పలేము. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకే రకమైన విద్యను అందించాలనే ప్రతిపాదన ఏదైనా వచ్చినప్పుడు దాని గురించి ఆలోచన చేద్దాం తప్ప ఇప్పటికిప్పుడైతే ఏమీ చెప్పలేము.

ఇకపోతే గౌరవసభ్యులు రంగారెడ్డిగారు అడిగినట్లు K.G నుండి P.G వరకు పథకం అమలు జరిగే వరకు ప్రభుత్వం ఇస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంటు ప్రైవేటు స్కూళ్లకు ఇస్తే ఇదికూడా మరో ఆరోగ్య శ్రీ పథకం లాగే తయారయ్యి, ప్రభుత్వ వైద్యశాలలు ఎలా మూలనపడ్డాయో, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి కూడా అంతే ఉంటుంది. కాబట్టి ప్రైవేటు వాళ్లకు ఇచ్చే ఆలోచన లేదు. K.G నుండి P.G వరకు పథకం గౌరవ ముఖ్యమంత్రిగారి కలల ప్రాజెక్టు. తొందరపాటుతో చేయకుండా, అన్ని విద్యా విధానాలలో ఉన్న మంచిని తీసుకుని ప్రపంచంలోనే మెరుగైన విద్య, విజ్ఞానం, ఉపాధిని అందించే విధంగా విద్యా విధానాన్ని తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నాం కాబట్టి ప్రైవేటు వారికి ఇచ్చే ఆలోచన ఏమీ లేదు. గౌరవసభ్యుల సూచనలన్నీ పరిగణన లోకి తీసుకుని, మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వం తరుపున ఏ ఏ చర్యలు తీసుకోవాలో అవన్నీ తీసుకుంటామని మీద్వారా గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్థన్‌రెడ్డి: అధ్యక్షా, జీవో 3 ను రద్దు చేయమని కాదు. జీవో 3 ప్రకారం ఏజెన్సీ వాళ్లను అక్కడ అపాయింట్ చేసుకుంటూ, ఇంటర్ పూర్తిచేసి బి.ఎ, టి.టి.సి చేయని వారు, గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేసి బి.ఎడ్ చేయనటువంటి వారు కొందరు ఉన్నారు కనుక అలాంటి వాళ్లకు స్పెషల్ డి.ఎస్సీని కండక్ట్ చేసి మనం ఇన్‌సర్వీస్ ట్రైనింగ్ ఇచ్చే విధంగా చేసినట్లయితే అటు వాళ్లకు ఉద్యోగం కల్పించిన వాళ్లం అవుతాము. అలాగే, వారి ద్వారా ట్రైబల్స్‌ను ఎడ్యుకేట్ చేసిన వారమవుతామనేది నా సూచన.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు: (స్థానికసంస్థలు) అధ్యక్షా, ఈ ప్రభుత్వం కె.జి నుంచి పి.జి వరకు ఉచిత విద్య ప్రవేశ పెడతామని చెబుతున్నారు కదా! దానికి సంబంధించి ఏదైనా రోడ్ మ్యాప్‌ను రూపొందించారా? ఎప్పుడు ఏమి చేయబోతున్నారనే దాని మీద రోడ్ మ్యాప్ రూపొందించబడిందా? మీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలనే విషయాన్ని కూడా గుర్తు చేయదలచుకున్నాను. ఈ ఐదు సంవత్సరాలలోకే .జి టు పి.జి ఎప్పటి నుండి అమలు చేస్తారనే స్పష్టత ఈ రాష్ట్ర ప్రజలకు ఇవ్వగలరా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జి.జగదీశ్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు జనార్థన్ గారు చెప్పిన సూచన ప్రకారం తప్పకుండా ఎక్కడైనా అర్హులైన అభ్యర్థులు లేక అపాయింట్‌మెంట్స్ లేక ఆ ప్రాంతంలో పాఠశాల పెట్టే పరిస్థితి లేదనే విషయం మా దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. నిజంగానే వారు చెప్పింది వాస్తవమేనా? అర్హులైన అభ్యర్థులున్నారా లేదా అనేది మేము పరిశీలన చేస్తాము.

రెండవ విషయం శ్రీ పోట్ల నాగేశ్వర్‌రావు గారు అడిగినట్లు.. గతంలోనే రెండ్రోజుల క్రితమే దీని మీద మనము ఈ విషయం మీద చర్చ కూడా చేశాము. ప్రత్యేకంగా ప్రశ్న కూడా వచ్చింది. దానికి సంబంధించి మొదటగా సింపోజియమ్స్‌ను ఏర్పాటు చేయాలని, ఒక మంచి విద్యావిధానం రూపొందించాలి కాబట్టి, తొందరపడి హడావుడిగా చేసి, మనకు మనమే ఇబ్బంది తెచ్చుకునే పరిస్థితి కాకుండా, రెండ్రోజులు ఆలస్యమైనా సరే అది వచ్చే విద్యాసంవత్సరానికి ప్రారంభించాలా, లేదా కొన్ని మోడల్ స్కూళ్లను పైలట్ ప్రాజెక్టుల క్రింద తీసుకుని చెయ్యాలా? మొదట విద్యా విధానం రూపొందించుకోవాలి. అది ప్రధానమైనది. రెండవ విషయం, infrastructure. ముందుగా విధానం గురించి నిర్ణయించాలి కాబట్టి, ప్రాథమికంగా సింపోజియమ్స్‌ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆదేశం ఇవ్వడం జరిగింది. సాధ్యమైనంత తొందరలోనే ఆ పథకాన్ని తీసుకురావాలని, ఒకమంచి విద్యా విధానాన్ని ప్రపంచానికి చూపించాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉంది. ఎంత వీలైతే అంత తొందరగా తీసుకువస్తాము.

## ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మంచినీరు సౌకర్యాలు

ప్రశ్న నెం. 27

సర్వశ్రీ టి. సంతోష్‌కుమార్, మంగం రంగారెడ్డి, ఎం.ఎస్.ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సిలు.:– గౌరవనీయులైన విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) టాయిలెట్లు, త్రాగునీటి సౌకర్యాలు లేనందున రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బడి మానివేస్తున్న విద్యార్థినుల సంఖ్య పెరుగుతున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) అయితే, అందుకు సంబంధించి జిల్లావారీ వివరాలు ఏమిటి : అట్టి కనీస సౌకర్యాలను సమకూర్చడం కోసం తీసుకునే చర్యలేమిటి ?

గౌరవనీయులైన విద్యాశాఖామంత్రి గారు (శ్రీ జి. జగదీశ్‌రెడ్డి): (అ) లేదండీ. ప్రభుత్వ పాఠశాలల్లో బడి మానివేస్తున్న విద్యార్థినుల సంఖ్య తగ్గుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే టాయిలెట్లు, త్రాగునీటి సౌకర్యాలు లేవు.

(ఆ) రాష్ట్రంలో 28, 982 ప్రభుత్వ పాఠశాలలకు గాను, 2,122 పాఠశాలలకు బాలికలకు టాయిలెట్ల సౌకర్యం లేదు, 4,693 పాఠశాలలకు త్రాగునీటి సౌకర్యాలు లేవు. అయినప్పటికీ, అవసరమైన పాఠశాలలకు కుండలు, డ్రమ్ములు మొదలైన వాటి ద్వారా తాత్కాలికంగా త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించడమవుతున్నది.

జిల్లావారీ సవివర పట్టికను అనుబంధం - I లో సభా సమక్షంలో ఉంచడమయింది.

పాఠశాలల్లోని కనీస సౌకర్యాలను సమకూర్చడం కోసం తీసుకునే చర్యలను అనుబంధం - II లో సభ సమక్షంలో ఉంచడమయింది.

### అనుబంధం-1

### ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, త్రాగునీటి సౌకర్యాల లభ్యత స్థితి

| వరుస సంఖ్య | జిల్లా | మొత్తం పాఠశాలలు | | | టాయిలెట్లు లేని పాఠశాలల సంఖ్య | | | త్రాగు నీటి సౌకర్యం వున్న పాఠశాలల సంఖ్య | త్రాగు నీటి సౌకర్యం లేని పాఠశాలల సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పట్టణ | గ్రామీణ | మొత్తం | పట్టణ | గ్రామీణ | మొత్తం | | |
| 1. | అదిలాబాదు | 202 | 3741 | 3943 | 37 | 589 | 626 | 2945 | 998 |
| 2. | ఖమ్మం | 180 | 3157 | 3337 | 9 | 198 | 207 | 3099 | 238 |
| 3. | మహబూబ్‌నగర్ | 176 | 3678 | 3854 | 7 | 185 | 192 | 2884 | 970 |
| 4. | మెదక్ | 195 | 2689 | 2884 | 13 | 345 | 358 | 1920 | 964 |
| 5. | నల్గొండ | 220 | 3038 | 3258 | 8 | 105 | 113 | 3173 | 85 |
| 6. | నిజామాబాదు | 142 | 2161 | 2303 | 6 | 132 | 138 | 2146 | 157 |
| 7. | రంగారెడ్డి | 488 | 1797 | 2285 | 42 | 382 | 424 | 1602 | 683 |
| 8. | వరంగల్ | 140 | 3126 | 3266 | 2 | 55 | 57 | 2869 | 397 |
| 9. | కరీంనగర్ | 406 | 2697 | 3103 | 0 | 0 | 0 | 3078 | 25 |
| 10. | హైదరాబాదు | 749 | 0 | 749 | 7 | 0 | 7 | 573 | 176 |
| | మొత్తము | **2898** | **26084** | **28982** | **131** | **1991** | **2122** | **24289** | **4693** |

చర్యలు:

1. వాస్తవానికి గతంలో ఈ నిర్మాణాలకు నిర్మల్‌భారత్ నిధులు కేంద్రప్రభుత్వం నుంచి వచ్చేవి. ఈ సంవత్సరం కూడా మేము ఈ RTE Act ప్రకారం అన్ని స్కూళ్లలో ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశమిచ్చిందో దాని ప్రకారం అన్ని పూర్తిచేయడానికి ఒక అంచనా వేసి దాని ప్రకారం ఈ సంవత్సరం 197.94 కోట్ల రూపాయలను శాంక్షన్ చేయాలని కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

2. అయితే, అనుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని నిర్మల్‌భారత్ అభయాన్ నుంచి తీసివేసి స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ అభయాన్‌లోకి మార్చడం జరిగింది. అదే సందర్భంలో స్వచ్ఛ్ ముందేమో పంచయితీ రాజ్‌శాఖ ద్వారా చేసిస్తామని దానిలో చెప్పారు.

తరువాత దానిని మార్చి విద్యాశాఖ ద్వారా చేయాలని కేంద్రప్రభుత్వం నుండి సర్క్యులర్ రావడము జరిగింది. అదే సర్క్యులర్‌లో, CSR కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఈ కార్పోరేట్ కంపెనీలకు బాధ్యత అప్పజెప్పుతున్నాము. వీళ్ల ద్వారా మీరు ఏర్పాటు చేయాలి అని కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు మనకు రావడం జరిగింది. దీని క్రింద అయిదు ప్రభుత్వ రంగ యూనిట్లు 176 పాఠశాలల్లో నిర్మాణం చేస్తామని సంసిద్ధత తెలియజేశారు.

3. అలాగే నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ వారు రూ.10 కోట్లతో కొన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు.

1.00 మ. అదే పద్ధతిలో మన దగ్గర కొన్ని ఐటి సంస్థలు, కంపెనీలు ముందుకు వస్తున్నాయి. వచ్చే వారం ఐటి శాఖ మంత్రి, నేను కలిసి దాదాపు 60, 70 సంస్థల ప్రతినిధులను సంప్రదించడం జరుగుతుంది. వచ్చే వారంలో వారితో సమావేశం ఏర్పాటు చేసి, ఏ ఏ జిల్లాలలో, ఏఏ తాలూకాలలో చేయవలసి ఉంటుందనే విషయంపై వారికి కార్యక్రమాన్ని ఇచ్చి, వచ్చే ఆగస్టు లోపల తప్పకుండా ప్రతి స్కూల్‌లో టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం కల్పించాలనే టార్గెట్ నిర్ణయించుకోవడం జరిగింది. వచ్చే ఆగస్టు వరకు వివిధ కార్పోరేటు సంస్థలు సియస్ఆర్ క్రింద గానీ, ఇతరత్రా పద్ధతుల్లో అన్ని స్కూల్స్‌లో ఈ రెండు వసతులుండే విధంగా చేపట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం నిశ్చయించిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ యం.రంగారెడ్డిః అధ్యక్షా, ప్రస్తుతానికి తాత్కాలిక పద్ధతుల్లో మంచినీటి సౌకర్యం కల్పించండి. ప్లాస్టిక్ కవర్లలో అంటే వాటర్ ప్యాకెట్స్ ద్వారా పిల్లలకి మంచినీరిచ్చే అవకాశం ఉంది, అది పెద్ద ఖర్చేమీ కాదు. దాని గురించి ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావుః (స్థానిక సంస్థలు) అధ్యక్షా, చాలా సంతోషం, మంత్రిగారు వాస్తవాలు మాట్లాడారు. మొత్తం 27వేల పాఠశాలలున్నాయి, అందులో 24వేల పాఠశాలల్లో టాయిలెట్స్ లేవన్నారు. చాలా బాధాకరం. అయితే తొందర్లో చేస్తామన్నారు, చాలా సంతోషం. టాయిలెట్స్ లేకపోవడం వల్ల గర్ల్ స్టూడెంట్స్‌కి చాలా ఇబ్బంది అవుతోంది. 8 నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న అమ్మాయిలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కేపిటల్ సిటీ హైదరాబాదులోని ఖైరతాబాదు, ఎర్రమంజిల్‌లోని పాఠశాలలు షెడ్డులలో నడుస్తున్నాయి. వర్షాలు పడితే చాలా ఇబ్బంది. దోమలు వస్తున్నాయి, అక్కడ ట్యూబ్‌లైట్స్ లేవు, 1కటి గదుల్లో చదువుకుంటున్నారు. ఉచితంగా విద్యని అందిస్తామంటున్నారు, ఓ.కె., that is fine. At the same time, environment కూడా బాగా ఉండాలి కదా ! తరగతి గదులకు వెంటిలేషన్ లేదు, 1కటి గదుల్లో చదువుకుంటున్నారు. ఆక్సిజన్ తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ః అధ్యక్షా, మంత్రిగారు పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ ఐదు నెలల్లో టాయిలెట్స్ ఆగిపోయాయని, మంచినీటి సౌకర్యం ఈ ఐదు మాసాల కాలంలో చేయలేకపోయారన్నది కాదు. చాలా పాఠశాలలకు రూ.20వేలు, రూ.30వేలు ఇచ్చి కొంత నిర్మాణం చేసి కట్టి మధ్యలో వది లేశారు. ఇది కరెక్టు కాదు, ఈ విధంగా చేస్తే కార్యక్రమం ముందుకు పోదు. మగపిల్లల్ని ప్రైవేటు స్కూల్స్‌కి, ఆడపిల్లల్ని గవర్నమెంటు స్కూల్స్‌కి పంపిస్తున్నారు. పాఠశాలల్లో అమ్మాయిలతోబాటు మహిళా టీచర్స్ సంఖ్య కూడా పెరిగింది. పాఠశాలల్లో టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం కల్పించే విషయాన్ని ఒక పాలసీ మేటర్‌గా తీసుకోవాలి. టాయిలెట్స్‌కి నిరంతరం నీటి సరఫరా ఉండాలి. పాఠశాలల్లో రక్షిత మంచి నీటి సౌకర్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి. ఈ రెండింటినీ కోఆర్డినేట్ చేసుకోవాలి నీటి ఏర్పాటు కోసం ఒక స్కూల్‌కి రూ.2లక్షలవుతుందా, ఎక్కువ అవుతుందా అనే విషయాన్ని ప్లాన్ చేసుకుని, అన్ని పాఠశాలలకు ఈ సౌకర్యాలు కల్పించాలి. మన గవర్నమెంటు, మన ముఖ్యమంత్రిగారు, విద్యాశాఖా మంత్రిగారు ఈ విషయాలపై ఆలోచన చేయాలి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, ఈ పారిశ్రామికవేత్తలు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద తమకు వస్తున్న లాభాలలో రెండు శాతాన్ని సామాజిక అవసరాలకు వెచ్చించవచ్చు. దీనికి సంబంధించి చట్టం కూడా ఉంది. ముఖ్యమంత్రి గారు కూడా ఎక్కడో ఈ విషయంపై ప్రకటన చేసినట్లు నాకు గుర్తు. మోటివేట్ చేయండి, ఎన్‌లైటెన్ చేయండి, సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద కొంతవరకు ఈ సమస్య పరిష్కారం అవుతుంది, ఆమేరకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్ః ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపవుట్స్ ఎక్కువ కావడానికి కారణం – అమ్మాయిలకి వాష్‌రూములు, బాత్‌రూములు లేకపోవడమే. ఇవి లేనందున వాళ్లు ఎక్కువగా ప్రైవేటు స్కూల్స్‌కి పోతున్నారు. కూలీనాలీ చేసుకునే తల్లిదండ్రులు ఈ ప్రైవేటు స్కూల్స్ వేసే భారాన్ని భరించలేకపోతున్నారు. ప్రైవేటు స్కూల్స్ మీద ఒక నిఘా పెట్టాలి. అడ్మిషన్స్ ముందు పదివేలు కట్టాలి, మళ్లీ సంవత్సరానికి రూ.30వేలు, రూ.40వేలని ఇష్టమొచ్చినట్లు వసూలు చేస్తున్నారు. అంత సొమ్ము పేదవాళ్లు కట్టలేరు. ప్రభుత్వ పాఠశాలలో నీటి

సరఫరాకి సంబంధించి బోరుంటే మోటరుండదు, మోటరుంటే ట్యాంకు ఉండదు. ట్యాంకుంటే కనెక్షన్ ఉండదు, నల్లాలుండవు. గతంలో ఎంత కట్నం ఇస్తారని అమ్మాయి తల్లిదండ్రులను అడిగే వారు, ఇప్పుడు పరిస్థితి మారిపోయి, అమ్మాయి ఎంతవరకు చదివింది అనే భావన బలపడుతోంది. కాబట్టి ఈ తెలంగాణ తొలి ప్రభుత్వంలో అమ్మాయిలకి సంబంధించి ఎంత కట్నం అన్నది గాకుండా ఎంత చదివిందనే భావన తీసుకరావాలని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అన్ని స్కూల్స్‌లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతోంది. మంచి నీటి కొరతకి సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు రావడం లేదు. నేను ఫస్ట్ రెవ్యూ చేసింది నీటి మీద. నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, పిల్లలను పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమానికి వెళ్లాను. నేను వెళ్లిన స్కూల్స్‌లో ఈ సమస్య నాకు కనిపించింది. ఏ జిల్లాకు పోయినా, నేను చదువుకున్న స్కూల్‌కి పోయినా ఈ సమస్యలు వున్నాయనే విషయం నా దృష్టికి వచ్చింది. గతంలో మా స్కూల్‌కి సంబంధించి మేము కట్టించింది కూడా కూలిపోయింది, మళ్లీ ప్రభుత్వం ఏమీ చేయలేదు. మంచినీటికి సంబంధించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేశాం. మిత్రులు చాలా విషయాలు చెప్పారు, నేను రాజకీయాలలోకి పోవడం లేదు. ఆ పాఠశాలల పరిస్థితి మనకు వచ్చిన వారసత్వం . పరిస్థితి చాలా దారుణంగా ఉంది, వాస్తవమే. మూత్రం వస్తే పోవడానికి ఇబ్బంది ఉందని పాఠశాలల్లో పని చేసే మహిళా టీచర్స్ కూడా రోజు మొత్తం మంచినీళ్లతాగడం లేదు. స్కూల్ దగ్గర్లో తెలిసిన వాళ్ల ఇళ్లుంటే అక్కడ యూజ్ చేసు కుంటున్నామని చెప్పారు. ప్రత్యేకంగా హైస్కూల్‌కి వెళ్లే ఆడపిల్లల సమస్య ఇది. దీన్ని సీరియస్‌గా తీసుకుని వీలైనంత త్వరగా టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం అన్ని పాఠశాలల్లో కల్పించడానికి కృషి చేస్తున్నాం. వచ్చే ఆగస్టు లోపల చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అంతవరకు కూడా ఆగకుండా, అంత లోపల ఎంత వీలైతే అంత చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. టాయిలెట్స్‌కి సంబంధించి కొత్త సిస్టం కూడా వచ్చింది. మెదక్ జిల్లా, ఇస్నాపూర్‌లో కొత్త పద్ధతుల్లో బయో టాయిలెట్స్‌ని తయారుచేస్తున్నారంటే నేను స్వయంగా వెళ్లి పరిశీలించాను. వీటిని పూర్తి చేయడానికి 45రోజులు పడుతుందని వాళ్లు చెప్పారు. ఆగస్టు అని నిర్ణయించాం కానీ అప్పటి వరకు ఆగవలసిన అవసరం లేదు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా వీటిని పూర్తి చేయాలి. ఎందుకంటే మన పిల్లలు, మన టీచర్స్ ఇబ్బంది పడకూడదు. మన ఇంట్లో ఎంత జాగ్రత్తగా ఉంటామో, అదే విధంగా స్కూల్స్‌లో కూడా చేయాలి. గౌరవ సభ్యులు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా వీటిని పూర్తి చేస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: బిల్లులు కట్టకపోవడం వల్ల కొన్ని స్కూల్‌కి కరెంట్ కట్ అయిపోయింది. ట్యాప్స్ ఉంటే కనెక్షన్ లేదు. పిల్లలు చీకట్లో చదువుకుంటున్నారు.

శ్రీ జి. జగదీష్ రెడ్డి: ఎక్కడైనా అటువంటి సంఘటనలు జరిగితే చర్యలు తీసుకుంటాం. వాస్తవానికి సిటీలో సమస్య ఉండవచ్చు. గ్రామాలలో అయితే పగటి పూట లైట్లు వేసుకోవలసిన అవసరం ఉండదు. తలుపులు, కిటికీలు పెద్దవిగా ఉండి చక్కగా వెలుతురు, గాలి వస్తుంటుంది. మంచి వెంటిలేషన్ ఉంటుంది. సిటీలో కొంచెం ఇబ్బంది ఉండవచ్చు. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, I have an announcement to make.

### ప్రకటన

I am to announce to the House that the Lunch has been arranged at 1.30p.m. for the Hon'ble Members in the Dining Hall of Jubilee Hall. All the Hon'ble Members are requested to participate in the Lunch. The Press friends are also invited for the lunch.

### సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

శ్రీ అరికెల నర్సారెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం–ఈ ఏడాది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని అమలు చేయకపోవడం, ఎంసెట్ అడ్మిషన్స్‌లో జాప్యం, వైద్య విద్య ఫీజులను పెంచిన నేపథ్యంలో విద్యార్థులపై పెనుభారం పడడం వంటి పలు విద్యా సమస్యలపై చర్చించాలని కోరుతూ ఇచ్చిన తీర్మానాన్ని తిరస్కరిస్తున్నాం. షార్ట్ డిస్కషన్‌లో ఈ అంశం ఉంది కాబట్టి అందులో చర్చిద్దామని తెలియజేస్తూ ఈ తీర్మానాన్ని తిరస్కరిస్తున్నాం.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: అధ్యక్షా, దీన్ని తిరస్కరించే ముందు రెండు మాటలు వింటారని భావిస్తున్నాం . ప్రభుత్వం చాలా ఆర్భాటంగా ప్రకటించింది. రూ.1500కోట్లు మేము రిలీజ్ చేస్తున్నామన్నారు.

మిస్టర్ ఛైర్మన్: వాయిదా తీర్మానాన్ని తిరస్కరించాం, షార్ట్ డిస్కషన్‌లో ఈఅంశం ఉంది కాబట్టి అప్పుడు మాట్లాడుదాం .

### జీరో అవర్

శ్రీ ఫారూక్ హుస్సేన్: అధ్యక్షా, నిన్న రాత్రి కౌన్సిల్ సమావేశాలు ముగిసిన తర్వాత, ఇంటికెళ్లి టివి పెడితే – నగరంలో కురిసిన అకాల వర్షాల మూలంగా 25/28 ఏళ్ల వయసున్న సత్యవాణి అనే నాలుగు

నెలల గర్భిణీ సికింద్రాబాదు నాలాలో పడి మరణించిందనే విషయం తెలిసింది. ఆ నాలాలో పడి కొట్టుకపోయింది. దీనికి బాధ్యులైన జిహెచ్‌యంసి అధికారులపై చర్యలు తీసుకోవాలి. సంబంధిత ఆఫీసర్స్‌ని సస్పెండ్ చేయాలి. ఆ కుటుంబాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం, కె.సి.ఆర్. గారు ఆదుకోవాలి. రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఆ కుటుంబంలో ఒకరికి గవర్నమెంటు ఉద్యోగం కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఇక్కడే గాకుండా యావత్ తెలంగాణాలో అకాల వర్షాలు పడితే ఎక్కడ బొంద ఉన్నది, ఎక్కడ నాలా ఓపెన్ ఉన్నదో తెలియని పరిస్థితి ఉంది. గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో, జిహెచ్‌యంసి లో అటువంటి వాటిని గుర్తించి ప్రమాదాలు జరగకుండా నిండు ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆమెను కాపాడడానికి తమ్ముడు ప్రయత్నిస్తే, అతను కూడా కొట్టుకపోయే పరిస్థితి వచ్చింది, అయితే వేరే వాళ్లు అతన్ని కాపాడారు. కానీ ఆ నిండు చూలాలి ప్రాణాలను కాపాడలేకపోయారు. ఈ విధమైన ప్రమాదకర పరిస్థితులు ఏర్పడడానికి కారకులైన జియచ్‌యంసి అధికారులపై చర్యలు తీసుకోవాలి. తప్పకుండా ఆ కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యులకి ఒక గవర్నమెంటు ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న: గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రిగారికి తెలియజేసి వారి ద్వారా జవాబు పంపిస్తాం.

## అర్జీ సమర్పణ

మిస్టర్ ఛైర్మన్: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ప్రకటించిన ఉచిత వైద్య సదుపాయాలపై సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు ఇచ్చిన పిటిషన్.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మొన్న అక్టోబరులో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుని హెల్త్‌కార్డులు మంజూరు చేసి, నవంబర్ నుంచి రీయింబర్స్‌మెంటు పద్ధతిని రద్దు చేస్తూ, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులందరూ రెఫరల్ హాస్పిటల్స్‌లో, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఉచితంగా చికిత్స పొందవచ్చని చెబుతూ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆసుపత్రులకు పోతే – మాకు ఎటువంటి గైడ్‌లైన్స్ రాలేదని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. అటు రీయింబర్స్‌మెంటు లేక, ఇటు ఆసుపత్రుల్లో చేరక 12 రోజుల నుం। నానా అవస్థలు పడుతున్నాం . కాబట్టి మీద్వారా కోరేదేమంటే – either reimbursement scheme నైనా కొనసాగించండి లేకపోతే రెఫరల్ ఆసుపత్రుల్లో తప్పకుండా అడ్మిట్ చేసుకునేలానైనా ఆదేశాలు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ టి. రాజయ్య: అధ్యక్షా, ఈ విషయం ఇప్పటికే మా దృష్టికి రావడం జరిగింది. ప్రియతమ ముఖ్యమంత్రిగారు ప్రకటించిన ఈ ఎంప్లాయిస్ హెల్త్ స్కీములో రెండు లక్షల వ్యయ పరిమితి లేకుండా, ఎంప్లాయిస్ కంట్రిబ్యూషన్ లేకుండా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సదుపాయం పొందడానికి అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఆరోగ్య శ్రీ క్రింద ఉన్న హాస్పిటల్స్ దీని విషయంలో ముందుకు రావడం లేదు. దాని కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, parallel గా both the schemes, అంటే పాత రీయింబర్స్‌మెంటు పద్ధతి, అదే విధంగా cashless treatment, రెండూ కూడా ఏకకాలంలో ఈ నెల 30వరకు వర్తించే విధంగా రాత్రి జీఓ జారీ చేయడం జరిగింది. ఎక్కడైతే హాస్పిటల్స్ ప్రభుత్వంతో యంఓయు కి కుదుర్చుకోలేదో అక్కడ ఉద్యోగులు పాత రీయింబర్స్‌మెంటు పథకాన్ని వాడుకోవచ్చు. ఎక్కడైతే హాస్పిటల్స్ ఒప్పందం కుదుర్చుకున్నాయో అక్కడ new cashless medical treatment scheme ని వాడుకునే అవకాశం ఉంది. ఎంప్లాయిస్ కోసం హెల్త్ స్కీములో ఆరోగ్యశ్రీ క్రింద దాదాపు 1885 ప్రొసీజర్స్ తీసుకోవడం జరుగుతోంది. దాదాపు 130 గవర్నమెంటు హాస్పిటల్స్‌లో ఈ ప్రొసీజర్స్ జరుగుతున్నాయి. 938 ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఈప్రొసీజర్స్ జరగడానికి అవకాశం ఉంది. ప్రత్యేకంగా మన తెలంగాణ ప్రాంతంలో 152 ప్రైవేటు హాస్పిటల్స్, 73 గవర్నమెంటు హాస్పిటల్స్ ఉన్నాయి. గవర్నమెంటు హాస్పిటల్స్‌లో ఓ.పి. ట్రీట్‌మెంటు పొందడానికి అవకాశం ఉంది. అదే ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఓ.పి. కావాలంటే దానికి సంబంధించిన నెగోషియేషన్స్ జరుగుతున్నాయి. అక్కడ కూడా ఉచితంగా చేయాలని గవర్నమెంటు కోరుతోంది. దాదాపు 16లక్షల మందికి ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. ఈ బడ్జెట్‌లో మందుల కోసం రూ.96కోట్లు, ఇన్‌పేషంట్స్‌కి సంబంధించి హాస్పిటల్ ఛార్జెస్ కోసం రూ.122.56కోట్లు కేటాయించడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్: థ్యాంక్యూ. భోజన విరామం కొరకు సభను రెండు గంటల వరకు వాయిదా వేస్తున్నాం . మధ్యాహ్నం రెండు గంటల తర్వాత సభ తిరిగి సమావేశం అవుతుంది.

(భోజన విరామం కొరకు సభ మధ్యాహ్నం 1.17నిముషాలకి వాయిదా పడింది.)

2.00 మ. (After Lunch Break, the House Reassembled at 2.00pm)

(Honourable Chairman in the Chair)

## 2014-2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై ఐదవ రోజు సాధారణ చర్చ

మిస్టర్ ఛైర్మన్: బడ్జెట్ మీద జనరల్ డిస్కషన్, ఈ డిస్కషన్‌లో ప్రతి సభ్యుడికి 10 నిమిషాలు కేటాయిస్తే తప్ప అందరు సభ్యులు మాట్లాడే అవకాశం లేదు. కాబట్టి దయచేసి బడ్జెట్‌లోకే పోయి బడ్జెట్ గురించి మాట్లాడి 10 నిమిషాలు ఉపయోగించుకోవలసిందిగా సభ్యులందరినీ రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ ఫారూక్ హుస్సేన్ : అధ్యక్షా, నవ తెలంగాణ స్థాపించిన తరువాత మొట్టమొదటగా కౌన్సిల్‌లో మాట్లాడే అవకాశం కల్పించినందుకు 60 సంవత్సరాల సుధీర్ఘ పోరాటాన్ని గుర్తించి మన నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీగారు తెలంగాణ ఇచ్చినందుకు, అందుకై పోరాడినటువంటి సిద్ధిపేట ముద్దుబిడ్డ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నేను ఒక బీద కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా, 1975లో శ్రీ కె.చంద్రశేఖర్‌రావుగారు నేను ఒకే కాలేజీలో చదువుకున్నాం. వారు, నేను 1975లో రాజకీయాల్లోకి వచ్చాం. అంతుల మదన్‌మోహన్ గారు మరియు శ్రీ సంజయ్ గాంధీ ఆశీస్సులతో ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చాం. ఈవిధంగా కాంగ్రెస్‌లో పని చేసే అవకాశం దొరికింది. శ్రీ కె.చంద్రశేఖర రావు గారు అంచెలంచెలుగా ఎదిగి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అయ్యారు. నేను కూడా అల్లా దయతోని ఈనాడు ఎమ్మెల్సీగా నిలబడ్డానని తెలుపుతున్నాను.

(At that juncture, the Hon'ble Deputy Chairman chaired the House.)

جناب چیرمین صاحب! نئی ریاست تلنگانہ کی تشکیل کے بعد پہلے مکمل بجٹ 2014-2015 کے اجلاس میں تقریر کرتے ہوئے دوہری خوشی ہورہی ہے، پہلی خوشی تو مسز سونیا گاندھی کی خصوصی دلچسپی اور ڈاکٹر منموہن سنگھ کی زیر قیادت یو پی اے حکومت کی جانب سے علحدہ ریاست تلنگانہ بل کی فراخدلانہ انداز میں منظوری اور کے سی آر کیت جدو جہد، اور دوسری میرے ہم وطن اور ایک ہی اسکول و کالج میں پڑھنے والے (کے سی آر) کی قسمت جاگنے سے ہورہی ہے مگر اس کے ساتھ تھوڑا سا افسوس بھی ہے کہ اس کو ہم پھل حاصل نہیں کر سکے۔ اب ہم اپنی کوتاہیوں کو درست کرنے پر بھی توجہ دینگے۔ خیر جو کچھ بھی ہوا ہمیں اس کا سامنا تو کرنا ہی ہوگا۔

چیرمین صاحب! میں مشکور ہوں شریمتی سونیا گاندھی کا جنکی زیر نگرانی ہماری ریاست میں قانونی رکاوٹوں کے باوجود راج شیکھر ریڈی کی کانگریس حکومت نے تعلیم اور روزگار کے میدان میں پہلی مرتبہ 4 فیصد تحفظات دیکر اس پر کامیابی کے ساتھ عمل کیا اور ایک قدم آگے بڑھتے ہوئے لوکل باڈیز میں بھی ریزرویشن کا موقع فراہم کیا۔ اس سے اقلیتوں خاص طور پر مسلمانوں کو فائدہ بھی ہوا ہے۔ ٹی آر ایس حکومت سے اس سے زیادہ توقع رکھتا ہوں کیوں کہ اس نے ریاست کے 14 فیصد مسلمانوں کو 12 فیصد ریزرویشن دینے کا ہزاروں بار وعدہ کیا ہے۔ مگر بجٹ میں ان کے تناسب کو 11 بتایا ہے جس کا کریکشن ضروری ہے ورنہ قانونی مشکلات پیدا ہونگے۔ چیرمین صاحب! ہونا تو یہ چاہیئے کہ جس طرح آندھرا و تلنگانہ کی 60:40 کے حساب سے تقسیم ہوئی ہے اسی خطوط پر ترقی و عدم ترقی کے معاملہ میں اسی کو رول ماڈل بنایا جائے۔

چیرمین صاحب! مسلمان جو کبھی بادشاہ تھے، اقتدار سے محروم ہونے کے بعد حکمرانوں نے جو حالت کی ہے میں مسلمانوں کے جذبات کو اشعار میں بیان کرونگا۔ سماعت کریں۔

وفا وہ شخص میرے ساتھ بھی نہ کرپایا
بچھڑتے وقت ملاقات بھی نہ کرپایا

ستارے توڑ کے لانا تو غیر ممکن تھا
وہ میرے حق میں کوئی بات بھی نہ کرپایا

جناب والا! مسلمانوں کے بیاک ورڈنس کی تمام حکومتیں ذمہ دار ہیں جس کا ثبوت مرکز اور ریاستی حکومتوں کی طرف سے تشکیل کردہ کمیشنوں و کمیٹیوں سے ملتا ہے تو پھر اس کا خمیازہ بھی حکومتوں کو اس وقت تک بھگتنا چاہئے جب تک کہ مسلمان دوسری قوموں کے برابر ترقی نہیں کر لیتے۔ اس کے لئے ان کو سرکاری ملازمتوں و اسکیمات فلاح اور بہبود کے میدان میں رعایت دینا چاہئے۔ دوسروں کے رولز کو ان پر مسلط نہیں کرنا چاہئے، ورنہ یہ ایسی بات ہوگی جیسا کہ کار کی رفتار سے سیکل کا مقابلہ کروایا جارہا ہو۔ مگر ہماری حالت اس شعر جیسی ہے

یہ دکھ نہیں کہ رہیں بدگمانیاں تابش
یہ رنج ہے کہ شکایات بھی نہ کرپایا

سرکاری ملازمتوں خاص طور پر پولیس میں ان کے تقرر کو ایس سی و ایس ٹی سے بھی کم یعنی 8 کلاس کو اہلیت قرار دیا جائے جب وہ دوسری قوموں کے برابر ترقی کرتے ہیں تو پھر سب کیلئے ایک رول پر عمل کریں۔

جناب والا! مسلم ریزرویشن پر کمیشن بیٹھانے کی بات کی جارہی ہے تا کہ ڈاٹا جمع کیا جاسکے۔ چیرمین صاحب! اس کی ضرورت نہیں ہے کیونکہ 19/ اگست کا جامع معاشی سروے کروایا گیا۔

శ్రీ కె.చంద్రశేఖర రావు గారు 2014, 19 ఆగస్టున ఏదైతే మాస్ సర్వే చేపించారో, ఆ సర్వే ద్వారానే ఎవరు కటికె పని చేస్తారు, ఎవరు గొల్లవారున్నారు, ఎవరు వడ్ల పని చేస్తారు, ఎవరు చాకలి పని చేస్తారని తెలిసిపోయింది. ముస్లీం రిజర్వేషన్ గురించి సపరేట్‌గా సర్వే చేయాల్సిన అవసరం లేదు. మనం బటన్ నొక్కంగానే ఎవరెవరు ఏ కులస్థులు అనే డేటా అంతా ఒక్క నిమిషంలోనే వస్తుందని తెలియజేస్తున్నాను.

ریکارڈ حکومت کے پاس موجود ہے صرف ایک بٹن دبا کر اس کا پرنٹ نکالنے کی دیر ہے۔ اس میں ہم کو سب کچھ مل جائے گا جس پر ہر ایک کو اتفاق کرنا پڑیگا۔

چیرمین صاحب! بجٹ میں وقف بورڈ و معاملات اردو کے بحیثیت دوسری سرکاری زبان پر عمل کا کوئی ذکر نہیں ہے۔ سرکاری دفاتر تو دور کی بات کونسل و اسمبلی میں اردو کی بہت بری حالت ہے۔

దయచేసి మీకందరికీ ఒక సంఘటన తెలియజేస్తున్నాను. 1987లో శ్రీ కె.చంద్రశేఖర రావు గారు ఎమ్మెల్యేగా, నేను మున్సిపల్ కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు ఈద్ మిలాప్ ప్రోగ్రాం పెడితే ఆ ఈద్ మిలాప్‌లో చీఫ్ గెస్ట్‌గా శ్రీ కె.చంద్రశేఖర్‌రావుగారు వచ్చారు, నేను కూడా వెళ్లాను. సియాసత్ చీఫ్ ఎడిటర్, జాహేద్ అలీఖాన్ గారు కూడా వచ్చారు. ఆ సమావేశంలో మొదటగా నేను, తరువాత శ్రీ కె. చంద్రశేఖర్‌రావుగారు ఆ తరువాత జాహేద్ అలీఖాన్‌గారు మాట్లాడారు. శ్రీ కె. చంద్రశేఖర రావు గారు ఆ సమావేశంలో మాట్లాడగా అందులో కొన్ని తప్పులున్నాయని జాహెద్ అలీఖాన్‌గారు శ్రీ కె. చంద్రశేఖర్‌రావుగారికి చెబుతూ ఇది ఈద్ మిలాప్ రంజాన్ మిలాప్ జరుగుతుంది. కెసిఆర్ గారు మీరు తెలంగాణాలో పుట్టారు, తెలంగాణ బిడ్డ ఉర్దు రావాలి, తెలుగు రావాలి, హిందీ, ఇంగ్లీష్‌రావాలి కాని ఉర్దులో తట్టుకుంటూ, తట్టుకుంటూ మాట్లాడుతున్నారంటే జాహెద్ అలీఖాన్ దగ్గర ఆయన వాగ్దానం చేశారు, వచ్చే సంవత్సరం ఇదే సభలో ఇదే వేదికపై నేను ఉర్దూలో మాట్లాడుతానని చెప్పి ఒకటే సంవత్సరంలో ఉర్దు నేర్చుకున్న ఘనత శ్రీ కె.చంద్రశేఖర రావు గారిది. వారు నేర్చుకున్నరు కాబట్టి, ఉర్దూను సెకండ్ ల్యాంగ్వేజి చేశారు కాబట్టి ఇప్పుడు కూడా న్యాయం చేస్తారని పూర్తి నమ్మకం విశ్వాసం ఉంది.

کونسل و اسمبلی میں اردو کی بہت بری حالت ہے۔ اس پر کئی مرتبہ توجہ دلائی گئی مگر کوئی نتیجہ نہیں نکلا۔ اقلیتی معاملات سے نپٹنے کیلئے کوئی مسلم عہدیدار نہیں ہے۔ تجربہ کار تین ریٹائرڈ عہدیداروں کے تقرر کی کیبجیلیچر اور فینانس سے تک منظوری مل گئی مگر فائل کا پتہ نہیں ہے۔ یہ فائل متقنہ سکریٹریٹ کے پاس ہے یا پھر تلنگانہ سکریٹریٹ میں ہے اور اسکا کیا ہوا اسے ایوان کو واقف کروایا جائے۔ اردو کے چلن پر زبانی تیقن کے بجائے سختی سے عمل آوری ضروری ہے۔ بے زمین مسلم کاشت کاروں میں ایس سیز کی طرح خاندان کو تین ایکڑ زمین کی تقسیم اور ان کو جام و آم اور پھولوں کے باغات لگانے کے لئے سرکاری طور پر حوصلہ افزائی کرنے کا کے سی آر صاحب نے وعدہ کیا ہے۔

اسی طرح پشکرالو کے خطوط پر سالانہ رقم کو ریاست کے آئمہ و موذنوں کی تنخواہوں کے لئے مختص کرنے اور مسلمانوں کی بد حالی وغربت کے خاتمہ کیلئے ضلع' منڈل پریشد اور بلدیات کے ٹنڈرس میں ریزرویشن کی فراہمی اور شہر و گاؤں میں مکانات میں 30 و 20 فیصد کوٹہ مختص کیا جائے۔

چیرمین صاحب! مسلمانوں کی بدحالی سے چیف منسٹر صاحب اچھی طرح واقف ہیں۔ میں ان سے یہ خواہش بھی کرتا ہوں کہ وہ IDA میں 10 فیصد پلاٹس مسلمانوں کیلئے محفوظ کریں۔

مسلمانوں میں بڑھتے ہوئے جہیز کے مقدمات' عربوں کے ساتھ کم عمر ہو کہ بڑی عمر کی جبری شادیاں جیسے معاملات سے نمٹنے کیلئے اکیڈیمی و کارپوریشن کی طرح "شریعت کونسل" قائم کیا جائے اور اس میں ہر فیلڈ سے تعلق رکھنے والے دانشوروں کو شامل کریں تا کہ عدلیہ پر مقدمات کا بوجھ کم ہو اور دوسری جانب مسلم طبقہ اور ریاست بدنامی سے بچ سکیں۔

ఎందుకంటే చిన్న పిల్లలని బయటి దేశాలకు ఇచ్చి పెళ్లి చేస్తున్నారని ఒక అపోహ ఉన్నదో దానిని కాపాడేందుకు షరియత్ కమిటీ కాయం చేస్తే ఒక మంచి పేరు వస్తుందని మనివి చేస్తున్నాను.

چیرمین صاحب! چیف منسٹر صاحب کو خود وقف جائیداوں کی تباہی کا اچھا خاصا علم ہے اور وہ قیمتی موقوفہ جائیدادوں کی بازیابی کا متعدد مرتبہ اعلان کر چکے ہیں۔ کئی اجلاسوں میں وہ بول چکے ہیں کہ اوقافی جائیدادوں پر ناجائز قبضے ہو رہے ہیں، اور وہ ناجائز لوگوں کے ہاتھوں میں کھلونا بنی ہوئی ہیں۔ تو ان کو اب موقع ملا ہے۔ درگاہ حسین شاہ ولیؒ کی زمین پر قابض لینکو ہلز اور اس جیسی جائیدادوں پر سے ناجائز قبضوں کو برخواست کرنا چاہئے چاہے وہ کون سی بھی حکومت ہو۔ اگر لینکو ہلز کو زمین ناجائز طور پر دی گئی ہے تو اس کو واپس لینا چاہئے، یہ حکومت کی ذمہ داری ہے، اور چیف منسٹر صاحب نے کئی اجلاسوں میں وعدہ کیا ہے کہ اوقافی جائیدادوں کو جو ناجائز طور پر قبضہ کئے ہوئے ہیں، کم کرائے پر ہیں، ایسے لوگوں کے پاس سے ہم واپس لیں گے۔

چیف منسٹر صاحب سے میری یہ بھی درخواست ہے کہ وقف ریکارڈ کو ایک مقررہ مدت میں ڈیجیٹلائز کروائیں۔ وقف بورڈ اور محکمہ ریونیو کے ریکارڈ میں یکسانیت لاتے ہوئے اس کو درست کریں۔

اقلیتی اداروں بورڈس، کمیشنس، کارپوریشنس اور کمیٹیوں کے نامزد عہدوں کو پر کریں اور دوسرے نامزد عہدوں پر برائے نام نمائندگی دینے کے بجائے باوقار اور حصہ داری و آبادی کے حساب سے نمائندگی کو یقینی بنائیں۔

چیرمین صاحب! مسلمان ہر ایک کی باتوں میں آجاتا ہے لیکن اسکو انصاف نہیں ملتا۔ جیسا کہ

ماحول کے تپتے صحرا سے حالات کے اجڑی شاخوں سے
ہم اہل جنوں پھولوں سے بھرے دامن کی توقع رکھتے ہیں

میں حکومت سے یہ بھی مطالبہ کرتا ہوں کہ سرکاری نوکریوں کے تمام امتحانات کو دوسری زبانوں کے ساتھ ساتھ اردو میں منعقد کرے اور اردو امیدواروں کے ساتھ ان کی حالت پر رحم کرتے ہوئے رعایت کریں۔

چیرمین صاحب اس موقع پر میں ان تمام شہداء کو بھی یاد کرتا ہوں جنہوں نے علحدہ ریاست تلنگانہ کیلئے اپنی قیمتی جانوں کی قربانیاں دی ہیں۔

ఎవరైతే తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తమ నిండు ప్రాణాలను ఇచ్చారో ఏదైతే శ్రీమతి సోనియా గాంధీ ఇస్తదని తన ప్రాణాల్ని లెక్కపెట్టకుండా చనిపోయారో, వారికి మనం శ్రద్ధాంజలి ఘటించాలి. అలాగే వారి కుటుంబాలను కాపాడుకొనే బాధ్యత కూడా ఉన్నది. అలాగే దేశ స్వాతంత్ర్యం కొరకు ఎవరైతే పోరాడారో వారికి ఏవైతే ఫించనులు ఇస్తున్నామో, అదే మాదిరిగా తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్నటువంటి వారికి, కేసుల్లో ఇరుక్కున్నటువంటి వారికి ఫించనులు ఇస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

جن لوگوں نے اپنی قیمتی جانوں کی قربانیاں دی ہیں، میں حکومت کا شکریہ ادا کرتا ہوں کہ اس نے ان کے خاندانوں کی مالی مدد کی ہے۔ میں حکومت سے اس موقع پر یہ خواہش بھی کرتا ہوں کہ ہماری سرزمین سے تعلق رکھنے والے عثمان علی باشاہ کی حکومت اور انگریزوں کے خلاف جنگ آزادی میں حصہ لینے والوں کو جس طرح مجاہدین آزادی قرار دیکر ماہانہ وظائف اور دوسری رعایتیں دی جاری ہیں اسی طرح علحدہ ریاست تلنگانہ تحریک میں حصہ لینے والوں کو رتبہ دیکر تمام سہولیتیں دی جائے۔

2011 کی مردم شماری کے لحاظ سے تلنگانہ کی آبادی 3 کروڑ 52 لاکھ 86 ہزار 757 ہے اور تلنگانہ کے 10 اضلاع حیدرآباد، عادل آباد، کھمم، کریم نگر، محبوب نگر، میدک، نلگنڈہ، نظام آباد، رنگاریڈی، اور ورنگل آصف جاہی سلطنت کا حصہ تھے جہاں مسلمان حکمراں، جاگیردار، صوبہ دار، تعلق دار، منصب دار، زمین دار وغیرہ تھے، لیکن آج وہ مزدور بن کر رہ گئے ہیں۔ افسوس کی بات ہے کہ جو قوم تین چار سو سال حکومت کی ہے، آج وہ قوم مزدوری پر اتر آئی ہے۔ اس بدترین صورت حال کے لئے ہماری حکومتیں ذمہ دار ہیں۔ تو لہذا میری کے سی آر صاحب سے خواہش ہے کہ وہ مسلمانوں کو ہر فیلڈ میں reservation دیں۔

جناب چیرمین صاحب! ہم تلنگانہ کے ساتھ نا انصافی کو جس نظر سے دیکھ رہے ہیں، مسلمانوں کے ساتھ کی گئی نا انصافی کو بھی اسی نظر سے دیکھنا چاہئے اور اس کے خلاف لڑنے کے لئے کمر بستہ ہونا چاہئے۔ چیرمین صاحب ہم حکومت سے ایسی ہی توقع رکھتے ہیں۔

میں Minorities Finance Corporation کا جب چیرمین تھا، اس وقت ایک اسکیم لایا تھا، جس میں اردو جرنلسٹوں کو laptop دئے جانے کی بات تھی۔ وہ لوگ پریشان ہیں، آج کے دور میں ان کے لئے laptop ضروری ہے۔ جس طرح دوسری زبانوں کے Journalists رفتار سے بھاگ رہے ہیں، اسی رفتار سے Urdu Journalists کو بھی اپنا کام تکمیل کرنے کے لئے کے سی آر صاحب کی حکومت میں Minorities Finance Corportion کی طرف سے Urdu Reporters/Journalists کو laptop دیا جائے۔

ఎందుకంటే నాకు పూర్తి విశ్వాసం, నమ్మకం ఉంది. అందరిని గుర్తించి మనందరం, అన్ని పార్టీలు కలసి ఇంత పోరాడిన తర్వాత ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీ రాదు నష్టం అవుతుంది అని అయినా సరే రాకున్నా సరే అని ఆలోచించి ఏదైతే తెలంగాణ ఇచ్చిందో దానిని గుర్తించి కేసిఆర్ గారు కుటుంబ సమేతంగా శ్రీమతి సోనియా గాంధీ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. నేను శ్రీమతి సోనియా గాంధీ గారికి మరియు శ్రీ కె.చంద్రశేఖర రావు గారికి ధన్యవాదాలు తెలియజెస్తున్నాను.

میں آخر میں ایک شعر کہتے ہوئے رخصت ہوتا ہوں۔

سنگین چٹانوں سے دل کے دکھنے کی شکایت کرتے ہیں
ظلمت کے نگر میں نورانی آنگن کی توقع رکھتے ہیں

شکریہ۔ جے تلنگانہ، جے سونیا گاندھی

2.20 మ. శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి: అధ్యక్షా, 2014-15 ఆర్థిక సంవత్సరానికి మొదటిసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి శ్రీ ఈటల రాజేందర్ గారికి అభినందనలు తెలియజేస్తూ, దానిపై మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్థికమంత్రి శ్రీ ఈటల రాజేందర్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైన కొంతమంది అనుకూలంగా, మరికొంతమంది ప్రతికూలంగా మాట్లాడటం మనం గమనిస్తున్నాం. ఇది సహజం, ఇది కొత్త ఒరవడి కాదు. ఇందులో విపక్షం, స్వపక్షం అనేది ఎంతో కాలంగా కొనసాగుతుంది కాబట్టి, అదే ఒరవడి సహజంగా కనపడుతుంది. ఇది కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి దీన్ని అందరి సహకారంతోనే అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అందరిని సహకరించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రం ఒక ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నదనే విషయం మనందరికీ తెలిసిందే. ఇది నాలుగైదు మాసాల పసికందు, Crawling stageలో ఉన్నప్పుడు ఇంత సాహసించి ఇంత గొప్ప బడ్జెట్ తీసుకురావడమనేది గొప్ప విషయం. ఇంకా మనకు పూర్తిగా, యంత్రాంగం, అధికారులు లేరు. సహజవనరుల విభజన కూడా పూర్తిగా జరగలేదు. ధనాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించుకుపోయే పరిస్థితులున్నాయి. అటువంటి పరిస్థితుల్లో మనం బడ్జెట్‌ను రూపొందించుకుంటున్నాం, కాబట్టి అందరి సహకారం అవసరమని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, శాఖల కేటాయింపుల ప్రతిపాదనలోకి వెళ్లక ముందు ఈ రాష్ట్ర సాంఘిక, ఆర్థిక పరిస్థితులను గమనించాల్సిన అవసరం ఉంది. ప్రజల స్థితిగతులను పరిశీలించినట్లైతే 85 శాతం బలహీన వర్గానికి చెందిన వారున్నారు. ఆరు దశాబ్దాలు గడిచినా వారి పరిస్థితులు దుర్భరంగా ఉన్న విషయాన్ని ఈ సభ గుర్తించాలని కోరుతున్నాను. గ్రోత్ రేటు విషయంలో 2005 నుంచి 2010 వరకు 10.5 శాతంగా ఉన్నది. 2013-14 వ సంవత్సరానికి సుమారు 04.5 శాతానికి పడిపోయిందంటే, దానిపై చాలా గంభీరంగా ఆలోచన చేయాలి. ఇది పెద్దల సభ కాబట్టి ఆ బాధ్యత మనపైన ఉంది. It is a matter of great concern. We must analyze and trace the reasons as to why it is falling so fast. More than half. నాలుగైదు సంవత్సరాల్లో సగం కంటే ఎక్కువగా గ్రోత్ రేటు పడిపోయిన సందర్భాలు ఎక్కడా ఉండవు. దీనికి కారణాలు వెతకాల్సిన అవసరం కూడా ఉంది. బడ్జెట్ ప్రిపరేషన్‌పై పుస్తకం దొరికితే నేను దానిపై కొంత అధ్యయనం చేయడం జరిగింది. What is the budget? How it is being prepared? బడ్జెట్‌ను కొంతమంది జమ, తీసివేతలని అనుకుంటారు, లేమ్యాన్‌గా మనందరం శాఖల వారీ జమా ఖర్చులని అనుకుంటాం. ఆర్థికశాస్త్రమనేది ఒక ప్రత్యేకమైన సబ్జెక్టు కాబట్టి సామాన్యంగా అందరూ దాన్ని అధ్యయనం చేయడం కష్టం. కాబట్టి, బడ్జెట్ గురించి మనందరం చర్చించేప్పుడు దాని గురించి తెలుసుకునేందుకు, Sri M.M. Suri, expert wrote the book titled 'Budget & Budgetary preparations in India" ఆ పుస్తకాన్ని అధ్యయం చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొన్ని వందల అంశాలుంటాయి, కానీ లోటుపైన చాలా మంది సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, కాబట్టి దాని గురించి నేను ఉదాహరణ ఇవ్వాల్సి ఉంటుంది. There are 5 types of deficits viz., (1) Overall Deficit (2) Fiscal Deficit (3) Revenue Deficit (4) Primary Deficit and (5) Monetized Deficit. ఇవన్నీ అధ్యయనం చేయాలంటే మనం శిక్షణ తీసుకోవాల్సి వస్తుంది, లేదా ఆర్థిక నిపుణుడికి అర్థమవుతుంది. కాబట్టి దాదాపు రూ. 17,000 కోట్ల పైచిలుకు లోటు ఉందని ఆందోళన చెందిన మిత్రులతో నేను మనవి చేస్తున్నదేమిటంటే, బడ్జెట్‌లో లోటు అనేది Progressive approach of the Government. ఇది ఒక ప్రగతిశీల ప్రక్రియగా సభ్యులు గుర్తించాలి. దీన్ని సోర్స్ ద్వారానే మనం తీసుకురావాలి. మనం కేవలం రాష్ట్రానికి వచ్చే ఆదాయంతోనే రాష్ట్రాన్ని అభివృది పథంవైపు తీసుకెళ్లాలంటే, చాలా కష్టం కాబట్టి ఉన్న సోర్స్ ఆధారంగా లోటు బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఎందుకంటే, ఈ లోటును సమకూర్చడానికి, అన్ని ఆధారాల నుంచి ధనాన్ని సమకూర్చి, దాని ద్వారా రాష్ట్ర ప్రజల హితవు కోరి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి నిర్ణయించారు. దీన్ని కొంతమంది ఇంత లోటు ఏరకంగా పూడుతుందనే విషయం వచ్చినపుడు 1991లో భారతదేశంలో ఒక External payment crisis వచ్చింది. అప్పుడు దానిపై నిపుణులతో పెద్దగా చర్చించి ఒక బిల్లు తీసుకురావడం జరిగింది. ఆ బిల్లు సారాంశమేమంటే – దేశంలో ఆర్థిక వ్యవస్థ ఇంతగా అతలాకుతలం అయినప్పుడు భారత ప్రభుత్వం దృష్టిసారించి ఈ క్రింది ప్రక్రియలు చేపట్టింది. This lead to initiation of economic reforms in the Country, as a result of which, FRBM (Fiscal Responsibility and Budget Management) Bill was introduced in Lok Sabha in December 2000. It was passed on 07.05.2003 and enacted on 26.08.2003. ఈ బిల్లు ద్వారా రాష్ట్రాలకు ఎంతో వెసులుబాటు వచ్చింది. దీని సారాంశం ఏమిటంటే – This Bill to promote conduct of prudent and accountable fiscal policy. This Act laid down seven conditions. One

main condition, దీని ద్వారానే ఈ వెసులు బాటు కలిగింది, అదేమిటంటే, specify the annual targets for reduction of fiscal deficit, revenue deficit, contingent liability and total liabilities. FRBM Act వచ్చిన తరువాత దాదాపు అన్ని రాష్ట్రాలు ఈ వెసులుబాటును వినియోగించుకున్నాయి. దానివల్ల ఎక్కువ వనరులు సమకూర్చుకోవడానికి అవకాశం దొరికింది. XII Finance Commission వారు కూడా 26 రాష్ట్రాలు దీన్ని అమలు పరచడానికి అడాప్ట్ చేసుకున్నారు. To promote fiscal reforms. As a result of this, many States have adopted these fiscal measure and reforms, their system and expenditure management policies. అయితే, దానిపై సుదీర్ఘ చర్చలకు పోకుండా బడ్జెట్ కేటాయింపులకు వచ్చినట్లయితే, ఏ ప్రభుత్వానికైనా కొన్ని Flagship programs ఉంటాయి. వాటికి Direction of the Government ఉంటుంది. ఈ బడ్జెట్‌లో Water-grid, power, irrigation, welfare, కొరకు పది శాతం నిధులు కేటాయించడం జరిగింది. దానికి రూ.25,000 కోట్ల బడ్జెట్ అంచనాలు చూపించారు. దానికి ప్రస్తుతం రూ.2,000 కోట్లు కేటాయించారు. అందుకు కొంతమంది సభ్యులు ఈ విధంగా కేటాయిస్తే పది సంవత్సరాల సమయం పడుతుందని, ఇవి ఐదు సంవత్సరాలకు పది కోట్లే అవుతుంది కదా అని అనొచ్చు. కానీ, ప్రస్తుతం ఈ Ongoing projectsలో రూరల్‌వాటర్ సప్లయ్ స్కీం క్రింద గానీ, అర్బన్ క్రింద ఎన్నో వేల కోట్ల పథకాలు నడుస్తున్నాయి. అవి ZICA, World Bank ద్వారా కానీ, ఇంకా అనేక ఇతర రాష్ట్రాలు కూడా త్రాగునీటికొరకు అనేక సహాయాలు అందిస్తున్నారు. కనీసం రూ.10,000కోట్ల వరకూ పనులు జరుగుతున్నాయి. వాటన్నింటిని అనుసంధానం చేసుకుంటే దీనికి ఒక వెసులుబాటు దొరికి, లాభపడుతుంది. ప్రభుత్వానికి మీ ద్వారా సూచించేదేమింటంటే, ఈ ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు ఉన్నాయో, వాటిని దీనితో అనుసంధానపరిస్తే బాగుంటుంది. అన్నింటికంటే ముఖ్యమైన సూచన ఏమిటంటే, ఇది అందరికీ తెలిసిన విషయమే. ఈ ప్రాజెక్టులు కొన్ని వస్తాయా, రావా అనే అనుమానం వ్యక్తం చేస్తున్న వారికి ముఖ్యమంత్రిగారు ఒకవేళ ఈ స్కీములను నేను వచ్చే 5 సంవత్సరాలలో ఇంప్లిమెంట్ చేయకపోతే, నేను నా పార్టీ కంటెస్ట్ చేయదని, ఓట్లు అడగనని బల్లగుద్ది చెప్పడం జరిగింది. కాబట్టి, ఇటువంటి స్కీములు టేక్ ఆఫ్ అయి తప్పకుండా వారికి ఉపయోగపడేలా ఉంటాయని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

ఇక పవర్‌కు సంబంధించి నిన్న సభలో శ్రీ టి. హరీష్‌రావు గారు ఒక ప్రశ్నకు సంబంధించి చాలా సుదీర్ఘంగా జవాబు చెప్పారు. దానికి నేను కొంత జతచేస్తున్నాను. పవర్ సెక్టారులో కొరతకు కారణం ఎవరో ఆ వివరాల జోలికి నేను పోదలచుకోలేదు. నాలుగు నెలల ప్రభుత్వమే ఈ కొరతకు కారణం కాదు. అందుకొరకు నేను చెప్పేదేమిటంటే ఆంధ్రప్రదేశ్‌లో 24 గంటల విద్యుత్తు ఇస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారే, వారికి ఈ పవర్ అంతా ఎక్కడ నుంచి వచ్చింది. ఇక్కడి ప్రాంతాన్ని వివక్షతకు గురిచేసి, ఇక్కడ ఉన్న ప్రాజెక్టులన్నింటినీ అక్కడకి తీసుకువెళ్ళి, అక్కడ వారు జనరేట్ చేసుకున్నారు అందుకే కదా, వారికి ఇంత వెసులుబాటు అయ్యి, విద్యుత్తు ఇస్తామనే ధీమాను వారు వ్యక్తం చేస్తున్నారు. మరొక విషయం ఏమిటంటే, ఇందులో అలొకేషన్స్ గురించి దీనికి వెయ్యికోట్ల రూపాయలే ఇచ్చారనడం సబబు కాదు. ఎందుకంటే, In addition to Rs.1000 Crores మనం నాన్‌ప్లాన్‌లో రూ.3,241కోట్లు ఇప్పటికే ఉంది. రైతులకు పవర్ పైన ఇచ్చే సబ్సిడీ సుమారు రూ.3,000కోట్లు ఇస్తున్నాము. ఇవన్నీ కలిపితే సుమారు రూ.7 1/2 కోట్లు దాటింది. వీటన్నింటికంటే మరొక విషయం ఏమిటంటే, ఈ మధ్యనే Rural Electrification Corporation (REC) వారితో మన ముఖ్యమంత్రిగారు ఎంఓయులో కూడా సంతకం పెట్టారు. సుమారు రూ.20,000కోట్లు ఆర్.ఇ.సి. మనకు లోన్‌గా ఇస్తుంది. ఆ ప్రాసెస్ అంతా అతి త్వరలో పూర్తి అవుతుంది. ఆ రూ.20,000కోట్లు ఈ పవర్ సెక్టరుకు ఎంతో ఉపయోగపడుతుందనే విషయం మనమందరం గమనించవలసిన అవసరం ఉంది.

ప్రస్తుత కేటాయింపులలో ఇరిగేషన్ సెక్టారుకు సంబంధించి చూసినట్లయితే, సుమారు రూ.6,500కోట్లు చెరువుల పునరుద్ధరీకరణకు రూ.2,000కోట్లతో మొత్తం రూ.8,000కోట్లు ఇరిగేషన్ సెక్టారుకు పెట్టడం జరిగింది. వీటన్నింటినీ మనం గమనించి ఏ ఏ కీలకమైన శాఖలకు ఏ ఏ కేటాయింపులు ఎలా జరిగాయో అనేది పూర్తి అధ్యయనం తరువాత విమర్శలు చేస్తే బావుంటుంది కానీ, కొంతమంది మిత్రులు కేవలం ఇంతే ఉంది, ఈ డాక్యుమెంటులో ఇదే ఉందని, ఒక పద్దులో తక్కువ అయితే ఇంత పెట్టాలని సూచన ఇస్తే తప్పేమి లేదని అన్నారు...

(అంతరాయం)

అధ్యక్షా, నేను అధ్యయనం చేశాను. ఇందులో ఈ రకమైనవి ఉన్నాయని, ప్రతిపక్ష సభ్యులు దానికి డిఫర్ అయ్యారు కాబట్టి నేను చెపుతున్నాను. ఎవరూ ఆథరైజేషన్ చేయవలసిన అవసరం లేదు.

అధ్యక్షా, నాకు మా పార్టీ తరపున మాట్లాడే అధికారం ఉంటుంది. నేను సభ్యుడిగా మాట్లాడే అవకాశం ఉంటుంది. నేను కేవలం డాక్యుమెంటు మీద మాత్రమే మాట్లాడుతున్నాను. నాకు ఎవరూ చెప్పవలసిన అవసరం లేదు. నా అధికారం కేవలం సభ్యుడిగా మాత్రమే ఉంది.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, వారు సభ్యులు, వారికి పూర్తిగా మాట్లాడే హక్కు ఉంది. మాకు కూడా మాట్లాడే హక్కు ఉంది. అందరం చెప్పుకుంటూ పోతే, రేపు మంత్రో, ముఖ్యమంత్రో రిప్లై ఇస్తారు, దానిని వింటాము కానీ, మేము మాట్లాడింది అంతా కరెక్టు కాదు, ఆయన మాట్లాడిందే కరక్టు అన్న భావన వచ్చేలా మాట్లాడితే, ఆయన ఇష్టం. శ్రీ కొంపల్లి యాదవరెడ్డి గారికి మాట్లాడే రైట్ ఉంది కానీ...

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి: అధ్యక్షా, నేను మాట్లాడేటప్పుడు ఏ ఒక్క సభ్యుల పేర్లను ప్రస్తావించలేదు.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, మీరు అన్నీ మాట్లాడవచ్చు, ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడవచ్చు, ఇవన్నీ కరక్టు వాదనలు తీసుకురావచ్చు, ఆ కాంట్రవర్సీలోకి మేము పోదలచుకోలేదు. కానీ, ఇవన్నీ సభ్యులకు తెలియదు, తెలియకుండా మాట్లాడుతున్నారనే వాదన మాత్రం కరెక్టు కాదు. తెలుసా, తెలియదా, మాకన్నా మీకు ఎక్కువ తెలుసా ఇలా కాకుండా, సభ్యులు అన్న తరువాత ఒకరికి ఎక్కువ, ఒకరికి తక్కువ తెలుస్తుంది. మాకు తెలిసిన, మాకున్న పరిజ్ఞానం మేరకు మేము మాట్లాడాము. రేపు ప్రొద్దున ప్రభుత్వం ఉంది, వాటికి ఫిగర్స్, ఫాక్టర్స్ ఉంటాయి. పై అంశాలన్నీ ప్రభుత్వం చెపితే సంతోషిస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, సభ్యులు శ్రీ కొంపల్లి యాదవరెడ్డిగారు విమర్శలకు పోకుండా, స్పష్టంగా బడ్జెట్‌పై తన విధానాన్ని చెపుతున్నారు. బడ్జెట్ చరిత్రని చెప్పారు. అపోజిషన్‌ని ఏమీ తిట్టడం లేదు కదా. ఎందుకింత ఉలికిపాటు. బడ్జెట్‌పైన ఏ విషయమైనా స్పష్టంగా మాట్లాడే అధికారం ఉన్నది.

2.40 మ. మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: యాదవరెడ్డిగారూ తొందరగా కంప్లీట్ చేయండి.

శ్రీ కె.యాదవరెడ్డి: వారు ఎన్నో విమర్శలు చేశారు. దానికి నేనేమీ రిప్లై ఇవ్వడంలేదు. వాళ్ళు చదివిన డాక్యుమెంట్‌లో వాళ్ళకర్థమైంది వాళ్ళు చెప్పారు. నాకు తోచింది నేను చెప్తున్నాను. అంతకుమించి వేరే ఏమీ లేదు. నేను ఏ సభ్యుడి పేరు రెఫర్ చేయకుండా జాగ్రత్తపడ్డాను. సంక్షేమ రంగంలో చాలా ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తుంటాయి. కానీ, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీల విషయంలో కొంత మార్పు వచ్చింది. కొంత ఎక్కువ కేటాయింపులు జరిగాయి. దానికి "ఆసరా" అయితేనేమి, కళ్యాణలక్ష్మి అయితేనేమి, మైనారిటీల సంక్షేమం, పవర్ సబ్సిడీ, ఫుడ్ సబ్సిడీ, అగ్రికల్చర్ సబ్సిడీ, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతులకు ఋణ మాఫీ మొదలైనవన్నీ కలిపితే ఎన్ని అవుతాయి. సంక్షేమశాఖలో దాదాపు రూ. 20 వేల కోట్లు ఖర్చవుతుంది. కొంతమంది ఈ సబ్సిడీల గురించి తప్పుపట్టవచ్చు. నిన్ననే భానుప్రసాదరావుగారు, నేను ఒక పుస్తకంలో చూసినపుడు, ఒక ఆర్థిక నిపుణుడు, "subsidies are like opium" అని అన్నారు. సబ్సిడీలంటే మత్తు పదార్థం వంటివని చెప్పారు. దీని వలన అభివృద్ధి ఆగిపోయి, ప్రజలలో సోమరితనం పెరిగిపోతుంది కాబట్టి ఇవి ఉండకూడదనే గట్టి నిర్ధారణతో పుస్తకంలో రాశారు. దానికి విరుద్ధంగా ఇంకొక పుస్తకంలో గొప్ప గ్రూప్ ఆఫ్ ఎకానమిస్ట్ రాస్తూ, ఆర్థికవేత్తల ఆలోచనల ప్రకారం ఈ సబ్సిడీలనేవి ఒక ప్రగతిశీలమైనవనీ, స్టేట్స్ రెస్పాన్సిబిలిటీలనీ, బీదవారికి ఫుడ్ అండ్ షెల్టర్ ప్రొవైడ్ చేయవలసిన బాధ్యత, రాజ్యాంగ హక్కు వాళ్ళకుందనీ, కాబట్టి సబ్సిడీలు లేకుండా ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి లేదనే గట్టి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కాబట్టి వీటికనుగుణంగానే ఈ వెల్ఫేర్ స్కీమ్స్‌కు ఇంత పెద్ద రాయితీలు ఇవ్వడం జరిగింది. ఈ పథకాలపై ముఖ్యమంత్రిగారు కూడా ఎన్నోసార్లు ప్రకటించారు. అసలు జీరో డ్రాట్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఉంది. కాబట్టి ఏ రకమైన కరప్షన్ కూడా ఏ సెక్టార్‌లో రాకుండా చూడవలసిన బాధ్యత మన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులపైన ఉందని ఎన్నోసార్లు వారు ఈ ప్రకటన చేశారు. దీని ప్రకారంగా మనకు కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏ నిధులైతే ఏ శాఖలకు కేటాయించారో ఒకవేళ దాంట్లో నిజంగా తక్కువ ఉండి, వనరుల సేకరణలో జాప్యం జరిగితే వచ్చే బడ్జెట్‌లో పూర్తిగా ఏమాత్రం ల్యాప్స్ కాకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉంది. కాబట్టి ఇటువంటి బడ్జెట్ పెట్టిన మంత్రులకు, ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ పూర్తిగా ఈ బడ్జెట్‌ను సమర్థిస్తున్నాను.

శ్రీ టి.భానుప్రసాదరావు: దాదాపు 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తరువాత, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, వారి కోరికలను నెరవేరుస్తూ అప్పటి కేంద్రప్రభుత్వం కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా బడ్జెట్ ప్రవేశపెట్టడం, కొత్తగా పుట్టినటువంటి ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఒక భిన్నమైన ఆలోచనతో ఒక నూతన ఒరవడిలో ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినటువంటి ఆర్థిక మంత్రిగారు మా జిల్లాకు

సంబంధించిన నాయకులు కావడం మా అదృష్టంగా భావిస్తున్నాము. ఒక గ్రామీణ వాతావరణంలో, ముఖ్యంగా అట్టడుగున ఉన్నటువంటి ప్రజలయొక్క బాధలు, వారియొక్క సామాజిక స్థితిగతుల గురించి అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తిగా, వారి సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా వారు ఈ బడ్జెటును ప్రవేశపెట్టడం జరిగింది.

అధ్యక్షా, ఈ బడ్జెటు వారి అనుభవానికి, సామాజికి దృక్పథానికి అద్దంపట్టే విధంగా ఉంది. టి.ఆర్.ఎస్, టి.డి.పి, కాంగ్రెస్ ఇలా ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే ఏ రకమైన కార్యక్రమాలతో పాలన అందిస్తాము? తమని గెలిపిస్తే ఏ విధమైన సంక్షేమ కార్యక్రమాలతో పాలన కొనసాగిస్తామనేటటువంటి మేనిఫెస్టోను ప్రజలముందుంచుతారు. గతంలో అయితే ప్రజలు ఆ మేనిఫెస్టోను చూసి ఆకళింపు చేసుకునేవారో లేదో కానీ గత, 60సంవత్సరాల ప్రజాస్వామ్య దేశంలో ఈరోజు ప్రజలలో కూడా చైతన్యం, మార్పు వచ్చింది. రాజకీయపార్టీల కార్యక్రమాలని ప్రజలు గమనిస్తూ ఆకళింపు చేసుకుంటున్నారు. ఆ విధంగా ప్రజలిచ్చిన తీర్పు ద్వారా టిఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి రావడం జరిగింది. అయితే ఆ పార్టీ ఇచ్చినటువంటి వాగ్ధానాలను, మేనిఫెస్టోను, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని ఎంతవరకు అమలుచేశారు? ఎంతవరకు ఆ అమలును చేయడానికి వాళ్ళు కృషిచేశారనే ఆధారంగా ఐదు సంవత్సరాల తరువాత ప్రజలు చూసిన తరువాత ఆ పార్టీ పనితీరుపై మరొక్కసారి బేరీజు వేసుకుని నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొన్ని రాజకీయ పార్టీలు ఈ బడ్జెట్ టి.ఆర్.ఎస్ పార్టీ మేనిఫెస్టోను గుర్తుచేస్తోందనే విమర్శను చేశాయి. దానికి టి.ఆర్.ఎస్ పార్టీ వ్యక్తిగా నేను గర్విస్తున్నాను. టి.ఆర్.ఎస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోకు కట్టుబడి బడ్జెట్‌ను తయారుచేసింది. కొన్ని రాజకీయ పార్టీలకు తప్పుచేసినట్లు ఎందుకు కనిపిస్తుందో నాకు అర్థం కావడంలేదు. ఏ రాజకీయ పార్టీ అయితే తాము ఇచ్చిన మేనిఫెస్టోకు కట్టుబడి బడ్జెట్‌లో పొందు పరిచినట్లయితే దానిని ప్రసంశగా చెప్పాలి తప్పితే దానినేదో విమర్శగా చూపించడమనేది సరైంది కాదనేది మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ బడ్జెట్ గురించి ఇప్పటికే చాలామంది మిత్రులు మాట్లాడారు. అందులోని ఫిగర్స్ గురించి, మంచి విషయాలు, విమర్శనాత్మకమైన విషయాల గురించి ఇరుపక్షాల వాళ్ళు మాట్లాడడం జరిగింది. అందుకే నేను కొన్ని అంశాలకే పరిమితమై మాట్లాడతాను. ఈ కొత్త రాష్ట్రంలో సాధారణ పరిపాలన సర్వీసులు ప్రస్తుత పరిస్థితులలో ఒక అసాధారణ పరిపాలనా సర్వీసులుగా కొనసాగుతున్న పరిస్థితి కనబడుతోంది. అయితే ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సాధారణ పరిపాలన సర్వీసులు కొత్తగా ఏర్పడిన మన రాష్ట్రంలోనూ, పక్కనున్న ఆంధ్రప్రదేశ్‌లోనూ అసాధారణ సర్వీసులుగా మారిపోయిన పరిస్థితి ఏర్పడింది. అయిదు నెలలుగా అక్కడా, ఇక్కడా ప్రభుత్వాలేర్పడినా ఐ.ఏ.యస్ అధికారుల విభజన సరిగా జరగలేదు. ఏ అధికారి ఏ ప్రభుత్వంలో పనిచేస్తాడో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పరిపాలన అనేది అత్యంత ప్రధానమైన విషయం. దీనిని కాంప్లికేటెడ్‌గా మార్చినట్లు కనబడుతోంది. కేంద్రప్రభుత్వం ఇకనైనా తగుచర్యలు తీసుకుని ఈ సున్నితమైన అంశాన్ని పొడిగించకుండా సత్వరమే ఈ రెండు రాష్ట్రాలలో ఉన్నటువంటి ఐ.ఏ.యస్ అధికారుల విభజన, శాఖాధిపతుల పంపిణీ విషయంలో ప్రత్యూష్ సిన్హా, కమలనాథన్ కమిటీలు రెండూ కూడా సత్వరమే నిర్ణయం తీసుకుంటేనే పాలన సమర్థవంతంగానూ, ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలు సాధించే దిశగా ముందుకుపోయే అవకాశముంటుంది. కొత్తగా ఏర్పడిన ఈ రాష్ట్రం విభిన్న సవాలును ఎదుర్కొంటోంది. పరిపాలన సమర్థవంతంగా ఉంటే కొత్త సవాళ్లను ఎదుర్కోవచ్చును. ఇరు రాష్ట్రాలు తప్పొప్పులను ఎత్తిచూపడం మంచిది కాదు. గత 20, 30 సంవత్సరాలుగా జరుగుతున్న అన్యాయం వల్ల విద్యుత్ కొరత వచ్చింది. అటువంటి అన్యాయాలు జరిగాయి కాబట్టే ఉద్యమాలు జరిగి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. తెలంగాణాలోని ప్రజా సంఘాలు, రాజకీయ సంఘాలు, కుల సంఘాలు అన్నీ సంఘటితంగా పోరాటం చేశాయో అదే స్ఫూర్తితో, అదే శక్తితో ఈరోజు అన్ని రాజకీయ పార్టీలు కలిసి ముందుకుపోవడం ద్వారా మాత్రమే మనం అనుకున్నటువంటి లక్ష్యాలు సాధించడానికి అవకాశముందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా మనం కలిసి చర్చించుకుందాం. బయటి ప్రపంచానికి చెప్పేటప్పుడు మన లోపాలని ఎత్తిచూపడం ద్వారా మనం వెనుకబడిపోయే అవకాశముంటుంది.

ఢిల్లీ దగ్గరున్న గుర్‌గావ్‌లో రోజుకి నాలుగు నుంచి ఐదు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా ఉంటుంది. అయినా ఈరోజు వ్యాపార పరంగా, పరిశ్రమల పరంగా పెద్ద స్థాయిలో అభివృద్ధి చెందింది. అక్కడ విద్యుత్ సరఫరా ఆ విధంగా ఉందనే విషయం బాహ్య ప్రపంచానికి తెలియదు. కానీ ఇక్కడ ప్రతిపక్షం, అధికార పక్షం ఒకరి మీద ఒకరు బురద చల్లుకోవడంద్వారా రాష్ట్రంలో ఉన్న లోపాలను బయటి ప్రపంచానికి తెలియచేస్తున్నాం. కానీ దానిని మనం ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల విషయంలో మనం

అంతర్గతంగా చరించుకుని ముందుకు పోదాం కానీ బయటి ప్రపంచానికి ఒక భూతద్దంగా మనంతట మనమే చూపెట్టినప్పుడు దానివల్ల మన రాష్ట్రానికే నష్టం జరుగుతుందన్న విషయం మీద్వారా సభకి తెలియజేస్తున్నాను.

ఈ కొత్త రాష్ట్రంలో దాదాపు 80 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయాధారితమైనటువంటి వాటిమీదనే జీవిస్తున్నటువంటి పరిస్థితి. అయితే గతంలో కృష్ణా, గోదావరి బేసిన్‌లోని దాదాపు 265 టియంసిల నీటిని చెరువులు, కుంటలు, గొలుసుకట్టు చెరువులలో నింపుకుని వినియోగించుకునే వాళ్ళం. కానీ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల గొలుసుకట్టు చెరువులు, కాలువలు దురాక్రమణకు గురవడం, ఈ చెరువులన్నీ కూడా పూడికతో నిండిపోవడం, వాటికి ఎప్పటికప్పుడు చేయాల్సిన మెయింటెనెన్స్ చేయకపోవడంవల్ల ఆ నీటి సామర్థ్యం చాలా తక్కువస్థాయికి పడిపోయింది. దీనివల్ల మన ప్రాంతంలో భూగర్భజలాలు అట్టడుగు స్థాయికి చేరుకుంది. ఒకప్పుడు 30, 40 అడుగులలో భూగర్భ జలాలు లభిస్తే ఈ రోజు 300, 400 అడుగుల వరకు వెళితే తప్ప నీరు లభించని పరిస్థితి. బావులైతే పూర్తిగా ఎండిపోయిన పరిస్థితి ఉంది. దేశంలోనే అత్యధిక బోర్లు ఉన్న రాష్ట్రమేదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రమే. దాదాపు 22, 23 లక్షల బోరు బావులున్నాయి. వాటి ద్వారానే వ్యవసాయం జరుగుతున్న పరిస్థితి. ఈ బోరుబావుల వల్ల విద్యుత్ వినియోగం ప్రతి సంవత్సరం పెరుగుతోంది. గొలుసుకట్టు చెరువులు, ఇరిగేషన్ ఫెసిలిటీని ఏర్పరచుకోకపోతే రానున్న రోజులలో ఇది మరింత పెరిగి రైతులలో అశాంతి ఏర్పడే అవకాశముంది. కాబట్టి ప్రభుత్వం తీసుకున్న గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం చాలా ప్రశంసనీయమైనది.

ఈ బడ్జెట్‌లో ఇరిగేషన్‌కు సంబంధించి రు.6500 కోట్లు కేటాయించడం సంతోషదాయకం. అదేవిధంగా మహబూబ్‌నగర్, కల్వకుర్తి ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. 2,97,550 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇచ్చే విధంగా కల్వకుర్తి, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులను ఒక ప్రయారిటీగా తీసుకుని వీటిని తక్షణమే పూర్తి చేసేటటువంటి ప్రయత్నమేదైతే ఉందో నిజంగా ఈ ప్రభుత్వాన్ని ప్రశంసించక తప్పదు.

**3.00 ప.** ఈ బడ్జెటులో ఇరిగేషన్‌కి రూ.6500కోట్లు కేటాయించడం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లాలో సాగునీటికి ప్రాధాన్యతనిస్తూ, కల్వకుర్తి, కోయిల్ సాగర్, నెట్టెంపాడు మరియు భీమా ఎత్తిపోతల పథకాలను ఈ సంవత్సరమే పూర్తి చేసి 297550 ఎకరాలకు అదనంగా సాగునీరు ఇవ్వాలని నిర్ణయించినందుకు నిజంగా ఈ ప్రభుత్వాన్ని ప్రశంసించక తప్పదు. కూరగాయల ప్రొడక్షన్‌ని పెంచడానికి గ్రీన్ హౌస్ ఫార్మింగ్ చేపట్టాలని, తెలంగాణాని విత్తన భాండాగారంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం, ఇవన్నీ కూడా ప్రశంస నీయమైనవి అంశాలుగా చెప్పక తప్పదు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా డెయిరీ డెవలప్‌మెంటు కోసం ఈ ప్రభుత్వం రూ.16.30కోట్లు కేటాయించడం జరిగింది. విజయ డెయిరీకి పాలు సరఫరా చేసే రైతులకు లీటరుకు రూ.4ల చొప్పున ప్రోత్సాహక ధరను ప్రకటించడం జరిగింది. పౌల్ట్రీ పరిశ్రమ ఇబ్బందుల్లో ఉందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించి, ఈ పరిశ్రమలో ఉన్న వారికి కూడా విద్యుత్ విషయంలో సబ్సిడీలు అందించాలని నిర్ణయం తీసుకుని ఈ బడ్జెట్‌లో రూ.20కోట్లను ప్రతిపాదించారు, పౌల్ట్రీ పరిశ్రమ పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రేమ, ఆదరాభిమానాలను చూసి నిజంగా పౌల్ట్రీ పరిశ్రమలో ఉన్న వారంతా హర్షిస్తారని భావిస్తున్నాను.

వ్యవసాయం తర్వాత రెండో ప్రధానమైన రంగం పారిశ్రామిక రంగం. ఏ రాష్ట్ర అభివృద్ధి సూచికలైనా ఆ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. 2012-13లో ఈ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి చాలా తగ్గిపోయింది. 2012-13లో మైనస్ 0.9శాతానికి పడిపోయింది. 2013-14లో కొంచెం పెరిగి 2.7 శాతానికి చేరింది. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్(టియస్ఐఐసి)ని ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్రకటించింది. దానికి సుమారుగా 5లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈ 5లక్షల ఎకరాలను ఒక క్లస్టర్‌గా, ఒక ఇండస్ట్రియల్ జోన్‌గా చేసి సత్వరమే అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ప్రభుత్వం చేపట్టిన పారిశ్రామిక విధానం వల్ల మాకు సబ్సిడీలు వస్తాయని సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న పారిశ్రామిక వేత్తలకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గతంలో ప్రభుత్వాలు ఇవ్వని రూ.638కోట్ల బకాయిలను ఇవ్వడానికి ముందుకు వచ్చిందంటే, సంసిద్ధత వ్యక్తం చేసిందంటే పారిశ్రామికాభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో మనకు అర్థమవుతోంది. ఒక పారిశ్రామిక విధానాన్ని ప్రకటిస్తే, దానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందనే విశ్వాసం పారిశ్రామికవేత్తల్లో కల్పించినట్లయితే ఫర్దర్‌గా వాళ్లు సహకరించే పరిస్థితి ఉంటుంది కాబట్టి గతంలో ఉన్న రూ.638కోట్ల బకాయిలను ఇవ్వడాన్ని ప్రశంసించక తప్పదు. పవర్ ఇన్సెంటివ్స్‌కి సంబంధించి ఈరోజు రూ.100కోట్ల బకాయిలను

ఇవ్వడం జరుగుతోంది. మెదక్ జిల్లాలో 12365 ఎకరాలలో ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌ని ఈ ప్రభుత్వం శీఘ్రగతిన ప్రారంభించి, పెద్ద ఎత్తున ఒక డ్రైవ్ పెట్టి పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటే ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకి ఉపాధి అవకాశాలు వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది.

యస్సీ యస్టీ పారిశ్రామికవేత్తలకు సంబంధించిన ఒక సమావేశంలో నేను, రాములునాయక్ పాల్గొనడం జరిగింది. యువకులైన యస్సీ యస్టీ పారిశ్రామికవేత్తలు ఈ రాష్ట్ర ప్రభుత్వం వైపు ఆశగా ఎదురు చూస్తున్న విషయాన్ని మేము గమనించి, సదరు విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాం . ఈ బడ్జెట్‌లో ఈ విషయాన్ని కూడా ప్రతిపాదించడం హర్షించదగ్గదే. యస్సీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ బడ్జెటులో రూ.97.51కోట్లను ప్రతిపాదించడమన్నది ప్రశంసించదగ్గ విషయమే.

అర్బన్ డెవలప్‌మెంటు విషయానికి వస్తే – హైదరాబాదులో నిన్న ఏడు సెంటీమీటర్ల వర్షం పడితే రోడ్లన్నీ జలమయం అయిపోయి, డ్రెయినేజీ వ్యవస్థ మొత్తం ఎక్కడికక్కడ కొలాప్స్ అయి రోడ్లపై ట్రాఫిక్ కదలలేని పరిస్థితి ఏర్పడింది. గత నిజాం కాలంలో ఏర్పాటు చేయబడిన డ్రెయినేజీ వ్యవస్థనే ఇప్పటికీ వాడుకుంటున్నాం. దాన్ని సమూలంగా మార్చవలసిన అవసరం ఉంది. టౌన్‌ప్లానింగ్ విషయంలో శ్రద్ధ చూపించి, ట్రాఫిక్‌ని రెగ్యులేట్ చేయడానికి, పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా రోడ్ల విస్తరణ ఇతర కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. వీటిని ప్రధానమైన అంశాలుగా తీసుకోవలసిన అవసరం ఉంది.

యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్‌కి రూ.7579కోట్లు, యస్టీ సంక్షేమానికి రూ.4559కోట్లు, బిసి సంక్షేమానికి రూ.2022కోట్లు, మైనారిటి వెల్ఫేర్‌కి రూ.1030కోట్లు బడ్జెటులో ప్రతిపాదించడం జరిగింది. ఈ రాష్ట్రంలో saturation level లో దీపం పథకాన్ని అమలు చేస్తామని ఆర్థికమంత్రి రాజేందర్‌గారు చెప్పారు. ఎడ్యుకేషన్‌కి రూ.10956కోట్లు, మెడికల్ అండ్ హెల్త్‌కి రూ.2282కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఈ కేటాయింపులు సంక్షేమ కార్యక్రమాల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తున్నాయి.

ఒకస్కూల్‌లో ఒక బయాలజీ టీచర్ తన విద్యార్థులందరినీ కూర్చోబెట్టుకుని గొంగళి పురుగు దశలు మారి ఏవిధంగా సీతాకోక చిలుకగా రూపాంతరం చెందుతుందో చెబుతున్నారు. గొంగళి పురుగు గూడు కట్టుకుని లోపలికి వెళ్లి దశలు మారి సీతాకోక చిలుకగా మారుతున్న సందర్భంలో టీచర్ బయటకివెళ్లిపోయిన తర్వాత, విద్యార్థులు ఆతృతతో ఆ గూడుని పగులగొట్టి చూస్తే, కొద్దిసేపటికి ఆ సీతాకోక చిలుక చనిపోతుంది. ఎందుకంటే గూడును పగులగొట్టుకుని బయటకి రావడమన్నది సహజంగా జరగాలి, ఆ శక్తి సీతాకోక చిలుకకి ఉంటుంది, బలమైన రెక్కలతో ఒక అందమైన సీతాకోక చిలుకగా రూపాంతరం చెందుతుంది. అదే విధంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఒక అందమైన సీతాకోక చిలుకగా ఎగరాలని, ఆ స్థాయికి ఎదగాలని, అందుకు ప్రతిపక్షాలన్నీ సహకరించాలని కోరుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి: అధ్యక్షా, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు, 60 సంవత్సరాలపాటు చేసిన కృషి ఫలితంగా సాధించిన తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదట పూర్తి స్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయాన్ని నేను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తూ, ప్రజలు ఆనందదాయకంగా ఉండేలా, ప్రజలకు అవసరమైన రీతిలో ఈ బడ్జెటును రూపొందించినందుకు నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు, త్యాగధనుల కుటుంబాలకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం గౌరవ ఉపముఖ్యమంత్రి గారు శాసన మండలిలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ వాస్తవాలకు, ప్రజల అవసరాలకు దగ్గరగా ఉంది, ఇది ఖచ్చితంగా అమలయ్యేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నేను మొట్టమొదటగా మెదక్ జిల్లా వాసిగా, ఎమ్మెల్సీగా గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారు ఈరోజు మెదక్ జిల్లాకి రూ.40వేల కోట్ల విలువ చేసే నేషనల్ ప్రాజెక్టుని తీసుకరావడం మా మెదక్ జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నాను. 12320ఎకరాలలో ఐదు సంవత్సరాలలో మూడు నుంచి నాలుగు లక్షల మందికి ఉపాధి కలిగే విధంగా పరిశ్రమలు తీసుకొచ్చి, మెదక్ జిల్లా వాసులకి మేలు చేసినందుకు మనస్ఫూర్తిగా ఈ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

ఎన్నో రోజుల నుంచి పూడిక తీయడానికి నోచుకోని, మరమ్మత్తులు లేకుండా ఉన్న 40వేల చెరువులలో మొదటి సంవత్సరం ఒక 9వేల చెరువులను మాత్రమే తీసుకుని వాటిని పునరుద్ధరించాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నందుకు ఇరిగేషన్ శాఖా మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ బడ్జెటులో దీనికి రూ.2వేల కోట్లు ప్రతిపాదించడం జరిగింది. పోయిన ప్రభుత్వాలు

ఇరిగేషన్ మీద ఖర్చు పెట్టిన మాట వాస్తవమే. లకడారం గ్రామంలో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా, అందులో పది లక్షల రూపాయల పనులు కూడా జరగలేదనే విషయాన్ని గమనించి, ఇరిగేషన్ మినిస్టర్ అక్కడ ఉన్న అధికారులను సస్పెండ్ చేశారు. అధికారులే గాకుండా, లబ్ది పొందిన వ్యక్తులను కూడా శిక్షించే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఖర్చు పెట్టే నిధులు దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. విజిలెన్స్ ఆఫీసర్స్‌ని పెట్టి సరైన రీతిలో ఖర్చు పెట్టడానికి కృషిచేస్తారని నేను ఆశిస్తున్నాను.

అమరవీరులు 1235మంది ఉన్నారని ఈ సభలో చెప్పడం జరిగింది. ఒక్కొక్క కుటుంబానికి రూ.10లక్షల చొప్పున ఇస్తే మనం పెట్టిన రూ.100 కోట్లు సరిపోదు. కనుక ఇంచుమించుగా రూ.1500కోట్లు పెట్టి అందరికీ ఇచ్చి వాళ్ల కుటుంబాలకు కష్టాలు, ఇబ్బందులు లేకుండా చూడాలి. ఈ మధ్య కాలంలో చనిపోయిన వారికి కూడా ఇవ్వవలసిన బాధ్యత మన మీద ఉంది గనుక రూ.1500కోట్లు కేటాయిస్తే సరిపోతుందని నా అభిప్రాయం, దీని మీద ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

మన ఊరు - మన ప్రణాళిక: మన ఊరిలో ఎంత మంది ఉన్నారు, మన రాష్ట్రంలో ఎంత మంది ఉన్నారో తెలుసుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. ఎవరు ఏ పని చేస్తున్నారు, ఎవరికి ఏమి అవసరాలున్నాయో తెలుసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది, దీని వల్ల ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న సమస్యలను పరిష్కరించ డానికి అవకాశం ఉంది. చాలా రాష్ట్రాలు ఈ కార్యక్రమాన్ని మెచ్చుకు న్నాయి. ఒకేరోజు సర్వే చేసి జనాభా లెక్కలు తీసుకొచ్చి ప్రజల ముందు పెట్టి , వాటికి అనుగుణంగా ఈ బడ్జెట్‌ని ఏర్పాటు చేసినందుకు నిజంగా ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను.

రహదారులు - మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి నాలుగు లైన్ల రోడ్లని వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కొక్క జిల్లాకి రూ. 10వేల కోట్లు ఇస్తూ, ఒక్కొక్క నియోజకవర్గానికి రూ.100కోట్లు ఇచ్చి రహదారులను బాగు చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిధులను సరైన పద్ధతుల్లో వినియోగించినట్లయితే రహదారుల సమస్య మనకు ఉండదు కాబట్టి దాన్ని చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను.

త్రాగునీరు - వాటర్ గ్రిడ్ పెట్టి ప్రజలందరికీ నల్లా ద్వారా నీళ్లు అందించాలని ముఖ్యమంత్రి గారి కోరిక . దానికి అనుగుణంగా సిద్ధిపేటలో వారు చేయడం జరిగింది. వారికున్న అనుభవంతో ఈ కార్యక్రమాన్ని తీసుకుని రూ.25వేల కోట్లు పెట్టి, ఈ సంవత్సరం రూ.2వేల కోట్లు దానికి ఖర్చు చేయాలనే వారి సంకల్పాన్ని మెచ్చుకో వలసిన అవసరం ఉంది. దాన్ని కామెంట్ చేయడం సరైనది కాదు. వారు చెప్పింది నేను రెండు, మూడు సభలలో వినడం జరిగింది. వారేమన్నారంటే - ఐదు సంవత్సరాలలో ప్రతి ఇంటికీ నేను మంచి నీళ్లు ఇవ్వలేకపోతే వచ్చే ఎన్నికలలో నేను ఓటు అడగను అన్నారు గానీ పార్టీకి ఓట్లు అడగను అని అనలేదు. పార్టీపరంగా ఆ మాట మాట్లాడలేదు, వ్యక్తిగతంగా చెప్పడం జరిగింది. ఆ సంకల్పంతో ఉన్న ముఖ్యమంత్రి గారిని మనమందరమూ అభినందించాలని కోరుతున్నాను.

కళ్యాణ లక్ష్మీ - గ్రామాలలో ఒక్కొక్క పేదవాడు రూ.20లక్షలు, రూ.30లక్షలు ఖర్చు చేసి ఆడపిల్లల పెళ్ళిళ్లు చేయాలంటే చాలా ఇబ్బందులుంటాయి. మనం చూస్తుంటాం, ఉన్నవాళ్లెవరైనా ముందుకు వచ్చి పుస్తెలు ఇస్తే బాగుండు, ఖర్చులకు డబ్బులు ఇస్తే బాగుండు అని ఎదురు చూస్తుంటారు. పేద ప్రజలకు ఎదురవుతున్న ఆ ఇబ్బందులను మేము చూశాం. పేద ప్రజల సమస్యలని దృష్టిలో పెట్టుకుని కళ్యాణలక్ష్మి అనే పథకాన్ని పెట్టి దీని క్రింద ఒక్కొక్క ఆడపిల్లకి పెళ్లి ఖర్చు క్రింద ప్రభుత్వం రూ. 51 వేలను ఇవ్వడానికి నిర్ణయించినందుకు, ఆ మేరకు బడ్జెటులో ప్రతిపాదించినందుకు నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ బడ్జెటు రూపొందించబడిందని మనవి చేస్తున్నాను.

ఆసరా - రూ.75లున్న పెన్షన్‌ని ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారు రూ.200లు చేస్తే ప్రజలందరూ ఎంతో మెచ్చుకున్నారు. ఆరోజు వికలాంగులకు నెలకి రూ.500లిస్తే ఎంతో సంతోషించారు. అయితే 60శాతం, 70శాతం వైకల్యం ఉన్న వారికి మాత్రమే ఇచ్చారు. కానీ ఈరోజు ఆ నిబంధన లేకుండా రూ.200లున్న వారికి రూ.500లు ఇవ్వాలని, రూ.500లున్న వారికి రూ.1500లు ఇవ్వాలని, వారంతా సుఖశాంతులతో ఉండాలని కోరుతూ బడ్జెటులో ఆసరా పథకానికి కేటాయింపులు చేయడానికి మనమందరమూ మనస్ఫూర్తిగా అభినందించాలి.

విద్యుత్ సమస్య - ఇది చాలా జటిలమైన సమస్య. అన్ని కోణా లలో ఆలోచించి, అందరి సహకారం తీసుకుని ఎంత త్వరగా ఈ సమస్యని పరిష్కరించగలిగితే అంత మంచిది. రాష్ట్రానికి ఇబ్బంది లేకుండా ఉంటుంది. దీనిపై శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది.

మన ప్రాంతంలో దేవాలయాలు చెప్పుకోదగ్గవి లేవని ముఖ్యమంత్రిగారు ఈ మధ్య యాదగిరిగుట్టకి వెళ్లి, 1600ఎకరాలలో ఈ ప్రాంతాన్ని తిరుమల-తిరుపతిగా అభివృద్ధి చేయాలని సంకల్పించి, దానికి రూ.100కోట్ల ఎలోకేషన్ చూపించి, ఈ ప్రాంతంలో మంచి దేవాలయాలు రావాలని, తెలంగాణా వాళ్లకి దగ్గరగా వున్న యాదగిరి గుట్టను తీసుకోవడం జరిగింది. అదే విధంగా మరి కొన్ని దేవాలయాలను తీసుకుని డెవలప్ చేయాలనే అభిప్రాయం ప్రభుత్వానికి ఉండడాన్ని నేను అభినందిస్తున్నాను.

అధ్యక్షా, బడ్జెట్‌కి సంబంధం లేకపోయినా ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకరాదలిచాను. జిహెచ్‌యంసి ప్రాంతంలో హౌసింగ్ స్కీమును అమలు చేయడానికి కొన్ని ఇబ్బందులున్నాయి. ఈ పరిధిలో చాలా విలువైన భూములున్నాయి. దానికి ఒకటే మార్గం. నేను పిఏసి కమిటీలో ఉన్నపుడు అక్కడికి తీసుకెళ్లాను. 30సంవత్సరాల క్రితం పరిశ్రమల కోసం ఎపిఐఐసి ఎలాట్ చేసిన భూములు వందల, వేల ఎకరాలలో ఉన్నాయి. ఆరోజుల్లో రూ.15వేలకి ఎకరా ఇచ్చారు. అక్కడ పరిశ్రమలు లేవు, ప్రభుత్వం ఆ భూములను వెనక్కి తీసుకోవాలి. ఆ విషయాన్ని నేను రెండు, మూడు సార్లు సభలో ప్రస్తావించాను.

3.20 మ.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో తొలి బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కలిగినందుకు సంతోషంగా భావిస్తున్నాను. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష, అన్ని వర్గాల ప్రజల ఆశలను ఆదుకొనే విధంగా కెసిఆర్ గారి నాయకత్వంలో మన ఆర్థిక శాఖా మంత్రి వర్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు ఒక మంచి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినందుకు వారికి, ఉప ముఖ్యమంత్రి శ్రీ టి.రాజయ్య గారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే అమరుల త్యాగఫలితమే ఈనాడు ఈ శాసన మండలిలో స్వేచ్ఛా వాతావరణంలో మన ప్రజలకు సంబంధించిన, మన రాష్ట్రానికి సంబంధించిన బడ్జెట్‌ను మనం ప్రవేశపెట్టుకునేటువంటి అవకాశం కలిగింది. సుమారు 1200మంది పై చిలుకు అమరులు వారి జీవితాలను త్యాగం చేసి మనకు ఈ అవకాశం కల్పించడం జరిగింది. మేము చనిపోయినా ఫరవాలేదు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు ఫలాలను అందించాలని చెప్పి వారు కోరుకోవడం, వారి ఆశలను వమ్ము చేయకుండా ఆ కుటుంబాలను ఆదుకొనే విధంగా మన గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.10లక్షలు, ఉద్యోగం ఈ విధంగా ప్రకటించడం నిజంగా వారు చనిపోయి ఏ లోకంలో ఉన్నారో, నేను అనుకుంటా వారు స్వర్గ లోకంలోనే ఉండి ఉంటారని. వారి ఆత్మకు శాంతి కలుగేట్లుగా చేసినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.

గతంలో చూశాం, ఏ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా మరి అవి ఏ కార్యకర్తలకో పోయేవి, కానీ నిజమైన లబ్ధిదారులకు మాత్రం అందేవికావు. వాటి అన్నింటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు ఒక సమగ్రమైన సర్వే చేయడం జరిగింది. సర్వేను ముందు విమర్శించినా సర్వే రోజు వచ్చే వరకు అందరు నాయకులతో సహా సర్వేలో పాల్గొనడం జరిగింది. దీనితో నిజమైన లబ్ధిదారుల లిస్టు తయారు అవుతేనే రేపు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు గానీ నిజమైన లబ్ధిదారులకు ఆ ఫలాలు అందాలని చెప్పి ఒక కృతనిశ్చయంతో చేయడం జరిగింది.

### మన ఊరు – మన ప్రణాళిక

మన ఊరు-మన ప్రణాళికను తీసుకుంటే, గత సంవత్సరాలలో ప్రభుత్వాలు రాష్ట్రప్రణాళికలు తయారు చేస్తే అమలు గ్రామ స్థాయిలో చేసేది. ఎవరినీ అడిగి ఏ ప్రణాళికలు చేయలేదు. కానీ, ముఖ్యమంత్రి గారు ఒక వినూత్నమైన రీతిలో మన ఊరు-మన ప్రణాళిక అని ఒక అద్భుతమైన ప్రణాళికను చేయడం జరిగింది. ఏ గ్రామంలో ఏ ప్రాంతంలో ప్రజల యొక్క అవసరాలు మంచినీటి వసతి, మురుగునీరు కాలువలు అక్కడ ఉన్న పాఠశాల, వెటర్నిటి ఆసుపత్రి ఇంకా సంక్షేమ కార్యక్రమాల గురించి కానివ్వండి వారికి అవసరమైన ఆలోచనలు తీసుకొని వారే ప్రణాళికను తయారుచేసి ఆ ప్రణాళిక మండలానికి, మండలం నుండి జిల్లాకు, జిల్లానుండి రాష్ట్రానికి వస్తే అమలు చేసేది రాష్ట్ర ప్రభుత్వం అని చెప్పి ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి ఒక అద్బుతమైన ప్రణాళికను గౌరవ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టడం నిజంగా మన పల్లె ప్రజల యొక్క అదృష్టమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సామాజిక, ఆర్థిక స్థితిగతులు చూస్తే, తెలంగాణ ప్రాంతంలో ఎస్సీ/ఎస్టీ/బిసి/మైనార్టి వర్గాలవారు ఇటు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో కూడా వెనుకబడి ఉన్నారు. వారందరిని జనాభా నిష్పత్తి రేషియో ప్రకారంగా అన్ని రంగాల్లో ఆదుకోవలసిన అవసరముందని చెప్పి, ఎస్సీ/ఎస్టీలకు ఒక మంచి కార్యక్రమం రూపొందించడం జరిగింది. ఇటీవల మనం చూశాం. ఆగష్టు 15వ రోజున గోల్కొండ సాక్షిగా బడుగులకు భూమి లేనటువంటి వారికి మూడు ఎకరాల భూమి, 20 లక్షలు అయినా ఫరవాలేదు భూమి ఇప్పిస్తామని చెప్పి ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అలాగే

ఎస్టీల సంక్షేమం తీసుకుంటే, మనందరం చూశాం, ఇంటలిజెన్స్ వర్గాలు వద్దన్నా కూడా ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి కొమురం భీం గిరిజనులకు ఏం చేశాడు, లక్ష్యాలు, ఉద్దేశాలు ఏమిటి అనేటువంటి వాటిని అక్కడ ఉన్నటువంటి గిరిజనులకు తెలియజేసి వారి హక్కులను కాల రాసే విధంగా గతంలో ఉంటే, వారికి ఒక అమూల్యమైనటువంటి జీవితాల్ని అందించాలని చెప్పి ఆ కొమురం భీం అమరత్వం చెందిన స్థలంలో రూ.25కోట్లతో ఒక మంచి టూరిజం ప్లేస్‌గా తయారు చేసేటువంటి ఏర్పాటు, గిరిజన విశ్వ విద్యాలయం ఇవన్నీ తాండాలను, గూడాలను గ్రామ పంచాయతీలుగా చేసి ఎస్టీలందరికీ సమున్నతమైన న్యాయం చేయడం జరిగింది. దీనిలో ఆర్థిక స్థితిని చూస్తే జాతీయ తలసరి ఆదాయం రూ.74,920, ఇది కేవలం మూడు జిల్లాల్లో జాతీయ తలసరి ఆదాయం కంటే ఎక్కువ ఉంటే అది తెలంగాణ మొత్తం ఎక్కువ ఉందని చెప్పి 93 శాతంగా చూపించడం జరిగింది. ఇవి తప్పుడు లెక్కలు. జాతీయ తలసరి ఆదాయం అంటే 7 జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. ఆ వెనుకబడినటువంటి ఏడు జిల్లాలను అభివృద్ధి చేసుకోవాలి. ఇది నిజం అనడానికి BRGF క్రింద తెలంగాణ ప్రాంతంలో 9 జిల్లాలను సెలెక్ట్‌చేయడం జరిగింది. అంటే తెలంగాణ ఇప్పటివరకు అన్యాయానికి గురైంది అనడానికి ఇది నిదర్శనం అని భావించవచ్చు అని తెలియజేస్తున్నాను.

ఇక 2005 నుండి 2010 వరకు మన యొక్క ఆర్థిక వృద్ధి రేటు 10.05శాతం ఉంటే అది 2012-13 వరకు 4.05 శాతానికి పడిపోయింది. దానిని వృద్ధిలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు ప్రతిపక్ష సభ్యులు కూడా కలసికట్టుగా వృద్ధిలోకి తీసుకురావాల్సిందిగా తెలియజేస్తున్నాను.

ఎన్నికల వాగ్దానాలన్నింటిని కూడా ఒకే ఒక క్యాబినెట్‌లో 43 అంశాల మీద తీర్మానాలు చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది అని తెలియజేస్తున్నాను.

## ఇరిగేషన్

దేశంలో పల్లెలు ఎక్కువ ఉన్నాయి. పల్లె ప్రజల యొక్క ప్రధానమైన వృత్తి వ్యవసాయం. తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయం ప్రస్తుతం భూగర్భ జలాలపై ఆధారపడి ఉంది. కానీ ఆనాడు కాకతీయుల కాలం నుండే 265టిఎంసీల నీరు, ఈనాడు కృష్ణా, గోదావరి నదుల నుండి ఎంతైతే పొందుతున్నామో ఆ నీటిని ఆనాడే చెరువుల ద్వారా పల్లె ప్రజలకు అందించేటువంటి చెరువులు, కుంటలు తయారు చేయడం జరిగింది. క్రీ.శ. 12, 13వ శతాబ్దంలోనే ప్రపంచానికే వాటర్ షెడ్ స్కీంను తెలియజేసినటువంటి ఘనత మన తెలంగాణాకే దక్కిందని తెలియజేస్తున్నాను.

60 శాతం వ్యవసాయం కేవలం చెరువులు, కుంటల మీద ఆధారపడి ఆనాడు చేస్తే, ప్రస్తుతం చెరువులు మొత్తం ఖబ్జాకు గురై ఈనాడు అవన్నీ 9శాతానికి పడిపోయాయి. అవన్నింటినీ రక్షించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ గారి నాయకత్వంలో, చిన్న నీటిపారుదల శాఖ, శ్రీ హరీష్ రావు గారి నాయకత్వంలో ఒక అద్భుతమైన ప్రణాళికను తయారు చేయడం జరిగింది. కనీవినీ ఎరుగని రీతిలో 9వేల చెరువులను రెండువేల కోట్లు ఖర్చు పెట్టి ఈసంవత్సరంలో, ఐదు సంవత్సరాల్లో 45వేల చెరువులను పూడిక తీసేటువంటి కార్యక్రమం నిజంగా రైతు రాజ్యం రావడానికి ఇదొక ప్రధానమైన ప్రణాళిక అనేది ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కష్టపడి రైతులను ఆదుకునేటువంటి ప్రయత్నాల్లో ఉన్నది. ఈ పద్ధతిలో ఈలాంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

**వాటర్ గ్రిడ్ :**

ఇప్పటి వరకు మరీ ముఖ్యంగా తెలంగాణాలోనే మంచి నీటికి చాలా ఇబ్బంది ఉంటే నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ వ్యాధితో ఈనాడు వేల, లక్షల కుటుంబాలు బాధపడుతున్నాయి. ఇరవై సంవత్సరాలకే అరవై సంవత్సరాలుగా మారిపోయి కాళ్లు, చేతులు వంకరపోయి నిజంగా వారి జీవితం అగమ్య గోచరంగా చాలా దుర్భరంగా మారింది. అలాంటివన్ని గ్రహించినటువంటి ముఖ్యమంత్రి గారు గుజరాత్‌లో వాటర్ గ్రిడ్ ఏవిధంగా అంతంత నీటి కరవు ఉన్నటువంటి రాష్ట్రంలో ఎలా తీర్చిదిద్దారనేది ప్రధానంగా తీసుకొని ఈరోజు వాటర్ గ్రిడ్ ప్రవేశ పెట్టడం జరిగింది. దీనిలో నా వైపు నుండి ప్రభుత్వానికి ఒక సూచన ప్రతి జిల్లాలో ఉదాహరణకు నల్గొండ జిల్లాలో పానగల్లు, ఉదయసముద్రాన్ని తీసుకోవడం జరిగింది. జిల్లా మొత్తం ఒకే దగ్గర నుండి కాకుండా ఆయా ప్రాంతాల్లో, ఆయా నియోజక వర్గాల్లో ఉన్నటువంటి మధ్య తరహా ప్రాజెక్టుల నుండి తీసుకొని వాటర్ గ్రిడ్‌ని గనుక ప్రాజెక్టులతో అనుసంధానం చేసినట్లయితే బాగుంటుందని చెప్పి కోరుతూ, ఇంతమంచి కార్యక్రమం నిజంగా గాలి తరువాత అంతే ముఖ్యమైనటువంటి నీరు, మనిషికి స్వచ్ఛమైనటువంటి నీటిని అందిస్తే అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంటారని చెప్పి ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి ధైర్యంగా దమ్మున్నటువంటి నాయకుడిగా నేను ఓటు కూడా అడగను ఇది చెయ్యకపోతే అని చెప్పడం మనందరికి, తెలంగాణాకే గర్వకారణమని భావిస్తున్నాను.

**వ్యవసాయం :**

దేశంలో అత్యధిక ప్రజలు పూర్తిగా వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్నారు. ఆ వ్యవసాయం కొరకు మన తెలంగాణ రాష్ట్రంలో రైతులు భూగర్భ జలాల మీదే ఆధారపడ్డారు. భూగర్భ జలాలు బయటకు రావాలంటే విద్యుత్ కావాలి. దీనిని పూర్తిగా మార్చివేయాలి. గతంలో ఉన్నటువంటి ఆంధ్ర ముఖ్యమంత్రులు ఏనాడు తెలంగాణ వ్యవసాయం గురించి గానీ, ఇక్కడున్నటువంటి విద్యుత్ గురించి ఆలోచన చేయలేదు. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం ఇందులో రైతులను కాపాడేవిధంగా ఉండాలని కోరుకుంటూ రైతు ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు మార్కెట్‌కు తీసుకువెళితే మధ్య దళారీల చేతులకు పోతుంది తప్ప, రైతుకు ఎక్కడా లాభం జరగడం లేదు. రైతు పండించుకున్న పంటకు గిట్టుబాటు ధర తనే నిర్ణయించుకునే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేయాలని కోరుతున్నాను.

**ఇన్‌పుట్ సబ్సిడీ :**

ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో గత ప్రభుత్వాలు బకాయిలు పెడితే, రూ.480కోట్లు బకాయిలు తీర్చిన ఘనత మన ప్రభుత్వానిది అని తెలియజేస్తూ, గిట్టుబాటు ధర కోసం రూ.400కోట్లను ఇంటర్‌వెన్షన్ ఫండ్ కొరకు ఏర్పాటు చేయడం కూడా చాలా గొప్ప విషయం. ఇలా హార్టీకల్చర్ విషయాన్ని, ప్రతి చిన్నా, పెద్దా విషయాన్ని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు.

3.40 ము. అలాగే ఉదయం సెషన్‌లో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రిగారితో చర్చించడం జరిగింది. ఇందులో ఈ విద్యారంగ విషయంలో ప్రైమరీ సెక్షన్‌లో ప్రీప్రైమరీ సెక్షన్ ప్రవేశపెట్టి, ఇంగ్లీష్ మీడియం విద్యను కూడా పేద ప్రజలకు అందజేస్తే, ఖచ్చితంగా ఆ కుటుంబాల పిల్లలు కూడా ఈ రోజున అమెరికా, ఆస్ట్రేలియా లాంటి విదేశాలకు వెళ్ళి చదువుకోగలుగుతారని కోరుతున్నాను. విశ్వవిద్యాలయాలకు సంబంధించి గత ప్రభుత్వాలు ఎన్నడూ కేటాయించని విధంగా ఈ ప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయించడం అభినందించతగ్గ విషయమని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

ఇక విద్య తరువాత ప్రజలకు అత్యవసరమైనది వైద్యం. ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యం మన రాష్ట్ర ప్రభుత్వం మీద ఆధారపడి ఉంది. ఆసుపత్రులలో ఇప్పటికే దాదాపు 60 సంవత్సరముల నుంచి ఏ జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రులలో ఎక్కడా సరైన సౌకర్యాలు లేవు. వాటిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా ప్రతి జిల్లాకు ఒకటి చేస్తామని మన ముఖ్యమంత్రిగారు తెలియజేయడం, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పి తెలియజేశారు, చాలా సంతోషం. ఇందులో భాగంగా నల్గొండ జిల్లాలోని బీబీనగర్ మండలంలో ఏర్పాటు చేసిన నిమ్స్ ఆసుపత్రికి సంబంధించి గత ప్రభుత్వాలు కొన్ని ఏర్పాటు చేశాయి కానీ, అవి ఓపెన్ కాకుండా అదేవిధంగా ఉండిపోయాయి. ఈ ఆసుపత్రులు బీద ప్రజల కొరకు చాలా అవసరం. వీటికి సంబంధించిన నిధులు మన ప్రభుత్వం త్వరితంగా కేటాయించి, ఆ నిమ్స్ ఆసుపత్రిని ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఏ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రభుత్వం చేసినా, వాటి హౌస్‌కీపింగ్, మెయింటెనెన్సు ప్రైవేటు వారికి ఇస్తేనే పర్‌ఫెక్ట్‌గా పని జరుగుతుంది, లేకపోతే ఎన్ని కోట్ల రూపాయల పరికరాలు పెట్టినా, పరిశుభ్రతకు వచ్చేవరకూ పూర్తిగా వెనుకబడిపోతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇక పరిశ్రమల గురించి తీసుకుంటే అవి రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడడమే కాకుండా, యువకుల జీవనోపాధికొరకు ఉపయోగపడతాయి. ఇప్పటివరకూ మన హైదరాబాదులో ఉన్న ప్రైవేటు పరిశ్రమలను చూసినట్లయితే, ఖచ్చితంగా 85శాతం మంది ఉద్యోగులు ఆంధ్రాప్రాంతం వారే ఉన్నారు. ఎక్కడో గేట్ల దగ్గర మాత్రం తెలంగాణా ప్రాంత ఉద్యోగులు కాపలాగా ఉంటున్నారు. హైదరాబాదులో ఉన్న ప్రైవేటు పరిశ్రమలలో కూడా తెలంగాణా ప్రాంత ఉద్యోగులకు న్యాయం చేయాలని, విద్యార్థులకు మంచి ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతున్నాను. నల్గొండ జిల్లాలో ఓసిటిఎల్ కంపెనీలో ఇంతకు ముందు నుండి పనిచేస్తున్న సుమారు 43మంది ఉద్యోగులను తెలంగాణాకు చెందిన యువకులను ఈరోజు రోడ్డున పడేశారు. వారందరూ అప్లికేషన్లు పెట్టారు కానీ, ఇంతవరకూ మేనేజ్‌మెంట్ వారు వారిని అంగీకరించలేదు. ఆ పరిశ్రమ ఉండేది తెలంగాణాలోనే కానీ, తెలంగాణా ప్రాంతం వారికి నష్టం జరుగుతోంది. ఇది ఎంత మాత్రం మంచిది కాదు. వీటిమీద మనం సరైన నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక విద్యుత్తుకు సంబంధించి చూసినట్లయితే, ఆంధ్రాలో కాలు అడ్డం పెడితే నదీజలాల నుంచి నీరు పారుతుంది. కానీ, తెలంగాణాలో మోటార్లు నడవాలంటే ఖచ్చితంగా తెలంగాణాలో ఉన్న వ్యవసాయ పంపుసెట్లకు, పరిశ్రమలకు, ఇండివిడ్యువల్‌గా సోలార్ పవర్‌ను మనం ప్రోత్సహించి చేస్తే చాలావరకు ఈ పవర్‌కట్ తగ్గడానికి అవకాశం ఉంటుంది.

ఇది కేవలం 5 నెలల ప్రభుత్వం. ఈ 5 నెలల్లో పవర్‌కు ఏ రకమైన కార్యక్రమాలు చేపట్టాలో అవన్నీ చేశారు. శాశ్వత ప్రణాళికలు గత ప్రభుత్వాలు చేసి ఉంటే, ఇప్పుడు ఇంత ప్రమాదం వచ్చేది కాదని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. గతంలో ముఖ్యమంత్రులు ఇప్పటి తెలంగాణా వాళ్ళ లాగా ఉంటే, తెలంగాణా ప్రజలకు ఏం అవసరమో ఆలోచన చేసేవారు. ఆ విధంగా రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే చత్తీస్‌ఘడ్ నుంచి వివిధ ప్రాజెక్టులను ఏర్పాటుచేస్తున్నందుకు అభినందిస్తున్నాను. రహదారుల విషయానికి వస్తే హైదరాబాదులో రోడ్లమీదనే షాపింగ్ కాంప్లెక్సులు ఉన్నాయి. వీటికి సంబంధించి మత పెద్దలను కూర్చోపెట్టి అడ్డంగా ఉన్నటువంటి ఏ మతానికి చెందినవైనా అందరూ కూర్చొని వాటిని రోడ్డుకు ప్రక్కగా కొంత స్థలాన్ని కేటాయించి, విశాలమైన రోడ్లు వేస్తే బాగుంటుంది. ఈ హైదరాబాదులో ఉన్న పబ్లిక్‌కి సగం జీవితం ట్రాఫిక్ కొరకే పోతోంది. అన్ని మతాల పెద్దలు కలసి కూర్చుని రోడ్డు వైడనింగ్‌కు తగిన ఆలోచనలు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. వాటికి ప్రత్యక్ష సాక్ష్యం మన సభ్యులు శ్రీ ఫారూక్ హుస్సేన్‌గారు చెప్పడమే కాకుండా, గతంలో చాలామంది పడిపోయారు.

ఇక అడవులకు సంబంధించి దాదాపు రూ.230కోట్లు కేటాయించారు. ఫారెస్ట్ చాలా ముఖ్యమైనది. ఆ డిపార్టుమెంటులో ఉన్న అధికారులకు వారికి అదనపు పవర్స్ ఇవ్వాలి. ఎవరైతే అడవులలో అక్రమంగా చెట్లు నరుకుతూ కోట్ల రూపాయలతో వ్యాపారం చేస్తున్న స్మగ్లర్లను అడ్డుకోవాలంటే, వీరికి అత్యంత అధునాతనమైన ఆయుధాలను ఇవ్వడమే కాకుండా, మంచి పవర్స్ ఇవ్వాలి. డిపార్టుమెంటులో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేస్తూ, అడవులలో క్రొత్త చెట్లను పెట్టేటటువంటి ఏర్పాట్లు చేయాలని కోరుతూ, ఈ అవకాశం కల్పించినటువంటి తమరికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక శాఖా మంత్రికి, ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణా.

శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి : అధ్యక్షా, మొట్టమొదటి తెలంగాణా రాష్ట్రంలో తెలంగాణా ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఆర్థికశాఖామంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు పూర్తిగా మద్దతు తెలియజేస్తూ, ఈ రాష్ట్రం దాదాపు 60వ సంవత్సరం సుదీర్ఘ పోరాటం తరువాత మనకు సాకారమైంది. వ్యక్తిగతంగా 1969 నుంచి ఈ తెలంగాణా అంశంతో ముడిపడి ఉన్నటువంటి వ్యక్తిని నేను. 1969లో విద్యార్థిగా కీర్తిశేషులు శ్రీ మల్లిఖార్జునగారి నాయకత్వంలో విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించాను. ఇక్కడ పెద్దలు అమోస్‌గారు, నేను అందరం కూడా ఆ ఉద్యమంలో చాలా కీలకమైన పాత్ర పోషించినవారం. ఈరోజు ఎన్నో సుదీర్ఘపోరాటాల తర్వాత తెలంగాణా రాష్ట్రం సాకారమైంది. ఈరోజు ప్రజలందరూ కూడా తాము కలలు కన్న తెలంగాణా రాష్ట్రం తమ ఆకాంక్షలకు అనుగుణంగా నడిచే తెలంగాణా రాష్ట్రాన్ని నడిపే బాధ్యతను కేసిఆర్‌గారికి అప్పచెప్పడం జరిగింది. చాలామంది పెద్దలు అనేక అంశాలు మాట్లాడారు. ఇది నిజంగా కలల బడ్జెటే. తెలంగాణా రాష్ట్రం కొరకు అమరులైన యువకులు, ఈ ఉద్యమంలో సుదీర్ఘకాలంగా పనిచేసిన నాయకులు అందరూ తెలంగాణా రాష్ట్రం వస్తే ఈ విధంగా ఉండాలని కలలు కన్నారు. ఆ కలలను సాకారం చేస్తూ ఈరోజు కేసిఆర్‌గారి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అద్దం పడుతుంది కాబట్టి ఇది కలల బడ్జెట్ అని నేను భావిస్తున్నాను. చాలామంది ఈ బడ్జెట్‌పై విమర్శలు, సలహాలు, సూచనలు చేయడంతోపాటు అన్ని అంశాల గురించి మాట్లాడడం జరిగింది. కొన్ని ప్రధానమైన విషయాలు నేను మాట్లాడి ముగిస్తాను.

తెలంగాణా ఉద్యమంలో 1969లో పోలీసు గుళ్ళకు 367మంది విద్యార్థులు బలైపోయారు. మలి ఉద్యమంలో ఈమధ్యకాలంలో కేసిఆర్‌గారి నాయకత్వంలో జరిగిన పోరాటంలో తెలంగాణా రాదేమోననే అనుమానంతో సుమారు 1200మంది చనిపోయినట్లుగా చెపుతున్నారు. అందులో ఇప్పటివరకూ సుమారు 450 మందిని గుర్తించి వారికి ఆర్థికంగా చేయూతనందించడం నిజంగా అభినందించదగ్గ విషయం. గతంలో చనిపోయినవారిని గుర్తించి ఇంకా ఎక్కడైనా ఎవరైనా మిగిలి ఉంటే వారిని కూడా గుర్తించి వారందరికీ సహాయం చేయమని ముఖ్యంగా 1969లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు సహాయం చేయవలసినవసరం ఉందని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పథకాలను రూపొందించడానికంటే ముందు ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని తీసుకుంది. ఏ ఊళ్లో అయితే ఏ అవసరాలు ఉంటాయో, ఆ గ్రామాలలో ఉన్న గ్రామ సభలు, ప్రజాప్రతినిధుల ద్వారా కొన్ని ప్రపోజల్స్, గ్రామానికి సంబంధించిన ప్రణాళికలు తయారు చేయడం అనేది మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలో జరిగింది. మన ఊరు, మన ప్రణాళిక అని దానికి పేరు పెట్టి, ప్రతి ఊరు, ప్రతి మండలంలో కొన్ని సమావేశాలు ఏర్పాటు చేసి, వాటిపైన ఆధారపడి అభివృద్ధి కార్యక్రమాలకోసం నేటి బడ్జెట్ రూపొందించడం జరిగింది. అదేవిధంగా, ఈ సమగ్రసర్వేను కూడా చాలామంది అపహాస్యం

చేశారు. కానీ, వారందరూ కూడా సర్వేలో పాల్గొని తమ వివరాలను నమోదు చేయించుకోవడం జరిగింది. తెలంగాణాలో ఉన్న ఏ ప్రాంతం వారైనా, దేశంలో వివిధ చోట్ల ఉన్న వారందరూ ఆ రోజున తెలంగాణా ప్రాంతానికి వచ్చి, తమ ఇళ్ళల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులతో తమ సమాచారాన్ని నమోదుచేసుకోవడం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వానికి పూర్తిగా గ్రామీణ ప్రాంతాల నుంచే కాకుండా, గ్రామంలో ఏం కావాలన్నా సమాచారమే కాకుండా కుటుంబాల సమాచారం కూడా ప్రభుత్వం దగ్గర పెట్టుకుని, బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగిందని నేను భావిస్తున్నాను. ఇక బడ్జెట్ అలొకేషన్స్‌కు సంబంధించి చూసినట్లయితే, మన తెలంగాణాలో జీవనాధారం ఆర్థికపరిస్థితి పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. వ్యవసాయానికి సాగునీటి రంగం చాలా ముఖ్యమైనది. ఈ రోజు పెద్ద ప్రాజెక్టులతోపాటు, చిన్న చెరువులు ఇవి రెండూ కూడా వ్యవసాయానికి చాలా అవసరమైనటువంటివి. కాకతీయుల కాలం నుంచి నేటి నిజాంప్రభుత్వం వరకు జరిగిన చెరువుల త్రవ్వకాలు, వాటి మీద ఆధారపడ్డ వ్యవసాయం ఈరోజున పూర్తిగా నాశనమయిపోయాయి. ఈరోజు చెరువులన్నీ పూడికలతో పూడుకుపోయి, మరమ్మత్తులకు నోచుకోకుండా పోయాయి. ఈరోజు కేసిఆర్‌గారి చొరవతో తెలంగాణా ప్రాంతంలో ఉన్న దాదాపు 40,000 చెరువులను బాగుచేసి దాదాపు 280 టిఎంసిల నీటిని నిల్వ చేసే సామర్థ్యాన్ని పెంచి వాటి ద్వారా వ్యవసాయం చేయాలని సంకల్పించారో, అందుకు వారికినా అభినందనలు తెలియజేస్తున్నాను. కేసిఆర్‌గారికి కొన్ని కలల ప్రాజెక్టులు ఉన్నాయి, వాటిల్లో ఇది ఒకటి. ఇది చాలా మంచి ప్రాజెక్టు. దీనికి దాదాపు రూ.20,000కోట్లు అవసరం అవుతాయని భావించారు. ఈ బడ్జెట్‌లో దాదాపు రూ. 2,000కోట్లు కేటాయించడం జరిగింది.

చాలాకాలం పోరాటాల తరువాత మహబూబ్‌నగర్ జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. ఇంకా వాటి పూర్తి సామర్థ్యానికి నోచుకోని ప్రాజెక్టులను కూడా త్వరలో పూర్తి చేసి, ఈ సంవత్సరమే సుమారు రెండు లక్షల ఎకరాల ఆయకట్టుకు పైగా నీరు అందేలా సంకల్పం చేశారో, దానికి కేసిఆర్‌గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా, ఆ నాలుగు ప్రాజెక్టులతోపాటు చాలాకాలంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రజలు పోరాటం చేస్తున్నారో, అలాగే పాలమూరు ప్రాంత ప్రజలు కూడా దాదాపు ఆరున్నర లక్షల ఎకరాల ఆయకట్టుకోసం మరియు రెండున్నర లక్షల ఎకరాలు నల్గొండ జిల్లాలో నీరు అందించాలని సంకల్పం చేశారో, వాటి సర్వేలు అన్నీ పూర్తి అయి, మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు నెల రోజుల లోపల ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తానని చెప్పడం నిజంగా ఆ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని నేను భావిస్తూ, వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మంచినీటి కొరకు ఇప్పటివరకూ ఎన్నో ప్రభుత్వాలు వచ్చి, ఎన్నో పథకాలు తీసుకువచ్చాయి. అయినా గిరిజన మహిళలు మైళ్ళకొద్దీ దూరం నీటికోసం వెడుతూనే ఉన్నారు. వీటిని రూపుమాపడానికి ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు వాటర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేసి, ప్రతి ఇంటికి నల్లా ఇస్తానని చెప్పడం చాలా మంచి ఉద్దేశ్యం. ఇది చెప్పడమే కాదు, చాలా మంది రాజకీయ నాయకులు చెప్పింది చెయ్యరనే అపనమ్మకాలు చాలామందికి ఉంటాయి. కానీ, ధైర్యంగా ఇది చేయకపోతే, నేను వచ్చే ఎన్నికలలో ఓట్లు అడగనని కేసిఆర్‌గారు చెప్పినప్పుడు ప్రజలలో వారు, వారి కార్యక్రమాల పట్ల నమ్మకం ఏర్పడింది. ఈ పథకం త్వరలో పూర్తవుతుందని వారందరూ ఎంతో ఆతృతతో, నమ్మకంతో, విశ్వాసంతో ఎదురుచూస్తున్నారు.

ఇక విద్యకు సంబంధించి కే.జి. టు పి.జి. ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందో అది ఆహ్వానించతగ్గ పరిణామం. ఈ రోజు క్రొత్త రాష్ట్రంలో విద్యావిషయాలను పూర్తిగా సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక్కడ విద్యావిధానాన్ని రూపొందించడానికి ఒక సమగ్రమైనటువంటి ప్రణాళిక తయారుచేయడానికి నిపుణుల సలహా తీసుకుని, వాటిపైన చర్చ జరిగినపుడే ఒక ప్రతిపాదన చేస్తున్నానని వారు చెప్పడం జరిగింది. అలాగే ఫీజు రీయింబర్సుమెంటుకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు మాత్రమే ఇవి వర్తింపచేస్తే చాలా బావుంటుందని నేను అనుకుంటున్నాను. ఈ రోజు మనం చూసినట్లయితే, ప్రభుత్వ పాఠశాలలో చదువు చెప్పే ఉపాధ్యాయుల పిల్లలు కూడా ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయి. వీటిని బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. లక్షల కొద్దీ రూపాయలు వెచ్చించి, ట్యూషన్లు చెప్పించుకుని, కోచింగ్ క్లాసులకు వెళ్ళి మార్కులు తెచ్చుకోవడం పెద్ద అతిశయోక్తి కాదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, అక్కడ మార్కులు తెచ్చుకుని, ప్రభుత్వ ప్రోత్సాహకాలు తీసుకుంటే, అది చాలా బావుంటుందని, ఆ విధంగా ఆలోచన చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అభివృద్ధి కార్యక్రమాలతోపాటుగా, సంక్షేమ కార్యక్రమాలను కూడా ఎన్నింటినో ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ రోజు ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీ

సంక్షేమం కొరకు ఈ ప్రభుత్వం నిధులను కేటాయించి, వారి సంక్షేమం కొరకు పూర్తిగా పాటుపడే ప్రభుత్వమని చెప్పడం జరిగింది. ఈ రోజు మొట్టమొదటిసారి ప్రభుత్వమే వారికి స్థలాలు ఇచ్చి, మోటార్లు ఫీట్ చేసి, ఒక సంవత్సరం వరకూ వాటి ఖర్చులను ప్రభుత్వమే భరించి, వారికి వ్యవసాయానికి అనుగుణంగా భూమిని తయారు చేసి ఇవ్వడమనేది చాలా సంతోషమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఎస్టీలకు, మైనారిటీలకు వెయ్యికోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో వారి సంక్షేమానికి కేటాయించడం జరిగిందో, అది ఇప్పటివరకూ జరగలేదని మనవిచేస్తున్నాను. ప్రతి సంవత్సరం ఈ మైనారిటీ బడ్జెట్ ఏదైతే ఇస్తారో, వాటి అమలు మాత్రం సరిగా కాదు.

**4.00 సా.** అధ్యక్షా, ప్రతి సంవత్సరం ఇచ్చే మైనారిటీ బడ్జెట్ అమలు సరిగా కాదు. ఎందుకంటే, మైనారిటీ సంక్షేమ శాఖలో ఎప్పుడూ చాలినంత సిబ్బంది ఉండరు. జిల్లా స్థాయిలో మైనారిటీ సంక్షేమశాఖలో ఒకే ఒక అధికారి ఉంటాడు. ఆయన వద్దకు ఏ దరఖాస్తు కోసం, ఏ పనికోసం వెళ్లినా, "మేరే పాస్ స్టాఫ్ నహీ హై" అని చెబుతాడు. అవసరమైన సిబ్బందిని ఆయనకు ఇచ్చి, దరఖాస్తులను ప్రాసెస్ చేసి ఏ ఉద్దేశ్యం కొరకైతే మైనారిటీ సంక్షేమశాఖకు ఇన్ని నిధులనిచ్చారో దానిని సఫలీకృతం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని నేను తమరిద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా, కళ్యాణలక్ష్మి లాంటి అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ముందుకు వెళుతున్న ఈ రాష్ట్రప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ "కలల బడ్జెట్" అని మేము భావిస్తున్నాము. తెలంగాణ ప్రాంతంలో ఉన్న రైతులు, యువకులు, ప్రజలు ఏదైతే బంగారు తెలంగాణను ఆకాంక్షించారో దానికి ఈ బడ్జెట్ పరమపదసోపానమని నేను భావిస్తున్నాను. దీనికి ప్రభుత్వానికి నా అభినందనలు మరియు నా పూర్తి మద్ధతును తెలియపరుస్తున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, తొలి తెలంగాణ ప్రభుత్వంలో గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారి నాయకత్వంలో, శాసనసభలో ఆర్థికశాఖామాత్యులు శ్రీ ఈటల రాజేందర్‌గారు, శాసనపరిషత్తులో ఒక దళిత బిడ్డ, ఉపముఖ్యమంత్రి ఆయన డా.రాజయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ జనరంజకమైన బడ్జెట్. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా ఈ బడ్జెట్ ఉంది. ఈ బడ్జెట్‌ను నేను స్వాగతిస్తున్నాను. సుదీర్ఘకాలంగా తెలంగాణ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నది. సుమారు 60 సంవత్సరాలనుంచి తెలంగాణ ప్రాంతం అన్యాయానికి గురవడం వల్ల ఎన్నో పోరాటాలు చేయడం జరిగింది. ప్రధానంగా, శ్రీ కే.సీ.ఆర్.గారి నాయకత్వంలో 2001వ సంవత్సరం నుంచి నిర్విరామంగా పోరాటం చేసి ఈనాడు తెలంగాణను సాధించుకోవడం జరిగింది. సభ్యులు శ్రీ ఫారూక్ హుస్సేన్‌గారు ప్రధానంగా శ్రీమతి సోనియాగాంధీగారి పేరును కూడా ఈ సందర్భంగా చెప్పమని అంటున్నారు. యు.పి.ఏ. ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రం గురించి కూడా చెప్పడం జరిగింది. కరీంనగర్‌లో జరిగిన బహిరంగ సభలో శ్రీమతి సోనియాగాంధీగారు గులాబీ కండువా మరియు కాంగ్రెస్ కండువా వేసుకుని చెప్పడం జరిగింది. ఆనాడే తెలంగాణ రాష్ట్రం ఇచ్చిఉంటే ఇన్ని ఆత్మహత్యలు జరిగిఉండేవి కావని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. శ్రీ ఫారూక్ హుస్సేన్‌గారి కోరిక మేరకు నేను శ్రీమతి సోనియాగాంధీ గారికి కూడా నా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారు. వారి త్యాగాలను ఈ ప్రభుత్వం మర్చిపోలేదు. ప్రధానంగా, ఈ బడ్జెట్ విషయంలో మన ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారిని అభినందించాలి. బడ్జెట్ అంటే ఆషామాషీకాదు. చాలామంది బడ్జెట్ సమావేశాలు ఆలస్యం అవుతున్నాయని అన్నారు. బడ్జెట్‌ను పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకుని ఏర్పాటుచేయాలనే ఉద్దేశ్యంతోనే వారు ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసి 12 కమిటీలను నియమించి పకడ్బందీగా బడ్జెట్‌ను రూపొందించారు. ఈ బడ్జెట్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణ కొరకు పోరాడిన అమరులు, తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరినీ కూడా వారు మర్చిపోకుండా అందరికీ ఈ బడ్జెట్‌లో సముచిత స్థానాన్ని కల్పించడం జరిగిందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

పేద ప్రజలకు ఆసరా కల్పించేందుకు "ఆసరా" అనే పథకాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం ఈ మధ్యనే తీసుకురావడం జరిగింది. గతంలో వృద్ధులకు కేవలం రూ. 200 లు మాత్రమే పెన్షన్ వచ్చేది. కానీ, ఈనాడు వారికి ఒక్కొక్కరికి రూ.1000 లను కేటాయించారు. అదే విధంగా, వికలాంగులకు పెన్షన్‌కోసం ఒక్కొక్కరికి రూ.1500లు కేటాయించారు. మొన్ననే ఉపముఖ్యమంత్రిగారు, గౌరవసభ్యులు శ్రీ రాజలింగం గారు, స్థానిక శాసనసభ్యులు, జిల్లాపరిషత్ ఛైర్మన్‌గారు మరియు నేను జనగామలో "ఆసరా" కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆ కార్యక్రమంలో దాదాపు 4 వేలమంది పేద ప్రజలు పాల్గొనడం జరిగింది. ఆనాడు రూ.1000లు ఒక్కొక్కరికి ఇస్తూ ఉంటే వారి కళ్లలో ఎంతో ఆనందం కలిగింది. వారి కళ్లలో ఎంతో

సంతోషం, వెలుగును మేము చూడడం జరిగింది. గతంలో వారిని ఎవరూ పట్టించుకోలేదు. వారికినేడు రూ. 1000 లు వస్తున్నాయంటే, వారి కొడుకులు, కూతుళ్లు కూడా వారిని ఎంతో గౌరవించే పరిస్థితికి శ్రీ కే.సీ.ఆర్.గారి ప్రభుత్వం తీసుకువచ్చిందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తెలంగాణ వచ్చిన తర్వాత ఏమి వస్తుందంటే, పేదలకు డబ్బును పెద్దఎత్తున ఇచ్చే "ఆసరా" అనే పథకం వచ్చిందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు ఎంతోమంది యువకులు, ప్రజలు అమరులయ్యారు. నేను ఈసభలో ఉండి సభ్యులందరు మాట్లాడిన విషయాలను విన్నాను. కొంతమంది సభ్యులు 459 మంది, కొంతమంది సభ్యులు 800 మంది, మరి కొంతమంది సభ్యులు 2500 మంది ప్రాణత్యాగం చేశారు, ఆ లిస్టు ఏమైందని సభలో అన్నారు. అయ్యా, 2500 మందికైనా నష్టపరిహారం ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఈ రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉంది. 459 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు కాబట్టి జిల్లా కలెక్టర్లు ఆ లిస్టును ముందుగా ఇవ్వడం జరిగింది. ముందుగా వారికి నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. నా నియోజకవర్గంలో గౌరవసభ్యులు శ్రీ రాజలింగం గారి బంధువు ఒకాయన తెలంగాణ కోసం చనిపోవడం జరిగింది. ఆయన పేరు కూడా ఆ లిస్టులో రాలేదు. ఎవరైతే అర్హులైనవారు ఉన్నారో వారిపేర్లు తప్పకుండా లిస్టులో వస్తాయి. నిన్ననే హోంశాఖ మంత్రిగారు ఈ సభలోనే చెప్పారు. 1969 వ సంవత్సరంలో తెలంగాణ కోసం చనిపోయిన 369 మందికి కూడా ఈ పథకాన్ని రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తుంది. రూ. 10 లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుంది. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో అమరుల పాత్ర ఎంతో ఉందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

"మన ఊరు - మన ప్రణాళిక" కార్యక్రమం మీద కూడా కొంతమంది విమర్శలు చేయడం జరిగింది. నేడు ఎవరి స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయి? కొన్నిచోట్ల ఉండవలసిన దానికంటే ఎక్కువగా బోగస్ రేషన్ కార్డులున్నాయి. ఆ బోగస్ రేషన్‌కార్డులు నేడు డీలర్లవద్ద ఉన్నాయి. అటువంటి వాటిని క్రమబద్దీకరించాలనే ఉద్దేశ్యంతో నేడు మనం ఎక్కడున్నాము, మన స్టేటస్ ఏమిటి, మనం ఏ స్థితిలో ఉన్నామని తెలుసుకోవడానికి కనీవినీ ఎరుగని రీతిలో ఒకరోజు "మన ఊరు - మన ప్రణాళిక" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పండుగ వాతావరణం మాదిరిగా ఎక్కడెక్కడివారో బంధువులంతా కలుసుకునే అవకాశం కలిగిందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఎవరికైతే ఆసరా లేదో వారికి ఆసరా కల్పించాలనే ఉద్దేశ్యంతో, లక్ష్యంతోనే "మన ఊరు - మన ప్రణాళిక" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కాకతీయుల కాలం నుంచి తెలంగాణ ప్రాంతం చెరువులపైనే ఆధారపడి ఉన్నది. గత ప్రభుత్వాలు వాటికోసం తట్టెడు మట్టిని కూడా ఏర్పాటు చేయలేదు. వాటిద్వారా కూడా నేడు కొన్ని లక్షల ఎకరాలు సాగయ్యే విధంగా చెరువుల మరమ్మత్తులను ఈ రాష్ట్రప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ శాఖామాత్యులు శ్రీ హరీష్‌రావు గారిని కూడా నేను అభినందిస్తున్నాను. ఈ చెరువుల వల్ల ఎంతో ప్రయోజనం రైతులకు కలుగుతుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

నేడు వాటర్ గ్రిడ్ పథకం కూడా ఒక మహోన్నతమైన పథకం. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ వ్యాధి బారిన పడి ఎంతోమంది అంగవైకల్యం పొందడం జరిగింది. స్వచ్ఛమైన నీరును అందించాలని గతంలో ఓ.హెచ్.ఆర్.లను నిర్మించేవారము. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన నీరును అందించాలి. స్వచ్ఛమైన నీరు లేకపోవడం వల్ల ఎంతోమంది అనేక జబ్బుల బారిన పడడం వల్ల ఏ ఆసుపత్రిని చూసినా నేడు విపరీతమైన రద్దీతో ఉంటున్నాయి. స్వచ్ఛమైన నీటిని ప్రతి ఇంటికీ, ప్రతి తండాకి, ప్రతి దళితవాడకు తప్పకుండా అందించాలనే ఉద్దేశ్యంతో నేడు వాటర్‌గ్రిడ్ పథకాన్ని గౌరవముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టడం జరిగింది. పంచాయితీరాజ్ శాఖామంత్రి శ్రీ కె.తారక రామారావుగారు కూడా గుజరాత్ రాష్ట్రానికి వెళ్లి స్టడీ చేసి రావడం జరిగింది. ఈ పథకాన్ని రాబోయే నాలుగు సంవత్సరాలలో పూర్తిచేయకపోతే వచ్చే ఎన్నికల్లో నేను ఓటు కూడా అడగనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మీటింగ్‌లో స్పష్టంగా చెప్పడం జరిగింది. "సార్, ఈ పథకం విషయంలో మీరు ఏదైనా తొందరపడుతున్నారేమో, ఇంత పెద్ద విషయాన్ని చెబుతున్నారు, ఈ పథకం పూర్తిచేయలేకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని చెబుతున్నారు" అని కొంతమంది అంటే, "అవునయ్యా, నేను తెలంగాణ కొరకు రాజీనామా చేసిన నాడు కూడా ఈ విధంగానే చాలామంది మాట్లాడారు, నేడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిపెట్టాను, అదే విధంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో వాటర్ గ్రిడ్ పథకాన్ని ప్రతి ఇంటికీ నల్ల కనెక్షన్ ఇస్తానని" బహిరంగంగా చెప్పిన దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారు కాబట్టి వారిని అభినందిస్తున్నానని కూడా తమరిద్వారా సభకు తెలియజేస్తున్నాను.

వ్యవసాయం రైతులకు లాభసాటిగా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నేడు పెద్దఎత్తున వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. మార్కెట్‌లో సరకులు కొనడానికి ఇంటర్‌వెన్షన్ ఫండ్‌ను కూడా మన ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని కూడా ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 481 కోట్లతో నేడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగిందని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వ్యవసాయానికి సంబంధించిన సరకులను నిల్వచేసుకోవడానికి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పథకం క్రింద గొడౌన్లను నిర్మించడానికి కూడా ఈ ప్రభుత్వం కృషిచేస్తుందని ఈ రోజు ఉదయమే మంత్రి శ్రీ తారకరామారావుగారు చెప్పారు. సూక్ష్మ డ్రిప్ ఇరిగేషన్, హార్టికల్చర్, పాలీకల్చర్ రంగాల్లో చిన్న మరియు సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ మరియు ఇతర రైతులకు 80 శాతం సబ్సిడీ, గతంలో ఎన్నడూ ఇంత పెద్ద ఎత్తున సబ్సిడీలను ఇచ్చిన దాఖలాలు లేవు. అందుకనుగుణంగా, నేడు రూ. 280 కోట్లు ఈ ప్రభుత్వం వ్యవసాయానికి కేటాయించడం జరిగిందని కూడా నేను ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. ఇప్పుడు సభలో నర్సిరెడ్డిగారు, డి.శ్రీనివాస్‌గారు లేరు. నిజామాబాద్ జిల్లాలో ఎర్రజొన్నల డబ్బు ఇవ్వడంలేదని వారు ఎన్నోసార్లు ధర్నాలు చేశారు. ధర్నాలు చేసినవారిపై కాల్పులు కూడా చేయడం జరిగింది. కానీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని ఎర్రజొన్న పండించిన రైతులకు రూ.11.50 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి చేసిందని అంటే, ఇటువంటి కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తశుద్ధితో చేస్తోందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

పాడి పరిశ్రమను అభివృద్ధిచేయడం కోసం లీటర్‌కు అధనంగా రూ.4 ల చొప్పున రైతులకు ప్రభుత్వం ఇస్తుందంటే, వారి బ్రతుకు దెరువు కోసం చిన్న చిన్న కుటీర పరిశ్రమలను ఏర్పాటుచేసుకుని వారు అభివృద్ధి చెందాలని ప్రభుత్వం యొక్క ముఖ్యోద్దేశ్యం. రాష్ట్రంలో నేడు ఎన్నో మెట్టప్రాంతాలున్నాయి. ఆ మెట్టప్రాంతాలలో డైరీ ద్వారానే వారి బ్రతుకు ఆధారపడి ఉందని వారికి ఆసరా కోసమే లీటర్‌కు అధనంగా రూ.4 లు ప్రభుత్వం ఇస్తుందని కూడా నేను ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

"తెలంగాణ ప్రాంతంలో సుమారు 85 శాతం మంది ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారున్నారు" అని మన ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారు చెబుతారు. ఆ విధంగా చెప్పడమేకాక, వీటికి సంబంధించిన నాలుగు శాఖలను వారివద్దనే ఉంచుకుని దళితులకు పెద్దఎత్తున మూడెకరాల భూమిని ఒక్కొక్క కుటుంబానికి ఇస్తూ ఉన్నారు. గత ప్రభుత్వాలు బీడు వారిన భూములు, రాళ్లు రప్పలున్న భూములను దళితులకు ఇవ్వడం జరిగింది. ఖమ్మం జిల్లాలో నేడు రూ. 7 లక్షలకు ఎకరం చొప్పున కొనుగోలు చేసి మూడెకరాల చొప్పున భూమిని ఆగష్టు 15వ తేదీన గోల్కొండకోట వద్ద దళితులకు ఇచ్చారు. అంతేగాక, ఒక సంవత్సరానికి కావలసిన పెట్టుబడిని కూడా దళితులకు ఇచ్చి వారిని ఆదుకోవాలనేదే నేటి ప్రభుత్వ ధ్యేయం. అదేవిధంగా, గిరిజనులకు కూడా ఈ పథకాన్ని అమలుచేసి వారిని కూడా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

ప్రధానంగా, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 42 అంశాలను ఒకే క్యాబినెట్ సమావేశంలో దాదాపు 6 గంటలపాటు చర్చించి వాటన్నింటినీ పూర్తిగా అమలుచేస్తామని క్యాబినెట్ తీర్మానం చేయడం జరిగింది. "కళ్యాణలక్ష్మి" అనే పథకాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టలేదు. అయినప్పటికీ, నేడు దళిత బిడ్డలకు, గిరిజన బిడ్డలకోసం ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది. లంబాడా తండాలలో ఆడపిల్ల పుడితే, రూ. 1000 లు లేదా రూ. 1500 లకు వారిని అమ్ముకోవడం జరుగుతోందని సభ్యులు శ్రీ రవీందర్‌గారు చెప్పారు. ఆడపిల్ల పుడితే పెళ్లిచేయలేక అమ్ముకునే దీన స్థితిలో వారున్నారు. అటువంటి వారి పిల్లల కొరకు "కళ్యాణలక్ష్మి" పథకం, పేద ముస్లిం పిల్లలకోసం "షాదీ ముబారక్" అనే పథకం ద్వారా రూ. 51 వేలు ఇచ్చే పథకాన్ని ఈ ప్రభుత్వం తీసుకుని పేదవారి పిల్లల పట్ల చాలాబాగా పనిచేస్తుందనే విషయాన్ని కూడా మనమంతా గ్రహించాలని నేను ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

గతంలో మైనారిటీలకు ఎన్నడూ కేటాయించని విధంగా రూ. 1030 కోట్లు మైనారిటీ సంక్షేమం కోసం బడ్జెట్‌లో ఈ రాష్ట్రప్రభుత్వం కేటాయించడం జరిగింది.

విద్యారంగం విషయానికి వస్తే, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రాష్ట్రప్రభుత్వం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఎక్కువ నిధులను కేటాయించడం జరిగిందని మొన్ననే ఒక ప్రశ్న సభలో వచ్చిన సందర్భంలో డా. నాగేశ్వర్‌గారు ఈ ప్రభుత్వాన్ని అభినందించడం

జరిగింది. "FAST" పథకం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు కూడా నేడు బడ్జెట్‌లో నిధులను కేటాయించడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర కూడా చాలా కీలకమైంది. వారికోసం కూడా రూ. 1000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కూడా చాలా కీలకమైన పాత్రను పోషించడం జరిగింది. ఉద్యమకారులు ఎక్కడకి వెళితే అక్కడకు నిత్యం జర్నలిస్టులు వెళ్లేవారు. వారు కూడా లాఠీ దెబ్బలు తినడం జరిగింది. యాజమాన్యం వల్ల ఎంత ఒత్తిడి వచ్చినప్పటికీ జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమానికి ఊపిరినివ్వడం జరిగింది. వారికోసం కూడా ఆరోగ్య కార్డులు, హైదరాబాదులో జర్నలిస్టుల సంక్షేమ భవనం కోసం రూ. 10 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

**4.20 సా.** తెలంగాణ సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర కూడా మరువలేనిది. తెలంగాణ రాష్ట్రం కావాలని వాళ్లందరూ కూడా అహర్నిశలు పోరాటం చేయడం జరిగింది. Employees' friendly government గా ఈ ప్రభుత్వం నడుస్తోంది. ఈరోజు ఉద్యోగులకి వారు ఊహించని రీతిగా ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోంది. హెల్త్ కార్డులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇస్తామన్నారు. ఉద్యోగ సంఘ నాయకులు దేవీప్రసాద్ మిగతా వాళ్లే అంటున్నారు. మేము అడగని వాటిని కూడా కె.సి.ఆర్. గారు చేసి పెట్టారని అంటున్నారు. ఇక టీచర్సయితే వారికున్న నైపుణ్యంతో విద్యార్థులందరినీ బయటికి తీసుకొచ్చారు. ఉద్యమానికి ఊపిరి పోశారు. అందరమూ కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.

అటవీ శాఖా మంత్రి జోగు రామన్నగారు ఇక్కడే ఉన్నారు. పొద్దున అటవీ శాఖపై క్వశ్చన్ కూడా వచ్చింది. ఈరోజు తెలంగాణాలో వర్షాలు పడడం లేదు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లో వర్షపాతం తగ్గిపోయింది, కారణమేమంటే అడవులను నరకేస్తున్నారు. చెట్లు లేకపోవడం వల్ల వర్షాలు రావడం లేదని, చెట్లను పెంచాలని హరిత హారం అనే ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి ఈ పథకం క్రింద రూ.300కోట్లతో కార్పస్ ఫండ్‌ని ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ప్రతి నియోజకవర్గంలో 40లక్షల మొక్కలను పెంచాలని, మొక్కలు పెంచడానికి వీలుగా రాష్ట్ర వ్యాప్తంగా 3600నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసు వ్యవస్థలో ఏవిధంగానైతే ఉందో అవిధంగా వీటి సంరక్షణ కోసం ఫారెస్టు వ్యవస్థకి అధికారాలు కల్పిస్తూ వీటిని ప్రొటెక్ట్ చేస్తామని చెప్పడం నిజంగా హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సాంస్కృతిక పర్యాటక శాఖలకి, క్రీడా రంగాలకి ఈ బడ్జెటులో పెద్ద పీట వేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. తెలంగాణ ఉద్యమానికి బలమైన సాంస్కృతిక కారణం ఉంది. వారిని కూడా తగు రీతిలో గుర్తిస్తూ, వాళ్లందరికీ కూడా సహాయం అందిస్తామన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సంబంధించి నియోజకవర్గ అభివృద్ధి నిధులు గతంలో కోటి రూపాయలు మాత్రమే ఉండేది. ఎవరైనా ఆ విషయాన్ని తమ ప్రసంగంలో ప్రస్తావిస్తారేమోనని ఎదురు చూశాను, కానీ ఎవ్వరూ ఆ విషయం చెప్పలేదు. ఈరోజు నియోజకవర్గ అభివృద్ధి నిధిని రూ.1.50కోట్లకి పెంచడం జరిగింది. ఒక ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ గ్రామాలకి పోతే అక్కడి ప్రజలు తమ గ్రామంలో ఏదైనా అభివృద్ధి కార్యక్రమం చేపడతారేమోనని ఆశతో ఎదురు చూస్తుంటారు. అలాంటి సందర్భంలో ఈ నియోజకవర్గ నిధులను పెంచినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఫైనాన్స్ మినిస్టర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇక గృహ నిర్మాణ విషయానికి వస్తే – గతంలో గృహ నిర్మాణాలు ఎన్నో చేపట్టారు, కానీ పక్కా భవనాలు లేకుండా పోయాయి. కానీ ఈరోజు ఒక్కొక్క ఇంటికి రూ.3.50లక్షలు ఖర్చు పెట్టి రెండు పడక గదులు, వరండా, ఒక కిచెన్, ఒక టాయిలెట్‌తో పక్కా గృహాలు నిర్మించాలని ఒక మోడల్ స్కీముని ప్రవేశపెట్టడం జరిగింది. మన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వెంకయ్యనాయుడు గారు ఈ పథకాన్ని చూసి హర్షించడం జరిగింది. ఈ పథకం చాలా బాగుంది, దీన్ని దేశ వ్యాప్తంగా అమలు చేస్తే బాగుంటుందని ఆయన చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రోడ్లు – ఈ అంశానికి సంబంధించి డెప్యూటీ చీఫ్ మినిస్టర్ రాజయ్య గారి నాయకత్వంలో ఒక సబ్‌కమిటీని ఏర్పాటు చేసి, రూ.10 వేల కోట్లతో రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతోంది. ప్రతి మండల హెడ్ క్వార్టర్ నుంచి జిల్లా కేంద్రం వరకు డబుల్ రోడ్లు వేయడానికి రూ.400 కోట్లు కేటాయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆర్‌టిసికి రూ.250 కోట్లు కేటాయించి, అదనంగా రూ.4వేల కోట్లతో మంత్రి మహేందర్‌రెడ్డిగారి నాయకత్వంలో వెయ్యి కొత్త బస్సులను కొనుగోలు చేయడం జరుగుతోంది. ఇది తెలంగాణ బడ్జెటని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రైతుల రుణ మాఫీ – చెప్పిన మాట తప్పకుండా, లక్ష రూపాయల లోపున్న రైతుల రుణాలను మాఫీ చేయడంలో భాగంగా మొదటి విడతగా రూ.4250కోట్లు సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకుల్లో ఈ

ప్రభుత్వం జమ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. మిగతా చోట్ల రైతుల రుణాలతోబాటు డ్వాక్రా మహిళల రుణాలు కూడా మాఫీ చేస్తామని చెప్పారు గానీ ఎక్కడా అమలు కాలేదు. కానీ కెసిఆర్ గారు చెప్పింది చేసి చూపించారు. ఈ ప్రభుత్వంలో రైతులకు రుణ మాఫీ అందాలని మొదటి విడతలో రూ.4250కోట్లు ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం ఇది. ఈరోజు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, నిరుద్యోగులు, న్యాయవాదులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చడమే గాకుండా పారిశ్రామిక వేత్తలకు కూడా ఇన్సెంటివ్స్ ఇస్తున్నారు. రాష్ట్రం విడిపోయింది, హైదరాబాదులో పరిశ్రమలు రావనే ఒక దుష్ప్రచారం జరుగుతోంది. వాటన్నింటిని పక్కకి నెట్టేసి ఈరోజు హైదరాబాదునీ ఒక విశ్వ నగరంగా తీర్చిదిద్దాలని నిర్ణయించడం జరిగింది. ఈరోజు మీరు చూస్తున్నారు, హైదరాబాదులో ఏ చౌరస్తాలో చూసినా పోలీసు శాఖకి ఇచ్చిన ఫస్ట్ క్లాస్ ఇన్నోవా కార్లు కనిపిస్తున్నాయి. నగరంలో లా అండ్ ఆర్డర్ బాగుంటేనే విదేశీ పెట్టుబడిదారులు ఇక్కడికి వస్తారు, ఇక్కడ ఐటి రంగం అభివృద్ధి చెందుతుంది, ఎక్కడా కూడా అత్యాచారాలు జరగకూడదు, లా అండ్ ఆర్డర్ బాగా ఉండాలని పోలీసు శాఖకి మొట్టమొదట రూ.370కోట్లు కేటాయించి, కొత్త ఇన్నోవా కార్లు, కొత్త బుల్లెట్ మోటారు సైకిళ్లు కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది. పోలీసు వ్యవస్థని స్ట్రీమ్‌లైన్ చేసి హైదరాబాదుని విశ్వ నగరంగా తీర్చిదిద్దాలి. ఇక్కడ థర్మల్ పవర్ స్టేషన్ పెట్టాలని చెప్పారు కొందరు. కానీ ఇక్కడ దుర్గంధం రాకూడదనే ఉద్దేశ్యంతో హైదరాబాదు పరిసరాలను అభివృద్ధి చేసే విధంగా చేయాలని ప్రయత్నం చేస్తున్నందున ఎంతోమంది విదేశీయులు పెట్టుబడి పెట్టడానికి వస్తున్నారు. సోలార్ ఎనర్జీ విషయంలో వెయ్యి మెగావాట్లకి ప్రతిపాదనలు పిలిస్తే రెండు వేల మెగావాట్లకి వచ్చాయి. చెప్పుకుంటూ పోతే ఈ బడ్జెట్ బ్రహ్మాండంగా ఉంది. పేదల సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ఈ బడ్జెట్‌ని ప్రవేశపెట్టిన ఈటెల రాజేందర్ గారికి, అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను, జై తెలంగాణ!

శ్రీ డి. రాజేశ్వరరావు: అధ్యక్షా, జూన్ రెండో తేదీన తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కెసిఆర్ గారి నాయకత్వాన్ని ప్రజలు నమ్మి, విశ్వసించి, ఆశీర్వదించి, దీవించిన తర్వాత, ప్రజల మన్ననలను పొంది, గవర్నమెంటుని స్థాపించి, మొట్టమొదటిసారిగా రూ.100637.96 కోట్ల బడ్జెట్‌ని ప్రవేశపెట్టినందుకు మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారిని, మన ఆర్థిక మంత్రి రాజేందర్ గారిని అభినందిస్తున్నాను. తెలంగాణ వచ్చిన తర్వాత దళితుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో మనకి అర్థమైంది. మొదటిసారి మన కౌన్సిల్‌లో ఒక దళిత ఉప ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌ని ప్రవేశపెట్టడం చాలా ఆశ్చర్యకరం, సంతోషకరమైన విషయమని మనవి చేస్తున్నాను. ఇది కౌన్సిల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ముఖ్యమంత్రి గారికి వీకర్ సెక్షన్స్ పై ఏ రీతిగా ప్రేమ ఉందో దీని వల్ల అర్థమవుతోందని మీ అందరికీ మనవి చేస్తున్నాను. అందరూ అనుకున్నారు, తెలంగాణ వస్తే ఏమి చేస్తారు, ఎలా చేస్తారు, ఎక్కడ అనుభవం ఉందన్నారు. కానీ కనీవినీ ఎరుగని రీతిలో ఈ భారతదేశంలో మొట్టమొదటిసారి బ్రహ్మాండమైన ప్రణాళికతో, అన్ని వర్గాలను ఒక తాటిపైకి, ఉద్యోగులనందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చారు. కొద్ది సమయంలోనే మంచి ఆలోచన చేసి, ఈ బడ్జెట్‌కి రూపకల్పన చేసి సభలో ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేయవలసిన అవసరం ఉంది.

తెలంగాణా విషయానికి వచ్చినపుడు – ఎన్ని బడ్జెట్లు కంపేర్ చేసుకున్నా కూడా తెలంగాణాకి ఇంత పెద్ద మొత్తంలో నిధులు పెట్టిన దాఖలాలు లేవని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల ప్రాణాలు పోయినప్పటికీ, ఎన్నికలలో ఓట్లు వేసి ఈ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించారు. వారి ఆత్మలకి శాంతి చేకూర్చేలా, వారి కుటుంబ సభ్యులకు ఇబ్బందులు లేకుండా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో రూ.100కోట్ల నిధిని ఏర్పాటు చేశారు. ఒక్కొక్క అమరవీరుని కుటుంబానికి రూ.10లక్షల చొప్పున ఇవ్వడమే గాకుండా వారింటిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నారు. ఒక ఇల్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈవిధంగా ఎన్నో రకాలుగా ఆదుకుంటామని చెప్పడం చాలా సంతోషం. ఎందుకంటే వాళ్లు ఈలోకంలో లేరు. అయినప్పటికీ ఉద్యమంలో పాలుపంచుకున్న వారికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రిగారు ఈవిధంగా ఆలోచించడం చాలా సంతోషకరం. అమరుల ఆత్మలకి శాంతి చేకూర్చాలని ఈ సందర్భంగా భగవంతున్ని కోరుతున్నాను.

మన ఊరు మన ప్రణాళిక – సమగ్ర కుటుంబ సర్వే విషయంలో కొంతమంది ఎన్నో రకాలుగా మాట్లాడారు. ఎన్నో స్టేటుమెంట్లు ఇచ్చారు. సర్వేకి ఒక రోజు ముందు అంటే 18వ తేదీన నేను నా కుటుంబ సభ్యులతో నిజామాబాదుకి వెళుతున్నపుడు చూశాను, ఎంతో మంది స్కూటర్ల మీద, బైకుల మీద తమ భార్యా పిల్లలను తమ సొంతూర్లకి తీసుకొని సంతోషంగా పోతున్నారు. తండోప తండాలుగా హైదరాబాదు నుంచి గ్రామాలకు వెళ్లారు. వాళ్లు రోడ్ల మీద పోతుంటే సంతోషమనిపించింది, ఆనందమనిపించింది. ఎన్ని రోజులకో

ఒకరికొకరు కలుసుకోవడం జరిగింది. సాధారణంగా ప్రతి సంవత్సరమూ దసరాకి గ్రామాలకు పోతారు. కానీ సర్వే రోజు ప్రజలు తమ సొంత గ్రామాలకు పోయి వాస్తవాలు చెప్పడం, మా ఇంట్లో ఇంత మంది ఉన్నారు, మాకు ఇంత భూమి ఉంది, మాకు ఇన్ని పశువులు న్నాయని చెబుతూ స్వచ్ఛందంగా సర్వేకి ముందుకు రావడం జరిగింది. ఈ సర్వే వల్ల నష్టాలు జరుగుతాయి, రేషన్ కార్డులు పోతాయని అబద్ధాలు చెప్పారు. కానీ ప్రజలకు మేలు కలిగే కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సర్వే వల్ల ఎంత మంది ఉన్నారు, ఎంత మంది పేదవాళ్లున్నారో తెలిసిపోయింది. ఎన్ని అబద్ధాలు చెప్పినా, ముఖ్యమంత్రిగారు ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేప ట్టినందుకు ఈ సభ ద్వారా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నాను. ఎందుకంటే వాస్తవాలు తేల్చారు. ఒక వ్యక్తికి ఆరు కేజీల రైస్ ఇస్తామన్నారు ముఖ్యమంత్రిగారు. ఎంత గొప్ప విషయం అది. అన్ని రకాలుగా సహాయం చేస్తామన్నారు. పెన్షన్స్ విషయంలో కూడా ముఖ్యమంత్రి గారు చాలా ఉదారంగా స్పందించారు. గతంలో రూ.200లు ఇచ్చారు కానీ ఈరోజు వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. నెలకి పెద్ద మొత్తంలో పెన్షన్ వస్తోంది కాబట్టి ఇంట్లో ఉన్న వృద్ధులను కుటుంబ సభ్యులు బాగా చూసుకునే అవకాశం ఉంటుంది. వికలాంగు లకి నెలకి రూ.1500లు ఇస్తున్నారు. ఈరోజు మోడీగారు కూడా ముఖ్యమంత్రి గారిని అభినందించారు. ఇంత గొప్ప కార్యక్రమాలు చేస్తున్నటువంటి మన ముఖ్యమంత్రి గారిని మనమంతా అభినందించాలి. ఇంతకు ముందు కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, మన ముఖ్యమంత్రి అని చెప్పున్నారు.అపోజిషన్‌లో ఉన్నా, కౌన్సిల్‌లో ఉన్నా, ఎక్కడ ఉన్నా మన ముఖ్యమంత్రి గారు చేసే కార్యక్రమాలను అభినందించవలసిన అవసరం ఉంది.

చెరువులకు సంబంధించి గత ప్రభుత్వంలో తెలంగాణాకి కేటాయింపులు చేయలేదు. ఈరోజు కనీవినీ ఎరుగని రీతిలో కేటాయింపులు చేశారు. తెలంగాణ మెట్ట ప్రాంతం, చెరువుల మీద ఆధారపడ్డాం, అక్కడ కృష్ణా ఇక్కడ గోదావరి ఉన్నప్పటికీ మనకి అనుకూలమైన పరిస్థితులు లేవు. చెరువుల పునరుద్ధరణకి ప్రత్యేక కార్యక్రమం తీసుకొచ్చారు. ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు పెరిగి చెట్లు పెంచడానికి, తాగునీటి లభ్యం, ఎన్నో రకాలుగా ప్రయోజనం కలుగుతుంది. రైతులకు కూడా లాభం చేకూరుతుంది. మన ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుంది. చెరువులను పునరుద్దరించడం చాల సంతోషకరం. దీని వల్ల రైతుల మీద ముఖ్యమంత్రి గారికి ఉన్న అభిమానం ఏమిటో మనకి అర్థం అవుతుంది. దీనికి కూడా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

వాటర్ గ్రిడ్ - గిరిజనులు తండాలలో, గుట్టలలో, చెట్లల్లో ఉంటారు, వాళ్లకి మంచినీరు దొరికే పరిస్థితులు లేవు. ఎక్కడి నుంచో నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉంటుంది. యస్సీలు ఊరి బయట ఉంటారు, ఇబ్బందులు పడుతుంటారు. వీళ్లందరికీ స్వచ్ఛమైన మంచి నీరుంటే ఆరోగ్యంగా ఉంటారనే ఆలోచనతో వాటర్ గ్రిడ్ కార్యక్ర మాన్ని చేపట్టి దానికి రూ.25వేల కోట్లు కేటాయించారు. చెరువుల పునరుద్ధరణ, వాటర్ గ్రిడ్ వంటి మంచి కార్యక్రమాలు చేపట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

వ్యవసాయం - రైతులకు సంబంధించిన లక్ష రూపాయల లోన్లను మాఫీ చేస్తామని ఎలక్షన్స్ ముందు ముఖ్యమంత్రిగారు ప్రక టించారు. ఆవిధంగా చెప్పి అమలు చేయడం ప్రారంభించారో లేదో గొడవ మొదలు పెట్టారు. అన్నా అనకున్నా బంగారం మీద తీసుకున్నలోన్లని కూడా వ్యవసాయ రుణాలుగా పరిగణించాలని నిర్ణయం తీసుకోవడం మంచి నిర్ణయమని మనవి చేస్తున్నాను.

4.40 సా. అధ్యక్షా, అదేవిధంగా రూ.480కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వడమనేది చాలా సంతోషకరం. ఈ విధంగా మనకు సుమారు 100కి.మీ.ల లోపల ఫాం మెకానిజమ్ చేయాలని కొన్ని ప్రపోజల్స్ ఉన్నాయి. ఎందుకంటే, ఇంతపెద్ద సిటీకి కూరగాయలు అవసరం. మనకు దూర ప్రాంతాల నుంచి తీసుకురావలసిన అవసరం ఉంది కాబట్టి, హైదరాబాదుకు కనీసం రెండు వందల కి.మీ.ల దూరం నుంచి ఈ కూరగాయలు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి. అలాగే నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ నియోజక వర్గంలో కూరగాయలు లారీలకు, లారీలు లోడ్ అయ్యి, నాగపూర్, ముంబాయి, బెంగుళూరుకు వెడుతున్నాయి. కూరగాయలు పండించేవారిని మరింత ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటే బావుంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

గతంలో ఆర్మూర్ ప్రాంతంలో రైతులు ఎర్ర జొన్నల విషయంలో గొడవ చేస్తే వారి మీద ఫైరింగ్ చేయడం వలన వారికి ఎన్నో గాయాలు అయ్యాయి. వారందరూ ఎన్నో ధర్నాలు కూడా చేశారు. ఈ విషయం ప్రస్తుత ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెడితే, వారిని ఆదుకుంటామని, వెంటనే నష్టపోయిన వారికి, సుమారు రూ.11.50కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం రైతుల కోసం ఇన్ని కార్యక్రమాలు చేస్తోంది.

అలాగే పాడి పరిశ్రమ విషయంలో కూడా లీటరుకు రూ.4ల చొప్పున ధర పెంచి వారిని కూడా ఆదుకోవాలని తెలియజేస్తున్నాను. విజయ డయిరీ కూడా నష్టపోకుండా చూడవలసిన అవసరం ఉంది.

ఎందుకంటే, ఎక్కడి నుంచో పాలు వస్తున్నాయి. ప్రజలకు మంచి పాలు అందించవలసిన అవసరం ఉంది. చాలామంది ప్రభుత్వానికి సంబంధించిన విజయ డయిరీని నష్టం చేయడానికి ప్రయత్నం చేశారని మనవి చేస్తున్నాను. దానిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ కంపెనీ అయిన విజయ డయిరీని కాపాడేవిధంగా తగిన చర్యలు తీసుకోవడం చాలా సంతోషమని తెలియజేస్తున్నాను. అలాగే పాడి పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి మనకు ఎన్ని పశువులు అయితే ఉన్నాయో, అంత మేరకే పాల ఉత్పత్తి వస్తుంది. కాబట్టి, పశువులను ప్రక్క రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్రల నుంచి ఇంకా తీసుకువచ్చినట్లయితే, మనకు పశు సంపద పెరిగి, తద్వారా పాల ఉత్పత్తి పెరగడానికి అవకాశం ఉంటుంది.

గతంలో ఎస్సీల కొరకు బడ్జెట్‌లో నిధులు ప్రవేశపెట్టడం, వాగ్దానాలు చేయడం సర్వసాధారణంగా ఉండేది. ఈ రోజున వారికి సంబంధించిన వాగ్దానాలు ఎంతమంది నెరవేర్చారు? వారందరి వెన్ను తట్టిన ముఖ్యమంత్రి కేవలం మా కేసీఆర్ గారే. గతంలో ఎస్సీలను రోడ్లపాలు చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంతమంది ఎస్సీ, ఎస్టీలు టీఆర్ఎస్ ప్రభుత్వంలో చేరారో అర్థమవుతోంది. గతంలో పదవులు వేరే వారికి ఇచ్చి, ఎస్సీ, ఎస్టీలను రోడ్ల మీద ధర్నాలు చేయడానికి ఉపయోగించుకున్నారు. ఆ సమయంలో వారిని పట్టించుకున్న నాధుడే లేరు. కాబట్టి, మా ముఖ్యమంత్రిగారు ఎస్సీలకు సంబంధించి చేస్తున్న అంశాలలో .....

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : రాజేశ్వర రావుని ఉద్దేశించి.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మా కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చింది. మీరు ఇంకా ఏమైనా మాట్లాడదలిస్తే ఓ.కే. ఈ ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేసింది. వాటిని మేము అప్రీషియేట్ చేస్తాం కానీ, ఏది పడితే అది మాట్లాడితే ఎలా?

శ్రీ డి. రాజేశ్వర రావు : సుధాకర్ రెడ్డి గారిని ఉద్దేశించి... సుధాకరన్న గారు మీరు ఒకటి గుర్తుపెట్టుకోండి, మీరు చిన్న కార్యకర్త నుంచి ధర్నాలు చేస్తూ, ఈ రోజున ఆల్ ఇండియా లెవెల్‌కి వెళ్ళారు. ఆత్మ పరిశీలన చేసుకోండి. మా ముఖ్యమంత్రిగారు ఎస్సీ, ఎస్టీలకు చేసిన కార్యక్రమాల గురించి అభినందిస్తున్నాను తప్ప, మీరు చేసిన వాటి గురించి చెప్పడం లేదు. మీరు చేసిన కార్యక్రమాలు ముందు పెడితే, మీరు ఉండలేరు. మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వారి కోసం అనేక కార్యక్రమాలు చేశారు కాబట్టే, వాటి గురించి చెబుతున్నాను. గుమ్మడికాయ దొంగలు లాగా భుజాలు ఎందుకు తడుముకుంటారు మీరు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను మా ముఖ్యమంత్రి గారు మంచి చేస్తున్నారని చెపుతున్నాను. వారు జబ్బలు ఎందుకు చరుచుకుంటారు? అయ్యా! ఒకటే విషయం. ఖమ్మం జిల్లాలో రూ.7లక్షల రూపాయలతో ఒక ఎకరం భూమి కొని ఎస్సీలకు ఇచ్చారు, ఇది వాస్తవమా, కాదా? అయ్యా, గతంలో దళితుల భూమి ఇచ్చిన మాట వాస్తవమా, కాదా? ఎస్సీ, ఎస్టీలకు ఏవైతే భూములిచ్చారో, అవి రాళ్ళు, రప్పలు. ఆ స్థలంలో వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేదు. అక్కడ బోర్లు వేద్దామంటే, జియాలజిస్టులు నీళ్లు పడవు, అన్నీ రాళ్లు రప్పలే ఉన్నాయని అంటారు. జలధార పథకం క్రింద కొన్ని సబ్సిడీలు ఇచ్చారు, అవి రావు, ఇవి రావు. భూములు పనికి రావు. దేనికీ పనికిరానివాళ్లుగా అలా ఎస్సీ, ఎస్టీలను చేసి వారికి పనికి రాని భూములు ఇచ్చారు. ఆ పరిస్థితి రాకూడదనే ఉద్దేశ్యంతో మా ముఖ్యమంత్రిగారు ఆగస్టు 15 నాడు గోల్కొండ ఖిల్లాలో ఒక్కొక్కరికి మూడు ఎకరాల పొలం ఇవ్వడం జరిగింది. అంతేకాదు, దానిని సాగుచేసుకోవడానికి వారికి ఎంతైతే పెట్టుబడి అవసరం అవుతుందో అంతా ఇస్తామని, బోర్లు వేయిస్తామని, విద్యుత్తు ఇస్తామని అన్నారు. అంతకన్నా ఇంకేం కావాలి. పంట పండించి కోసుకుని ఇంట్లో పెట్టుకోవచ్చు. ఇన్ని మంచి పనులు చేస్తున్న మా ముఖ్యమంత్రిని అభినందించకపోతే, ఇంక ఎవరిని అభినందించాలని నేను అన్నాను.

ఈ రోజు ఎస్సీ, ఎస్టీలు వారి పిల్లలకు వివాహాలు చేసే పరిస్థితి లేకపోతే, వారికి రూ.51,000లు ఇవ్వడం చాలా సంతోషం. అలాగే వారికి పరిశ్రమలు పెట్టుకోవడానికి సుమారు రూ.90కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ బడ్జెట్ ప్రకారం ముఖ్యమంత్రిగారు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు.

మైనారిటీల విషయానికి వస్తే, సుమారు రూ.1,030కోట్లు ఇచ్చారు, ఇది వాస్తవమా, కాదా? ఎంత గొప్ప కార్యం ఇది. మైనారిటీల పట్ల ఓట్ల కోసం ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీలని అంటూ అంటారు. కానీ, వారి కోసం చేసింది కాదు, ఈ రోజు స్వయంగా అన్నీ బడ్జెట్‌లో పెట్టి, అన్ని కార్యక్రమాలు చేస్తున్నారంటే, ఎంతో ఆనందించదగ్గ విషయం. అలాగే ఈ రోజు క్రైస్తవులకు కూడా హోలీ లాండ్ కోసం రూ.2కోట్లు పెట్టడం చాలా సంతోషకరమని తెలియజేస్తున్నాను. అలాగే వారి చర్చిలకు సంబంధించి కొన్ని నిధులను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అదేరీతిగా, మైనారిటీలకు కూడా షాదీ ముబారక్ పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. సిరిసిల్లలో తెలంగాణా ప్రాంతంలో చేనేత కార్మికుల గురించి పట్టించుకునే వారే లేరు. ఈ రోజున మన ముఖ్యమంత్రిగారు, కేటీఆర్‌గారు ఆ కార్మికులను గురించి

చనిపోయిన వారికి కూడా పింఛన్లను ఏర్పాటు చేశారు. అలాగే, బి.సి.లకు సంబంధించి కేసిఆర్ గారికి ఎంత చిత్తశుద్ధి ఉందో తెలియజేస్తున్నాను.

హౌజింగ్‌కు సంబంధించి ఈ రోజున రూ.1,000కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఇందులో మనకు ఎన్ని డబ్బులు అనేది ముఖ్యం కాదు. తెలంగాణాలో నాణ్యమైన ఇళ్ళకు సంబంధించి చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. దేశం అంతా ఈ విషయం గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఖచ్చితంగా రాబోవు రోజులలో మన ముఖ్యమంత్రి గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రపంచ దేశాలకు వెళ్ళే పరిస్థితి ఉంటుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఎందుకంటే, అంత ఆలోచన ఎవరు చేస్తారు? ఎందుకంటే, ఎంతమందికి ఇళ్లు ఇచ్చారు, కట్టుకున్నారా, లేదా చూసే వారు లేరు. ఎంత మంది ఇంజనీర్లు వాటి నాణ్యత పరిశీలించారో, లేదో తెలియదు. వాటి మీద మా కేసిఆర్ గారు ఎన్నో ఎంక్వైరీలు పెట్టి, వాటిని పరిశీలించి, రాబోవు దినాలలో ఎవరికీ అన్యాయం జరగకూడదనే ఉద్దేశ్యంతో రెండు బెడ్‌రూములు, ఒక కిచెన్ ఉండే విధంగా కట్టిస్తామన్నారు, ఇంత మంచి ఇల్లును గురించి ఎవరైనా ఆలోచించారా? ఎవరైతే బీదవారు ఉన్నారో, ఎవరికైతే ఇల్లు లేదో వారికి మంచి ఇల్లు ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనికి కొంత సమయం పట్టవచ్చు కానీ, ఈ ఆలోచన వారికి రావడం, ఈ పథకానికి రూ.1,000కోట్లు పెట్టడం చాలా సంతోషకరమని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

తెలంగాణా ప్రాంతంలో దాదాపు 6 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారు. కాబట్టి, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, కేంద్ర ప్రభుత్వ నిధులతోపాటు, రాష్ట్రప్రభుత్వ నిధులు కూడా కలుపుకుని, వారికి కూడా హౌసింగ్‌స్కీం వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే ముఖ్యమంత్రిగారు మెదక్‌లో సుమారు 1236 ఎకరాలలో దాదాపు మూడు నుంచి నాలుగు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంత మంచి ఆలోచనను గతంలో ఎవరు చేశారు? ఖచ్చితంగా ప్రతి ఒక్కరి బాగు విషయంలో మా కేసిఆర్‌గారు ఆలోచిస్తున్నారు. ఇటు వ్యవసాయం, అటు పరిశ్రమలు, వీకర్ సెక్షన్స్ ఏ రంగం తీసుకున్నా అన్నిచోట్ల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించారు.

అంతేగాకుండా, గవర్నరుగారి ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో నూటికి 80 శాతం వీకర్ సెక్షన్ల వాళ్లు, 20 శాతం బాగుపడ్డవారు ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి అయిన తరువాత వారి బాగోగుల గురించి పాటుపడతానని కెసిఆర్ గారు అనడం జరిగింది. ఆయన అన్నమాట ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బి.సి.లకు, మైనారిటీల అభివృద్ధికి బడ్జెట్‌లో తగిన నిధులను కేటాయించారు. రాబోయే రోజులలో అన్ని రంగాల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగాలని మీ ద్వారా నేను భగవంతుడిని కోరుకుంటున్నాను.

గతంలో లగ్జరీ బస్సులు అన్నీ అటే పోయేవి. కానీ, మొట్టమొదటిసారిగా క్రొత్తక్రొత్త బస్సులు మా ప్రాంతాలకు వస్తున్నాయి. అలాగే, పోలీసులకు కూడా మా కేసిఆర్ గారు మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. మా ముఖ్యమంత్రిగారికి మంచి ఆలోచనలు, మంచి ఆరోగ్యం ఇవ్వాలని భగవంతుడిని కోరుతున్నాను. అందువలన వారు ఈ రాష్ట్రాన్ని కాపాడాలని కోరుతూ, రాబోవు దినాలలో మరిన్ని మంచి అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ సబావత్ రాములు నాయక్:** అధ్యక్షా, బడ్జెట్‌కు సంబంధించి నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొదటి బడ్జెట్, మొదటి రాష్ట్రం, ఈ రాష్ట్రంలో నాకు ఇంత గొప్ప అవకాశం వస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఎందుకంటే, సమైక్య రాష్ట్రంలో ఒక్క రూపాయి ఇవ్వం, ఏం చేసుకుంటారో, చేసుకోండి అనే పద్ధతిలో మాట్లాడితే తెలంగాణా ప్రజలు ఆ మాటలు విన్న తరువాత, మరియు రాష్ట్రం సాధించిన తరువాత ఈ బడ్జెట్ పై నేను, నా మిత్రులు చాలామంది మాట్లాడడం జరిగింది. నేనైతే ఈ సభలో ఎప్పుడూ రానని అనుకున్నాను. కానీ, మా కేసిఆర్‌గారి దయవలన ఈ రోజు ఎలక్టయ్యి, సెలెక్టు అయ్యి, ఈ సభలో నేను మాట్లాడుతున్నాను. దానికి నా మిత్రులు, మేమందరం కూడా అనుకున్నది ఏమిటంటే, శ్రీరామునికి 12 సంవత్సరముల వనవాస కాలం, ఒక సంవత్సరం అజ్ఞాతవాసం, 13 సంవత్సరాలలో పట్టాభిషేకం దక్కింది. మా కేసిఆర్‌గారు తెలంగాణా ఉద్యమం ప్రారంభిస్తే, నేను, నా మిత్రుడు కర్నె ప్రభాకరు గారు జై తెలంగాణా అంటూ, ఆ కండువా కప్పుకుంటే, మీరు తెలంగాణా రాష్ట్రం తెస్తారట అని చాలామంది హేళన చేశారు. అయినా, మేము రాష్ట్రం తెచ్చాం.

**5.00 సా.**

ఈ రాష్ట్రతొలి బడ్జెట్‌లో ఈ సభలో మాట్లాడడానికి అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ, బడుగు, బలహీన వర్గాల ప్రజల తరఫున ధన్యవాదాలు

తెలుపుతున్నాను. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం వ్రాయకపోతే, నేను ఒక గిరిజనుడిని కాకపోతే, ఈ సభలో వచ్చే వాడిని కాదు. మేము ఎవరం డబ్బులు ఉన్నవారము కాము. నారాయణ కాలేజి సంస్థ లాంటి పెట్టుబడి వర్గాలలో మేము లేము. లేకపోతే సుజనా చౌదరి లాంటి పెట్టుబడిదారులం కాము. కానీ శ్రీ కర్నె ప్రభాకరు గారిని, నాయిని నర్సింహారెడ్డి గారిని, నన్ను సెలెక్టు చేసిన మా ముఖ్యమంత్రిగారి చిత్తశుద్ధి ఏమిటో అందరికీ తెలిసిందే. ఈ రోజు మేము కండువా వేసుకుంటే పాండవులకు ఎన్ని అవమానాలో, మాకు అన్ని అవమానాలు జరిగాయి. కేసిఆర్ రాష్ట్రం తెస్తారుట, ఈ ప్రభాకరును, రాములు నాయక్‌ను ఎర్రగడ్డ ఆసుపత్రికి పంపించాలని హేళన చేశారు. కానీ, ఈ రోజు కారు మాది, సర్కారు మాది, సెక్రటేరియట్, గజ్వేలు మాది, గవర్నమెంటు మాది అనే స్థాయికి తీసుకువచ్చారు. ఈ రోజున 40 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పరిపాలన, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీలు, ఇందిరాగాంధీ అనగానే మా అమ్మ అనే పద్ధతిలో ఓటు వేశాం. అలాగే 20 సంవత్సరాల పాటు బి.సి.లం, ఎస్సీలం, మైనారిటీలం తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటు వేశాం. కానీ ఈ స్లోగన్ చెప్పడానికి మంచిగా ఉంది కానీ, ఈ రోజు రాములు నాయక్ గెలిస్తే, ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ శాఖ, డా. రాజయ్య కనుక గెలిస్తే సాంఘిక సంక్షేమ శాఖ, మా మిత్రుడు మహమూద్ అలీ గెలిస్తే మైనారిటీ సంక్షేమ శాఖ, బి.సి. గా శ్రీ ఈటల రాజేందర్ గెలిస్తే బి.సి. సంక్షేమ శాఖ, ఈ విధంగా శాఖల కేటాయింపు ఉంటుందని అనుకున్నారు. కానీ, మా ముఖ్యమంత్రిగారు ఈసారి ఎస్సీలు, ఎస్టీలు, బి.సి.లు, మైనారిటీ బాగుపడాలనే ఉద్దేశ్యంతో అన్ని శాఖలు ముఖ్యమంత్రి గారి పెట్టుకున్నారు. చారిత్రకంగా ఇది స్వాగతిస్తున్నాను. ఏ కులాల వారు ఎంఎల్ఏలు అయితే ఆయా కులాలలకు సంబంధించిన శాఖలు వారికి ఇచ్చారు. ఈనాడు ఈ రాష్ట్రంలో ఎంత సంతోషంగా ఉందంటే, ఒక దళిత నాయకుడు ఈ కౌన్సిల్‌లో బడ్జెట్ ప్రవేశపెడితే ఎంతో సంతోషమనిపించింది. శాసనసభలో బడుగు, బలహీన వర్గాల నాయకుడు మొదటిసారిగా రాష్ట్ర బడ్జెట్‌ను చదువుతుంటే, సుమారు రూ.100,637కోట్లు ఈ 60 సంవత్సరాలలో ఎక్కడా చూడని బడ్జెట్ ఇది. ఈ రోజు చాలా మంది మాట్లాడిన దానిలో ఈ పుస్తకంలో ఉన్నవి చాలా మంచి పాయింట్లు, ఇది జనరంజకమైన బడ్జెట్. ఈ దేశ చరిత్రలో నాకు తెలిసినంతలో ఏ ప్రభుత్వం సుమారు రూ.17,000కోట్ల ఋణ మాఫీ చేయలేదు. ఈ ప్రభుత్వం పేదల, దళిత, గిరిజన, బడుగు జీవుల, వెనుకబడిన తరగతుల, మైనారిటీల ప్రభుత్వం. మరియు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, న్యాయవాదులు, పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు, పోలీసులు, విశ్రాంతి ఉద్యోగులు, మాజీ ఎంఎల్ఏలు, మాజీ ఎంఎల్సీల సంక్షేమం కోరేది ఈ ప్రభుత్వం. ఎన్ని వేల కోట్లు కేటాయించింది. ఈ ప్రభుత్వం వారి సంక్షేమం కొరకు సుమారు 100,600కోట్ల పై చిలుకు బడ్జెట్‌ను ఈ ప్రభుత్వం తొలిగానే చేసిందంటే ఆ ఘనత మా ముఖ్యమంత్రిగారిదే. మరొకటి ఈ రోజు బడ్జెట్‌పైన మా మిత్రులు మాట్లాడారు. ఆగస్టు 19వ తేదీ, 2014వ రోజు సర్వే చేస్తే ఈ సర్వే ఎలా చేస్తారు, వీటిల్లో మీరు వివరాలు ఇస్తే మీ లోన్లు పోతాయి, మీ దగ్గర రెండు బర్రెలు ఉంటే వాటిల్లో ఒకటి తీసుకుంటారని, మీకు ఇచ్చే డబ్బులు ఉంటే అవి కట్ అవుతాయని, మీకు ఇచ్చే కరెంటు సబ్సిడీ కట్ అవుతుందనే పద్ధతిలో చాలామంది హైకోర్టుకు కూడా వెళ్ళడం జరిగింది. దీనిని ప్రజలు గమనించారు, వారు చూశారు. కానీ, ఆ రోజున సర్వే జరిగితే గ్రామాలలో ఒకపండుగ వాతావరణం, మా దగ్గర ఇంకా సర్వే ఎందుకు కాలేదని ధర్నాలు జరిగాయి. మా కుటుంబంలోనే దాదాపు 20 సంవత్సరాల నుంచి నేను మా అన్న మాట్లాడుకోవడం లేదు, చాలా తగాదాలు ఉన్నాయి. కానీ, ఆ రోజున ఏం తమ్మీ ఎలా ఉన్నావురా, ఏందన్నా ఎలా ఉన్నావు అని మాట్లాడుకున్న సందర్భాన్ని చూసుకుంటే, మరొక చోట భార్యాభర్తలు విడాకుల నోటీసులు దాదాపు 10 సంవత్సరముల పాటు పెట్టుకుని, మాట్లాడని పరిస్థితిలో ఏందమ్మా ఎట్లా ఉన్నావు అంటే, ఏం దయ్యా ఎట్లా ఉన్నావు అని మాట్లాడుకునే పరిస్థితి కల్పించిన ఘనత కేసిఆర్ గారు కల్పించారని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు మాట్లాడినట్లు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల బడ్జెట్‌లో వారి సంక్షేమానికి ఇంతకుముందు ఎప్పుడన్నా ఇలా ఉందా? ఎస్టీలు అంటే బిల్ క్లింటన్ వచ్చినా అతని ముందు డాన్స్ చేయడానికి, లేకపోతే ప్రపంచ బ్యాంకు ఛైర్మన్ వస్తే మా నృత్యాలు బాగుంటాయని, లేకపోతే ఈ 36 వెనుకబడిన తెగలవారిని చూపిద్దామనే తప్ప, ఆర్థికంగా వారిని బాగుచేయడానికి ఈ 60 సంవత్సరాల సమైక్య రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయనిది మా కేసిఆర్ గారి ప్రభుత్వం చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది.

ఎస్టీలకు సంబంధించిన తాండాలను దాదాపు 20 సంవత్సరముల నుంచి గ్రామపంచాయతీలను చేయమని అనేక ప్రభుత్వాలు వస్తే, ఆ ప్రభుత్వాలకు ఎంత మొరపెట్టుకున్నా, చూద్దాం, చేద్దాం అనే పద్ధతిలో దాటవేస్తూ వచ్చారు. ఎన్నికల మానిఫెస్టోలో మా ముఖ్యమంత్రిగారు వద్దేతే వాగ్దానం చేశారో, దాని ప్రకారం గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కూడా మా కేసిఆర్ గారికే

దక్కుతుంది అందుకు మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మామూలుగా గిరిజనుల సంక్షేమం గురించి ఎన్నికల మానిఫెస్టోలో చూపిస్తే , మళ్ళీ ఎన్నికలు వచ్చే ముందు వాటి బూజు దులిపేవారు. కానీ, ఈ ఎన్నికల మానిఫెస్టోలో ఏదైతే పెట్టారో, అవి అన్నీ మా కెసిఆర్‌గారి టేబుల్ మీద ఎదురుగుండా భగవద్గీత లెక్కన చూసుకుంటారు. ఎస్సీల సంక్షేమం గురించి మా అన్న రాజేశ్వరరావు మాట్లాడింద్రు. ఎస్సీలు అంటేనే ఓటు బ్యాంకు మొత్తం ఇందిరాగాంధీ అనేటటువంటివారం. అటువంటి ఎస్సీలకు ఈరోజు ఏదైతే ఎన్నికల వాగ్దానంలో మాట ఇచ్చారో, దానికి కట్టుబడి ఉండడమే కాకుండా జనాభాలో సుమారు 15.4శాతం ఉన్న మాకు మార్కెట్ కమిటీలలో కూడా ఛైర్మన్లుగా చేసిన ఘనత కూడా మా కెసిఆర్‌గారికే దక్కుతుంది. ఎక్కడైతే ముఖ్యమంత్రి ఎస్సీ, ఎస్టీలకు 22 శాతం రిజర్వేషన్ కల్పించారో, అంతమంది మార్కెట్ ఛైర్మన్లు అవుతారనేది ఈరోజు సభలో నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. ఇంకా బి.సి. వెల్ఫేర్‌కు సంబంధించి చూస్తే దాదాపు 40 శాతం మంది ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి మేము ఎంతమంది ఉన్నామో గణాంక లెక్కలు చెప్పమంటే ఎవరూ చెప్పలేదు. కానీ, మా ప్రభుత్వం ఆగస్టు19, 2014వ తేదీన జరిగిన సర్వేలో మొత్తం గణాంక లెక్కలు చేప్పిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదే. సుమారు 53 శాతం ఉన్న బిసిలకు సుమారు రూ.20,022 కోట్లు బడ్జెట్ ఏం సరిపోతుందని అంటారు. ఇది కేవలం 10 నెలల బడ్జెట్ మాత్రమే. ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏదైతే ః్ లిక్కర్‌కి తలొగ్గి, కల్లు వ్యాపారాన్ని బంద్ చేసిన ఆ ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పడానికి కల్లుగీత కార్మికులని ఆదుకునే ప్రభుత్వం మా ప్రభుత్వం. మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించి

اقلیتی بہبود صاحب،

ادھر سے ملا ادھر سے ملا،

جدھر سے ملا، ہمارا نام شبیر علی

మైనారిటీ మీద డిస్కషన్ జరిగితే, ఈ రోజు మైనారిటీ సోదరులు ఈరోజున షాదీ ముబారక్‌కు సంబంధించి

شادی مبارک اسکیم کے تحت آپ لوگ 51,000 روپے دے رہے ہیں، ہم نے بھی 25,000 روپے دئے تھے۔ آپ لوگوں نے جمعرات بازار سے پورے کے پورے پرانے سامان خریدے۔

ఈ రోజు ఈ రూ.51,000లు డైరెక్టుగా ఒక్క రూపాయి ఏ ఒక్క అధికారి మరియు దళారీ చేతికి పోకుండా డైరెక్టుగా ఎవరైతే లబ్ధిదారులున్నారో, వారి ఇంటికే వెళ్ళే పరిస్థితిని కల్పించారు. ఈ రోజున కొన్ని గిరిజన తాండాలలో మా దేవరకొండలో చందంపేటలో ఆడపిల్లలను అమ్ముకుంటారు. వాటికి సంబంధించి ఎన్నో పోరాటాలు చేశాము. ఈ రోజున మన ముఖ్యమంత్రిగారు చేసిన పనుల వల్ల వారికి సుమారు రూ.25,000లలో పెళ్ళిళ్ళు అయ్యే గ్రామాలు ఉన్నాయి. వారికి కూడా కొంత డబ్బులు మిగిలే అవకాశం ఉంది. ఈ రోజు పెన్షన్ డబ్బులు పోతున్నాయి, గుంజుకుపోతున్నారని అంటున్నారు, ఎవరు గుంజుకుంటున్నారు అధ్యక్షా. దాదాపు రూ.50ల నుంచి రూ.75లు చేయమంటే ఎక్కడ నుంచి తీసుకురావాలి, ఏ ఖజానా నుంచి తేవాలని అన్నారు. మా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి హయాములో సుమారు రూ.200లు ఇచ్చారు. కానీ, ఈ రోజున మా ప్రభుత్వం రూ.200ల నుంచి రూ.1,000లు ఇచ్చే ప్రభుత్వం మరియు వికలాంగులకు రూ.500ల నుంచి రూ.1500లు మా ప్రభుత్వం పెంచింది. వారందరూ ఒక బిస్కట్ ప్యాకెట్ తీసుకుని, వెయ్యి రూపాయలు తీసుకుని సంతోషంగా ఆ తాండాలకు వెళ్ళే పరిస్థితి నేడు ఉంటోంది. ఇంత మంచి కార్యక్రమాలు చేస్తే, విమర్శించడమే మా పని అని, మేము విమర్శించడానికే ఉన్నామని, మేము అదే సీట్లో కూర్చుంటామని మిమ్మల్ని ఆశీర్వదిస్తామని, మీరు ఇంకా 20 సంవత్సరాలు కూర్చోండి అనే పద్ధతిలో మా మిత్రులు ఉన్నారు. వారందరికీ తెలుసు అధ్యక్షా, ఏదో విమర్శించాలి కాబట్టి విమర్శిస్తున్నారు కానీ, బయటకు వచ్చి మంచి బడ్జెట్ అంటున్నారు.

ఇక స్త్రీ సంక్షేమానికి సంబంధించి చూసినట్లయితే, కట్టెల పొయ్యి మీద ఎవరు వండుతారు సార్? దళితులు, గిరిజనులు, బి.సి.లు, మైనారిటీలు వండుతారు. ఒక గొట్టం ద్వారా పూ, పూ అంటూ ఊదుతూ కళ్ళల్లో నుంచి నీరు కారుతూ వంటలు చేసుకుంటారు. మా ముఖ్యమంత్రిగారు ఏం చేశారో చెప్పే అవసరం లేదు. మాకు విజన్ 2020 ఉంది. ఇంకో 20 సంవత్సరాలు మేము ఇక్కడే ఉంటాము. మా ముఖ్యమంత్రిని ఎవరూ ఏమీ చేయలేరు. అటువంటి సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయి.

ఆరోగ్యం గురించి రూ.2282.86 కోట్లు అలాట్ చేశారు. అందరికీ మంచి ఆరోగ్యం ఉండాలి. మంచి నీళ్లు దొరకాలె. మంచి విద్యనియ్యాలనే పద్ధతిలో మా ప్రభుత్వం ఉన్నది. 104,108 ఏమయింది అని ఎవరూ అనకుండానే ముందుగానే జాగ్రత్త తీసుకుని

మా ప్రభుత్వం ప్రతి గ్రామానికి వైద్య సదుపాయం అందిస్తుంది. మెడికల్ కాలేజీలకు రూ.152కోట్లు కేటాయించారు. నీటిపారుదల కోసం రూ.6,500కోట్లు ఖర్చు పెట్టి 9000 చెరువులు బాగు చేయిస్తున్నారు. చెరువులు బాగుంటే ఊరు బాగుంటుంది. ఊరు బాగుంటే పంటలు బాగుంటాయనే పద్ధతిలో ఇవన్నీ చేయడం జరుగుతున్నది. ఈ 60 సంవత్సరాలలో ప్రభుత్వాలు ఏనాడైనా ఈ విధంగా చేశాయా? ఎప్పుడన్నా చెరువుల గురించి మాట్లాడారా? కనీసం చెరువుల్లో ఉన్న చెత్త తీద్దామనే మాట వచ్చిందా? త్రాగునీటి కొరకు బిందెలు పట్టుకొని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ గరీబోళ్లు వెడతారు. మా ఆడపిల్లలు బిందెలు పట్టుకుని త్రాగునీటి కోసం వెడతారు. నేను పుట్టి పెరిగిన ఊరు నారాయణ ఖేడ్. అయిదు మండలాలు వస్తాయి.

**5.20 సా.** అధ్యక్షా, ప్రజలకు తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. మా ప్రాంతంలో సరియైన నీటి సౌకర్యం లేదు. త్రాగునీటికొరకు బిందెలు పట్టుకుని ఎస్.సి, ఎస్.టి, బి.సి మైనారిటీ ప్రజలు, గరీబోళ్ళు, మా ఆడపిల్లలు దూరంగా పోతున్నారు. కంతి, నారాయణఖేడ్, శంకరంపేట్, మన్నూరు మండలాలలో పిల్లనిచ్చేముందే మీ దగ్గర నీళ్ళు దొరుకుతాయా అని అడుగుతారు. అక్కడ నీళ్ళు దొరకవు కాబట్టి అక్కడున్న యువకులకు ఆడపిల్లల్ని ఇవ్వరు. మా పిల్ల బిందె పెట్టుకుని అయిదు కిలోమీటర్లు ఏ రోడ్డుమీద తిరగాలని మా కంతిలో అయితే అస్సలు పిల్లనియ్యరు. నా చిన్నపుడు నేను మా దగ్గర ఉన్న ట్యాపువద్ద ఉదయం నాలుగు గంటలకే లేచి డబ్బాపెట్టి వచ్చేవాడిని. అయితే ఇప్పుడు ఎస్.సి, ఎస్.టి, బి.సిలు, బిలో పావర్టీలైను ఉన్నవారి తాండాలు, గిరిజన గూడేలు, దళితవాడలు, ముస్లిం మైనారిటీల వారికి నీళ్ళు అవసరమనే పద్ధతిలో మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి చేసిన ప్రణాళిక ఇది.

ఇక ఈ సిటీలో ఆటో డ్రైవర్ల విషయానికి వస్తే వారిని ఎవరైనా పట్టించుకుంటారా? వారిమీద ట్రాఫిక్ పోలీసులు చలాను రాయడం, ట్యాక్స్ కట్టకపోతే గుంజుకుపోవడం చేస్తున్నారు. ఇక్కడ సిటీలో నడుస్తున్న ఆటోలలో 50 శాతం వరకు దేవరకొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాలలో ఉన్న ఎస్.సి, ఎస్.టి, మైనారిటీల వారు వచ్చి ఆటోలు నడిపిస్తున్నారు. ఈ ప్రభుత్వం ఆటోలకు, రైతుల ట్రాక్టర్లకు ట్యాక్స్ మాఫీ చేశారు. అదేవిధంగా సిటీలో నడిపించే ఆటో డ్రైవర్లను బిలో పావర్టీలైను ప్రజలుగా గుర్తించి వారికి రెండు బెడ్‌రూములు, హాలు, కిచెన్‌తో గృహవసతి కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకా చాలా మాట్లాడాలని ఉంది. ఉదయం నుంచి చాలా సమయం ఇతరులకు ఇవ్వడంవల్ల నేను రేపు మాట్లాడదామనుకున్నాను. కానీ ఇంత మంచి సభా సమయం వృథా చేయకుండా అందరూ మాట్లాడాలనే ఉద్దేశ్యంతో మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, చాలా చెప్పాలని ఉంది. నేను మాట్లాడిన దానిలో ఏదైనా తప్పులున్నా మా సుధాకరన్న, మా నర్సన్న నన్ను క్షమించి, ఆశీర్వదించి ఈ బడ్జెట్‌లోని అంశాలను ప్రతి ఊర్లలో, ప్రతి నియోజకవర్గాలలో ప్రచారం చేయవలసిందిగా గౌరవ సభ్యులకు మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow, the 14th November, 2014 at 10.00 A.M.

(The House then adjourned at 5.22 p.m.)

☺☺☺

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”